
ఈనాడు

విజయవాడ 31-1-2019 గురువారం సిటీ సంపుటి 45 . సంచిక 171
THE LARGEST CIRCULATED TELUGU DAILY
రూ. 6-50 పేజీలు 18+20 www.eenadu.net
Vijayawada, Visakhapatnam, Hyderabad, Tirupati, Ananthapuramu, Karimnagar, Rajamahendravaram, Suryapet, Guntur, Nellore, Srikakulam, Kurnool, Tadepalligudem, Warangal, Kadapa, Nizamabad, Khammam, Ongole, Mahaboobnagar, Chennai, Bengaluru, Mumbai, Delhi

ఎకరాకు 2,500

'అన్నదాతా సుఖీభవ' కింద రైతుకి తక్షణ సాయం



- కౌలు రైతులకు వాటా
- వచ్చే ఏడాది నుంచి 10 వేలు
- 2 కోట్ల ఎకరాలకు 5,000 కోట్లు
- నిరుద్యోగ భృతి 2 వేలు చేసే యోచన

"పార్లమెంటు సమావేశాలు మొదలవుతున్నాయి. ఫిబ్రవరి 1న అక్కడ బడ్జెట్ ప్రవేశపెడతారు. అది మనకు చీకటి రోజు. అయిదు బడ్జెట్లు పెట్టి మోసం చేసిన రోజు. బందుకు మనం సుముఖంగా లేం. అయినా తెదేపా కార్యకర్తలంతా నల్ల బ్యాడ్జీలు పెట్టుకుని పెద్దఎత్తున పాల్గొనాలి." - చంద్రబాబు

ఈనాడు, అమరావతి: సామాజిక పింఛన్లు రెట్టింపు చేయడం, డ్వాక్రా మహిళలకు పసుపు-కుంకుమ కింద రూ.10 వేల చొప్పున ఆర్థికసాయం.. ఇలా వివిధ వర్గాలపై ఇటీవల వరాలజల్లు కురిపించిన రాష్ట్ర ప్రభుత్వం, అదే బాటలో రైతాంగాన్ని ఆదుకునేందుకు భారీ పథకాన్ని ప్రకటించనుంది. రైతులకు తక్షణ పెట్టుబడి సాయంగా ఎకరానికి రూ.2,500 చొప్పున ఇవ్వాలని నిర్ణయించింది. ఎన్నికల ప్రకటనకు ముందే ఈ మొత్తాన్ని అందజేయనుంది. అలాగే నిరుద్యోగులకు భృతి పెంచే విషయాన్నీ యోచిస్తోంది. 'నిరుద్యోగ భృతి కింద ప్రస్తుతం నెలకు రూ.1,000 ఇస్తున్నాం. దీన్ని రూ.2,000 చేయాలని ఆలోచిస్తున్నా' అని బుధవారం పార్టీ నేతలతో నిర్వహించిన టెలికాన్ఫరెన్సులో ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు.

'అన్నదాతా సుఖీభవ'లో భాగంగా

రైతుల ఆర్థిక వెసులుబాటుకు రాష్ట్ర ప్రభుత్వం 'అన్నదాతా సుఖీభవ' పేరుతో భారీ పథకానికి రూపకల్పన చేసిన విషయం తెలిసిందే. అందులో భాగంగా తక్షణ సాయంగా రాష్ట్రంలో సాగులో ఉన్న 2 కోట్లకుపైగా ఎకరాలకు, రూ.2,500 చొప్పున సుమారు రూ.5వేల కోట్లు అందజేయనుంది. (మిగతా 12లో)

కేంద్రంపై ఐక్యపోరాటం

- రాష్ట్ర ప్రయోజనాల కోసం రాజకీయాలకతీతంగా ఉద్యమించాలి
- తమిళనాడు తరహా పోరాటం చేయాలి
- కేంద్రానికి రాష్ట్రం గుమస్తా కాదు 2లో
- విభజన హామీలు తీరేవరకు ఒత్తిడి తెద్దాం
- విభజించి పాలించడంలో మోదీ ఘనాపాఠి
- వైకాపాకు రాజకీయ ప్రయోజనాలే ముఖ్యం
- అఖిలపక్ష సమావేశంలో చంద్రబాబు ధ్వజం
- సమైక్యాంధ్ర ఉద్యమ కేసులు తొలగిస్తాం

"రాష్ట్ర విభజనతో ఆర్థిక, ఇతర వనరులపై తీవ్ర ఒత్తిడి ఏర్పడినప్పటికీ.... నా ప్రభుత్వ తిరుగులేని నిబద్ధత, జాగ్రత్తతో కూడిన చురుకైన నాయకత్వం ఆ కష్టాలను అధిగమించేందుకు తోడ్పడింది. కేంద్రం సహాయ నిరాకరణ చేస్తున్నా....సగటున 10.66 శాతం వృద్ధి సాధించాం. ఇదే కాలవ్యవధిలో జాతీయవృద్ధి రేటు 7.3శాతంగా ఉంది. రైతు రుణమాఫీ తుది వాయిదాలను రెండు వారాల్లో చెల్లిస్తాం. ఈ ప్రక్రియ మొదలైంది."

- ఈఎస్ఎల్ నరసింహన్, రాష్ట్ర గవర్నర్



నెరవేరని విభజన హామీలు

- హోదా ఇవ్వకపోవడం రాష్ట్రాభివృద్ధికి అవరోధం 7లో
- కేంద్రం సహకరించకపోయినా అత్యధిక వృద్ధి రేటు సాధించాం
- ఉభయసభలనుద్దేశించి ప్రసంగించిన గవర్నర్ నరసింహన్



తాత్కాలిక పద్దే

- కేంద్ర బడ్జెట్‌పై ఆర్థిక శాఖ స్పష్టీకరణ
- రేపు సమర్పించనున్న పీయూష్ గోయల్
- రైతులను ఆకట్టుకునేలా ఆర్థిక సాయం, రుణాలపై వడ్డీ మాఫీ?
- నేటి నుంచి పార్లమెంటు సమావేశాలు

సాధారణంగా ఎన్నికలకు ముందు తాత్కాలిక బడ్జెట్‌ను ప్రవేశపెడితే, తర్వాత ఏర్పడే కొత్త ప్రభుత్వం పూర్తిస్థాయి బడ్జెట్‌ను తీసుకురావడం ఆనవాయితీ. మోదీ ప్రభుత్వం ఇందుకు భిన్నంగా పూర్తిస్థాయిలో సాధారణ బడ్జెట్‌ను తీసుకురానుందంటూ ఇటీవల మీడియాలో కథనాలొచ్చాయి. తాత్కాలిక బడ్జెట్టే ఉంటుందని తాజాగా ఆర్థిక శాఖ స్పష్టం చేసింది.

దిల్లీ

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే బడ్జెట్ మధ్యంతరమా? పూర్తిస్థాయిలో ఉంటుందా అన్న సందిగ్ధత వీడింది. ఫిబ్రవరి 1న కేంద్రం 2019-20కి తాత్కాలిక బడ్జెట్‌ను మాత్రమే పార్లమెంటులో ప్రవేశపెడుతుందని ఆర్థికశాఖ బుధవారం స్పష్టం చేసింది. సంప్రదాయానికి భిన్నంగా సార్వత్రిక ఎన్నికలకు ముందు మోదీ సర్కారు పూర్తిస్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టనుందన్న కథనాలను సంబంధిత అధికారులు ఖండించారు. వీటిలో వాస్తవం లేదన్నారు. సంప్రదాయాన్ని అనుసరించి ఆర్థికశాఖ తాత్కాలిక మంత్రి పీయూష్ గోయల్ శుక్రవారం లోక్‌సభలో తాత్కాలిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. సాధారణంగా ఎన్నికలకు ముందు తాత్కాలిక బడ్జెట్‌ను ప్రవేశపెడితే, తర్వాత ఏర్పడే కొత్త ప్రభుత్వం పూర్తిస్థాయి బడ్జెట్‌ను తీసుకురావడం ఆనవాయితీ. (మిగతా 2లో)

నాలుగు నెలలకే ఓట్ ఆన్ అకౌంట్

5న ప్రవేశపెట్టనున్న ఆర్థిక మంత్రి యనమల 7లో

పసిడి @ 34 వేలు

దిల్లీ: పసిడి ధర పైపైకి వెళ్తోంది. బుధవారం 10 గ్రాముల బంగారం ధర రూ.34000 దాటింది. ఈ ఒక్క రోజే దేశ రాజధాని దిల్లీ బులియన్ మార్కెట్‌లో 99.9 శాతం స్వచ్ఛత బంగారం రూ.320 పెరిగి రూ.34,070ని చేరింది. (మిగతా 2లో)



తొలి వాహన రిజిస్ట్రేషన్ ధ్రువపత్రాన్ని ముప్పాళ్ల కల్పనకు అందిస్తున్న మంత్రి అచ్చెన్నాయుడు. చిత్రంలో కృష్ణా జిల్లా జడ్పీ ఛైర్‌పర్సన్ గద్దె అనూరాధ, రవాణాశాఖ కమిషనర్ బాలసుబ్రహ్మణ్యం, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్

వాహనాలన్నింటికీ ఏపీ 39

- ఒకే రాష్ట్రం-ఒకే శ్రేణి విధానాన్ని ప్రారంభించిన మంత్రి అచ్చెన్నాయుడు
- శాశ్వత లైసెన్స్ జారీ మేళాలు నిర్వహిస్తామని వెల్లడి

ఈనాడు డిజిటల్ - అమరావతి

రాష్ట్రంలో కొత్తగా కొనుగోలు చేసే వాహనాలను ఏ జిల్లాలో రిజిస్ట్రేషన్ చేయించినా ఏపీ 39 శ్రేణిలోనే నమోదు చేసే విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమల్లోకి తీసుకొచ్చింది. జిల్లాకో శ్రేణి ప్రకారం కేటాయించే విధానం పూర్తిగా రద్దయింది. ఏకీకృత రిజిస్ట్రేషన్ విధానం అమలుచేయడం దేశంలోనే తొలిసారి కావడం గమనార్హం. 'ఒకే రాష్ట్రం- ఒకే శ్రేణి'(వన్ స్టేట్- వన్ సిరీస్) పేరుతో రూపొందించిన ఈ విధానాన్ని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి అచ్చెన్నాయుడు బుధవారం విజయవాడలో ప్రారంభించారు. కొత్త విధానం ప్రకారం రాష్ట్రంలో రిజిస్ట్రేషన్ చేసుకునే వాహనాలకు ఏపీ 39 శ్రేణిలోనే సంఖ్యను కేటాయిస్తారు. ఈ విధానంలో నమోదయిన తొలి వాహన రిజిస్ట్రేషన్ ధ్రువపత్రాన్ని (ఏపీ 39ఏ 0002) విజయవాడకు చెందిన ముప్పాళ్ల కల్పనకు మంత్రి అందించారు. ఏపీ 39ఏ 001 ఫ్యాన్సీ నెంబర్ కావడం వల్ల రవాణాశాఖ దాన్ని ఇ- వేలానికి పెట్టారు. (మిగతా 2లో)



వస్తే వెళ్లని వసంతం!

- భారత ఆధ్యాత్మిక ప్రపంచంలో ఆయనో వేగు చుక్క. వివేకానందుడి వంటి శిష్యుణ్ణి తయారు చేసిన మహా గురువు. ఆయన జీవన గమనమే బోధనలుగా మారిన వైనం అనితర సాధ్యం. వేదాంతానికి కొత్త దిశానిర్దేశం చేసిన ఆయన ప్రతి వాక్కు వెనకా ఉన్న సంఘటనలు మానవాళికి జీవన సూత్రాలుగా మారిన తీరు అమోఘం.
- ధర్మస్థలిలో ఉన్న బాహుబలి విశేషాలేంటి?
- తూకం తప్పితే ఏమవుతుందో తెలుసా?

నేటి మకరందంలో

10న గుంటూరుకు ప్రధాని మోదీ



16న విశాఖకు రాక

కన్నా లక్ష్మీనారాయణ వెల్లడి 5లో

గడ్డకట్టిన అమెరికా

కనీవినీ ఎరుగని శీతల గాలులతో అమెరికా వణికిపోతోంది. మామూలుగానే శీతాకాలంలో చల్లగా ఉండే దేశం ఈసారి గడ్డకట్టుకుపోతోంది. పోలార్ వొర్టెక్స్ ప్రభావం కారణంగా ఆర్కిటిక్ ప్రాంతం నుంచి వీస్తున్న గాలులతో అనేక రాష్ట్రాల్లో ఉష్ణోగ్రతలు మైనస్ 65 డిగ్రీల ఫారిన్‌హీట్ (మైనస్ 53 డిగ్రీల సెల్సియస్) వరకు పడిపోయాయి.



ఉష్ణోగ్రతలు పడిపోవడంతో ఇల్లినాయిస్‌లోని మిషిగన్ సరస్సులో గడ్డకట్టిన నీరు

2300 రద్దయిన విమానాలు


మైనస్ 65 డిగ్రీల ఫారిన్‌హీట్: కొన్ని ప్రాంతాల్లో ప్రస్తుత ఉష్ణోగ్రత

కారణం: ఆర్కిటిక్ గాలులు

ఎక్కువ ప్రభావం ఎక్కడెక్కడ?: ఇల్లినాయిస్, మిషిగాన్, విస్కాన్సిన్ (ఈ మూడు చోట్ల గవర్నర్లు అత్యవసర పరిస్థితి ప్రకటించారు.) షికాగో (మైనస్ 33 డిగ్రీల సెల్సియస్), డెట్రాయిట్ (మైనస్ 26 డిగ్రీల సెల్సియస్).

ప్రభావం ఎందరిపై?: 9 కోట్ల మంది మీద

ఆర్కిటిక్ గాలుల గమనం ఇలా..



పోలార్ వొర్టెక్స్ స్థిరంగా ఉన్నప్పుడు శీతల గాలులు ఇలా నియంత్రణలో ఉంటాయి.

స్థిరంగా లేనప్పుడు శీతల పవనాలు దక్షిణం వైపు, వెచ్చని గాలులు ఉత్తరం వైపు కదులుతాయి


మృతులు: నలుగురు

ప్రభుత్వ చర్యలేమిటి?

- అత్యవసర ఆశ్రయ కేంద్రాల ఏర్పాటు
- విద్యా సంస్థలకు సెలవులు
- కొన్ని రాష్ట్రాల్లో ప్రభుత్వ కార్యాలయాలూ మూసివేత
- రైళ్ల రాకపోకలకు వీలుగా పట్టాలపై మంటలు!

- పూర్తి వివరాలు 14లో

ఇదీ సంగతి!



నిరసన కాదంటే వినట్లేదు. నా జుట్టు నల్లగా ఉందని గొరుగుతున్నారు.

అమరావతి చల్లచల్లగా..

- పైప్‌లైన్ ద్వారా ఏసీ సరఫరా
- ఏర్పాటుకు సీఆర్‌డీఏ సమగ్ర ప్రణాళిక
- ఫిబ్రవరి మొదటి వారంలో సీఎం శంకుస్థాపన
- దేశంలోనే మొదటి భారీ యూనిట్

ఈనాడు - అమరావతి

రాజధాని అమరావతిలో అతి పెద్ద కేంద్రీకృత శీతలీకరణ వ్యవస్థ (డిస్ట్రిక్ట్ కూలింగ్ సిస్టమ్-డీసీఎస్)ను ఏర్పాటు చేయనున్నారు. ప్రభుత్వ కార్యాలయాలు, వాణిజ్య సముదాయాలు, నివాస గృహాలకు ఈ విధానంలో భాగంగా ఏసీ సదుపాయాన్ని కల్పించేందుకు సీఆర్‌డీఏ ప్రణాళికలు రూపొందిస్తోంది. పరిపాలన నగరంలో 40,000 టన్నుల సామర్థ్యంగల యూనిట్టును నెలకొల్పడానికి యూఏఈకి చెందిన తబ్రీద్ సంస్థను ఎంపిక చేసింది. దీనికి ఫిబ్రవరి మొదటివారంలో సీఎం చంద్రబాబు శంకుస్థాపన చేయనున్నారు. రూ.260కోట్లతో రెండున్నర ఎకరాల్లో ఏర్పాటయ్యే ఈ వ్యవస్థ దేశంలోనే పెద్దది. ప్రస్తుతం గుజరాత్‌లోని గిఫ్ట్‌సిటీలో ఐదు వేల టన్నుల సామర్థ్యంగల ఒక యూనిట్ ఉంది.



"ప్రతి ఇంటికీ ఏసీ మెషీన్లు పెట్టుకోవాల్సిన అవసరం లేకుండా... కొన్నిచోట్ల పైప్‌లైన్ల ద్వారా మంచి నీరు, వంట గ్యాస్ సరఫరా చేస్తున్న విధానంలోనే చల్లని గాలిని కూడా పంపిస్తే.. ఎంతో బాగుంటుంది కదా! రాజధాని అమరావతిలో ఇలాంటి సదుపాయమే అందుబాటులోకి రానుంది."

కేంద్రీకృత శీతలీకరణ వ్యవస్థ ఉంటే..!

సాధారణంగా మనం పెట్టుకునే ఏసీల్లో రెండు యూనిట్లు.. ఒకటి ఇంటి లోపల (ఇండోర్), మరొకటి వెలుపల (అవుట్‌డోర్) ఉంటాయి. కేంద్రీకృత శీతలీకరణ వ్యవస్థ (డీసీఎస్)లో భాగంగా ప్రతి ఏసీకి విడివిడిగా అవుట్‌డోర్ యూనిట్లు పెట్టుకోవాల్సిన అవసరం లేదు. అన్నిటికీ కలిపి ఒకే యూనిట్‌ను ఏర్పాటు చేస్తారు. అక్కడి నుంచి పైప్‌లైన్ల ద్వారా ప్రతి ఇంటికీ 'ఏసీ' వ్యవస్థను ఏర్పాటుచేస్తారు. (మిగతా 12లో)



కృష్ణమ్మ తీరాన కలియుగ వైకుంఠం

- రూ.150 కోట్లతో వేంకటేశ్వర ఆలయం 12లో
- వచ్చే ఏడాది మార్చినాటికి పూర్తి చేయడం లక్ష్యం
- నేడు సీఎం చేతుల మీదుగా భూకర్షణ, బీజావాపనం

తాత్కాలిక పద్దే

(మొదటి పేజీ తరువాయి)

మోదీ ప్రభుత్వం ఇందుకు భిన్నంగా పూర్తిస్థాయిలో సాధారణ బడ్జెట్‌ను తీసుకురానుందంటూ ఇటీవల మీడియాలో కథనాలొచ్చాయి. దీనికి తోడు... కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే 2019-20 బడ్జెట్‌ను 'సాధారణ బడ్జెట్'గానే పేర్కొనాలంటూ వాణిజ్య శాఖ బుధవారం వాట్సాప్‌లో మీడియాకు సందేశం పంపింది. దీంతో అసలు బడ్జెట్ ఎలా ఉండనుందన్న దానిపై గందరగోళం ఏర్పడింది. ఈ క్రమంలో ఆర్థికశాఖ అధికారులు వివరణ ఇస్తూ 'మధ్యంతర బడ్జెట్'ను మాత్రమే ప్రభుత్వం ప్రవేశపెడుతుందని పేర్కొనడంతో స్పష్టత వచ్చింది. లోక్‌సభ వెబ్‌సైట్‌లోని తాత్కాలిక దైనందినిలో కూడా దీనిని తాత్కాలిక బడ్జెట్‌గానే పేర్కొన్నారు.

కేటాయింపులు ఏడాదికి.. వ్యయాలు నాలుగు నెలలకు

అధికారవర్గాల కథనం ప్రకారం...బడ్జెట్‌లో కేటాయింపులు మొత్తం సంవత్సరానికి, వ్యయాలు నాలుగు నెలలకు ఉండేలా వివరాలను పొందుపరుస్తారు. 4 నెలల కోసమే ఓట్ ఆన్ అకౌంట్ రూపంలో అనుమతి పొందుతారు. గురువారం రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఉభయసభలను ఉద్దేశించి ప్రసంగించడంతో బడ్జెట్ సమావేశాలు ప్రారంభమవుతాయి. అయితే ఈసారి ఆర్థిక సర్వేను సభ ముందు ఉంచరు.

'భిన్నంగా ఉంటుంది'...

బడ్జెట్‌పై స్పష్టత వచ్చినా దీంట్లోని అంశాలు ఎలా ఉంటాయన్నదానిపై ఊహాగానాలు సాగుతున్నాయి. కేవలం ఆదాయ-వ్యయాలకు పరిమితం కారని, ఎన్నికల దృష్ట్యా జనాకర్షక పథకాలను ప్రకటిస్తారన్న అభిప్రాయం బలంగా వ్యాపించింది. ఇటీవల తన వద్దనున్న ఆర్థికశాఖను పీయూష్ గోయల్‌కు అప్పగించే సమయంలో కేంద్ర మంత్రి అరుణ్ జైట్లీ మాట్లాడుతూ... ఫిబ్రవరి 1న ప్రవేశపెట్టే బడ్జెట్ 'ఓట్-ఆన్-అకౌంట్'కు భిన్నంగా ఉండనుందని వ్యాఖ్యానించారు. వ్యవసాయ రంగానికి ఊతమిచ్చే చర్యలతో పాటు, రైతులకు ఉపశమనం కలిగించే ఆర్థిక 'ప్యాకేజీ'లు ఈసారి బడ్జెట్‌లో ఉంటాయని అంతకుముందు కూడా ఆయన వెల్లడించారు. వ్యవసాయశాఖ మంత్రి రాధా మోహన్‌సింగ్ సైతం ఇదే విషయాన్ని సూచనప్రాయంగా చెప్పారు. చిన్న, సన్నకారు రైతులు ఎదుర్కొంటున్న ఆదాయ లోటు సమస్యను పరిష్కరించేందుకు వ్యవసాయశాఖ కూడా పలు ప్రతిపాదనలు చేస్తూ కేబినెట్ నోట్‌ను సిద్ధం చేసింది. సాగుకు ఆర్థిక సాయం, వడ్డీ మాఫీ, పన్ను రాయితీలు వంటివి ఇందులో ఉన్నాయి.

తాత్కాలిక బడ్జెట్ అంటూ ఏమీ లేదు: విజయ్ గోయల్

పార్లమెంటు సమావేశాల ప్రారంభానికి ముందు సంప్రదాయం ప్రకారం స్పీకర్ సుమిత్రా మహాజన్ అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్లమెంటరీ వ్యవహారాలశాఖ సహాయ మంత్రి విజయ్ గోయల్ మాట్లాడుతూ.. రాజ్యాంగంలో తాత్కాలిక బడ్జెట్, ఓట్-ఆన్-అకౌంట్ వంటి నిబంధనలేమీ లేవన్నారు. దీనిపై కాంగ్రెస్ పక్ష నేత మల్లికార్జున ఖర్గే సున్నితంగా అభ్యంతరం తెలిపారు. పార్లమెంటరీ సంప్రదాయాలకు విరుద్ధంగా ఎన్నికలకు ముందు పూర్తిస్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెడితే మాత్రం తాము తీవ్రంగా వ్యతిరేకిస్తామని తెలిపారు. స్పీకర్‌ను ఉద్దేశించి మాట్లాడుతూ "మేడం! మేం వ్యతిరేకిస్తే మీరు ఆగ్రహించకూడదు" అని అన్నారు.



బడ్జెట్ సమావేశాలకు ముందుగా దిల్లీలోని పార్లమెంటుహౌస్‌లో వివిధ పార్టీల నాయకులతో మాట్లాడుతున్న లోక్‌సభ స్పీకర్ సుమిత్రా మహాజన్

చిరస్మరణీయంగా మిగిలిపోవాలి: స్పీకర్

లోక్‌సభ చివరి సమావేశాలు కావడంతో చిరస్మరణీయంగా నిలిచిపోయాలా సభ్యులు వ్యవహరించాలని స్పీకర్ సుమిత్రా మహాజన్ కోరారు. రైతుల సమస్యలపై చర్చలు జరగాలని అన్ని పార్టీల సభ్యులు కోరారని చెప్పారు.

ఈ ప్రభుత్వానికి ఇవే చివరి సమావేశాలు కావడంతో అధికారపక్షం, విపక్షాల మధ్య హోరాహోరీగా వాదోపవాదాలు జరిగే అవకాశముంది. రఫేల్ కుంభకోణంతో సహా, రైతుల సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రతిపక్షాలు ఇరుకునపెట్టే సూచనలున్నాయి. అయోధ్యలో వివాదాస్పదం కాని భూమిని సొంతదారులకు అప్పగించాలన్న ప్రభుత్వ నిర్ణయంపైనా విమర్శలు చేయనున్నాయి. బడ్జెట్‌లో ప్రజాకర్షక పథకాలను ప్రవేశపెడితే తీవ్రంగా వ్యతిరేకించనున్నాయి. ఫిబ్రవరి 13వరకు జరగనున్న ఈ సమావేశాల్లో ప్రభుత్వం ముమ్మారు తలాక్ నిషేధం, పొరుగు దేశాల్లోని మైనార్టీలకు పౌరసత్వం కల్పించే బిల్లులను ప్రవేశపెట్టే అవకాశం ఉంది. జాతీయ వైద్య మండలి బిల్లు, ఎన్ఆర్ఐలకు పరోక్ష ఓటింగ్ హక్కు కల్పించే బిల్లులు కూడా పార్లమెంటు పరిశీలనలోకి రానుంది.

కార్యకర్తల సంక్షేమానికి 200 కోట్లు!

- పని తీరు ఆధారంగా ప్రోత్సాహం
- ఎన్నికల మిషన్-2019 టెలికాన్ఫరెన్స్‌లో చంద్రబాబు

ఈనాడు, అమరావతి: 'తెదేపా కార్యకర్తలను ఆర్థికంగా పైకి తెచ్చే కార్యక్రమం చేపడతామని పార్టీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారు. ఇందుకు ఏడాదికి రూ.100కోట్ల నుంచి రూ.200కోట్లు ఖర్చు పెడతామని ఆయన స్పష్టం చేశారు. ఎన్నికల మిషన్-2019లో భాగంగా బుధవారం తెదేపా ప్రజాప్రతినిధులు, బూత్ కన్వీనర్లు, పార్టీ బాధ్యులతో చంద్రబాబు టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. నేరుగా మాట్లాడి వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. 'కష్టాలు ఎదురవుతున్నా యజ్ఞంలా రాష్ట్రాన్ని అభివృద్ధి చేశాం, బ్రహ్మాండమైన ఫలితాలు వస్తాయి' అంటూ ఆశాభావం వ్యక్తం చేశారు. మానవత్వం ఉండే ప్రతి వ్యక్తీ మనకే ఓటేయాలనే భావన ప్రజల్లోకి తీసుకొస్తే ఎన్నిక ఏకపక్షమే అవుతుందంటూ దిశానిర్దేశం చేశారు. 'తెలంగాణలో ఏమీ చేయకుండానే అన్ని సీట్లు వచ్చాయి.. మాటలు చెప్పి ఓట్లడిగారు.. మనం పనులు చేసి ఓట్లు అడుగుతున్నాం.. ఒక్క సీటు కూడా అవతలి వాళ్లకు వెళ్లకూడదు' అంటూ స్పష్టం చేశారు.

మోదీ కుట్రలను కన్నా అమలుచేస్తున్నారు

మోదీ గందరగోళంలో ఉన్నాడు.. ప్రభుత్వం ఏం చేయలేదు, నిరుద్యోగ సమస్య పెరిగింది.. అని చైనా అధికారిక మీడియా చెప్పింది. ప్రస్తుతం దేశంలో ఉన్న పరిస్థితికి ఇదే నిదర్శనం. జగన్, మోదీ కుట్రలను భాజపా రాష్ట్ర అధ్యక్షుడు కన్నా అమలుచేస్తున్నారు. ఏపీ హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం వేశారు. 16 ఏళ్లలో ఆయన నాపై మూడు పిటిషన్లు వేశారు. సుప్రీంకోర్టు, హైకోర్టుల్లో వైఎస్ స్వయంగా 13 పిటిషన్లు, ఆయన భార్య, అనుచరులతో 50 వేయించారు. అన్నీ డిస్మిస్ అయ్యాయి. పోలవరం, పట్టిసీమ, అమరావతికి అడుగడుగునా అడ్డు పడుతున్నారు. ప్రజల్లో మనల్ని ఏమీ చేయలేక ఎన్నికల నేపథ్యంలో దుర్మార్గమైన కార్యక్రమాలు చేస్తున్నారు.

రాష్ట్రం కోసం పోరాడాలంటే జంకెందుకు?

ప్రత్యేక హోదా కోసం ఉండవల్లి అరుణ్‌కుమార్ పెట్టిన సమావేశానికి కూడా జగన్మోహన్‌రెడ్డి రాలేదు. తెదేపా, జనసేన, మిగిలిన పార్టీలన్నీ వచ్చినా 'మేం రాలేం. వారి మధ్యలో కూర్చోలేం'.. అని సిగ్గులేకుండా మాట్లాడుతున్నారు. జైలుకు పోవటానికి జంకు లేదు కానీ, రాష్ట్రం కోసం పోరాడటానికి మాత్రం జంకుతున్నారు. ఇవన్నీ ప్రజల్లోకి తీసుకెళ్లాలి.

కరవు నిధుల విడుదలలో వివక్ష

కరవు నిధుల విడుదలలోనూ అన్యాయం జరిగింది. మహారాష్ట్రకు రూ.4,717కోట్లు, కర్ణాటకకు రూ.949 కోట్లు, ఏపీకి రూ.900 కోట్లు ఇచ్చారు. అడుగడుగునా వివక్ష చూపిస్తున్నారు. దీన్ని ఎండగట్టాలి. తిత్లీ తుపాను సమయంలోనూ అన్యాయం జరిగింది. పెథాయ్ తుపానుకూ ఏమీ ఇవ్వలేదు.

పెద్దకొడుకుగానే పింఛన్లు

శ్రీకృష్ణదేవరాయలు, కాటన్, ఎన్టీఆర్, అంబేడ్కర్ తదితరులను గుర్తు పెట్టుకుంటాం.. అలాగే మనపైనా గౌరవం పెరగాలి. బాధ్యత కలిగిన పెద్దకొడుగ్గా అందరికీ పింఛన్లు ఇస్తున్నా. అన్నగా డ్వాక్రా మహిళలను, రైతుగా రైతులను ఆదుకుంటున్నా. కుటుంబ పెద్దగా పిల్లలకు ఉద్యోగాలు ఇప్పిస్తున్నా. నైపుణ్య శిక్షణ, నిరుద్యోగ భృతి కల్పిస్తున్నా.

అందుకే వారికి పాదాభివందనం..

చెర్లోపల్లిలో ఒక తల్లి రూ.50వేల పింఛను డబ్బు తెచ్చి నాకిచ్చి రాజధాని కట్టమని ఆశీర్వదించింది. కాకినాడలో విశ్రాంత ముస్లిం మహిళ నా బాధ్యతగా చేస్తున్నానని పింఛను సొమ్ము ఇచ్చింది. కృష్ణా జిల్లాలో ఎకరా అమ్మేసి ఆ సొమ్మంతా పోలవరానికి ఇస్తామని ఓ బాలిక ముందుకొచ్చింది. అది వారి సంస్కారం. ఈ స్ఫూర్తి అందరిలో పెంచాలి. అప్పుడు మనకిక తిరుగుండదు. మరచిపోతే మనుగడ ఉండదు. నేనెవరికీ పాదాభివందనం చేయను. . మనుషుల్లో దేవుడ్ని, మానవత్వం, స్ఫూర్తి చూసినప్పుడు పాదాభివందనం చేస్తాను. అందుకే కాకినాడ, చెర్లోపల్లిలో చేశాను.

పనితీరు ఆధారంగా పదవులు

టెలికాన్ఫరెన్స్‌లో పాల్గొన్న 50వేల మంది ముఖ్య నాయకులు రాష్ట్రాన్ని నడిపించేవారే. ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉందాం. పనితీరు ఆధారంగా సరైన మనిషికి సరైన స్థానం కల్పిస్తాం. ఎంపీ నుంచి వార్డు సభ్యులు, నామినేటెడ్ పదవులు అన్నిటికీ సరైన నాయకత్వం ఇవ్వగలిగిన వారినే ఎంపిక చేసుకుంటాం. బూత్ కమిటీ, పంచాయతీల్లో ఎంత శాతం వచ్చింది? అసెంబ్లీ, పార్లమెంటులో ఎంత మెజార్టీ సాధించాం.. వంటి వివరాల ఆధారంగానే గుర్తింపు ఇస్తాం. వారినే ముందుకు తీసుకెళ్తాం. కులాలు, మతాల వారీగా ప్రాధాన్యం ఇస్తాం. పార్టీని శాశ్వతంగా తిరుగులేని శక్తిగా తయారుచేసుకుందాం.

దిల్లీలో సీఎం ధర్మపోరాట దీక్ష 11న

ఈనాడు, అమరావతి: ప్రత్యేకహోదా, విభజన హామీల సాధనకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఫిబ్రవరి 11న దిల్లీలో 'ధర్మపోరాటం' పేరుతో ఒక రోజు దీక్ష చేపట్టనున్నట్లు మంత్రి కాలవ శ్రీనివాసులు వెల్లడించారు. సచివాలయంలో బుధవారం ప్రభుత్వం నిర్వహించిన అఖిలపక్ష సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ దీక్షకు అన్ని ప్రజా, ఉద్యోగ సంఘాలు, ప్రత్యేకహోదా సాధన సమితి ప్రతినిధులు, అఖిలపక్షానికి వచ్చిన వివిధ రాజకీయ పార్టీల నేతలు హాజరుకానున్నారని వెల్లడించారు. దిల్లీ వీధుల్లో నిరసన గళాన్ని వినిపించేందుకు సీఎంకు బాసటగా నిలుస్తామని సమావేశంలో అందరూ సంఘీభావం ప్రకటించారని వివరించారు. చర్చలు అర్థవంతంగా జరిగాయని, ఐక్య ఉద్యమాన్ని నిర్మించాల్సిన అవసరం ఉందని వక్తలు అభిప్రాయపడ్డారని చెప్పారు. దిల్లీలో దీక్షను ఏపీ భవన్ వద్దా? లేక మరొక చోట నిర్వహించాలా అన్నది ఇంకా నిర్ణయించలేదన్నారు. ముఖ్యాంశాలిలా...

- ఫిబ్రవరి 2నుంచి రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు
- 11న దిల్లీలో సీఎం చంద్రబాబు 'ధర్మపోరాటం' ఒకరోజు దీక్ష
- 12న ముఖ్యమంత్రి నాయకత్వంలో రాష్ట్రపతి కోవింద్‌ను కలుస్తారు.
- ఈ కార్యక్రమాలకు అన్ని రాజకీయపార్టీలను ఆహ్వానిస్తారు. దిల్లీలోని తెలుగు సంఘాలు పాల్గొనేలా కోరుతారు.
- ప్రత్యేకహోదా-విభజన హామీల సాధన ఐక్యకార్యాచరణ సమితి ఏర్పాటు. ఐకాస తరపున నిరసనల కార్యక్రమాల కార్యాచరణను రూపొందిస్తారు.
- ఐకాసలో మంత్రులు అచ్చెన్నాయుడు, నక్కా ఆనందబాబు, కాలవ శ్రీనివాసులు, ఏపీ ఎన్‌జీవో సంఘం అధ్యక్షుడు చంద్రశేఖరరెడ్డి, ఏపీ ఐకాస అమరావతి ఛైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు, ఏపీ సచివాలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు మురళీకృష్ణ, ఏపీ ఎన్‌జీవో సంఘం మాజీ అధ్యక్షుడు అశోక్‌బాబు, మరికొందరు ఉంటారు.

వాహనాలన్నింటికీ ఏపీ 39

(మొదటి పేజీ తరువాయి)

మంత్రి మాట్లాడుతూ... కొత్త విధానం ద్వారా రవాణాశాఖకు ఆదాయ మార్గాలు పెరుగుతాయన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎల్ఎల్ఆర్(లెర్నింగ్ లైసెన్స్) జారీ మేళాల తరహాలోనే, శాశ్వత డ్రైవింగ్ లైసెన్స్ జారీ మేళాలు నిర్వహించేందుకు కసరత్తు చేస్తున్నామని ప్రకటించారు. మహిళా భద్రత కోసం రవాణాశాఖ తీసుకొచ్చిన అభయ ప్రాజెక్టును త్వరలోనే ప్రారంభిస్తామన్నారు. వాహన రిజిస్ట్రేషన్ సమయంలో వేలిముద్రలు పడనివారి నుంచి ఐరిష్ తీసుకునే విధానాన్ని తీసుకొస్తామని, రవాణా శాఖకు సంబంధించిన చెల్లింపులు పేటీఎం వంటి యాప్‌ల ద్వారా చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని మంత్రి పేర్కొన్నారు.

పసిడి @ 34 వేలు

(మొదటి పేజీ తరువాయి)

99.5 స్వచ్ఛత పసిడి కూడా ఇదే స్థాయిలో రూ.320 పెరిగి రూ.33,920 వద్ద ముగిసింది. అంతర్జాతీయ సానుకూలతలు పసిడి ధర పరుగులు తీయడానికి కారణమవుతున్నాయి. హైదరాబాద్‌లో 24 క్యారెట్ బంగారం క్రితం ముగింపైన రూ.33980 నుంచి పెరిగి రూ.34,170ని చేరగా.. విజయవాడలో రూ.33520 నుంచి రూ.33500కి తగ్గింది. విశాఖలో రూ.33,820 నుంచి పెరిగి రూ.34,060 వద్ద ముగిసింది.

కేంద్రంపై ఐక్యపోరాటం

- అఖిలపక్ష సమావేశంలో చంద్రబాబు

ఈనాడు – అమరావతి

ప్రత్యేక హోదా, విభజన హామీలు నెరవేరే వరకు అన్ని పక్షాలు, ప్రజలతో కలిసి నిరంతరం ఉద్యమాలు చేస్తామని, కేంద్రంపై ఒత్తిడి తెస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. రాష్ట్రానికి అన్యాయం చేసిన పార్టీకి మనమూ అన్యాయం చేయాలని భాజపాను ఉద్దేశించి అన్నారు. రాజీ పడితే కేసులు తొలిగిస్తారు...ఎదురు తిరిగితే కేసులు పెడతారని కేంద్రంపై ధ్వజమెత్తారు. కేంద్రం పెత్తనం చేస్తానంటే కుదరదని, కేంద్రానికి రాష్ట్రం గుమస్తా కాదని పేర్కొన్నారు. ఇలాంటి కేంద్ర ప్రభుత్వానికి, ప్రధాని మోదీకి తగిన బుద్ధి చెప్పకపోతే మరింత ఇబ్బంది పెడతారన్నారు. తమిళనాడు తరహాలో రాజకీయలకు అతీతంగా రాష్ట్ర ప్రయోజనాల కోసం పోరాటం చేయాల్సిన సమయం ఆసన్నమైందని చంద్రబాబు అన్నారు. బుధవారం సాయంత్రం 3.30 గంటల నుంచి రాత్రి 8.30 వరకు సచివాలయంలో ముఖ్యమంత్రి అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. కొన్ని పార్టీలు హాజరు కాకపోవడంపై మాట్లాడుతూ... ఎన్నికలు ఆసన్నమైనందున కొందరు ఈ సమావేశానికి రాకపోయి ఉండొచ్చని పేర్కొన్నారు. అఖిలపక్ష సమావేశంలో ప్రధాని మోదీపై చంద్రబాబు మరోసారి ఆగ్రహం వ్యక్తం చేశారు. గోద్రా ఘటన సమయంలో... గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్న మోదీ రాజీనామా చేయాలని తాను డిమాండ్ చేశానని, ఆ కోపంతో ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌ను ఇబ్బందులకు గురి చేస్తున్నారని చంద్రబాబు మండిపడ్డారు.

"విభజించి పాలించడం, పార్టీల మధ్య చిచ్చుపెట్టడంలో మోదీ ఘనాపాఠి. మనపైనా అదే ప్రదర్శిస్తున్నారు. కేసీఆర్ నాకంటే తెలివైన వారట. నేను వైకాపా ట్రాపులో పడ్డానట... ఒక ప్రధాని ఇలా మాట్లాడొచ్చా? ప్రత్యేక హోదా, విభజన హామీల కోసం గట్టిగా మాట్లాడితే మన ఎంపీలపై ఈడీ, ఆదాయ పన్ను కేసులు పెట్టారు. ఇదేనా ప్రజాస్వామ్యం? రాష్ట్రానికి చట్టబద్ధంగా రావలసిన నరేగా నిధులు విడుదల చేయకుండా కూలీలను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని కూలీలకు డబ్బులు చెల్లించింది. వాటిని ఇప్పటికీ తిరిగి ఇవ్వలేదు? పోలవరం, విశాఖ రైల్వే జోన్, దుగరాజపట్నం పోర్టు, కడప స్టీల్‌ప్లాంట్ విషయంలోనూ కేంద్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. ఈ కేంద్ర ప్రభుత్వానికి, ప్రధాని నరేంద్ర మోదీకి తగిన బుద్ధి చెప్పాలి. లేకపోతే మరింత ఇబ్బంది పెడతారు. ఇది నా వ్యక్తిగత సమస్య కాదు. రాష్ట్ర ప్రయోజనాల కోసం మోదీతో పోరాడుతున్నా. ఈ విషయాన్ని ప్రజలంతా గమనించాలి. లోటు బడ్జెట్‌లో ఉన్నా ప్రజలెవ్వరికీ నొప్పి తెలియకుండా ఇప్పటి వరకు అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రభుత్వం చేపట్టింది. కేంద్ర ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలను అడ్డుకోవాలి" అని ముఖ్యమంత్రి అన్నారు.



సచివాలయంలో జరిగిన అఖిలపక్ష సమావేశంలో మాట్లాడుతున్న చంద్రబాబు నాయుడు

తెరాసతో కలుస్తారా?

ఇక్కడకొచ్చిన పార్టీలకు రాష్ట్ర ప్రయోజనాలు ముఖ్యమైతే వాళ్లకు (వైకాపాకు) రాజకీయ ప్రయోజనాలే ప్రధానం అని చంద్రబాబు వ్యాఖ్యానించారు. రాష్ట్రానికి అన్యాయం చేస్తున్న తెరాసతో కలిసి వైకాపా ఫెడరల్ ఫ్రంట్‌లో భాగస్వామి అవడం ఎంతవరకు భావ్యమని నిలదీశారు. కేసీఆర్‌కు నిజంగా ఆంధ్రప్రదేశ్‌పై అభిమానం ఉంటే రాయితీలతో కూడిన ప్రత్యేక హోదా సాధనకు సహకరిస్తారా? పోలవరంపై వేసిన కేసులను వెనక్కు తీసుకుంటారా? అని ప్రశ్నించారు.

హక్కులను కాపాడుకుందాం...

"అఖిలపక్ష సమావేశానికి హాజరుకాని మరికొన్ని రాజకీయ పక్షాలకు ఎన్నికల అజెండా వేరుగా ఉండవచ్చు. ఇక్కడకు వస్తే ప్రజల్లో వారి పరపతి తగ్గి, ఓట్లు పోతాయేమోనని అనుకుని ఉండొచ్చు. మరోసారి అన్ని రాజకీయ పక్షాలూ ఐక్య కార్యాచరణ వేదికలో భాగస్వాములవడం కోసం ప్రయత్నిద్దాం. ఇందుకోసం ఒక ఉప కమిటీని ఏర్పాటు చేయండి. వచ్చిన వారందరితో కలిసి ఉద్యమాల రూపంలో కేంద్రంపై ఒత్తిడి తెద్దాం. ఈ కార్యక్రమాలను నిరంతరం కొనసాగించడంతోపాటు ప్రజల్లోనూ చైతన్యం తీసుకురావాల్సిన బాధ్యత మనందరిపైనా ఉంది. ఇందులో భాగంగా ఫిబ్రవరి 11న దిల్లీలో నిర్వహించబోయే దీక్షకు ఐకాసలోని అన్ని పక్షాలనూ రాష్ట్ర ప్రభుత్వ ఖర్చులతోనే తీసుకువెళ్లేందుకు ఏర్పాట్లు చేస్తాం. రాష్ట్రం నుంచి పన్నుల రూపంలో ఏటా రూ.6వేల కోట్ల ఆదాయం పొందుతున్న కేంద్రం... రాష్ట్రానికి తిరిగి నిధులిచ్చేందుకు వచ్చిన ఇబ్బంది ఏమిటి? ఆత్మగౌరవాన్ని చంపుకోవాల్సిన అవసరం మనకెవరికీ లేదు. మన హక్కులను మనం కాపాడుకుందాం. రాజీ ప్రశ్నే వద్దు. రాష్ట్ర విభజన సమయంలో ఉద్యమం మాదిరిగా ఇప్పుడీ ప్రత్యేకహోదా సాధన ఉద్యమం ఉండాలి. తెలుగువారి ఆత్మగౌరవాన్ని కాపాడే విధంగా ఐకాస పనిచేయాలి. ప్రధాని మోదీకి ఎన్నికల్లో ఓటు వేస్తే మనకు మరిన్ని ఇబ్బందులు సృష్టిస్తారు. ఈ విషయాన్ని ప్రజల్లోకి, ప్రత్యేకంగా యువతకు వివరించి వారిలో చైతన్యం తీసుకురావాలి.

రాష్ట్ర విభజన నష్టాలపై ఇప్పటికి మూడు నివేదికలు వచ్చాయి. కేంద్రం నుంచి రావాల్సిన నిధులు రూ.74,500 కోట్లు అని పవన్ కల్యాణ్, రూ.85వేల కోట్లు రావాలని లోక్‌సత్తా అధినేత జయప్రకాష్ నారాయణ, ప్రత్యేక నిపుణుల బృందంతో అధ్యయనం చేయిస్తే రూ.1,16,698 కోట్లు అని తేలింది. వీటిపై ప్రత్యేకంగా ప్రధానికి నేను లేఖ రాశాను, ఇప్పటివరకూ స్పందన లేదు. ఉండవల్లి అరుణ్‌కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన అఖిలపక్షానికి ప్రభుత్వం తరపున ఇద్దరు మంత్రులు పంపాం. ప్రత్యేకహోదా విభజన హామీల సాధన కోసం ఎవరెలాంటి పోరాటం చేసినా కలిసి వెళ్లాలని నిర్ణయించాం. ఫిబ్రవరి 1న చలసాని ఆధ్వర్యంలో బంద్‌కు పిలుపునిస్తే దానికీ సంఘీభావం తెలిపాం. దిల్లీలో నిర్వహించబోయే దీక్షతో ఆంధ్రప్రదేశ్‌తో అనవసరంగా పెట్టుకున్నామన్న భయం కేంద్ర పాలకుల్లో కలిగేలా చేద్దాం.

ఉద్యమ కేసుల తొలగింపుపై నేడు చర్చ...

సమైక్యాంధ్ర ఉద్యమంలో పాల్గొన్న వారిపై నమోదు చేసిన పోలీసు కేసులను తొలగించడంపై గురువారం రాష్ట్రమంత్రిమండలి సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకుంటాం. దీనిపై కోర్టులో కొన్ని కేసులు పెండింగులో ఉన్నాయి. కేసుల తొలగింపునకు అవసరమైతే ప్రత్యేకచట్టాన్ని తీసుకువస్తాం" అని చంద్రబాబు అన్నారు.

> **దేశంలో రెండే కూటములు**
>
> "దేశంలో రెండే కూటములున్నాయి. భాజపా కూటమి ఒకటి, మరొకటి భాజపా వ్యతిరేక కూటమి. మరి ఫెడరల్ ఫ్రంట్‌కు అవకాశం ఎక్కడ? మంగళవారం నాటి ఉండవల్లి అరుణ్ కుమార్ సమావేశానికి వైకాపా ఎందుకు రాలేదు. ఈ వైఖరి వల్ల రాష్ట్రానికి ఏం ప్రయోజనం? ఈ రోజు అఖిలపక్ష భేటీకి రాని పార్టీలను కూడా ఐకాసలో భాగస్వాములవమని పిలవండి. వారి వైఖరిలో మార్పు వస్తే సరే లేదంటే వారి సంగతి ప్రజలే చూసుకుంటారు. నన్ను దెబ్బతీసేందుకు కన్నా లక్ష్మీనారాయణతో మోదీ నాపై కేసులు కేసులు వేయిస్తున్నారు. ఫిబ్రవరి 1న బంద్‌లో నేరుగా పాల్గొనలేం కాబట్టి...సంఘీభావంగా ఎమ్మెల్యేలు, మంత్రులు నల్ల బ్యాడ్జీలతో అసెంబ్లీకి హాజరవుతాం."
>
> –చంద్రబాబు

దీక్షకు అందర్నీ ఆహ్వానించండి

దిల్లీలో సీఎం చేయబోయే దీక్షకు అన్ని రాజకీయ పక్షాలనూ ఆహ్వానించాలి. జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ చివరి క్షణంలో సమాచారం ఇవ్వడం వల్లే ఈ భేటీకి రాలేకపోయానని ప్రకటించారు. రాష్ట్రపతి వద్దకు కూడా వెళదామని గతంలో అంటే మీరు (ముఖ్యమంత్రినుద్దేశించి) పట్టించుకోలేదు. ఇప్పుడైనా అందరినీ కలుపుకొని పోరాటాన్ని ముందుకు తీసుకువెళ్లాలి. మా మద్దతు పూర్తిగా ఉంటుంది.

– చలసాని శ్రీనివాస్, ప్రత్యేకహోదా, విభజన హామీల సాధన సమితి అధ్యక్షుడు

అఖిలపక్షంలో ఎవరు ఏమన్నారంటే...

- రాష్ట్ర ప్రభుత్వం చెప్పే లెక్కలనే కేంద్రం ప్రామాణికంగా తీసుకోవాలి. రాష్ట్రానికి కేంద్రం న్యాయం చేసేంతవరకూ రాష్ట్రం చేసే పోరాటానికి మా మద్దతుంటుంది. మా పార్టీ ఎంపీలు, ప్రతినిధులు కూడా దిల్లీ దీక్షలో కూర్చుంటాం.
  –పి.వెంకట రామారావు, ఆమ్ ఆద్మీ పార్టీ
- విభజన అంశాలపై మాట్లాడే ప్రతి ఒక్కరికీ మా పార్టీ ఇచ్చిన నివేదిక ప్రామాణికం. కేంద్రం రాష్ట్రంపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందనేందుకు మా నివేదిక ఒక ఉదాహరణ.
  –ఉప్పలపాటి మాచిరాజు, లోక్‌సత్తా
- అసెంబ్లీకి వచ్చి ప్రజా సమస్యలపై మాట్లాడాల్సిన ప్రతిపక్ష నేత జగన్... పాదయాత్రతో వాటిని పక్కదారి పట్టించారు. అఖిలపక్ష సమావేశానికి ఆయన రాకపోవడం ప్రజాస్వామ్యానికి మాయని మచ్చ.
  –శివనాగేశ్వరరావు, రిపబ్లికన్ పార్టీ ప్రతినిధి
- ఉద్యమాన్ని రాజకీయకోణంలో చూస్తే పరిష్కారం దొరకదు. దిల్లీలో గళం ప్రతిధ్వనించాలి.
  –సుందర రామరాజు, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ ప్రతినిధి
- ముఖ్యమంత్రి చేస్తున్న ఉద్యమానికి పూర్తిగా మద్దతునిస్తున్నాం. ఆయన నాయకత్వాన్ని బలపర్చకపోతే రాష్ట్రం తీవ్రంగా నష్టపోతుంది.
  –జానకి రాములు, ఆర్ఎస్‌పీ ప్రతినిధి
- దిల్లీలో ముఖ్యమంత్రి చేసే దీక్షకు ఉద్యోగుల మద్దతు ఉంటుంది. వేలాదిగా వెళ్లేందుకు మేమంతా సిద్ధంగా ఉన్నాం. రాష్ట్ర హక్కులు సాధించేంతవరకూ ప్రభుత్వానికి సహకరిస్తాం.
  –ఏపీ ఎన్జీవో అధ్యక్షుడు చంద్రశేఖరరెడ్డి
- ఫిబ్రవరి 1 బంద్‌కు సంఘీభావంగా సచివాలయంలో ఉద్యోగులంతా ప్రదర్శన చేస్తాం. ప్రభుత్వ కార్యకలాపాలకు ఇబ్బంది లేకుండా మా ఉద్యమం ఉంటుంది.
  –యు.మురళీకృష్ణ, సచివాలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు.
- విభజన హామీల సాధన విషయంలో ప్రజలు, ఉద్యోగులు, ప్రజా సంఘాలు కసితో ఉన్నాయి. అందరిని కలుపుకొని పోరాడితే మంచి ఫలితాలొస్తాయి.
  –బొప్పరాజు వెంకటేశ్వర్లు, అమరావతి ఐకాస ఛైర్మన్

> ఈనాడు 1869 - 2019 మహాత్ముడి 150వ జయంతి వేడుకలు
>
> **సప్త ప్రమాదాలు**
>
> పని చెయ్యకుండా దక్కే సంపద
> వివేకం కొరవడిన వినోదం
> మానవత్వం మృగ్యమైన సైన్స్
> వ్యక్తిత్వం లోపించిన విజ్ఞానం
> సూత్రబద్ధత లేని రాజకీయం
> నీతినియమాల్లేని వ్యాపారం
> త్యాగబోధ మరిచిన మతం...
> ..ఈ ఏడూ మానవాళి మనుగడకు పెను ప్రమాదాలు!
>
> – మహాత్మా గాంధీ

గ్రహం అనుగ్రహం

31–1–2019 గురువారం

శ్రీ విళంబి నామ సం॥ ఉత్తరాయణం
హేమంత రుతువు; పుష్య మాసం; బహుళ పక్షం
ఏకాదశి: రా. 7.31 తదుపరి ద్వాదశి
జ్యేష్ఠ నక్షత్రం: రా. 9.13 తదుపరి మూల
అమృత ఘడియలు: మ. 12.05 నుంచి 1.44 వరకు
వర్జ్యం: తె. 5.41 నుంచి
దుర్ముహూర్తం: ఉ. 10.22 నుంచి 11.07 తిరిగి మ. 2.51 నుంచి 3.36 వరకు
రాహుకాలం: మ. 1.30 నుంచి 3.00 వరకు
సూర్యోదయం: ఉ.6-37; సూర్యాస్తమయం: సా.5-51

చలి - పులి

ప్రాంతం	కనిష్ఠ	గరిష్ఠ
మెదక్	5.1	32.1
ఆదిలాబాద్	6.6	24.6
రామగుండం	8.6	27.0
హైదరాబాద్	9.3	28.0
గుంటూరు	11.8	29.4
శ్రీకాకుళం	15.0	26.0
కర్నూలు	15.2	30.0
అనంతపురం	16.7	29.9
విజయవాడ	16.9	29.1
రాజమహేంద్రవరం	17.0	31.0
తాడేపల్లిగూడెం	17.5	25.1
ఒంగోలు	17.5	31.7
తిరుపతి	18.0	30.0
కడప	18.0	31.0
నెల్లూరు	18.0	31.0
నరసాపురం	18.5	28.0
విశాఖపట్నం	20.0	28.0

బెజవాడ బేజారు


- నగరపాలికను వెన్నాడుతున్న ఆర్థిక కష్టాలు
- వచ్చే ఆదాయాన్నీ దోచేస్తున్న ఇంటిదొంగలు

నవ్యాంధ్ర రాజధాని పరిధిలోకి చేరాక విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్(వీఎంసీ) రూపురేఖలు సాంతం మారతాయని ఆశించారంతా. కానీ నగరపాలిక ప్రస్తుతం ఆర్థిక సమస్యలతో కొట్టుమిట్టాడుతోంది. సర్కారు సాయం కోసం ఎదురుచూస్తోంది. సమకూరే ఆదాయం సిబ్బంది జీతభత్యాలకు సరిపోతుండటంతో అభివృద్ధి శేషప్రశ్నగా మిగులుతోంది.



మౌలిక వసతులు కొంతమేరే..

విజయవాడ నగరపాలిక మూడు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో విస్తరించి ఉంది. శాసనసభ్యులు, ఎంపీల నిధుల వినియోగంతో కొంతమేర మౌలిక వసతులు సమకూరుతున్నాయి. కృష్ణా పుష్కరాలకు ప్రత్యేకంగా రూ.170కోట్లు విడుదల చేశారు. మరో రూ.100కోట్ల వరకు అందాల్సి ఉంది. స్థానిక సంస్థల ఉద్యోగుల వేతనాల చెల్లింపు విషయంలో విజయవాడ, విశాఖపట్నం, గ్రేటర్ హైదరాబాద్‌లను మినహాయిస్తూ ఉమ్మడి రాష్ట్రంలోనే ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. వాటి ఆదాయం ఘనంగా ఉండటం అందుకు నేపథ్యమైంది. 2009 నుంచి దీన్ని అమలుచేస్తున్నారు. మరోవంక.. 2013 నుంచి పురపాలక ఉపాధ్యాయులకు 010 పద్దు కింద ప్రభుత్వమే వేతనాలు చెల్లిస్తోంది. ఇబ్బందుల్లో ఉన్నా వీఎంసీ వీటిని భరించాల్సి వస్తోంది.



తప్పని ఆపసోపాలు..

- జీఎస్టీ వచ్చాక వీఎంసీకి వినోద పన్ను దక్కడం లేదు.
- గతంలో తీసుకున్న అప్పులకు వడ్డీ రూపంలోనే రూ.25కోట్ల వరకు కట్టాల్సి వస్తోంది.




రూ.41 కోట్ల కేంద్ర నిధులతో నిర్మిస్తున్న వరదనీటి మళ్లింపు వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారైంది.

వీఎంసీ ఉద్యోగుల వేతనాలకు ప్రభుత్వం నిధులు కేటాయించాల్సి ఉంది. వాటిని నగరపాలిక చెల్లిస్తున్నందున ప్రత్యామ్నాయంగా సర్కారు గ్రాంట్ల రూపేణా ఏడాదికి దాదాపు రూ.100 కోట్లు సర్దుబాటు చేయాలి. సాధారణంగా ప్రభుత్వం నుంచి అందే నిధులు, వృత్తి పన్ను రావడం లేదు.

- ఉద్యోగుల పింఛన్లకే దాదాపు రూ.50కోట్ల వరకు కేటాయిస్తున్నారు.
- నగరంలో చిన్న వర్షానికే రోడ్లన్నీ జలమయమవుతున్న పరిస్థితి.

"నగరంలో చెత్తను దాదాపు 20 కిలోమీటర్ల దూరంలోని పాతపాడుకు తరలించాలి. ఇందుకే దాదాపు రూ.వంద కోట్లు వెచ్చించాల్సి వస్తోంది. సింగ్‌నగర్‌లోని యార్డును ఖాళీ చేసేందుకు రూ.24కోట్లు ఖర్చుచేస్తున్నారు.

సిబ్బందే కన్న 'మేస్తున్నారు'



నగరపాలికకు ఏటా వచ్చే ఆదాయానికీ ఇంటిదొంగలు కన్నం వేస్తున్నారు. ఆస్తిపన్నులో ఇలా 40శాతం పక్కదారి పడుతోందని అంచనా. వాస్తవ విరుద్ధంగా ఆస్తులకు తక్కువ విలువ కట్టి వారు వసూలు చేస్తున్నారు. దుకాణదారులకు ఇచ్చే అనుమతుల జారీలోనూ అక్రమాలు చోటు చేసుకుంటున్నాయి. కుళాయి కనెక్షన్లు సైతం అనధికారికంగా ఉన్నవే అధికం. వీఎంసీ భవనాలకు లీజులు నామమాత్రంగా ఇస్తున్నారు. ఫలితంగా రూ.కోట్ల ఆదాయం చేజారిపోతోంది.

విజయవాడ నగర పాలిక(వీఎంసీ) ముఖచిత్రం..

విస్తీర్ణం	: 69 చదరపు కిలోమీటర్లు
జనాభా	: 10.50లక్షలు (2011 లెక్కల ప్రకారం)
ప్రస్తుతం	: 14లక్షలు (అనధికారిక అంచనా)
పన్నుల ద్వారా ఆదాయం ఏటా	: రూ.300 కోట్లు
సిబ్బంది జీతభత్యాల వ్యయం	: రూ.242.15 కోట్లు
పాలన పరమైన ఖర్చులు	: రూ.61.95 కోట్లు
పింఛన్లకు చెల్లిస్తున్నది	: సుమారు రూ.80కోట్లు
చెత్త తరలింపునకు	: రూ.95కోట్లు- 105కోట్ల మధ్య
నగరపాలికలో మొత్తం సిబ్బంది	: 3600
శాశ్వత ఉద్యోగుల సంఖ్య 1650	ఒప్పంద కార్మికులు 1950

ప్రభుత్వం సహకరించాలి



తగినంత ఆదాయం లేక వీఎంసీ ఆర్థిక సంక్షోభంలో ఉన్నమాట వాస్తవం. ప్రతి నెలా సిబ్బందికి జీతాలకు కష్టపడాల్సి వస్తోంది. ప్రభుత్వ సహకారంతో పాటు ప్రజల భాగస్వామ్యమూ నగరపాలికకు ఉండాలి. చెత్తను తరలించడానికే రూ.105కోట్లు వెచ్చిస్తున్నాం. ప్రజలు కట్టే ఆస్తిపన్ను రూ.90 కోట్లే. మిగిలిన వసతులు ఎలా కల్పిస్తాం? కేంద్రం నుంచీ నిధులు రావాలి. **- కోనేరు శ్రీధర్, మేయర్**

ఆదాయం పెంపునకు చర్యలు - జె.నివాస్, కమిషనర్



వీఎంసీ ఆదాయం పెంచేందుకు అనువుగా ఆస్తిపన్ను మదింపునకు జీఐఎస్ సర్వే చేస్తున్నాం. వేతనాలకు 010 పద్దు పెద్ద సమస్య కాదు. ప్రభుత్వం అంగీకరించే అవకాశం ఉంది. పాత భవనాల లీజులను పునరుద్ధరిస్తున్నాం. వృత్తి పన్ను, వినోదపు పన్ను చెల్లించాలని ప్రభుత్వానికి లేఖ రాయనున్నాం. ప్రభుత్వం ప్రత్యేక ప్యాకేజీ కింద రూ.75కోట్లు ఇవ్వనుంది. ఇవి సరిపోవడం లేదు. వేతనాల సమస్య పరిష్కారంతో పాటు అదనపు ఆదాయం కోసం అన్వేషిస్తున్నాం.

- ఈనాడు, విజయవాడ

కార్యకర్తల నిర్ణయం శిరోధార్యం

- ప్రాజెక్టులపై మాట్లాడేందుకే సీఎంను కలిశా
- కోట్ల సూర్యప్రకాశ్‌రెడ్డి వెల్లడి

ఈనాడు డిజిటల్, కర్నూలు: కార్యకర్తలే తన బలమని, వారి నిర్ణయం శిరోధార్యమని కేంద్ర మాజీ మంత్రి కోట్ల సూర్యప్రకాశ్‌రెడ్డి అన్నారు. ఎన్నికలకు చాలా సమయం ఉందని, కార్యకర్తలతో చర్చించి వారి అభిప్రాయాలకు అనుగుణంగానే ఏదైనా నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. ఆ తర్వాత భారీగా సమావేశం ఏర్పాటు చేస్తామన్నారు. కోట్ల తెదేపాలో చేరవచ్చని ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో బుధవారం సాయంత్రం కర్నూలులోని ఆయన ఇంటికి పెద్దఎత్తున కార్యకర్తలు తరలి వచ్చారు. ఈ సందర్భంగా ఆయన 'ఈనాడు-ఈటీవీ'తో మాట్లాడుతూ... తాను తెదేపాలోకి మారుతున్నట్లు జరుగుతున్న ప్రచారాన్ని సున్నితంగా ఖండించారు. పార్టీ మారుతున్నట్లు తాను కానీ, ముఖ్యమంత్రి కానీ ప్రకటించలేదన్నారు. "గతంలోనూ మా కుటుంబంతో చాలాసార్లు సీఎంను కలిశాను. వెళ్లినప్పుడల్లా జిల్లా సమస్యలు చెబుతాను. రెండు రోజుల క్రితం గుండ్రేవుల, ఎల్లెల్సీ, వేదవతి సాగునీటి ప్రాజెక్టులపై మాట్లాడాను. సీఎం స్పందిస్తే రైతులు బాగుపడతారు. దానికి రాజకీయం ముడి పెట్టొద్దు" అని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీపై అసంతృప్తితో ఉన్నారా? అన్న ప్రశ్నకు....పార్టీపై కాదని, తన ఆవేదనంతా నాయకుల విధానాల పైనేనని కోట్ల సమాధానమిచ్చారు. రాహుల్ గాంధీ కర్నూలు పర్యటనతో కార్యకర్తల్లో ఉత్సాహం వచ్చిందని, ఆ తర్వాత తెలంగాణలో తెదేపాతో పొత్తు పెట్టుకోవడంతో ఏపీలోనూ పొత్తు ఉంటుందని అంతా భావించారన్నారు. ఇప్పుడు పొత్తు లేదంటే పార్టీ దెబ్బతింటుందని తాను నేతలకు చెప్పానని తెలిపారు. ఎన్నికలంటే ఖర్చుతో కూడుకున్నదని, కాంగ్రెస్ ఎలా పోటీ చేస్తుందని ప్రశ్నించానన్నారు. అది కొందరికి రుచించలేదని చెప్పారు. సీఎంతో భోజన విందులో తాను ఏ సీటు అడగలేదని స్పష్టం చేశారు. ఇప్పటికే భాజపా, వైకాపా, తెదేపా నుంచి ఫోన్లు వచ్చాయన్నారు. తాను కర్నూలు ఎంపీగానే పోటీ చేస్తానని అందరికీ తెలుసన్నారు.

కోట్ల చేరిక ఇప్పట్లో తెగేది కాదు: కేఈ

ఈనాడు, అమరావతి: కేంద్ర మాజీ మంత్రి కోట్ల సూర్యప్రకాశ్‌రెడ్డి కుటుంబం తెదేపాలో చేరే అంశం ఇప్పట్లో తెగేది కాదని ఉపముఖ్యమంత్రి కేఈ కృష్ణమూర్తి అభిప్రాయపడ్డారు. ఆయన బుధవారం శాసనసభ ఆవరణలోని సీఎం కార్యాలయంలో చంద్రబాబుతో విడిగా భేటీ అయ్యారు. అనంతరం సచివాలయంలో విలేకరులతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. పార్టీలో కోట్ల చేరిక అంశంపై ముఖ్యమంత్రితో తానేమీ మాట్లాడలేదని, ఆయన అడిగినప్పుడే తన అభిప్రాయం చెబుతానని అన్నారు.

ఎమ్మెల్యేగా పోటీకి ఆసక్తి లేదు: మోదుగుల

ఈనాడు, అమరావతి: గౌరవం ఉండే పార్టీలో ఉండాలని తాను కోరుకుంటున్నానని, తెదేపాలో గౌరవం లభిస్తోందని గుంటూరు పశ్చిమ శాసనసభ్యుడు మోదుగుల వేణుగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. శాసనసభ ఆవరణలో ఆయన విలేకరులతో మాట్లాడారు. వచ్చే ఎన్నికల్లో ఎక్కడి నుంచి పోటీ చేస్తారన్న ప్రశ్నకు... "నాకు ఎమ్మెల్యేగా పోటీ చేయాలన్న ఆసక్తి లేదు. నరసరావుపేట లోక్‌సభ స్థానం నుంచి పోటీ చేయాలన్నది నా ఆలోచన. మా బావ అయోధ్యరామిరెడ్డి వైకాపా నుంచి పోటీ చేయకపోతేనే, నేను నరసరావుపేట నుంచి పోటీ చేస్తాను. ఆయన అక్కడ పోటీ చేస్తే... మా పార్టీ అధ్యక్షుడు చంద్రబాబు ఎక్కడి నుంచి పోటీ చేయమంటే అక్కడి నుంచి చేస్తాను" అని పేర్కొన్నారు.



గాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న హడ్డా. చిత్రంలో జగన్

జగన్‌ను కలిసిన అమెరికన్ కాన్సుల్ జనరల్

హైదరాబాద్, న్యూస్‌టుడే: అమెరికన్ కాన్సుల్ జనరల్ క్యాథరిన్ బి. హడ్డా బుధవారం హైదరాబాద్‌లో వైకాపా అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని కలిశారు. మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా గాంధీ చిత్రపటానికి పూలమాలలు సమర్పించి క్యాథరిన్ ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో వైకాపా నేతలు మిథున్‌రెడ్డి, వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆర్టీసీ సమ్మెకు మద్దతుగా పార్టీలతో సదస్సు

ఈనాడు, అమరావతి: ఆర్టీసీ సమ్మెకు మద్దతుగా ఫిబ్రవరి 4వ తేదీన విజయవాడలో వివిధ రాజకీయ పార్టీల నేతలతో రాష్ట్రస్థాయి సదస్సు నిర్వహించనున్నట్లు కార్మిక సంఘాల ఐకాస నాయకులు పలిశెట్టి దామోదరరావు, సి.హెచ్. సుందరయ్య, వి.వరహాలనాయుడు ప్రకటించారు. అంతకంటే ముందు అన్ని జిల్లాల్లో రాజకీయ పార్టీలు, ట్రేడ్ యూనియన్ల మద్దతు కోరుతూ రౌండ్ టేబుల్ సమావేశాలను జరుపుతామని బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సంస్థ పరిరక్షణ, సిబ్బంది వేతనాల సవరణ తదితర డిమాండ్ల సాధన కోసం చేపట్టనున్న సమ్మెకు మద్దతుగా ఈ నెల 25 నుంచి బుధవారం వరకూ చేపట్టిన సమ్మె సన్నాహక కార్యక్రమాలు విజయవంతమైనట్లు వారు పేర్కొన్నారు.

ఆర్టీసీకి రూ.3600 కోట్లు కేటాయించాలి

- ఈయూ రాష్ట్ర అధ్యక్షుడు వై.వి.రావు డిమాండ్

విజయవాడ వన్‌టౌన్, న్యూస్‌టుడే: ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌లో ఆర్టీసీకి రూ.3600 కోట్లు కేటాయించి ఆదుకోవాలని ఆర్టీసీ జేఏసీ నాయకుడు, ఈయూ రాష్ట్ర అధ్యక్షుడు వై.వి.రావు డిమాండ్ చేశారు. ఆర్టీసీ జేఏసీ పిలుపు మేరకు బుధవారం విజయవాడ పండిట్ నెహ్రూ బస్టాండ్ నుంచి పాత బస్టాండ్ వరకు నిర్వహించిన ప్రదర్శనలో వందలాది మంది కార్మికులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వై.వి.రావు మాట్లాడుతూ.. సమ్మె సన్నాహకంలో భాగంగా ఫిబ్రవరి 2 నుంచి అన్ని జిల్లాల్లో అఖిలపక్ష సమావేశాలు నిర్వహించనున్నామని, ఫిబ్రవరి 4న ఆర్టీసీ సమస్యలపై విజయవాడలో భారీ సభ ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. ఫిబ్రవరి 6లోపు ప్రభుత్వం స్పందించకపోతే సమ్మెకు దిగుతామన్నారు. కార్యక్రమంలో ఈయూ రాష్ట్ర కార్యదర్శి పసుపులేటి శ్రీను, రాష్ట్ర ఉపాధ్యక్షుడు రామచంద్రరావు, జోనల్ కార్యదర్శి సుభానీ తదితరులు పాల్గొన్నారు.

25 స్థానాల్లో మహిళలకు అవకాశం

- పీసీసీ అధ్యక్షుడు రఘువీరారెడ్డి

ఈనాడు డిజిటల్, అమరావతి: వచ్చే శాసనసభ ఎన్నికల్లో 25 స్థానాల్లో మహిళలకు అవకాశం కల్పిస్తామని పీసీసీ అధ్యక్షుడు రఘువీరారెడ్డి ప్రకటించారు. చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించే బిల్లును పార్లమెంటు ముందుకు తీసుకొచ్చేందుకు కాంగ్రెస్ చర్యలు తీసుకుంటోందని, మహిళా సాధికారత కాంగ్రెస్‌తోనే సాధ్యమని పేర్కొన్నారు. ఇటీవల పీసీసీ మహిళ విభాగం అధ్యక్షురాలిగా నియమితులైన రమణికుమారి బుధవారం విజయవాడలోని ఆంధ్రరత్నభవన్‌లో పదవీ బాధ్యతలు చేపట్టారు. కార్యక్రమంలో పీసీసీ ఉపాధ్యక్షుడు తులసిరెడ్డి ఉన్నారు.

సంక్షేమ పథకాలతో జగన్‌కు ఓటమి భయం

- తెదేపా రాష్ట్ర అధికార ప్రతినిధి యామిని శర్మ

పట్టాభిపురం (గుంటూరు), న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటిస్తున్న సంక్షేమ పథకాలతో జగన్‌కు ఓటమి భయం పట్టుకుందని తెదేపా రాష్ట్ర అధికార ప్రతినిధి యామినిశర్మ విమర్శించారు. డ్వాక్రా మహిళలకు తెదేపా ప్రభుత్వం ఉచితంగా రూ.10 వేలు ఇస్తుంటే సాక్షి పత్రిక ద్వారా అసత్య కథనాలు ప్రచురించి విష ప్రచారం చేస్తున్నారంటూ విమర్శించారు. ఉన్నవి లేనట్లు, లేనివి ఉన్నట్లు తప్పుడు కథనాలు ప్రచురిస్తుంటే తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. మరోవైపు ఇదే అంశంపై అనకాపల్లిలో తెదేపా నాయకులు, డ్వాక్రా మహిళలు వైకాపాపై ధ్వజమెత్తారు.

'భవిష్యనిధి' పదవంటూ భాజపా నేతకు టోకరా!

- 75 లక్షలు దండుకున్న దిల్లీ స్వామీ

ఈనాడు, హైదరాబాద్: భవిష్యనిధి సంస్థ ఉపాధ్యక్షుడి పదవి ఇప్పిస్తానంటూ దిల్లీకి చెందిన ఓ స్వామీజీ రాష్ట్ర భాజపా నాయకుడిని బురిడీ కొట్టించాడు. సదరు నేత నుంచి ఏడాది వ్యవధిలో వివిధ దశల్లో రూ.75 లక్షలు దండుకున్నాడు. బాధితుడి ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకున్న హైదరాబాద్ పోలీసులు నిందితుడి వివరాలు సేకరిస్తున్నారు. హైదరాబాద్‌లోని దిల్‌సుఖ్‌నగర్‌లో నివాసముంటున్న భాజపా నాయకుడు జులై 2017లో బంజారాహిల్స్‌లోని ఓ ఐటీ కంపెనీలో పార్టీపరంగా జరిగిన కార్యక్రమానికి హాజరయ్యారు. అక్కడికి దిల్లీ నుంచి వచ్చిన సోను పాండే అలియాస్ త్రిలోక్‌నాథ్‌స్వామితో సదరు భాజపా నాయకుడికి పరిచయం ఏర్పడింది. ఆరోగ్యం, సంపద పెరిగేందుకు స్వామీజీ ప్రత్యేక పూజలు నిర్వహిస్తాడంటూ ఐటీ కంపెనీ ప్రతినిధి ఆ నాయకుడికి చెప్పారు. స్వామి ఫోన్ నంబరు తీసుకున్న బాధితుడు అప్పటి నుంచి తరచూ ఆయనతో మాట్లాడేవాడు. కొద్దినెలల క్రితం స్వామీజీ సదరు నేతకు ఫోన్ చేసి తనకు కేంద్ర మంత్రులు బాగా పరిచయమని.. భవిష్యనిధి సంస్థ ఉపాధ్యక్షుడి పదవి ఇప్పిస్తానంటూ నమ్మబలికాడు. సంతోషించిన నేత పూజలు, ఖర్చులకు ఎంత కావాలని అడిగాడు. రూ.75 లక్షలు ఇవ్వాలంటూ సూచించగా... దశలవారీగా ఆ మొత్తాన్ని స్వామీజీకి సమర్పించాడు. ఈపీఎఫ్‌వో ఆల్ ఇండియా వైస్ ప్రెసిడెంట్‌గా భాజపా నాయకుడిని నియమిస్తున్నట్లు కేంద్ర కార్మిక శాఖ జారీ చేసినట్లుగా ఓ నియామక పత్రాన్ని స్వామి భాజపా నేతకు పంపించాడు. నిజంగా పదవి వచ్చిందని సంతోషించిన సదరు నేత.. హైదరాబాద్‌లోని భవిష్య నిధి అధికారులను సంప్రదించగా.. అది నకిలీదని వారు తేల్చారు.

సభాపతికి రాజీనామా పంపలేదు: మాణిక్యాలరావు

ఈనాడు, అమరావతి: తాను రాజీనామా లేఖను ముఖ్యమంత్రికే పంపానని, స్పీకర్‌కు పంపలేదని మాజీ మంత్రి, భాజపా సభ్యుడు మాణిక్యాలరావు పేర్కొన్నారు. తన నియోజకవర్గానికి ఇచ్చిన హామీల్ని నెరవేర్చాలని అసెంబ్లీ సాక్షిగా ప్రభుత్వాన్ని నిలదీసేందుకే వచ్చానని తెలిపారు.

ఉపాధి హామీ బకాయిలు ఇవ్వండి

- కేంద్ర మంత్రి నరేంద్రసింగ్ తోమర్‌కు రాష్ట్ర మంత్రి లోకేశ్ వినతి

ఈనాడు, దిల్లీ: ఉపాధి హామీ పథకం కింద ఏపీకి చెల్లించాల్సిన రూ.1,673 కోట్ల బకాయి నిధులను వెంటనే విడుదల చేయాలని గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేశ్ కేంద్రమంత్రి నరేంద్రసింగ్ తోమర్‌కు విజ్ఞప్తి చేశారు. బుధవారం సాయంత్రం ఇక్కడి కృషిభవన్‌లో కేంద్రమంత్రిని కలిసిన లోకేశ్ ఈ మేరకు వినతిపత్రం సమర్పించారు. అనంతరం విలేకర్లతో మాట్లాడుతూ.. గత ఏడాది ఏపీలో 21.2కోట్ల పనిదినాలు కల్పించినట్లు చెప్పారు. ఈ ఏడాది ఇప్పటివరకూ 20.18కోట్ల పనిదినాలు పూర్తిచేశామన్నారు. 346 కరవు మండలాల ప్రకటన నేపథ్యంలో ఈ ఏడాది చివరికల్లా రాష్ట్రంలో పనిదినాలు 27.5కోట్లకు చేరే అవకాశం ఉన్నట్లు చెప్పారు. ఇప్పటివరకు చేసిన పనులకు రూ.1,673 కోట్లు రావాల్సి ఉందన్నారు. గతంలో 'ముందు మీరు ఖర్చుపెట్టండి, మేం తిరిగి చెల్లిస్తామని' అనడంతో రూ.1,350 కోట్లు ఖర్చుపెట్టామని, అందులో కేవలం రూ.175కోట్లు విడుదల చేశారన్నారు. అది ఏమాత్రం సరిపోదని కేంద్రమంత్రికి చెప్పినట్లు తెలిపారు. ఈసారీ ఏపీ వెచ్చించిన మొత్తం తిరిగి చెల్లించేలా లేఖ ఇస్తామని, ప్రస్తుతానికి రాష్ట్ర బడ్జెట్ నుంచి ఖర్చుపెట్టుకోమని కేంద్రమంత్రి చెప్పారని లోకేశ్ వివరించారు. కనీసం వేతనాల వరకైనా నిధులివ్వమని కోరగా.. కార్యదర్శులతో మాట్లాడి నిర్ణయం తీసుకుంటామని తోమర్ హామీ ఇచ్చినట్లు వెల్లడించారు.



దిల్లీలో కేంద్ర మంత్రి నరేంద్ర సింగ్ తోమర్‌కు వెంకటేశ్వరస్వామి విగ్రహాన్ని బహూకరిస్తున్న లోకేశ్. చిత్రంలో కనకమేడల తదితరులు

డ్రోన్‌ల ద్వారా రాష్ట్రంలోని చెక్‌డ్యాంలు, పంటకుంటలు, సిమెంటు రోడ్ల ఆడిట్ చేయబోతున్నట్లు లోకేశ్ చెప్పారు. పైలెట్ ప్రాజెక్టు కింద త్వరలో రెండు జిల్లాల్లో దీన్ని మొదలుపెడతామన్నారు. తమ ప్రతిపాదన పట్ల గ్రామీణాభివృద్ధిశాఖ కార్యదర్శి ఆసక్తి చూపిందని లోకేశ్ వివరించారు.

★ హెచ్‌సీఎల్ సంస్థకు భూములు కేటాయించడంపై సీబీఐ దర్యాప్తును కోరుతూ భాజపా రాష్ట్ర అధ్యక్షుడు కన్నా లక్ష్మీనారాయణ హైకోర్టులో పిటిషన్ వేసిన విషయంపై విలేకర్లు అడిగిన ప్రశ్నకు లోకేశ్ బదులిచ్చారు. రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుకు ఎవరు ముందుకొచ్చినా తక్కువ ధరకే భూములిస్తామని చెప్పారు. హెచ్‌సీఎల్, టీజీఎస్, రిలయన్స్‌లాంటి సంస్థలు భారీఎత్తున ఉద్యోగాలు కల్పించబోతున్నాయి కాబట్టే భూములిచ్చామన్నారు. మంత్రివర్గంలో చర్చించాకే కేటాయింపులు జరుపుతున్నట్లు తెలిపారు.

★ డ్వాక్రా మహిళలకు రూ.పదివేల మొత్తాన్ని అప్పు రూపంలో ఇచ్చి తర్వాత తిరిగి రాబట్టుకుంటారని ఓ పత్రిక రాసిన కథనాన్ని లోకేశ్ ఖండించారు. పసుపు-కుంకుమ కింద ఆ మొత్తాన్ని పూర్తి ఉచితంగానే ఇస్తున్నామన్నారు.

పరిశోధనా కేంద్రాలు మంజూరు చేయాలి

- కేంద్ర మంత్రి కృష్ణరాజ్‌కు రాష్ట్ర మంత్రులు సోమిరెడ్డి, ప్రత్తిపాటి విజ్ఞప్తి

ఈనాడు, దిల్లీ: ఆంధ్రప్రదేశ్‌కు 13పంట పరిశోధనా కేంద్రాలను మంజూరు చేయాలని కేంద్ర వ్యవసాయ శాఖ సహాయ మంత్రి కృష్ణరాజ్‌కు రాష్ట్ర వ్యవసాయ, పౌరసరఫరాల శాఖ మంత్రులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, ప్రత్తిపాటి పుల్లారావు విజ్ఞప్తి చేశారు. దిల్లీలో బుధవారం ఎంపీలతో కలిసి వారు కేంద్రమంత్రిని కలిశారు. రాష్ట్రవిభజనతో అఖిలభారత పరిశోధన కేంద్రాలు (ఏఐసీఆర్‌పీ) 18లో అయిదు మాత్రమే వ్యవసాయ విశ్వవిద్యాలయానికి ఇచ్చారని... తెలంగాణకు మాత్రం పాతవన్నీ అలానే ఉన్నాయని వివరించారు. '2018-19లో తిత్లీ, పెథాయ్ తుపాన్లు, కరవు ప్రభావంతో 13.41లక్షల హెక్టార్లలో పంటలు దెబ్బతిని 15,97,337మంది రైతులు నష్టపోయారు. వారికి రాష్ట్ర ప్రభుత్వం పెట్టుబడి రాయితీగా ఇచ్చిన రూ.1970కోట్లను వెంటనే విడుదల చేయాలి...' అని కోరారు. పంట, పశు, మౌలికవసతుల ధ్వంసంతో రూ.4,917కోట్లకు నష్టం వాటిల్లినట్లు నివేదికలు పంపితే కేవలం రూ.970కోట్లు సాయం చేస్తున్నట్లు ప్రకటించడం సరికాదని చెప్పారు. వీటిపై కేంద్ర మంత్రి కృష్ణరాజ్ సానుకూలంగా స్పందించారని చెప్పారు. అయితే మోదీ కనుసైగ చేస్తే తప్ప కేంద్ర మంత్రులు ఏం చేయలేరని పేర్కొన్నారు. మంత్రులతో పాటు ఎంపీలు రామ్మోహన్‌నాయుడు, మాగంటి బాబు, గల్లా జయదేవ్, తోట సీతారామలక్ష్మి, వ్యవసాయశాఖ ముఖ్య ప్రధానకార్యదర్శి బి.రాజశేఖర్ కలిశారు.



దిల్లీలో కేంద్రమంత్రి కృష్ణరాజ్‌కు జ్ఞాపికను బహూకరిస్తున్న మంత్రులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, ప్రత్తిపాటి పుల్లారావు, ఎంపీలు రామ్మోహన నాయుడు, సీతారామ లక్ష్మి

పంటల కొనుగోలులో మొండిచేయి

పంటలకు కనీస మద్దతు ధర ప్రకటిస్తున్న కేంద్రం వాటిని కొనుగోలు చేయడంలో మాత్రం మొండిచేయి చూపుతోందని రాష్ట్ర మంత్రులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, ప్రత్తిపాటి పుల్లారావు విమర్శించారు. రాష్ట్ర ఎంపీలతో కలిసి వారు విలేకరులతో మాట్లాడారు. 'గతేడాది రాష్ట్రంలో 22లక్షల టన్నుల మొక్కజొన్న, 2.50లక్షల టన్నుల జొన్న వస్తే ఒక్క క్వింటాను కూడా కొనుగోలు చేయలేదు. రాష్ట్ర ప్రభుత్వమే రైతులకు క్వింటాకు రూ.200చొప్పున రూ.320కోట్ల రాయితీని ఇచ్చింది. మిర్చి రైతులకు కూడా రూ.170కోట్లు ఇచ్చింది. 1.10లక్షల టన్నుల కందులు వస్తే 40వేల టన్నులకన్నా తక్కువే కొనుగోలు చేసింది. మిగతావి రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంది..' అని వారు వివరించారు. రైతుల కష్టాలను గమనించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తడిచి రంగుమారిన ధాన్యాన్ని క్వింటాకు రూ.200తగ్గించి కొనుగోలు చేయాలన్నారని వెల్లడించారు. దీనిపై కేంద్ర మంత్రి రాంవిలాస్ పాసవాన్‌ను కలుస్తామని చెప్పారు.

తెలంగాణ ఎన్నికలపై అనుమానాలు

- నివృత్తి చేయాల్సిన బాధ్యత ఈసీదే
- ప్రభుత్వం సహకరించాలి
- అవకాశం వస్తే తెలంగాణలో పోటీ చేస్తా
- ఆంధ్రలో తెరాస పోటీని స్వాగతిస్తా
- మాజీ ఎంపీ లగడపాటి రాజగోపాల్

ఈనాడు, దిల్లీ: తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలపై ప్రజల్లో నెలకొన్న అనుమానాలను నివృత్తి చేయాల్సిన బాధ్యత కేంద్ర ఎన్నికల సంఘంపై.. అందుకు సహకరించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందని విజయవాడ మాజీ ఎంపీ లగడపాటి రాజగోపాల్ అన్నారు. దిల్లీలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఎలక్ట్రానిక్‌యుగంలో అరగంటకో.. గంటకో రావల్సిన సమాచారం ఒకటిన్నర రోజులకు రావడంపై ప్రజల్లో అనుమానాలు నెలకొన్నాయన్నారు. పోలింగ్ శాతాన్ని ఆయన ఉదాహరించారు. పోలింగ్ కాగానే 67 శాతం, తర్వాత 69.71 శాతం... అని పేర్కొని చివరకు 73.02 శాతంగా తేల్చారన్నారు. ఇబ్రహీంపట్నంలో వీవీ ప్యాట్‌లు లెక్కించమంటే ఇంతవరకు లెక్కించలేదన్నారు. ఆ నియోజకవర్గంలోని రెండు బూత్‌లలో ఈవీఎంల కన్నా వీవీప్యాట్‌లలో స్వతంత్ర అభ్యర్థికి ఓట్లు ఎక్కువ వచ్చాయని... మొత్తం లెక్కపెట్టమంటే ఇప్పటివరకు లెక్కించలేదని పేర్కొన్నారు. దానిపై కోర్టులో కేసు నడుస్తోందని.. ఈ రోజు ఫలితం వస్తుందని చూస్తే ఫిబ్రవరి ఏడుకు వాయిదా పడిందన్నారు.

విశ్లేషణ చేసుకున్నా

తన సర్వేకు పూర్తిగా విరుద్ధంగా ఎన్నికల ఫలితాలు రావడంతో తనపై నిందారోపణలు.. వ్యక్తిత్వాన్ని కించపర్చే విధంగా విమర్శలు రావడంతో బాధపడ్డానని లగడపాటి తెలిపారు. ఆ రోజు నుంచే విశ్లేషణ ప్రారంభించానని తెలిపారు. తెలంగాణలో పంచాయతీ ఎన్నికలు ముగియడంతో ఇప్పుడు మీడియా ముందుకు వచ్చానని తెలిపారు. 2003 నుంచి తన సర్వేలు ఎన్నడూ తప్పు కాలేదని పేర్కొన్నారు. తెలంగాణలో మొత్తం నాలుగు సార్లు సర్వే చేస్తే తొలుత తెరాసకు పూర్తి అనుకూలంగా ఉందని.. మహా కూటమి ఏర్పాటుతో పోటాపోటీ వాతావరణం నెలకొందని పేర్కొన్నారు. మహాకూటమి పొత్తుల్లో గందరగోళంతో మళ్లీ తెరాసకు అనుకూలంగా మారిందని.. అప్పుడు ఆ విషయం కేటీఆర్‌కు చెప్పానని తెలిపారు. చివరగా డిసెంబరు 2న సర్వే పూర్తయిందని.. 4న తాను విలేకర్ల ముందుకు వచ్చి నాటి పరిస్థితిని తెలియజేశానన్నారు. అయితే ఈసారి తెలంగాణ ఓటరు నాడి అంతుపట్టలేదని.. నిశ్శబ్ద విప్లవం ఉందని చెప్పానన్నారు. ఫలితాల్లో ఎక్కడ తేడా వచ్చిందో తనకు తెలుసన్నారు. సంక్షేమ పథకాలు, సాయంత్రం 5 తర్వాత పోలింగ్ శాతం పెరగడం, డబ్బు పంపిణీ లాంటివి ఫలితాలను ప్రభావితం చేసి ఉండొచ్చన్నారు.



కేటీఆర్ కోరిక మేరకే

తెలంగాణ ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ విడుదల కాగానే సర్వే చేయగా తెరాసకు 90 శాతం అనుకూలత వచ్చిందని తెలిపారు. తన వియ్యంకుని ఇంటికి కేటీఆర్ వస్తే తాను కలవడానికి వెళ్లానని... అక్కడ ఆయన 37 నియోజకవర్గాల సర్వే చేసి ఇవ్వాలని కోరారని చెప్పారు. నవంబరు 11న ఆ సర్వే ఫలితాలు కేటీఆర్‌కు అందజేశానన్నారు. తాను చెప్పినట్లే గోషామహల్‌లో బీజేపీ, రామగుండంలో స్వతంత్ర అభ్యర్థి గెలిచారన్నారు. మిగతా చోట్ల తెరాస ఓట్ల శాతంలో మార్పురాలేదన్నారు.

అవకాశం వస్తే తెలంగాణలో పోటీచేస్తా

చంద్రబాబు, కేసీఆర్, కేటీఆర్, జగన్, పవన్‌తో ఎవరినైనా కలుస్తానని.. ఎవరిని కలవకూడదని తనపై ఆంక్షలు లేవని లగడపాటి అన్నారు. అవకాశం వస్తే తెలంగాణలో పోటీ చేస్తానని తెలిపారు. తెరాస ఆంధ్రలో పోటీ చేయడాన్ని స్వాగతిస్తానని చెప్పారు. ఎవరికి ప్రయోజనం కల్పించే... ఎవరి ఒత్తిళ్లకు తలొగ్గే మనస్తత్వం తనది కాదన్నారు. తాను ఇచ్చిన మాట ప్రకారం అయిదేళ్లుగా రాజకీయాలకు దూరంగా ఉన్నానని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల తర్వాత మళ్లీ ఫలితాలు చెబుతానని పేర్కొన్నారు. ఒకవేళ తన సర్వే తప్పు అని తేలితే ఒప్పుకొంటానని.. దానికి సిగ్గుపడాల్సిన అవసరం లేదన్నారు. భవిష్యత్తులో ఎవరికీ ముందుగా సర్వే ఫలితాలు చెప్పనని లగడపాటి ఈ సందర్భంగా వెల్లడించారు.

ఈనాడు

ఔషధాలకు డబ్బు జబ్బు!

రెండు రోజులపాటు పస్తులుండి తిండికయ్యే ఖర్చును ఆదాచేస్తే తప్ప- జబ్బుల్ని నయం చేసే యాంటీబయాటిక్స్ కొని వినియోగించలేని దుస్థితిలో కోట్లాది భారతీయులున్నారని కొన్నేళ్ల క్రితం సుప్రీంకోర్టే దేశ ప్రజల దయనీయావస్థను కళ్లకు కట్టింది. వైద్య చికిత్సల వ్యయభారాన్ని పంటిబిగువున భరిస్తూ ఎన్నో కోట్లమంది ఏటా దారిద్ర్యరేఖ దిగువకు జారిపోతున్నారని సర్కారీ అధ్యయనాలు చాటుతున్నాయి. పులి మీద పుట్రలా సాంక్రామికేతర వ్యాధులు భయానకంగా జూలు విదిలిస్తున్నాయని- వాటిలో మధుమేహం, క్యాన్సర్, గుండెజబ్బులదే 70 శాతం వాటా అని ప్రపంచ ఆరోగ్య సంస్థ తాజాగా నివేదించింది. మాయదారి రోగాల ఉరవడికి జతపడి వాటి చికిత్సకు అవసరపడే ఔషధాల ధరలూ చుక్కలనంటుతుండటంతో- వాటిని కొని వినియోగించలేక ప్రాణాల మీద ఆశల్ని వదిలేసుకోవాల్సిన దౌర్భాగ్యం లక్షల కుటుంబాల్లో శోకాగ్నుల్ని ప్రజ్వరిల్లజేస్తోంది. ఈ దురవస్థకు విరుగుడుగా- క్యాన్సర్ సహా అరుదైన వ్యాధుల చికిత్సలో వాడే పేటెంట్ ఔషధాల ధరల నియంత్రణకు సంబంధించిన ఉన్నతాధికార కమిటీ, సర్కారుకు కీలక ప్రతిపాదనలు చేసింది. బహుళ జాతి సంస్థలు తయారుచేసి సరఫరా కావించే 'అరుదైన' ఔషధాల ధరలకు కళ్లెం వెయ్యడంతోపాటు, వాటిని ఉత్పత్తి చేసేలా దేశీయ సంస్థలకు తప్పనిసరి లైసెన్సులు జారీ చెయ్యాలన్నది మన్నికైన సూచన. ఔషధ ధరల నియంత్రణకు పశ్చిమ దేశాల్లో అనుసరిస్తున్న జనం కొనుగోలు శక్తి ప్రాతిపదికను అనుసరించాలని, ఆయా ఔషధాల ధరలు ఏ దేశంలో తక్కువగా నిర్ధారించారో దాన్నే ప్రామాణికంగా తీసుకొని ఆ స్థాయిలో ఇక్కడా నియంత్రించాలన్న సిఫార్సు మన్నికైనది. 2012లో క్యాన్సర్ చికిత్స కోసం నెలకు రూ.2.8 లక్షలు వ్యయమయ్యే ఔషధం 'తప్పనిసరి లైసెన్స్' చొరవతో తొమ్మిది వేల రూపాయల లోపు ధరకే అందుబాటులోకి వచ్చిన అనుభవం దృష్ట్యా- ఉన్నతాధికార కమిటీ సూచనల్ని స్వాగతించాలి. ప్రాణాధార ఔషధాలు సాధ్యమైనంత అందుబాటు ధరల్లో లభ్యమయ్యేలా విస్తృత వ్యూహ రూపకల్పన, ప్రజాప్రభుత్వాల ప్రాథమిక విధి!

భారతీయ ఔషధ విపణి వార్షిక లావాదేవీల పరిమాణం రెండు లక్షల 30 వేలకోట్ల రూపాయలు; అందులో 30శాతం పేటెంట్ పొందిన మందులే ఉంటున్నాయి. క్యాన్సర్ చికిత్సకు ఉపయోగించే ఒక ఇంజెక్షన్ ఖరీదు లక్ష రూపాయలు ఉందన్న కమిటీ- ధరల తగ్గింపులో ప్రభుత్వ క్రియాశీల పాత్ర ఎలా ఉండాలో వివరించింది. ఆశ్చర్యకరమైన అంశం ఏమిటంటే, ఈ నివేదిక కేంద్రం పరిశీలనలో ఉండగానే- కొత్తగా పేటెంట్ పొందిన వాటితోపాటు అరుదైన వ్యాధులకు ఉపయోగించే ఔషధాల్ని ఇండియా మార్కెట్‌లో ప్రవేశపెట్టిన తేదీ నుంచి అయిదేళ్లపాటు ధరల నియంత్రణ నుంచి మినహాయిస్తూ ఔషధ విభాగం ఈ నెల మొదటివారంలో నోటిఫికేషన్ జారీ చేసింది. ఆరువేల రకాల మందులు అందుబాటులో ఉన్న ఇండియాలో అత్యవసరమైనవిగా గుర్తించిన 856 ఔషధాల ధరల్నే ప్రభుత్వం నియంత్రిస్తోంది. అలా చేసినందువల్ల రోగులపై రూ.11,462 కోట్ల భారాన్ని తగ్గించగలిగినట్లు కేంద్రం నెల రోజులనాడు లోక్‌సభకు తెలిపింది. ప్రధానమంత్రి భారతీయ జన్‌ఔషధి పరియోజన (పీఎంబీజేపీ) ద్వారా దేశీయంగా నాలుగున్నర వేల పైచిలుకు జనరిక్ మందుల కేంద్రాల ద్వారా సరసమైన ధరలకు ఔషధ సేవలు అందిస్తున్నట్లు ప్రభుత్వం చెబుతోంది. జాతీయ ఔషధ ధరల నియంత్రణ కోసమంటూ నీతిఆయోగ్ సారథ్యంలో స్థాయీసంఘాన్ని ఏర్పాటు చేసిన ప్రభుత్వమే- పేటెంట్ మందులను ధరల నియంత్రణ పరిధి నుంచి తొలగించడం తీవ్రంగా ఆక్షేపణీయమని పరిశ్రమ వర్గాలే మొత్తుకొంటున్నాయి. ఎప్పటికెయ్యది ప్రస్తుతమో అప్పటికా విధానం అన్నట్లు కాకుండా- జాతి ఆరోగ్యానికి భరోసా ఇచ్చే తక్షణ, దీర్ఘకాలిక వ్యూహాలు సత్వరం పట్టాలకెక్కాలి!

ఔషధాల పరిశోధన-అభివృద్ధికి భూరి మొత్తాలు వెచ్చిస్తున్నాం కాబట్టి, అంతకంతా రాబట్టుకోవాల్సిందేనన్నది బహుళజాతి సంస్థల పంతం. ఔషధాల ధరవరలకు, పరిశోధన-అభివృద్ధి వ్యయానికి లంకె ఉండరాదని, మేధాహక్కుల కన్నా ఆరోగ్య సేవలకే ప్రాధాన్యం దక్కితీరాలన్నది 2016లో సమితి ఉన్నతస్థాయి సంఘం సమర్పించిన నివేదిక సారాంశం! ప్రపంచ జనాభాలో భారతీయులు 17 శాతమైనా అంతర్జాతీయ వ్యాధుల భారంలో 20 శాతాన్ని ఇండియా నెత్తిన మోస్తోంది. సొంతంగా వైద్యఖర్చులు భరించడంలో ప్రపంచ సగటు 18 శాతం; అదే ఇండియాలో 63 శాతం. ఇండియాలో రొమ్ము క్యాన్సర్‌కు ప్రామాణిక చికిత్స తీసుకొన్నా సగటున పదేళ్ల వార్షికాదాయం ఆవిరైపోతుందని ప్రపంచ ఆరోగ్య సంస్థ ఇటీవలి నివేదిక వెల్లడించింది. 99 క్యాన్సర్ ఔషధాల్ని అధ్యయనం చేసి, పరిశోధన-అభివృద్ధిపై వెచ్చించే ప్రతి డాలర్‌పైనా సంస్థలు 14.5 రెట్ల రాబడి ఆర్జిస్తున్నాయన్న డబ్ల్యూహెచ్ఓ ధనిక పేద దేశాల నడుమ భిన్న ధరల విధానం అవలంబించాలని సూచించింది. ఇండియాలో ఏటా కొత్తగా పది లక్షల క్యాన్సర్ కేసులు నమోదవుతుంటే, ఎనిమిది లక్షల మందిని ఆ మహమ్మారి కబళిస్తోంది. ఈ నేపథ్యంలో పేటెంట్ల ఔషధాల్ని ధరల నియంత్రణ పరిధి నుంచి తొలగిస్తూ తీసుకొన్న నిర్ణయాన్ని తక్షణం ఉపసంహరించాలి. దేశవ్యాప్తంగా ఎకాయెకి ఏడు కోట్ల మంది అరుదైన వ్యాధుల పాలబడి కునారిల్లుతున్నప్పుడు- ఉన్నతాధికార కమిటీ సూచనలే స్వస్థ భారతానికి మేలుబాటలు పరచగలుగుతాయి. అమెరికా లాంటి సంపన్నదేశం కూడా ప్రాణాంతకంగా మారుతున్న ఔషధ ధరలకు కళ్లెం వేసే కార్యాచరణకు పూనుకొంటున్న తరుణంలో- దేశీయంగా అభాగ్య రోగుల ఆరోగ్య సేవలపై కేంద్రం మానవీయంగా స్పందించాలి!

సార్వత్రిక ఎన్నికలకు ముందు చివరిదైన బడ్జెట్‌ను ఎన్డీయే ప్రభుత్వం రేపు పార్లమెంటులో ప్రవేశపెట్టనుంది. ఇటీవల మూడు రాష్ట్రాల ఎన్నికల్లో పరాజయం తరవాత ఓటర్లను ఆకర్షించేలా ప్రజాకర్షక పథకాలను బడ్జెట్లో మోదీ సర్కారు వండివారుస్తుందన్న అంచనాలు జోరుగా వినిపిస్తున్నాయి. ఈసారి ప్రవేశపెట్టబోయేది మధ్యంతరమా లేక సాధారణ బడ్జెట్టా అన్న అంశంపై చర్చలు విస్తృతంగా జరుగుతున్నాయి. దేశవ్యాప్తంగా రకరకాల సమస్యలు ఎదుర్కొంటున్న అన్నదాతలను, మధ్యతరగతి కుటుంబీకులను, గృహిణులను, యువతను, సూక్ష్మ, చిన్న, మధ్య స్థాయి పరిశ్రమలను(ఎంఎస్ఎంఈ) ఆకట్టుకొనేదిగా బడ్జెట్ ఉంటుందన్నది చాలామంది అభిప్రాయం. బడ్జెట్‌ను కేవలం ప్రజాకర్షక పథకాలను వండివార్చడానికే ఉపయోగించుకోరాదని- అందుబాటులో ఉన్న ఆర్థిక వనరులను దృష్టిలో పెట్టుకొని వివిధ రంగాల్లో సేవలందిస్తున్నవారి జీవితాలను మెరుగుపరచేలా రూపొందించాలన్నదన్నది



వెచ్చిస్తోంది. కేటాయించిన నిధుల్లో భారత్ 30శాతం కన్నా తక్కువ వెచ్చిస్తోంది. భారత్ స్థూల దేశీయోత్పత్తిలో కొన్నేళ్లుగా కేవలం 1.3 శాతమే ప్రజారోగ్యం కింద ఖర్చు చేస్తుంటే- ఘనా, థాయ్‌లాండ్, శ్రీలంక, చైనా, దక్షిణాఫ్రికా దేశాలు తమ జీడీపీలో మొత్తంగా రెండునుంచి నాలుగు శాతం మేర వైద్యారోగ్యంపై ఖర్చు చేస్తున్నాయి. మరికొన్ని దేశాలు జీడీపీలో ఆరుశాతాన్ని ఆరోగ్య సేవలపై వ్యయం చేయగలుగుతున్నాయి. నిరుడు ఎంతో ఆర్భాటంగా 10 కోట్ల కుటుంబాలకు వర్తింపజేస్తూ ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి జన ఆరోగ్య యోజన పథకానికి కేవలం రూ.2,000 కోట్లు మాత్రమే కేటాయించారు. అంటే ఒక్కో కుటుంబానికి సగటున కేవలం రూ.200 మాత్రమే అందుబాటులో ఉంటుందన్నమాట! దేశంలో 72 శాతం గ్రామీణులు, 79 శాతం పట్టణవాసులు ప్రైవేటు వైద్యంపైనే ఆధారపడుతున్నారు. ఈ పరిస్థితుల్లో వచ్చే బడ్జెట్లో ప్రజారో

జనం కాంక్షలకు అద్దం పట్టేనా?

కొందరి అభిప్రాయం. కానీ, సంప్రదాయానికి అనుగుణంగా నూతన ప్రభుత్వం ఏర్పాటయ్యేవరకు ప్రజాకర్షక పథకాలకూ ఎలాంటి నిధుల కేటాయింపు ఉండరాదన్నది మరికొందరి వాదన. అన్నదాతలకు నగదు బదిలీ పథకం, ఎంఎస్ఎంఈలకు ప్రోత్సాహకాలు, మధ్యతరగతి కుటుంబీకులకు ఊరట కలిగించే అంశాలు ఉండవచ్చు. ముఖ్యంగా ఆదాయపు పన్ను పరిమితిని రూ.2.5 లక్షల నుంచి అయిదు లక్షల రూపాయల మేరకు పెంచడం, అధిక పన్ను శ్లాబు ఉన్న 30శాతాన్ని 25శాతానికి తగ్గించడం వంటివీ చోటుచేసుకుంటాయన్న అంచనాలున్నాయి. దేశ ఆర్థిక స్థితిగతులకు దర్పణం పట్టే ద్రవ్యలోటు, స్థూల దేశీయోత్పత్తి వృద్ధిరేటు వంటి అంశాలపై కసరత్తువల్ల కొంత ఆలస్యమైనా సవరించిన అంచనాల్లో (రివైజ్డ్ ఎస్టిమేట్స్) వాటిపై నిర్ణయాలు వెలువరుస్తారని అంటున్నారు. దేశంలో అత్యధికులకు ఉపాధి కల్పిస్తున్న ఎంఎస్ఎంఈలు నగదు సమస్యలవల్ల అవి పెద్ద సంస్థలతో పోటీపడలేకపోతున్నాయి. ప్రస్తుత పరిస్థితుల్లో వాటికి రిజర్వేషన్ల పరిధిని, ప్రోత్సాహకాలను పెంచాల్సిన అవసరముంది. ఎన్నో ఎంఎస్ఎంఈలు తాము తీసుకున్న రుణాలను తిరిగి బ్యాంకులకు చెల్లించలేని స్థితిలో మగ్గుతున్నాయి. దేశవ్యాప్తంగా అన్నదాతలు వ్యవసాయ సంక్షోభం వల్ల రోడ్డెక్కి ఉద్యమిస్తున్నారు. కనుక వారిని తెలంగాణ ప్రభుత్వం మాదిరిగా 'రైతుబంధు', ఒడిశా సర్కారు రీతిలో 'కలియా' పథకం వంటి నిర్మాణాత్మక విధానాలతో ఆదుకోవాల్సి ఉంది.

ఆదుకోవాల్సిన వర్గాలు అనేకం

కొన్నేళ్లుగా సేద్య దిగుబడులు పెరుగుతున్నప్పటికీ సరైన ధర లభించని కారణంగా రైతాంగం ఆ ఫలాలను అనుభవించలేకపోతోంది. పంట కోల్పోయినప్పుడు మరిన్ని సమస్యలు వారిని చుట్టుముడుతున్నాయి. వ్యవసాయరంగ అభివృద్ధికై సాగునీరు, మౌలిక వసతులు, గ్రామీణ ఉపాధి కల్పన, భూ-కార్మిక చట్టాల్లో కనీసం అయిదేళ్ల వరకు నిలిచిఉండే బలమైన సంస్కరణలకోసం రైతాంగం ఎదురుచూస్తోంది. వీటన్నింటిని పొందుపరచి బడ్జెట్‌ను రూపొందించాలి. 2019నాటికి దేశంలో కనీసం 50 శాతం రైతులను ప్రధానమంత్రి ఫసల్ బీమాయోజన కిందకు తీసుకురావాలని ప్రధాని మోదీ ఆకాంక్షిస్తున్నారు. కానీ, మూడేళ్ల 'క్లెయిముల' చెల్లింపులు చూస్తే ఈ పథకం కోసం బడ్జెట్ కేటాయింపులు చాలా తక్కువగా ఉన్నాయన్నది బోధపడుతుంది. బడ్జెట్ కేటాయింపుల ద్వారా ఈ లోపాన్ని సరిచేయాల్సిన బాధ్యత కేంద్ర ఆర్థికమంత్రి పీయూష్ గోయల్‌పై ఉంది. సంక్షేమంతో పాటు అభివృద్ధి పథకాలకూ పెద్దపీట వేయాలి. మౌలిక వసతుల కల్పన, సాగునీటి పథకాల వంటివాటిపై పెట్టుబడులు దేశ ఆర్థికాభివృద్ధికి ఎంతో కీలకం. ఒక రూపాయి పెట్టుబడి వ్యయం ఆర్థిక వ్యవస్థపై 10 రెట్లు సానుకూల ప్రభావం కనబరుస్తుందని ఆర్థిక శాస్త్రవేత్తల భావన. రోడ్లు, రైలు మార్గాలు, సాగునీటి పథకాల నిర్మాణం, సమాచార వ్యవస్థల ఏర్పాటు వంటి ప్రజావసరాలపై భారీ మొత్తాలు వెచ్చించడం వల్ల ఆర్థిక వ్యవస్థకు అన్నివిధాలా మేలు కలుగుతుంది. ఒకపక్క సంక్షేమ పథకాలు, మరోవైపు పెట్టుబడి వ్యయాల కారణంగా లక్షిత ద్రవ్యలోటును కట్టడి చేయడం కష్టంకావచ్చు. ఈ సమస్య పరిష్కారానికి అదనపు నిధుల సమీకరణ అవసరం. అందుకు మార్గాలు అన్వేషించాలి. ప్రజలలో పొదుపును ప్రోత్సహించడం, పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయడం, పసిడి వినియోగంపై ఆంక్షలు విధించడం వంటివి ఇందుకు కొన్ని మార్గాలు. ప్రస్తుతానికి ద్రవ్యోల్బణం అదుపులో ఉన్నా, ఇకపై అది పెరగకుండా కట్టడి చేయాల్సిన అవసరముంది. ద్రవ్యోల్బణం వల్ల జనాభాలో అత్యధిక శాతంగా ఉన్న పేదలు, దిగువ మధ్యతరగతి ప్రజలే నష్టపోతారు. అందుకే 'ద్రవ్యోల్బణం' పేదవాడిపై పన్నుగా చెడ్డపేరు మూటగట్టుకొంది!

ఇటీవలి కాలంలో దేశ ఆర్థిక వ్యవస్థపై స్వదేశీ, అంతర్జాతీయ పరిణామాల ప్రభావం పడింది. పెద్దనోట్ల రద్దు, జీఎస్టీలు దేశీయంగా తగిలిన దెబ్బలు.



రేపే పార్లమెంటులో కేంద్ర బడ్జెట్ సమర్పణ

రూపాయి మారకం విలువ కోసుకుపోవడానికి కారణమైన పరిణామాలన్నీ విదేశీ దెబ్బలుగా పరిగణించవచ్చు. పెద్దనోట్ల రద్దు ప్రభావంవల్ల ఇప్పటికీ అసంఘటిత రంగం కోలుకోలేదు. జీఎస్టీ వల్ల భవిష్యత్తులో సానుకూల మార్పు రావచ్చునన్న సంకేతాలు ఉన్నప్పటికీ, స్వల్పకాలంలో మాత్రం వాణిజ్య వర్గాలపై ముఖ్యంగా చిన్న వ్యాపారులపై ప్రతికూల ప్రభావం చూపుతోంది. వీటి కారణంగా అన్ని వర్గాలనుంచి ప్రభుత్వం తీవ్ర విమర్శలు ఎదుర్కొంటోంది. పెద్దనోట్ల రద్దు వల్ల సేద్యరంగం ఎక్కువగా దెబ్బతింటే, జీఎస్టీవల్ల చిన్న పరిశ్రమలు మూలనపడ్డాయి. వర్తకం, ఆర్థికం- సేవారంగానికి రెండు ఉపభాగాలు. వర్తకరంగ వృద్ధి 2017 నాలుగో త్రైమాసికంలో బాగా మందగించినా తరవాతి కాలంలో అది కోలుకుంది. జీఎస్టీ ఆలస్యం సైతం సానుకూల ప్రభావం చూపలేదు. దాంతో 2019 నాలుగో త్రైమాసికంలోనూ వర్తకరంగం కొంత దెబ్బతింది. ఆర్థిక సేవారంగాలు మొండి బకాయిల మూలంగా నగదు సమస్యలు ఎదుర్కొంటున్నాయి.

వైద్యం విషయానికొస్తే ప్రజారోగ్యం కింద భారతదేశం సాధించిన ప్రగతి, జనాభా అధికంగా ఉన్న చైనా, ఇండొనేసియా, బ్రెజిల్‌లతో పోలిస్తే అంతంత మాత్రమే. ఈ విషయంలో శ్రీలంక, బంగ్లాదేశ్, భూటాన్‌లు సైతం భారత్ కన్నా మిన్నగా ఉన్నాయి. వ్యాధులు వస్తే వాటిని నయం చేసుకొనే క్రమంలో సొంత ఆర్థిక వనరులను వినియోగించాల్సిన కారణంగా దిగువ మధ్యతరగతి కుటుంబాలు చితికిపోతున్నాయి. చిన్న దేశమైన భూటాన్ ప్రజారోగ్యం కింద కేటాయించిన నిధుల్లో 72 శాతం గ్యానికి జీడీపీలో కనీసం మూడుశాతం వాటా మేర కేటాయింపులు చేయాల్సి ఉంది.

విద్య వైద్యాలకు పెద్దపీట

దేశ వైద్యరంగం బాటలోనే విద్యారంగమూ ప్రస్థానిస్తోంది. విద్యా ప్రమాణాలతోపాటు దానికి నిధుల కేటాయింపూ తగ్గిపోతోంది. 2012-13లో జీడీపీలో 3.1 శాతం మేర నిధులను విద్యారంగానికి ప్రత్యేకించారు. 2015-16నాటికి అవి 2.4 శాతానికి పడిపోయాయి. జీడీపీలో కనీసం ఆరుశాతమైనా విద్యారంగానికి కేటాయించాలని గతంలోనే కొఠారీ కమిషన్ సూచించింది. విద్య వైద్యాలను విపణి శక్తులకు ప్రభుత్వాలు వదిలిపెట్టడం బాధాకరం. ఫలితంగా పేద విద్యార్థులు సంపన్న వర్గాలతో పోటీపడలేకపోతున్నారు. ఆరోగ్య సేవలూ అంతకంతకూ ఖరీదుగా మారుతుండటంతో పేదల పరిస్థితి దయనీయంగా మారింది. కాబట్టి ప్రభుత్వ సారథ్యంలోని విద్య, వైద్య రంగాలను ప్రోత్సహించే దిశగా దీర్ఘకాలిక దృష్టితో ఈ బడ్జెట్లో చర్యలు తీసుకోవాలి. ఈ విషయంలో ఫిన్‌లాండ్‌ను ఆదర్శంగా తీసుకోవాలి. నేడు ఉన్నత విద్య కూడా భ్రష్టుపట్టింది. ఫలితంగా నిరుద్యోగ యువత భారీగా పెరుగుతోంది. సమర్థ మానవ వనరుల నిర్మాణంలో ఈ రెండూ ఎంతో కీలకపాత్ర పోషిస్తాయన్న సత్యాన్ని పాలకులు గ్రహించాలి.

జనవరి నుంచే ఆర్థిక సంవత్సరం ప్రారంభం కావాలన్న కేంద్ర ప్రభుత్వ యోచనపట్ల అనేక రాష్ట్రాలు సానుకూలంగా ఉన్నట్లు సమాచారం. ఆర్థిక మంత్రి బడ్జెట్ ప్రసంగంలో సంబంధిత ప్రకటన ఉండవచ్చు. దీంతో 152 సంవత్సరాలుగా దేశంలో అమలవుతున్న ఏప్రిల్-మార్చి ఆర్థిక సంవత్సరానికి మోదీ ప్రభుత్వం చరమగీతం పాడనుంది. ఈ విధానం చైనా, రష్యా, జర్మనీల్లో అమలులో ఉంది. కేంద్రంలో అధికారంలోకి వచ్చినప్పటి నుంచే ఫిబ్రవరి నెలాఖరులో ప్రవేశపెట్టే బడ్జెట్‌ను 2017నుంచి ఫిబ్రవరి ఒకటికి మార్చింది. 2017లో విపక్ష నేత వీరప్ప మొయిలీ నేతృత్వంలోని పార్లమెంటరీ కమిటీ కేంద్ర ప్రభుత్వ ప్రతిపాదనకు అనుకూలంగా సిఫార్సు చేయడంతో నూతన ఆర్థిక సంవత్సర కాలపట్టికకు అంతా సిద్ధమైనట్లే! దేశాల వృద్ధిరేట్లను పోల్చి చూడటంలో తలెత్తుతున్న ఇబ్బందులు ఈ మార్పు వల్ల తొలగిపోతాయి. డిసెంబరుకు ముందే బడ్జెట్‌ను ప్రవేశపెట్టడం వల్ల వ్యవసాయ రంగానికీ ఉపయుక్తంగా ఉంటుంది. ఖరీఫ్ సీజను ఏటా నవంబరుతో పూర్తి అవుతుంది. దీనివల్ల రైతులకు రుణాలు ఇవ్వడమూ సులభతరంగా ఉంటుందనేది కేంద్ర సర్కారు ఉద్దేశం. కంపెనీలకు సైతం త్రైమాసిక ఫలితాలను వెల్లడించడానికి ఆర్థిక సంవత్సరం మార్పు అనుకూలంగా ఉంటుంది.

- ప్రొఫెసర్ పి.వెంకటేశ్వర్లు

(రచయిత- ఆంధ్ర విశ్వవిద్యాలయంలో వాణిజ్య విభాగ ఆచార్యులు)

వణుకుతున్న జన భారతం

గడచిన కొన్ని రోజులుగా దేశవ్యాప్తంగా ఉష్ణోగ్రతలు గణనీయంగా పడిపోతున్నాయి. విపరీతమైన చలిగాలులతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాత్రివేళలతో పాటు చివరికి మధ్యాహ్న సమయాల్లోనూ చలి వణికిస్తోంది. సాధారణంగా జనవరి నెలాఖరు నాటికి చలి తీవ్రత తగ్గి ఎండలు మొదలవుతాయి. కానీ ఈసారి అందుకు భిన్నమైన పరిస్థితి నెలకొనడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. అకాల వర్షాలు, విపరీతమైన చలిగాలులతో బెంబేలెత్తుతున్నారు. జోరు వర్షాలపాలబడి వివిధ ప్రాంతాల్లో వ్యవసాయ దిగుబడులు తడిసిపోయి అన్నదాతలు నష్టపోయారు. ప్రాంతాలతో సంబంధం లేకుండా కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకూ చలిగాలుల తీవ్రతకు ప్రజలు ఉక్కిరిబిక్కిరవుతున్నారు. కశ్మీరు లోయలో చలికాలంలో ఉష్ణోగ్రతలు మైనస్ డిగ్రీలకు పడిపోయి తాగునీరు గడ్డకట్టడం మామూలే. ఏటా అక్కడ ఇలాంటి పరిస్థితులు ఏర్పడుతుంటాయి. ఈసారి పంజాబ్, హరియాణా రాష్ట్రాల్లోనూ ఈ పరిస్థితులు కనిపించాయి. ఫలితంగా ప్రజలు తాగునీరు దొరకక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఒక్కమాటలో చెప్పాలంటే ఉత్తర భారతంలో చలిగాలుల తీవ్రత కారణంగా జనజీవనం అస్తవ్యస్తమయింది. పశ్చిమ ఉత్తర్ ప్రదేశ్‌లో ఏకంగా మైదాన ప్రాంతాల్లోనూ మంచు కురిసింది. కొండ ప్రాంతాలైన ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాలు భారీమంచుతో గడ్డ కట్టాయి. ఇక్కడ మధ్యాహ్నం వరకు సాధారణ పరిస్థితులు నెలకొనడం లేదు. పంజాబ్, హరియాణా, దిల్లీ, ఉత్తర్ ప్రదేశ్‌లను పొగమంచు పూర్తిగా కమ్మేసింది. ఉత్తరాది స్థాయిలో కానప్పటికీ దక్షిణ భారతంలోనూ పరిస్థితి తీవ్రంగా ఉంది. విపరీతమైన చలిగాలులతో ప్రజలు బయటకు వెళ్లాలంటేనే భయపడే పరిస్థితి ఏర్పడింది. దేశవ్యాప్తంగా దట్టమైన పొగమంచు కారణంగా వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగింది. చాలాచోట్ల రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకున్నాయి. కొంతమంది మృత్యువాత పడగా, మరికొందరు తీవ్రగాయాలకు గురయ్యారు. చలితీవ్రతకు తట్టుకోలేక దేశవ్యాప్తంగా దాదాపు రెండు వేలమందికి పైగా మరణించినట్లు అంచనా.

మధ్యధరా ప్రాంతంలో అధిక ఉష్ణ మండలీయ తుపాన్లు ఏర్పడి, పశ్చిమదిశ నుంచి తూర్పు దిశగా పయనించాయి. ఇవి పాకిస్థాన్, భారత్, నేపాల్‌లలో వాతావరణంలో గాలి పీడనాన్ని తగ్గించాయి. దీని ప్రభావం భారత్‌లోని వాయవ్య, ఉత్తర ప్రాంతాల్లో



దేశవ్యాప్తంగా చలిగాలులు

ముఖ్యంగా రాజస్థాన్, పంజాబ్, హరియాణా, దిల్లీ రాష్ట్రాల్లో ఎక్కువగా ఉంది. ఫలితంగా ఆకస్మిక వర్షాలు కురిశాయి. విపరీతమైన చలిగాలులు వీచాయి. ఇలాంటి పరిస్థితిని 'పడమటి ఆటంకం'గా పిలుస్తారు. ఇది వాతావరణంలో గాలికి ఇబ్బంది కలిగిస్తుంది. ఇది ఒక ప్రదేశాన్ని దాటిన తరవాత వాతావరణంలో కనిష్ఠ ఉష్ణోగ్రతలకు దారి తీస్తుంది. తద్వారా పొగమంచు ఏర్పడుతుంది. నెమ్మదిగా చలిగాలులు వీచడం ప్రారంభమై తీవ్రమవుతాయి. ఈసారి ఈ చలిగాలులు దక్షిణ భారత దిశగా పయనించాయి.

సాధారణంగా బంగాళాఖాతం నుంచి వెచ్చని సముద్రపు తరంగాలు తూర్పు దిశ నుంచి పడమటి దిశగా పయనించి భారత్ ద్వీపకల్ప ప్రాంతం వెచ్చగా ఉండటానికి కారణమవుతాయి. అయితే ఈసారి ఇలాంటి పరిస్థితులు కనపడ లేదు. ఫలితంగా ద్వీపకల్ప ప్రాంతంలో వాతావరణంలో శూన్యత ఏర్పడింది. దీనికి తోడుగా, ఉత్తర భారతం నుంచి గంటకు 10- 15 మీటర్ల వేగంతో వీచిన చలిగాలులు విపరీతమైన ప్రభావం చూపాయి. ఫలితంగా దక్షిణ భారతంలోని పలుప్రాంతాలలో కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. దీంతో విపరీతమైన చలిగాలులు వీచాయి. విచ్చలవిడి పర్యావరణ విధ్వంసం విపరీతమైన చలిగాలులకు కారణమవుతోంది. అడవుల నరికివేత, అడ్డూఆపూ లేకుండా ఇంధన ఉత్పత్తుల వినియోగం, కాలుష్యం... వాతావరణంలో తీవ్ర మార్పులకు దారితీస్తోంది. ఫలితంగా తీవ్రమైన ఎండలతో పాటు భరించలేని చలిగాలులూ ఏర్పడుతున్నాయి.

చలికాలంలో తరచు శ్వాసకోశ, జీర్ణాశయానికి సంబంధించిన ఆరోగ్య సమస్యలు ఏర్పడతాయి. చలితీవ్రత పెరిగే కొద్దీ ఊపిరితిత్తుల వ్యాధులకు, ఆస్తమాకు గురవుతారు. చలి తీవ్రతనుంచి తట్టుకునేందుకు ఆరుబయట, ఇళ్లల్లో ఇంధనం దహనం చేయడం వల్ల కంటి సమస్యలు, కండ్ల కలక వంటి సమస్యలు తలెత్తుతాయి. ఇతరత్రా ఆరోగ్య సమస్యలు ఉత్పన్నమయ్యే అవకాశం ఉంది. చలిగాలుల తీవ్రతకు పాత వ్యాధులు మళ్లీ తిరగబెడతాయి. ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలు చలిగాలుల సమస్యను అధిగమించే క్రమంలో ప్రజలకు అవగాహన కల్పించాలి. తక్షణం రంగంలోకి దిగేందుకు వీలుగా వైద్య, ఆరోగ్య శాఖ అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉంది!

- ఆచార్య నందిపాటి సుబ్బారావు

(రచయిత- ఆంధ్ర విశ్వవిద్యాలయంలో భూవిజ్ఞాన విభాగం ఆచార్యులు)

ఈనాడు లేఖలు

మొక్కుబడిగా గాంధీ స్మృతి

ప్రతి ఏటా గాంధీ జయంతి, వర్ధంతులను నిర్వహించుకుంటూనే వస్తున్నాం. అయితే రానురానూ ఈ గుర్తు చేసుకోవడం అనేది మొక్కుబడి తంతుగా మారుతోంది. ఆయన సిద్ధాంతాలకు తిలోదకాలిచ్చి ఏటా సంస్మరణలు జరుపుకోవడం వల్ల ప్రయోజనం ఏముంటుంది? బాపూ చెప్పినదేమిటి, ఆయన వారసులు చేస్తున్నదేమిటి? గాంధీజీ అనుసరించిన అహింస, సత్యశీల సిద్ధాంతాలు అపహాస్యం పాలవుతున్న మాట వాస్తవం. నిజానికి స్వాతంత్ర్యం తరవాత గాంధీజీ ఆశించిన శ్రేయోరాజ్యభావనకు ప్రాధాన్యం తగ్గింది. నిజమైన దీనులను ఎవరూ పట్టించుకోవడం లేదు. ఆయన ఊహాలోకంలో విరాజిల్లిన గ్రామీణ భారతం అలజడితో కంపిస్తోంది. గాంధీజీ జీవన విధానాలు ఇప్పుడున్న సమాజానికి పనికిరావనుకునే దుస్థితి దాపురించడం నిజంగా దురదృష్టకరం!

- చిలకల వెంకటసుబ్బయ్య, చెన్నూరు, కడపజిల్లా

కబళిస్తున్న కాలుష్యం

పర్యావరణ పరిరక్షణ గురించి ఎంతగా ప్రచారం చేస్తున్నా ఆచరణలో ఎలాంటి ప్రయోజనం కలగడం లేదు. వాయు జల కాలుష్యాలు అత్యంత ప్రమాదకరంగా విస్తరిస్తున్నాయి. ఇందుకు కారణమవుతున్న పరిశ్రమలను ఎవరూ నిలువరించలేకపోతున్నారు. గంగ నది ప్రక్షాళనకు స్వయంగా ప్రధాని మోదీ ప్రతిన బూనినా ఆచరణలో సాధించింది పెద్దగా లేకపోవడం పరిస్థితి తీవ్రతను చాటుతోంది. పరిశ్రమలు స్థాపిస్తున్నారే తప్ప, పర్యావరణానికి అవి చేస్తున్న చేటును ఎవరూ పెద్దగా పట్టించుకోవడం లేదు. అవి వదిలిపెడుతున్న పొగ, వ్యర్థ జలాలు ప్రజారోగ్యాన్ని ప్రమాదంలో పడేస్తున్నాయి. చివరకు వాతావరణంపైనా అవి దుష్ప్రభావం చూపుతున్నాయి. సకాలంలో వానలు పడకపోవడం వల్ల సేద్యరంగం సైతం దెబ్బతింటోంది. మానవాళి పాలిట ప్రమాదకరంగా మారుతున్న పర్యావరణం పట్ల పాలకుల్లో ఇదే ఉదాసీనత కొనసాగితే మానవాళి భవితకే తీరని ముప్పు వాటిల్లుతుంది.

- ఎస్.వెంకటేశ్వరరావు, యూసుఫ్‌గూడ, హైదరాబాద్

ముందు నిన్ను దిద్దుకో!

మానవ స్వభావం చాలా విచిత్రమైనది. కొందరు ఎప్పుడూ ఇతరుల్లోని దోషాలను లోపాలను విమర్శిస్తూ ఉంటారు. తమను తామెప్పుడూ పరామర్శించుకోరు. 'తప్పులెన్నువారు తమతప్పు లెరుగరు' అని శతకకారుడు అన్నది ఇందుకే!

ఎదుటివారిలో లోపాలను ఎంచడానికి మనసు ఉత్సాహంగా ముందుకు వస్తుంది. ఇద్దరు వ్యక్తులు కలిస్తే తమ సమక్షంలో లేని మూడో వ్యక్తి స్వభావం, మాటతీరు, అలవాట్ల గురించి ఎన్నో మాట్లాడుకుంటారు. లోపాలనే చెప్పుకొంటారు. 'ఈ చేస్తున్న పని మంచిదేనా?' అని తమను తాము ప్రశ్నించుకుంటే, అది ఎంత వ్యర్థమైన పనో, విలువైన సమయం ఎంతగా వృథా అవుతుందో గుర్తించగలుగుతారు.

కొందరు తమతోటివారి గురించి- పెట్టే గుణం అసలు లేదని, సంపదనంతా పోయేటప్పుడు కట్టుకుపోతాడా అంటూ విమర్శిస్తారు. మాట అనే ముందు ఒక్కసారైనా ఆ దానగుణం, పరోపకారం తమలో ఉన్నాయేమో తర్కించుకుంటారా?

తప్పులెన్నే గుణం ఎక్కువైనకొద్దీ ఎదుటివారిలో మంచిని చూసే లక్షణం క్రమంగా లోపిస్తుంది. మనిషి స్వభావం మంచీచెడుల సమాహారం. ప్రతి చిన్న అంశాన్నీ భూతద్దంలో చూసే అలవాటును వ్యక్తులు మార్చుకోవాలి. ఈ గుణంవల్ల స్నేహితులు, బంధువులు దూరమవుతారు. మానవ సంబంధాలు దెబ్బతింటాయి. తనలోని లోపాలు గుర్తించకుండా ఎదుటివారిని విమర్శించే ఈ అలవాటు- తానే గొప్పవాడినన్న భావనను కలగజేస్తుంది.

ఎదుటివారిలో లోపాలు ఉన్నప్పుడు ఎలా చెప్పాలి, ఎవరు చెప్పాలి అన్నదీ ముఖ్యమే! కఠినంగా, పరుషంగా చెబితే ఎవరూ ఇష్టపడరు. ప్రశంసలు నచ్చినట్లుగా విమర్శలు ఎవరికీ నచ్చవు. సున్నితంగా, వారి లోపాలను వారు తెలుసుకుని దిద్దుకునేటట్లు చెప్పగలగాలి.

అలా చెప్పగలగాలంటే తనకా అర్హత ఉందా అని వ్యక్తి ప్రశ్నించుకోవాలి. ఆత్మవిమర్శ చేసుకోవాలి. ఇది మనసును ప్రక్షాళన చేస్తుంది. మనిషిని ఉన్నతుణ్ని చేస్తుంది. వ్యక్తిత్వాన్ని వికసింపజేస్తుంది.

పై అధికారులు కొందరు తమ కింద పని చేసేవారిలో లోపాలనే చూస్తారు. ప్రతిభను గుర్తించలేరు. కొందరు తల్లిదండ్రులు, బోధనారంగంలో పనిచేస్తున్నవారు పిల్లలను అధికార భావంతో మందలిస్తూ ఉంటారు. ఎప్పుడూ లోపాలను ఎత్తిచూపుతూ ఉంటారు. సత్యహరిశ్చంద్రుడి కథను చెప్పే తల్లిదండ్రులు, ఇరుగుపొరుగుతో అబద్ధాలు మాట్లాడుతుంటే- పిల్లవాడి మనసులో వారికున్న విలువ తగ్గిపోదా?



అంతర్యామి

తరగతి గదిలో సమయపాలన, క్రమశిక్షణల గురించి పాఠాలు చెప్పే ఉపాధ్యాయుడు, పాఠశాలకు ఆలస్యంగా వస్తుంటే, విద్యార్థుల మనసులలో గౌరవం ఉంటుందా? వ్యక్తులు ముందు తమను తాము సంస్కరించుకోవాలి. స్వభావాన్ని దిద్దుకోవాలి. అప్పుడే ఇతరులకు చెప్పే అర్హత పొందుతారు. ఆచరణకు దూరమైన మాటలు వ్యర్థం.

మహాభారతంలో, శిశుపాలుడు చేసిన వంద తప్పులు సహించాక, కృష్ణుడు అతణ్ని సంహరించాడు. అవకాశమిచ్చినా శిశుపాలుడు తన తప్పులను దిద్దుకోలేదు. ఆపైన కృష్ణుడు సహించలేదు. తమ లోపాలను దిద్దుకోకుండా మాట్లాడేవారిని లోకం గౌరవించదు. తమను తాము దిద్దుకోవడానికి ఆత్మవిమర్శ ఎంతో సహకరిస్తుంది.

సంఘసంస్కర్తలు, మేధావులు, విద్యావేత్తలు, మహాకవులు కొందరు తమ జీవితాల్లో చేసిన పొరపాటును, తమలో లోపాలను నిర్మొహమాటంగా వ్యక్తం చేశారు. తమను ఎలా దిద్దుకున్నారో చెప్పారు. అటువంటివారి స్వీయచరిత్రలు చదివి నేటితరం వ్యక్తిత్వాన్ని పరిమళింప చేసుకోవచ్చు.

దైవచింతన మనసులోని దురాలోచనలను దూరం చేస్తుంది. నిర్మలతను పెంపొందిస్తుంది. అప్పుడు తోటివారిలో ఎప్పుడూ మంచినే చూడగలుగుతాం!


- డాక్టర్ వెంగల్వ రామలక్ష్మి

మినహాయింపు ఎంత?



• బడ్జెట్‌లో ఐటీ ప్రోత్సాహకాలపై ఉద్యోగుల ఆశలు

పన్ను చెల్లింపుదారులు ఏం కోరుతున్నారు?



బడ్జెట్ అనగానే పన్ను చెల్లింపుదారులకు గుర్తొచ్చేది ఆదాయపు పన్ను మినహాయింపు గురించి. 'పన్ను పరిమితి ఏమైనా పెరిగిందా?'.. అంటూ వారు ఏటా ఆరాతీస్తుంటారు. ఈసారి జనాకర్షక బడ్జెట్ ఉంటుందని భావిస్తున్న నేపథ్యంలో ఆదాయపు పన్ను విషయంలో కాస్త ఊరట కలిగించే నిర్ణయాల్ని ప్రభుత్వం ప్రకటించొచ్చనే సంకేతాలు వెలువడుతున్నాయి. అయితే కొన్నేళ్లుగా కూనారిల్లిన దేశ ఆర్థిక వ్యవస్థ- ప్రత్యక్ష పన్నుల ఆదాయాన్ని భారీగా కోల్పోవడాన్ని ఎంతవరకు జీర్ణించుకుంటుందన్నది వేచిచూడాల్సిన అంశమని ఆర్థికవేత్తలు గుర్తుచేస్తున్నారు. ప్రభుత్వ రుణభారం ఇప్పటికే కొండలా పెరిగిపోయిన నేపథ్యంలో- పన్ను ప్రోత్సాహకాలు ఆర్థిక పరిస్థితిని మరింత దిగజారుస్తాయని వారు హెచ్చరిస్తున్నారు. బడ్జెట్‌లో సామాన్యులు కోరుకుంటున్న కొన్ని ప్రధాన పన్ను మినహాయింపులు ఇవీ..

10 రకాల పన్ను ప్రోత్సాహకాల వల్ల ఖజానాకు కలుగుతున్న నష్టం
రూ.75,252 కోట్లు

పరిమితిని రూ.3,00,000 చేయాలి

కేంద్రంలో నరేంద్ర మోదీ అధికారంలోకి వచ్చిన 2014లో ఆదాయపు పన్ను మినహాయింపులకు సంబంధించి కొన్ని మార్పులు జరిగాయి. అప్పటివరకూ రూ.2,00,000 ఉన్న మినహాయింపు పరిమితిని రూ.2,50,000లకు పెంచారు. ఇక ఆ తర్వాత దీని గురించి పట్టించుకోలేదు. 2017లో పన్ను శ్లాబులను కాస్త సవరించారు. రూ.2,50,001-5,00,000 వరకు ఆదాయం 10% శ్లాబులో ఉంటే.. దాన్ని 5 శాతం పన్ను శ్లాబులోకి చేర్చారు. ప్రస్తుతం ప్రవేశపెట్టబోయే బడ్జెట్‌లో ఆదాయ పరిమితిని రూ.3,00,000 చేయాలన్నది వేతనజీవి కోరిక. దీనివల్ల వచ్చే ప్రయోజనం రూ.2,500లు మాత్రమే. అయితే 5 శాతం పన్ను పరిధిని కూడా కొంత మేరకు విస్తరించి, రూ.8,00,000 వరకూ చేస్తే బాగుంటుందని చాలామంది ఆశిస్తున్నారు. గత బడ్జెట్‌లో స్టాండర్డ్ డిడక్షన్ కింద రూ.40 వేలను తీసుకొచ్చారు. అప్పటివరకూ యాజమాన్యం ఇస్తున్న ఏడాదికి రూ.19,200 వైద్య భత్యం, రూ.15,000 రవాణా భత్యాలకు బదులుగా ఈ రూ.40 వేలను మినహాయింపులో చూపించుకోవచ్చు. గతంతో పోలిస్తే వైద్య, రవాణా ఖర్చులు పెరిగాయి. ఈ నేపథ్యంలో ఈ స్టాండర్డ్ డిడక్షన్‌ను రూ.60 వేలు చేయాలని ఉద్యోగులు కోరుతున్నారు.

భారత విదేశీ రుణభారం
రూ.37,60,180 కోట్లు

గృహ రుణం వడ్డీపై..



ఇళ్ల ధరలు పెరిగిపోయాయి. అధిక మొత్తంలో రుణం తీసుకుంటే తప్ప ఇల్లు కొనలేని పరిస్థితి. ఈ అప్పు తీర్చేందుకు అధిక మొత్తంలో ఈఎంఐలు చెల్లిస్తున్నారు. ఇప్పుడు గృహరుణం వడ్డీకి ఇస్తున్న రూ.2,00,000 మినహాయింపు ఏమాత్రం సరిపోవడం లేదు. వడ్డీపై మినహాయింపును రూ.3 లక్షల వరకూ పెంచితేనే కొంత భారం తప్పే పరిస్థితి కనిపిస్తోంది.

పొదుపునకు ప్రోత్సాహం



ఆదాయపు పన్ను మినహాయింపు పొందేందుకు సెక్షన్ 80సీ ఎంతో కీలకం. ప్రస్తుతం ఈ సెక్షన్ కింద రూ.1,50,000 వరకూ ఈపీఎఫ్, పీపీఎఫ్, గృహ రుణ అసలు, జీవిత బీమా ప్రీమియాలు, పిల్లల ఫీజులు, ఈఎల్ఎస్ఎస్, ఎన్ఎస్‌సీలు తదితర అనేక పొదుపు, పెట్టుబడి పథకాలు ఉంటాయి. చాలామంది ఉద్యోగులకు ఈపీఎఫ్, గృహరుణం అసలుతోనే ఈ పరిమితి నిండిపోతుంది. దీంతో పొదుపు విషయంలో ఉద్యోగులు అంతగా ఆసక్తి చూపించడం లేదు. ఈ పరిమితిని రూ.2,50,000 చేయాలని ఎంతోకాలంగా డిమాండు ఉంది. కనీసం రూ.2,00,000 వరకైనా ఈ బడ్జెట్‌లో చేస్తారా? వేచి చూడాలి. 80సీ పరిమితిని రూ.50 వేలు పెంచితే.. రూ.10 లక్షలకు పైగా వార్షికాదాయం కలిగిన (30% శ్లాబ్‌లోని వారు) వారు ఆ సెక్షన్ కింద రూ.2 లక్షలు పొదుపుచేస్తే.. రూ.15 వేలు ప్రయోజనం పొందుతారు. అయితే దీనివల్ల ఖజానాకు కలిగే రాబడి నష్టం రూ.15 వేల కోట్లుంటుంది.

జీఎస్‌టీ మినహాయింపు ఇస్తే...



దేశంలో జీవిత, ఆరోగ్య బీమా పాలసీలకు ఆదరణ పెరుగుతోంది. అయినప్పటికీ ఇంకా దేశంలోని ఎంతోమంది ఈ పాలసీలకు దూరంగానే ఉన్నారు. వీటికి చెల్లించే ప్రీమియానికి 18 శాతం జీఎస్‌టీ ఉంది. పూర్తి రక్షణకే పరిమితమయ్యే టర్మ్ లైఫ్, ఆరోగ్య, గృహ బీమా పాలసీలపై జీఎస్‌టీని మినహాయించే విషయాన్ని ప్రభుత్వం ఆలోచించాలని బీమా వర్గాలతోపాటు, పాలసీదారులు కోరుతున్నారు. అలాగే, జాతీయ పింఛను పథకం(ఎన్‌పీఎస్)కు ఇచ్చినట్లుగానే టర్మ్, పింఛను కోసం తీసుకునే యాన్యుటీ పాలసీలకు ఒక ప్రత్యేక సెక్షన్ ఉంటే చాలా మంది వీటిని తీసుకునేందుకు ముందుకు వచ్చే అవకాశం ఉంది.

దీర్ఘకాలిక మూలధన రాబడి..

2018 బడ్జెట్ ముందు వరకూ ఈక్విటీ పెట్టుబడులపై ఏడాది తర్వాత వచ్చే లాభానికి పన్ను ఉండేది కాదు. 2018 బడ్జెట్‌లో దీర్ఘకాలిక మూలధన రాబడి పన్ను(ఎల్‌టీసీజీ) ప్రవేశపెట్టారు. ఒక ఆర్థిక సంవత్సరంలో దీర్ఘకాలిక ఈక్విటీ పెట్టుబడులపై రూ.1,00,000కి మించి రాబడి వచ్చిన సందర్భంలో ఆ అధిక మొత్తంపై 10 శాతం పన్ను విధించారు. ఇది మార్కెట్ వర్గాలను ఎంతగానో నిరాశపర్చింది. గత బడ్జెట్ నుంచి మార్కెట్ సూచీలపైనా దీని ప్రభావం పడింది. ప్రస్తుతం ఈ పరిమితిని రూ.2,00,000 చేయడం లేదా లాభాన్ని ద్రవ్యోల్బణ సూచీకి సర్దుబాటు చేసే వెసులుబాటు కల్పించాలని పరిశ్రమ వర్గాలు కోరుతున్నాయి.

పన్ను చెల్లింపుదారులు పెరిగారు



గతంతో పోలిస్తే పన్ను చెల్లింపుదారులు, ఆదాయపు పన్ను రిటర్నులు దాఖలు చేస్తున్న వారు పెరిగారు. ఈ సంఖ్య మరింతగా పెరగాలంటే వీరికి ఇంకొంత ప్రయోజనం చూపించాల్సిన అవసరం ఉందని నిపుణులు సూచిస్తున్నారు.

➤ 2016-17లో సుమారు **6.9** కోట్ల మందికిపైగా ఆదాయపు పన్ను రిటర్నులను దాఖలుచేశారు. పెద్ద నోట్ల రద్దు తర్వాత రిటర్నులు దాఖలు చేసే వారు పెరగడం ఇక్కడ గమనార్హం.

➤ మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాలుగేళ్లలో పన్ను రిటర్నులను దాఖలు చేస్తున్న వారి సంఖ్య దాదాపు **68%** వరకు పెరిగింది.

➤ 2013-14 ఆర్థిక సంవత్సరంలో పన్ను చెల్లించిన ఉద్యోగులు **1.7** కోట్లు. 2016-17లో ఈ సంఖ్య **2.3** కోట్లకు చేరుకుంది.

- ఈనాడు, బిజినెస్ బ్యూరో, ప్రత్యేక విభాగం

ఐటీ మినహాయింపు పరిమితి ఎంత పెంచితే ఏమవుతుంది?



మినహాయింపు పరిమితి..	ఎవరికి ప్రయోజనం..	ఖజానాపై భారం
రూ.3 లక్షలకు పెంచితే	1.5 కోట్ల మంది పన్ను చెల్లింపుదారులకు	రూ.3750 కోట్లు
వృద్ధులకు రూ.3.5 లక్షలకు పెంచితే	పన్ను చెల్లిస్తున్న 60 లక్షల మంది వృద్ధులకు	రూ.1300 కోట్లు
80 సీ పరిమితిని రూ.2 లక్షలకు పెంచితే	మొత్తం 5.7 కోట్ల మంది పన్ను చెల్లింపుదారులపై ప్రభావం చూపినా వినియోగించుకునేది మాత్రం కోటి మందే	రూ.15000 కోట్లు



బెంగళూరు వీధుల్లో నిరసనకారుల ర్యాలీ. విధానసౌధ ముట్టడికి యత్నిస్తున్న ఉద్యమకారులను అడ్డుకుంటున్న పోలీసులు

మద్యంపై కన్నడ మహిళ కన్నెర్ర

• బెంగళూరులో భారీ ప్రదర్శన
• విధానసౌధ ముట్టడికి విఫలయత్నం

ఈనాడు డిజిటల్, బెంగళూరు: మహాత్మాగాంధీ వర్ధంతి వేళ కర్ణాటక మహిళలు ఉద్యమించారు. సంపూర్ణ మద్యనిషేధం అమలుచేయాలంటూ పిడికిలి బిగించి సర్కారును నిలదీశారు. ఓ చేత్తో ఉచిత బియ్యం, రైతుల రుణమాఫీ చేస్తూ.. మరోచేత్తో మద్యపానాన్ని ప్రోత్సహించడం ఏమిటని ప్రశ్నించారు. ఈ నెల 19న చిత్రదుర్గం నుంచి మూడు వేల మంది మహిళలు పాదయాత్ర చేస్తూ మంగళవారం రాత్రి బెంగళూరుకు చేరుకున్నారు. మద్య నిషేధాన్ని అమలు చేయాలంటూ బుధవారం బెంగళూరులో ప్రదర్శన నిర్వహించారు. వారికి శతాధిక వృద్ధుడు, స్వాతంత్ర్య సమర యోధుడు హెచ్.ఎస్.దొరెస్వామి, గనుల తవ్వకాలపై పోరాటం చేస్తున్న ఎస్.ఆర్.హిరేమఠ్‌తో పాటు రాష్ట్ర రైతు మహిళ, విద్యార్థి సంఘాల నేతలు మద్దతు పలికారు. సంక్షేమ పథకాల కంటే సంపూర్ణ మద్యపాన నిషేధం కావాలంటూ వారంతా నినదించారు. ఉదయం నుంచి ఆందోళన చేపడుతున్నా ప్రభుత్వం నుంచి ఏమాత్రం స్పందన రాకపోవడంతో విధానసౌధను ముట్టడించేందుకు కదలగా పోలీసులు అడ్డుకున్నారు. 'మద్యం రాబడితో నడిచే పాలన మాకొద్దు- మత్తులో ముంచి కుటుంబాలను ఛిన్నాభిన్నం చేయొద్దు' అంటూ ఆందోళనకారులు నినాదాలు చేశారు. ప్రభుత్వం ఇకనైనా తమ నిర్ణయాన్ని ప్రకటించకుంటే జైల్ భరోకు సిద్ధమని ప్రకటించారు.

ఆధునిక టాయిలెట్‌లో చిక్కుకున్న మహిళ కాలు

ట్రిప్లికేన్, న్యూస్‌టుడే: రైలులోని ఆధునిక టాయిలెట్ ఉపయోగించడం తెలియక ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఓ మహిళ కాలు చిక్కుకుని ఇబ్బందిపడ్డారు. చెన్నై సెంట్రల్ రైల్వేస్టేషన్‌లో మంగళవారం సాయంత్రం చార్మినార్ ఎక్స్‌ప్రెస్ రైలు బయలుదేరడానికి సిద్ధంగా ఉంది. ఇందులో ప్రయాణించనున్న భారతమ్మ(40) రైలు పెట్టెలోని ఆధునిక టాయిలెట్ ఎలా ఉపయోగించాలో తెలియక కాలు అందులో ఇరుక్కుపోయింది. కాలిని బయటకు తీయడానికి యత్నించినా ఫలితం లేకపోయింది. ఆమె కేకలు విన్న తోటి ప్రయాణికులు అక్కడికి చేరుకుని రైల్వే, వైద్య సిబ్బందికి సమాచారం తెలిపారు. వారు ప్రయత్నించినా వీలు కాకపోవడంతో కాలితో పాటు ఆ టాయిలెట్ మూతను కూడా బయటకు తీసుకొచ్చారు. అనంతరం వైద్య కేంద్రానికి తీసుకెళ్లి మూతను తొలగించారు. ఈ కారణంగా చార్మినార్ ఎక్స్‌ప్రెస్ రైలు 35 నిమిషాలు ఆలస్యంగా బయలుదేరింది.



ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న భారతమ్మ

ఏపీ తాజా పరిస్థితిపై నివేదిక

నేడు విడుదల చేయనున్న ఉత్తరాంధ్ర చర్చావేదిక

ఈనాడు, దిల్లీ: ఆంధ్రప్రదేశ్‌లో తాజా పరిస్థితిపై ఉత్తరాంధ్ర చర్చావేదిక ఆధ్వర్యంలో గురువారం నివేదిక విడుదలకానుంది. ఆంధ్రప్రదేశ్ భవన్ వేదికగా నిర్వహించనున్న కార్యక్రమంలో ఫౌండేషన్ ఫర్ డెమొక్రటిక్ రిఫార్మ్స్(ఎఫ్‌డీఆర్), సెంటర్ ఫర్ ఎకనమిక్ సోషల్ స్టడీస్ (సీఈఎస్ఎస్)లు రూపొందించిన నివేదికను విడుదల చేయనున్నట్లు ఉత్తరాంధ్ర చర్చావేదిక కన్వీనర్, మాజీ ఎంపీ కొణతాల రామకృష్ణ బుధవారమిక్కడ తెలిపారు. ప్రొఫెసర్ యోగిందర్(గుజరాత్ సెంట్రల్ యూనివర్సిటీ), 13వ ఆర్థిక సంఘం సభ్యుడు ప్రొఫెసర్ అతుల్ శర్మ, ఏపీ మాజీ సీఎస్ అజయ్ కలాం, హిమాచల్‌ప్రదేశ్ హైకోర్టు విశ్రాంత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎంఎన్‌రావు, కేంద్ర హోంశాఖ మాజీ కార్యదర్శి పద్మనాభయ్య, స్వతంత్ర నిపుణుల కమిటీ కన్వీనర్ జయప్రకాశ్ నారాయణ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. తెదేపా పార్లమెంటరీ పార్టీ నాయకుడు సుజనాచౌదరి, దిల్లీలో ఏపీ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి కంభంపాటి రామ్మోహన్‌రావులను ఆహ్వానించినట్లు కొణతాల తెలిపారు.

'అఖిలపక్షం నిర్వహించే అర్హత మీకెక్కడిది?'

ఈనాడు, అమరావతి: రాష్ట్ర ప్రయోజనాలపై అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటుచేసే అర్హత ముఖ్యమంత్రి చంద్రబాబుకు లేదని వైకాపా అధికార ప్రతినిధి పేర్ని నాని విమర్శించారు. ప్రభుత్వ కాల పరిమితి ముగుస్తున్నసమయంలో రాష్ట్ర ప్రజలు తనను వెలివేస్తారేమోనన్న భయంతోనే చంద్రబాబు అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశారన్నారు. పైగా దానికి విపక్షాలు రాలేదంటూ రాద్ధాంతం చేస్తున్నారని మండిపడ్డారు. విజయవాడలో ఆయన బుధవారం విలేకరులతో మాట్లాడారు. తెదేపా, భాజపా తెలుగు ప్రజలను వంచించాయని ఆరోపించారు.

మహిళలకు ఇస్తున్నది అప్పు కాదు

• మూడు విడతల్లో రూ.10వేలు గ్రాంటుగానే ఇస్తున్నాం
• మంత్రులు అచ్చెన్నాయుడు, సునీత వెల్లడి

ఈనాడు, అమరావతి: చంద్రన్న పసుపు కుంకుమ-2 కింద డ్వాక్రా సంఘాల్లోని మహిళలకు ఇస్తున్న రూ.10 వేలు అప్పు కాదని...ఆ డబ్బును మహిళలు వినియోగించుకోవచ్చని, తిరిగి కట్టనవసరం లేదని మంత్రులు అచ్చెన్నాయుడు, పరిటాల సునీత వెల్లడించారు. బుధవారం మంత్రులు ఇరువురూ వెలగపూడిలోని సచివాలయంలో విలేకరులతో మాట్లాడారు. ప్రస్తుతం ఉన్న ఆర్థిక పరిస్థితుల నేపథ్యంలో ఈ మొత్తాన్ని ఒకేసారి ఇవ్వడం కుదరక మూడు విడతల్లో ఇస్తున్నామన్నారు. ఏ తేదీన ఎంత మొత్తం ఇస్తున్నదీ ముందే చెక్కుల రూపంలో మహిళలకు అందజేస్తున్నామన్నారు. ఫిబ్రవరి-1న రూ.2500, మార్చి-8న రూ.3,500, ఏప్రిల్-5న రూ.4వేలు చొప్పున మహిళలకు చెల్లించేలా ముందస్తు చెక్కులు ఇస్తున్నామని వెల్లడించారు. ఈ మొత్తాన్ని గ్రాంటుగా ఇస్తున్నట్లు ప్రభుత్వం అధికారికంగా జారీ చేసిన ఉత్తర్వులను సాక్షి పత్రిక వక్రీకరించి..అప్పుగా ఇస్తున్నారంటూ వార్త రాసిందన్నారు. ఇలాచేయడం తగదన్నారు. '2014లో ఇచ్చిన ఒక సర్క్యులర్‌ను చూపించి ఇలా అయోమయానికి గురి చేస్తున్నారని, వాస్తవానికి దానిని రద్దు చేశామని' అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. సునీత మాట్లాడుతూ..వైఎస్ హయాంలో డ్వాక్రాసంఘాలకు రూ.267కోట్లు ఇస్తే చంద్రబాబు ప్రభుత్వంలో ఈ నాలుగేళ్లలో పసుపు కుంకుమ కింద మొదటి విడతలో రూ.8,604 కోట్లు ఇచ్చామని, ఇప్పుడు రెండో విడతలో రూ.9,381కోట్లు ఇస్తున్నామని పేర్కొన్నారు.

4న అగ్రిగోల్డ్ బాధితుల సమస్యలపై ధర్నా

వైకాపా నేత బొత్స వెల్లడి

విజయవాడ సిటీ, న్యూస్‌టుడే: అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేయాలని కోరుతూ ఫిబ్రవరి 4న విజయవాడ ధర్నాచౌక్‌లో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు వైకాపా సీనియర్ నేత బొత్స సత్యనారాయణ తెలిపారు. బుధవారం విజయవాడ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో అగ్రిగోల్డ్ బాధితుల బాసట కమిటీ అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల అగ్రిగోల్డ్ బాధితుల సమస్యలను పరిష్కరించే క్రమంలో భాగంగా రూ.250 కోట్లు నిధులు విడుదల చేస్తామని ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు కుటుంబరావు చెప్పారని గుర్తుచేశారు. క్యాబినెట్‌లో 22 అంశాలు చర్చించినా ఈ అంశాన్ని ప్రస్తావించలేదని, అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగంలో రాకపోవడం దురదృష్టకరమన్నారు. 20లక్షల అగ్రిగోల్డ్ బాధితుల సమస్యలను ప్రభుత్వం అటకెక్కించిందని ఆరోపించారు. బాధితులకు న్యాయం చేస్తారా? చేయరా? మీరు ఎంత ఇవ్వదలుచుకున్నారు? రూ.500 కోట్లు ఇస్తారా? రూ.250 కోట్లు ఇస్తారా? అనేది స్పష్టం చేయాలని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. గతంలో జప్తు చేసినవి కాకుండా 135 ఆస్తులు జప్తు చేశాం అని చెబుతున్నారు దీనిపై సీబీసీఐడీ వెంటనే జాబితాను విడుదల చేయాలని కోరారు.

10న గుంటూరుకు ప్రధాని మోదీ

● 16న విశాఖలో బహిరంగ సభకూ హాజరు
● 4, 21, 26 తేదీల్లో అమిత్ షా రాష్ట్ర పర్యటనలు
● భాజపా రాష్ట్ర అధ్యక్షుడు కన్నా వెల్లడి

ఈనాడు - అమరావతి



భాజపా అగ్ర నాయకత్వం రాష్ట్రంపై ప్రత్యేక దృష్టి పెట్టింది. రాష్ట్రాభివృద్ధికి కేంద్రం చేసిన కృషి గురించి శాఖల వారీగా వివరించేందుకు ప్రధానమంత్రి మోదీ నుంచి కేంద్ర మంత్రులు, భాజపా అధ్యక్షుడు అమిత్ షా రాష్ట్రానికి వచ్చే నెలలో రాబోతున్నారు. రాష్ట్రాభివృద్ధికి కేంద్రం సహకరించడంలేదని తెదేపా పదేపదే చెబుతున్నందున ప్రజలకు వాస్తవాలు వివరించేందుకు భాజపా నాయకత్వం సిద్ధమవుతోంది. వీరు రాష్ట్ర భాజపా బస్సు యాత్ర సందర్భంగా ప్రతిరోజూ జరిగే బహిరంగ సభలను వేదికగా చేసుకుని ప్రసంగించబోతున్నారు.

మోదీ, అమిత్ షా

వచ్చే నెల 10న గుంటూరు, 16న విశాఖలో జరిగే బహిరంగ సభల్లో ప్రధాని మోదీ పాల్గొంటారని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు కన్నా లక్ష్మీనారాయణ బుధవారం విలేకర్ల సమావేశంలో వెల్లడించారు. అలాగే 4వ తేదీన విజయనగరం, 21న రాజమహేంద్రవరం, 26న ఒంగోలులో జరిగే పార్టీ కార్యక్రమాలకు అమిత్ షా హాజరవుతారని తెలిపారు.

4 నుంచి బస్సు యాత్ర ప్రారంభం

వచ్చే నెల 4వ తేదీ నుంచి కన్నా లక్ష్మీనారాయణ చేపట్టే బస్సు యాత్ర శ్రీకాకుళం జిల్లా పలాస నుంచి ప్రారంభం కానుంది. ఆ సందర్భంగా జరిగే బహిరంగ సభలో పాల్గొని ఈ యాత్రను అమిత్‌షా ప్రారంభిస్తారని యాత్ర పర్యవేక్షకులు, పార్టీ ఉపాధ్యక్షుడు నాగభూషణం వెల్లడించారు. అదేరోజు విజయనగరంలో పార్లమెంటు నియోజకవర్గాల శక్తికేంద్రాల బాధ్యులతో అమిత్‌షా సమావేశం కానున్నారు.

ఒక్కో సభకు ఒక్కో కేంద్ర మంత్రి

బస్సు యాత్ర సమయంలో ప్రతిరోజూ ఓ బహిరంగ సభను నిర్వహించనున్నారు. ఈ సభలకు కేంద్ర మంత్రులు హాజరవుతారు.

రాష్ట్రంలో పర్యటించే కేంద్రమంత్రులు

పీయూష్ గోయెల్, జేపీ నడ్డా, నితిన్ గడ్కరీ, నిర్మలా సీతారామన్, స్మృతి ఇరానీ, ప్రకాశ్ జావడేకర్, సురేశ్ ప్రభు

చివరి సభకు యోగి

కర్నూలు జిల్లా ఆదోనిలో జరిగే చివరి బహిరంగ సభకు యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ హాజరవుతారు.

17న ఏలూరులో వైకాపా బీసీ గర్జన

వైకాపా సీనియర్ నేత వై.వి. సుబ్బారెడ్డి వెల్లడి

ఈనాడు, అమరావతి: వచ్చే నెల 17న ఏలూరులో వైకాపా 'బీసీ గర్జన' సభ నిర్వహించనున్నట్లు ఆ పార్టీ సీనియర్ నేత వై.వి. సుబ్బారెడ్డి వెల్లడించారు. వైకాపా అధికారంలోకి వచ్చాక బీసీలకు మేలు చేసే కార్యక్రమాలను ఎలా అమలు చేస్తామనే వివరాలను ఈ సభ వేదిక నుంచి జగన్ ప్రకటిస్తారని వెల్లడించారు. బుధవారం విజయవాడలో వైకాపా గర్జన సభ ప్రాంతీయ సన్నాహక సమావేశం జరిగింది. పార్టీ సీనియర్ నేతలు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, వైవీ సుబ్బారెడ్డి, బీసీ విభాగం అధ్యక్షుడు జంగా కృష్ణమూర్తి, వైకాపా బీసీ అధ్యయన కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. వై.వి.సుబ్బారెడ్డి మాట్లాడుతూ.. 'బీసీలకు న్యాయం చేయకుండా వారిని ఓట్ల కోసమే తెదేపా వాడుకుంటోంది. వారి ఇబ్బందులపై అధ్యయనానికి వైకాపాలో ఏడాదిన్నర కిందట కమిటీ వేశాం. ఆ కమిటీ 13 జిల్లాల్లోనూ తిరిగి చర్చించి, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు సూచనలు చేసింది' అని తెలిపారు. జంగా కృష్ణమూర్తి మాట్లాడుతూ రాష్ట్రంలో బీసీల పరిస్థితి దయనీయంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.

హామీల అమలుపై చొరవ చూపండి

స్పీకర్‌కు తెదేపా లోక్‌సభ పక్షనేత తోట నరసింహం విజ్ఞప్తి

ఈనాడు, దిల్లీ: నాలుగున్నరేళ్లుగా రాష్ట్రానికి జరిగిన అన్యాయంపై సభలో ప్రస్తావించిన అంశాలన్నీ కేంద్రం దృష్టికి తీసుకెళ్లాలని సభాపతి సుమిత్రా మహాజన్‌కు తెదేపా లోక్‌సభ పక్షనేత తోట నరసింహం విజ్ఞప్తి చేశారు. బుధవారమిక్కడ సభాపతి నేతృత్వంలో నిర్వహించిన అఖిలపక్ష సమావేశంలో రాష్ట్రానికి జరిగిన అన్యాయం, కేంద్రం తీరును మరోసారి తోట నరసింహం వివరించారు. అధికార భాజపా, కాంగ్రెస్‌లు రెండూ కలిసే రాష్ట్రాన్ని విభజించాయని, అనేక హామీలు ఇచ్చాయని తోట తెలిపారు. అధికారంలోకి వచ్చే సమయంలో భాజపా అనేక హామీలు ఇచ్చిందని, వాటిని చూసి రాష్ట్రానికి న్యాయం జరుగుతుందని ఎన్డీయేలో చేరామన్నారు. కానీ నాలుగున్నరేళ్లుగా ఎలాంటి అభివృద్ధి లేకపోవడంతో ఎన్డీయేను వీడామన్నారు. ప్రత్యేక హోదా, రైల్వే జోన్, కడప ఉక్కు పరిశ్రమ వంటి హామీలు ఏవీ నెరవేరలేదన్నారు. వీటి పరిష్కారానికి సభాపతి చొరవ చూపాలని ఎంపీ తోట నరసింహం కోరారు.

తుంగభద్ర ఆధునికీకరణ సాధ్యమేనా?

● సానుకూలత వ్యక్తం చేయని కర్ణాటక
● కాలువ సామర్థ్యం పెంపుపై బోర్డు అధికారుల తర్జనభర్జన

ఈనాడు, హైదరాబాద్: తుంగభద్ర దిగువ కాలువ (ఎల్లెల్సీ) ఆధునికీకరణకు కర్ణాటక నుంచి సానుకూలత వ్యక్తం కావడం లేదు. ఈ కాలువ సామర్థ్యాన్ని 2300 క్యూసెక్కులకు పెంచడానికి తాము అంగీకరించేది లేదని ఆ రాష్ట్ర ప్రతినిధులు చెప్పినట్లు సమాచారం. 1953లో ఉన్నట్లుగానే 1800 క్యూసెక్కుల నీటి సరఫరాకు వీలుగా ఆధునికీకరణ పనులు చేయడానికి తమకేమీ అభ్యంతరం లేదని వారు స్పష్టం చేశారు. దీని వల్ల ఏ ప్రయోజనం ఉండదన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. సామర్థ్యాన్ని పెంచి ఆధునికీకరణ పనులు చేపట్టకపోతే ఆయకట్టు, తాగు, పారిశ్రామిక అవసరాలకు తగినట్లుగా నీటి లభ్యత ఉండదు. దీంతో ఏం చేయాలన్న దానిపై బోర్డు అధికారులు తర్జనభర్జన పడుతున్నారు. 250కి.మీ దూరం గల ఈ కాలువను 1953లో 1800 క్యూసెక్కుల సామర్థ్యంతో నిర్మించారు. నాటి నుంచి నేటి వరకూ అటు కర్ణాటక...ఇటు ఆంధ్రప్రదేశ్‌లో తాగు నీటి అవసరాలు పెరగడంతో అనధికార ఆయకట్టు విస్తరించింది. ఎగువన కర్ణాటక రాష్ట్రంలో... దిగువన కర్నూలు జిల్లాలో మోటార్లు పెట్టి నీటిని మళ్లించడం ఎక్కువైంది. దీని వల్ల కాలువకు కొన్నిసార్లు గండ్లు పడ్డాయి. ఏటా మరమ్మతుల పేరుతో కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నా ప్రయోజనం లేకుండా పోయింది. నీటి సరఫరా సామర్థ్యం క్రమేపి తగ్గిపోయింది. గత నాలుగైదేళ్లుగా బోర్డు అధికారులు గట్టి ప్రయత్నం చేసి కొంత మేరకు మెరుగుపరిచినా కేటాయింపులో 60శాతానికి మించి నీరు రావడం లేదు. 24టీఎంసీల కేటాయింపు ఉంటే గత ఏడాది 12.53టీఎంసీలు మాత్రమే వచ్చాయి. ఈ నేపథ్యంలో ఎల్లెల్సీ కాలువ సామర్థ్యాన్ని 2300 క్యూసెక్కులకు పెంచాలని ఇటీవల జరిగిన బోర్డు సమావేశంలో ఆంధ్రప్రదేశ్ ప్రతిపాదించింది. 2019-20లో రూ.545 కోట్లతో 90కి.మీ.... మిగిలిన 160 కి.మీ వచ్చే రెండు మూడేళ్లల్లో పూర్తి చేయాలన్నది లక్ష్యంగా పేర్కొంది. దీనిపై తమ రాష్ట్ర ప్రభుత్వంతో చర్చించి చెబుతామని ఈ సమావేశంలో పాల్గొన్న కర్ణాటక ప్రతినిధులు తెలిపారు. అనంతరం 2300 క్యూసెక్కులకు పెంచడానికి అంగీకారం లేదని చెప్పారు. దీనిపై తుంగభద్ర బోర్డు ఛైర్మన్ రంగారెడ్డి, ఇతర అధికారులతో కూడిన బృందం కర్ణాటక జలవనరులశాఖ కార్యదర్శిని కలిసి కాలువ సామర్థ్యాన్ని 2300 క్యూసెక్కులకు పెంచి ఆధునికీకరణ చేయాల్సిన అవసరాన్ని వివరించారు. దీనికి కర్ణాటక సానుకూలంగా స్పందించే అవకాశాలు తక్కువగానే ఉన్నట్లు సమాచారం.



విద్యార్థులకు సైకిల్!

ఈనాడు, అమరావతి: దూర ప్రాంతాల నుంచి పాఠశాలలకు వస్తున్న 6,7,8 తరగతులకు చెందిన విద్యార్థులకు సైకిళ్లను పంపిణీ చేయాలని సర్వశిక్షా అభియాన్ ప్రతిపాదించింది. విద్యా హక్కు చట్టం కింద నివాస ప్రదేశానికి ప్రాథమికోన్నత పాఠశాల మూడు, ఉన్నత పాఠశాల ఐదు కిలో మీటర్లలోపు ఉండాలి. ఇంతకంటే దూరం నుంచి బడులకు వెళ్లే విద్యార్థులకు ఇప్పటి వరకు రవాణా ఛార్జీలు చెల్లిస్తున్నారు. ఈ ఏడాది రవాణా ఛార్జీల స్థానంలో సైకిళ్లు అందించాలని నిర్ణయించారు. ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలను సర్వశిక్షా అభియాన్ ప్రభుత్వానికి పంపింది. రవాణా ఛార్జీలకు కేంద్రం 60% ఇస్తుండగా రాష్ట్ర ప్రభుత్వం 40% భరిస్తోంది. ఈ ఏడాది రవాణా ఛార్జీలను కేంద్రం పెంపు చేసింది. గతంలో నెలకు రూ.300 ఇస్తుండగా.. దీన్ని రూ.600కు పెంపు చేసింది. 10 నెలలకు వీటిని మంజూరు చేసింది. నిర్ణీత దూరం కంటే ఎక్కువ ప్రయాణిస్తున్న 6,7 తరగతులకు చెందిన బాలబాలికలు, 8వ తరగతిలో బాలురకు సైకిళ్లు ఇవ్వనున్నారు.

గుడ్డు లేకుంటే డబ్బు!

- విద్యార్థుల ఖాతాలో జమ
- గత నాలుగైదు నెలల మొత్తాన్ని ఇచ్చేందుకు కసరత్తు

ఈనాడు, అమరావతి: మధ్యాహ్న భోజన పథకంలో కోడిగుడ్లు అందని విద్యార్థులకు డబ్బులు ఇవ్వాలని పాఠశాల విద్యాశాఖ నిర్ణయించింది. కోడిగుడ్లు సరఫరా చేయని గుత్తేదారుకు చెల్లింపులు నిలిపేసి, ఆ మొత్తాన్ని 'ఆహారభద్రత' కింద విద్యార్థుల బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తారు. ఇప్పటివరకు గుడ్ల సరఫరా సక్రమంగా లేకపోయినా... ఎంత సరఫరా చేస్తే ఆ మేరకు బిల్లులు చెల్లిస్తున్నారు. గుత్తేదారుకు కోత విధిస్తున్నప్పటికీ విద్యార్థులకు మాత్రం ఎలాంటి మేలు జరగడం లేదు. ఈ నేపథ్యంలో గుత్తేదారుకు విధించే కోత నుంచి విద్యార్థులకు చెల్లించాలని నిర్ణయించారు. పాఠశాలల్లో, జూనియర్ కళాశాలల్లో విద్యార్థులకు వారానికి ఐదు కోడిగుడ్లు అందిస్తున్నారు. గత నాలుగైదు నెలలుగా ఎక్కడెక్కడ కోడిగుడ్లు సరఫరా కాలేదో ఆ వివరాలను సేకరిస్తున్నారు. వచ్చే నెల మొదటివారం నాటికి ఈ కసరత్తును పూర్తి చేసి, విద్యార్థుల బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తారు.



2, 9, 16 తేదీల్లో జాబ్‌మేళాలు

ఈనాడు డిజిటల్, అమరావతి: ఫిబ్రవరి 2, 9, 16 తేదీల్లో రాష్ట్రవ్యాప్తంగా అడ్వాంటేజ్ కెరీర్ ఎక్స్‌పో పేరుతో జాబ్ మేళాలు నిర్వహించనున్నట్లు రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఎండీ కృతికాశుక్లా తెలిపారు. ఫిబ్రవరి 2న జరిగే జాబ్ మేళాలో ఫార్మా, హెల్త్ కేర్, మెడికల్, లైఫ్‌సైన్స్ రంగాలకు చెందిన సంస్థలు పాల్గొంటాయని బుధవారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. ఫిబ్రవరి 9న జరిగే జాబ్‌మేళాలో ఐటీ, ఎలక్ట్రానిక్స్, టెలీ కమ్యూనికేషన్స్, బీపీవో, ఆటోమొబైల్, నిర్మాణ రంగాలకు సంబంధించిన సంస్థలు పాల్గొంటాయన్నారు. ఫిబ్రవరి 16న.. భద్రతా సేవలు, లాజిస్టిక్స్ రంగం, బ్యాంకింగ్ తదితర రంగాలకు సంబంధించిన జాబ్‌మేళా ఉంటుందని వివరించారు.

పింఛనుదారుల డీఏ ఉత్తర్వులు విడుదల

ఈనాడు, అమరావతి: పింఛనుదారులకు కరవు భత్యం ఇస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. 2018 జనవరి ఒకటి నుంచి ఈ డీఏ వర్తిస్తుంది. 25.676 శాతం నుంచి 27.248 శాతానికి కరవు భత్యాన్ని పెంచారు. 2018 జనవరి నెల నుంచి 2019 మార్చి నెల వరకు డీఏ బకాయిలను, 2019 ఏప్రిల్ నెలకు సంబంధించిన డీఏ మొత్తంతో కలిపి మే నెలలో పింఛనుదారులకు చెల్లించనున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

అసలే కొన ఊపిరి.. ఆపై వెంటాడిన విధి!

ప్రమాదానికి గురైన అంబులెన్సు.. ఒకరి మృతి

పూళ్ల, కురెళ్లగూడెం(భీమడోలు), న్యూస్‌టుడే: కొనఊపిరితో ఉన్న ఓ రోగిని తరలిస్తున్న అంబులెన్స్ ప్రమాదానికి గురవ్వడంతో...అందులోని రోగి అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ఘటన బుధవారం పశ్చిమగోదావరి జిల్లాలో చోటుచేసుకుంది. పశ్చిమబెంగాల్‌కు చెందిన జావెద్ సర్కార్ కొన్నేళ్లుగా క్యాన్సర్ వ్యాధితో బెంగళూరులోని ఓ వైద్యశాలలో చికిత్స పొందుతున్నారు. ఆయన ఏక్షణంలోనైనా చనిపోవచ్చని వైద్యులు బంధువులకు చెప్పారు. దీంతో మంగళవారం రాత్రి బంధువులు జావెద్‌ను తీసుకుని అంబులెన్సులో పశ్చిమబెంగాల్‌కు బయలుదేరారు. వేగంగా వెళుతున్న అంబులెన్సు భీమడోలు మండలం కురెళ్లగూడెం, పూళ్ల గ్రామాల మధ్య ఫోను స్తంభాన్ని ఢీకొని, పక్కన ప్రహరీని ఢీకొట్టి ఆగింది. వాహనంలోని జావెద్ మృతిచెందారు. ముగ్గురికి గాయాలయ్యాయి.

ఖైదీలపై నిఘా.. 'ఫీనిక్స్'

- సాఫ్ట్‌వేర్ రూపొందించిన ఖైదీ
- రిమాండ్‌లో ఉన్నప్పుడు రూపకల్పన
- హరియాణాలో అన్ని కారాగారాల్లో వినియోగం
- దేశవ్యాప్త అమలుకు ప్రోత్సాహం

ఈనాడు – విశాఖపట్నం

అతను భార్య ఆత్మహత్య కేసులో నిందితుడు. స్వస్థలం ఉత్తరప్రదేశ్‌లోని గోరఖ్‌పూర్. పోలీసులు అరెస్టు చేసి



గురుగావ్ జైల్లో పెట్టారు. కేసు తీవ్రమైనది కావటంతో 11 నెలలపాటు బెయిల్ కూడా రాలేదు. కంప్యూటర్ సైన్స్‌లో ఇంజినీరింగ్ పట్టభద్రుడైన అతను ఊరికే కూర్చోలేదు. తనకున్న పరిజ్ఞానంతో జైళ్లలో పరిస్థితులను మెరుగుపరచడానికి ఓ సాఫ్ట్‌వేర్ రూపొందించారు. దాని పేరు ఫీనిక్స్. అది ఇప్పుడు జాతీయస్థాయిలో జైళ్లశాఖ ఉన్నతాధికారులను ఆకర్షిస్తోంది. ఆ సాఫ్ట్‌వేరు రూపొందించిన వ్యక్తి పేరు అమిత్‌మిశ్రా.

విశాఖలో నిర్వహిస్తున్న 'ప్రిజన్ డిజైన్' జాతీయ సమావేశాల్లో అమిత్‌మిశ్రా రూపొందించిన 'ఫీనిక్స్' సాఫ్ట్‌వేర్ చర్చనీయాంశమైంది. ఆయన గురుగావ్ కారాగారంలో ఉన్న పదకొండు నెలల కాలంలో అక్కడి పరిస్థితులను అధ్యయనం చేశారు. వివిధ బాధ్యతల నిర్వహణలో జైలు అధికారులు పడుతున్న అవస్థలను గుర్తించారు. దేశంలోని ప్రముఖ సంస్థల్లో టెక్నికల్ మేనేజర్‌గా చేసిన పదేళ్ల అనుభవంతో కారాగారాల్లో సాంకేతిక పరిజ్ఞాన వినియోగంతో ఎలాంటి మార్పులు తీసుకురావచ్చో జైలు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు. నాటి కారాగార సూపరింటెండెంట్ హరిందర్‌సింగ్, నాటి డీజీపీ యశ్‌పాల్‌సింఘల్ అతడిని మరింతగా ప్రోత్సహించారు. దీంతో అమిత్ కారాగారం నుంచి విడుదలైన తరువాత పలు రాష్ట్రాల్లో వంద కారాగారాలను సందర్శించారు. అటు ఖైదీలు, ఇటు జైలు అధికారుల అవసరాలపై అధ్యయనం చేసి 'ఫీనిక్స్' సాఫ్ట్‌వేర్‌ను అభివృద్ధి చేశారు.

'ఫీనిక్స్' ప్రయోజనాలు

- ఫీనిక్స్ అమర్చిన కారాగారాల్లో ఖైదీ/రిమాండ్ ఖైదీకి ఒక రిస్ట్‌బ్యాండ్ బిగిస్తారు. దీనివల్ల అతను కారాగారానికి వచ్చినప్పటి నుంచి అతని సమగ్ర వివరాలతోపాటు కదలికలు, సంచారం అనుక్షణం సాఫ్ట్‌వేర్‌లో నమోదవుతూనే ఉంటాయి.
- ఆత్మహత్యలు చేసుకుందామనుకున్నా, పారిపోదామని ప్రయత్నించినా ఆ విషయం కారాగార అధికారులకు క్షణాల్లో సందేశం వెళ్లిపోతుంది. భూమిపై నుంచి నాలుగైదు అడుగుల ఎత్తు ఎక్కే ప్రయత్నం చేస్తే అధికారులకు సమాచారం అందేలా సెన్సర్ పరిజ్ఞానంతో హెచ్చరికల వ్యవస్థను అభివృద్ధి చేశారు.
- ఖైదీకి ఉన్న వ్యాధులు, అతనికి చేసిన చికిత్సల వివరాలనూ ఫీనిక్స్‌లోని 'ఇ-హాస్పిటల్' విభాగంలో నమోదవుతాయి. ఖైదీలు అనారోగ్యం బారిన పడితే అతని ఆరోగ్య వివరాలు, పూర్వ చికిత్స చరిత్ర మొత్తాన్ని వైద్యులు క్షణాల్లో తెలుసుకోవచ్చు.
- సాఫ్ట్‌వేర్‌ను ఉపయోగించి ఖైదీలు తమ బంధువులతోనూ ఫోన్లో మాట్లాడుకునే విధంగా ప్రత్యేక ఏర్పాట్లున్నాయి. ఈ విధానంలో ఖైదీలు మాటలు సాఫ్ట్‌వేర్లో భద్రంగా రికార్డై ఉంటాయి.
- ములాఖత్‌లో భాగంగా ఎప్పుడెప్పుడు? ఎవరెవరితో? ఎంతసేపు మాట్లాడిన వివరాలు కూడా సాఫ్ట్‌వేర్లో నమోదవుతూ ఉంటాయి.
- న్యాయస్థానాలకు సమర్పించాల్సిన పత్రాలను కూడా క్షణాల్లో పొందవచ్చు. ఇందుకోసం సాఫ్ట్‌వేర్లో 'ఇ కస్టడీ' పేరిట నిర్ణీత వివరాలతో పత్రాలు వచ్చే ఏర్పాటు చేశారు.
- కారాగారాల క్యాంటీన్లో ఉండే బయోమెట్రిక్ యంత్రంపై వేలు పెడితే అతని ఖాతా నుంచి చెల్లింపులు జరిగేలా వేలిముద్రలతో అనుసంధానం చేశారు.

హోంమంత్రిత్వశాఖ సిఫార్సు చేస్తోంది



'ఫీనిక్స్' పూర్తిస్థాయిలో విజయవంతమైంది. హరియాణా ప్రభుత్వం ఆ రాష్ట్రంలోని అన్ని జైళ్లలోనూ ఈ సాఫ్ట్‌వేర్‌ను ఉపయోగిస్తోంది. కేంద్ర హోంమంత్రిత్వశాఖ అధికారులు కూడా ఆ సాఫ్ట్‌వేర్‌ను పరిశీలించి వంద శాతం ఉపయుక్తమని తేల్చి అన్ని రాష్ట్రాల కారాగారాల విభాగాలకు సిఫార్సు చేశారు. సాఫ్ట్‌వేర్ వివరాలపై అవగాహన కల్పించడానికి విశాఖ సమావేశానికి నన్ను ఆహ్వానించారు. నా సంస్థలో ఏడుగురు ఖైదీలకు ఉద్యోగాలు కల్పించాను.

– అమిత్‌మిశ్రా, ఇన్‌వేడర్ టెక్నాలజీస్ అధినేత

ఉప ఆరోగ్య కేంద్రాల్లో టెలిమెడిసిన్ సేవలు!

- 10న గుంటూరు, విశాఖ జిల్లాల్లో ప్రారంభం

ఈనాడు అమరావతి: గ్రామీణులకు ఉప ఆరోగ్య కేంద్రాల ద్వారా వైద్యసేవలు మరింత చేరువ కానున్నాయి. 'టెలి మెడిసిన్' ద్వారా వైద్యుల సలహాలు, సూచనలు అందబోతున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా ఎంపిక చేసిన 6190 కేంద్రాలను ఎలక్ట్రానిక్ ఉప ఆరోగ్య కేంద్రాలుగా మార్చేందుకు ప్రణాళికలు సిద్ధమవుతున్నాయి. తొలి విడత గుంటూరు, విశాఖ జిల్లాల్లో 100 వంతున 200 ఉప ఆరోగ్య కేంద్రాలను ఇలా మారుస్తున్నారు. ప్రపంచ బ్యాంక్ ఆర్థిక సాయంతో ఈ పథకం ప్రారంభం కాబోతోంది.

జనవరి 10న కుదిరిన ఒప్పందాన్ని అనుసరించి రెండు ప్రైవేట్ సంస్థల ద్వారా ఈ-కేంద్రాల నిర్వహణ జరగనుంది. ఫిబ్రవరి 10 నుంచి టెలి మెడిసిన్ సేవలు ప్రారంభించే దిశగా వైద్య, ఆరోగ్యశాఖ అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.

రోగులతో వైద్యులు నేరుగా మాట్లాడే సౌలభ్యం

రోగుల అవసరాలకు తగ్గట్లు ఉప ఆరోగ్య కేంద్రాల్లో సౌకర్యాలను మెరుగుపరచనున్నారు. భవనాలకు మరమ్మతులు చేపట్టనున్నారు. గుంటూరు, విశాఖలో మెడికల్ హబ్స్ ఉంటాయి. ఇక్కడ ఎంబీబీఎస్ వైద్యులు నిర్ణీత వేళల్లో అందుబాటులో ఉంటారు. ఈ కేంద్రాలకు మెడికల్ హబ్స్‌కు అనుసంధానం ఉంటుంది. టెలి మెడిసిన్ విధానంలో రోగులతో వైద్యులు నేరుగా మాట్లాడి సలహాలు, సూచనలు ఇస్తారు. ఈ కేంద్రాల్లో ఉండే సిబ్బంది రోగుల పరిస్థితిని, రక్తపోటు, జ్వరం, ఇతరత్రా సమాచారాన్ని వైద్యులకు తెలియబరుస్తారు. డాక్టర్లు రోగులతో మాట్లాడాక వారు సూచించే మందుల చీటీ వెంటనే ఉప ఆరోగ్య కేంద్రానికి చేరేలా ఏర్పాట్లు చేస్తున్నారు.

అక్రమార్కులను జైలుకు పంపండి

- విద్యుత్ పంపిణీ సంస్థల్లో అక్రమాలపై హైకోర్టు ఆగ్రహం
- ఎలాంటి చర్యలు తీసుకున్నారో తెలియజేస్తూ నివేదిక ఇవ్వాలని ఆదేశం

ఈనాడు, అమరావతి: ఏపీ విద్యుత్ పంపిణీ సంస్థలు ఏపీఎస్పీడీసీఎల్, ఏపీఈపీడీసీఎల్‌లో పనిచేస్తున్న పలువురు అధికారులు అక్రమాలకు పాల్పడ్డారని విజిలెన్స్ నివేదిక ఇచ్చినా వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయకపోవడంపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తంచేసింది. వారిని ఉపేక్షించాల్సిన అవసరం లేదని, క్రిమినల్ కేసులు నమోదు చేసి వెంటనే జైలుకు పంపాలని ఘాటుగా వ్యాఖ్యానించింది. రూ.143 కోట్ల భారీ మొత్తంలో అక్రమాలు జరిగిన ఈ ఘటన తీవ్రమైనదని.. ఇలాంటి వ్యవహారాల్లో ప్రభుత్వం ఉదాసీనంగా వ్యవహరించాల్సిన అవసరం లేదంది. బాధ్యులపై ఎలాంటి చర్యలు తీసుకున్నారో తెలియజేసే నివేదికను సమర్పించాలని ప్రభుత్వాన్ని ఆదేశిస్తూ విచారణను ఫిబ్రవరి 5కు వాయిదా వేసింది. హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సి.ప్రవీణ్‌కుమార్, జస్టిస్ ఎం.సత్యనారాయణమూర్తిలతో కూడిన ధర్మాసనం బుధవారం ఈమేరకు ఆదేశాలు జారీచేసింది.

స్వీడన్ నుంచి కండక్టర్ల కొనుగోలు విషయమై విద్యుత్ పంపిణీ సంస్థల్లో రూ.కోట్ల మేర అవకతవకలు జరిగాయని పేర్కొంటూ కృష్ణా జిల్లాకు చెందిన శాంతికిరణ్ హైకోర్టులో ప్రజాహిత వ్యాజ్యం దాఖలుచేసిన విషయం తెలిసిందే. ఏపీఈపీడీసీఎల్ ఛైర్మన్ హెచ్‌వై దొరను తొలగించి ఈ వ్యవహారంలో నిష్పాక్షిక దర్యాప్తు జరపాలని అభ్యర్థించారు. బెంగళూరుకు చెందిన ఓ కంపెనీకి అనుకూలంగా టెండర్ నిబంధనలను తయారు చేశారన్నారు. పలువురు అధికారులు అవకతవకలకు పాల్పడ్డారని విజిలెన్స్ నివేదిక ఇచ్చినా వారిపై చర్యలు తీసుకోలేదని తెలిపారు. ఆ వివరాల్ని పరిగణనలోకి తీసుకున్న ధర్మాసనం.. చిన్న చిన్న విషయాలకు ప్రభుత్వం స్పందిస్తుంటుంది.. భారీ స్థాయిలో జరిగిన అక్రమాలపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాది (ఎస్‌జీపీ) రమేశ్‌ను ప్రశ్నించింది. విజిలెన్స్ నివేదిక తేల్చాక సంజాయిషీ కోరడం ఎందుకని వ్యాఖ్యానించింది. ఎస్‌జీపీ బదులిస్తూ బాధ్యులకు సంజాయిషీ నోటీసులు ఇవ్వగా వారు సమాధానం ఇచ్చారన్నారు. ఆ వివరాల్ని పరిశీలించి ఎలాంటి చర్యలు తీసుకున్నామో తెలియజేస్తూ కోర్టుకు నివేదిక సమర్పిస్తామని చెప్పారు. ఆ వివరాల్ని పరిగణనలోకి తీసుకున్న ధర్మాసనం.. విచారణను ఫిబ్రవరి 5కు వాయిదా వేసింది.

చిత్తూరు జిల్లాకు ఐడీటీఆర్

- రాష్ట్రంలో రెండో కేంద్రం

తిరుపతి (కపిలతీర్థం), న్యూస్‌టుడే: సుశిక్షితులైన వాహన చోదకులను తీర్చిదిద్దడంతో పాటు.. నిరుద్యోగ యువతను రవాణా రంగం వైపు ఆకర్షించి ఉపాధి కల్పిస్తూ వందశాతం ప్రమాదాల నివారణే లక్ష్యంగా 'ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డ్రైవింగ్ అండ్ ట్రాఫిక్ రీసెర్చ్ (ఐడీటీఆర్)' కేంద్రం చిత్తూరు జిల్లాలో ఏర్పాటుకానుంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వినతి మేరకు కేంద్రం చిత్తూరు జిల్లాకు ఐడీటీఆర్ కేంద్రాన్ని మంజూరు చేసింది. దీంతో తిరుపతి- చెన్నై జాతీయ రహదారిపై నగరి మండలం తడుకు వద్ద 15ఎకరాల స్థలాన్ని రాష్ట్ర ప్రభుత్వం కేటాయించింది. అక్కడ చోదకులకు శిక్షణతోపాటు పరిశోధనలు చేపడతారు. ఇందుకు అవసరమైన భవనాలు, చోదకులకు వసతి గదులు, శిక్షణకు అనువైన మార్గం (ట్రాక్), ప్రత్యేక రహదారులు, అధికారులకు గృహాలు నిర్మించనున్నారు. ప్రకాశం జిల్లా దర్శిలో రాష్ట్రంలోనే తొలిసారిగా ఐడీటీఆర్ కేంద్రాన్ని ఏర్పాటుచేసిన సంగతి తెలిసిందే. ఏడాదిన్నర క్రితం అక్కడ రూ.18.5 కోట్లతో పనులు చేపట్టారు. మరోవైపు, ప్రస్తుతం రాష్ట్రంలో విజయవాడ లారీ యజమానుల సంఘం మాత్రమే వాహన చోదకులకు శిక్షణ ఇస్తోంది.


తీరనున్న చోదకుల కొరత



చిత్తూరు జిల్లాలో ఐడీటీఆర్ ఏర్పాటు కానుండడం శుభపరిణామం. దీనివల్ల జిల్లాలో నైపుణ్యమున్న చోదకుల కొరత తీరుతుంది. సరైన శిక్షణ లేకపోవడం వల్లే తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి.

– జి.వివేకానందరెడ్డి, తిరుపతి ప్రాంతీయ రవాణాశాఖ అధికారి

- ప్రాంతం: తడుకు-నగరి (తిరుపతి - చెన్నై హైవేలో)
- విస్తీర్ణం: 15 ఎకరాలు
- ఆర్టీఏ పరిధి: తిరుపతి



ఐడీటీఆర్ ప్రతిపాదిత స్థలం (రేఖాచిత్రం)

- జిల్లాలో వాహనాలు: 10.2 లక్షలు
- జిల్లాలో ద్విచక్ర వాహనాలు: 5.48 లక్షలు

సెల్‌టవర్ ఎక్కి మహిళా రైతుల ఆందోళన

- సాగు భూమి విషయంలో అధికారులు న్యాయం చేయడంలేదంటూ నినాదాలు
- ఆరు గంటలపాటు కొనసాగిన నిరసన
- అనంతపురం జిల్లా శింగనమల మండలంలో ఘటన

శింగనమల, న్యూస్‌టుడే: దశాబ్దాల కాలంగా సాగులో ఉన్న భూమిని ఇతరులకు కట్టబెట్టారంటూ రెవెన్యూ అధికారుల తీరును నిరసిస్తూ.. ఇద్దరు మహిళా రైతులు సెల్‌టవర్ ఎక్కి నిరసన తెలిపారు. ఆరు గంటలపాటు టవర్‌పై ఉండి అధికారులకు ముచ్చెమటలు పట్టించిన ఘటన అనంతపురం జిల్లా శింగనమల మండలం మరవకొమ్మ వద్ద బుధవారం చోటుచేసుకుంది. తమకు రెవెన్యూ అధికారులు న్యాయం చేయలేదని నినాదాలు చేస్తూ.. మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో ఈ మహిళలు సెల్‌టవర్ ఎక్కారు. భూ సమస్య పరిష్కరించే వరకు దిగిరామని భీష్మించారు. రాత్రి ఏడు గంటల వరకు అక్కడే కూర్చొని నిరసన తెలిపారు. తహసీల్దారు నాగేంద్ర సంఘటనా స్థలానికి చేరుకొని వారితో మాట్లాడి తగిన న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఆ మహిళా రైతులు దిగొచ్చారు.



సెల్‌టవర్ ఎక్కి నిరసన తెలుపుతున్న మహిళలు

నేపథ్యమిది..

మండలంలోని వెస్టునరసాపురం పంచాయతీ పరిధిలోని వంద ఎకరాల భూమిని చిన్నజలాలపురం గ్రామానికి చెందిన 40 కుటుంబాల రైతులు సాగు చేసుకొంటున్నారు. ఆయా భూములకు సంబంధించి.. 2004 సంవత్సరంలో గురుగుంట్ల, చిన్నజలాలపురం గ్రామాలకు చెందిన వారికి పట్టాలు ఇచ్చారు. నాటి నుంచి ఆ భూమి హక్కులు వారి వద్ద ఉన్నాయి. సాగులో మాత్రం ఈ రైతులు ఉన్నారు. భూ సమస్యను పరిష్కరించాలంటూ ప్రస్తుతం సాగులో ఉన్న రైతులు గత మూడేళ్లుగా రెవెన్యూ అధికారులను కోరుతున్నారు. ఇదే సమయంలో పట్టాలు పొందిన వారు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. దీంతో ఎవరికి ఏమీ చేయలేని పరిస్థితుల్లో రెవెన్యూ అధికారులు ఉన్నారు.

సంతృప్తిచెందాకే ఎన్‌ఐయేకు

- హైకోర్టులో కేంద్రహోంశాఖ, ఎన్‌ఐయే ప్రమాణపత్రం దాఖలు
- తదుపరి విచారణ 12వ తేదీకి వాయిదా

ఈనాడు – అమరావతి

వైకాపా అధ్యక్షుడు జగన్‌పై దాడి కేసు దర్యాప్తును జాతీయ దర్యాప్తు సంస్థ(ఎన్‌ఐయే)కు అప్పగించడాన్ని సమర్థించుకుంటూ కేంద్ర హోంశాఖ, ఎన్‌ఐయే బుధవారం హైకోర్టులో ప్రమాణపత్రం దాఖలు చేశాయి. ఆ వివరాల్ని పరిగణనలోకి తీసుకున్న హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ జి.శ్యాంప్రసాద్ ఆ ప్రమాణపత్రంపై తిరుగు సమాధానంగా(రిప్లై కౌంటర్) దాఖలు చేయాలని ఏపీ హోంశాఖను ఆదేశిస్తూ విచారణను ఫిబ్రవరి 12కు వాయిదా వేశారు.

2018 అక్టోబర్ 25న జగన్‌పై విశాఖ విమానాశ్రయంలో జరిగిన దాడి కేసు దర్యాప్తును ఎన్‌ఐయేకు అప్పగిస్తూ కేంద్ర హోంశాఖ 2018 డిసెంబర్ 31న ఉత్తర్వులు జారీ చేసింది. వాటి ఆధారంగా ఎన్‌ఐయే పోలీసులు జనవరి 1న ఎఫ్‌ఐఆర్ నమోదు చేశారు. ఆ ఉత్తర్వులను, ఎఫ్‌ఐఆర్‌ను చట్టవిరుద్ధమైనవిగా ప్రకటించి రద్దు చేయాలని అభ్యర్థిస్తూ రాష్ట్ర హోంశాఖ ముఖ్యకార్యదర్శి అనూరాధ హైకోర్టులో వ్యాజ్యం దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఈ వ్యాజ్యంపై ఇటీవల విచారణ జరిపిన న్యాయమూర్తి.. ప్రమాణపత్రం దాఖలు చేయాలని, రికార్డులను సమర్పించాలని కేంద్ర హోంశాఖ, ఎన్‌ఐయేను ఆదేశించారు. ఈ నేపథ్యంలో కేంద్రహోంశాఖ, ఎన్‌ఐయే తరఫున హైదరాబాద్ ఎన్‌ఐయే డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ ప్రవీణ్‌కుమార్ హైకోర్టులో ప్రమాణపత్రం దాఖలు చేశారు. "దాడి ఘటనపై ఏపీ సర్కారు, కేంద్రపారిశ్రామిక భద్రతా దళం(సీఐఎస్ఎఫ్), బ్యూరో ఆఫ్ సివిల్ ఏవియేషన్ సెక్యూరిటీ, ఇంటిలిజెన్స్ బ్యూరో, ఎన్‌ఐయే నుంచి కేంద్ర హోంశాఖ సమాచారం తెప్పించుకుంది. వాటిపై విశ్లేషణ జరిపాకే దాడి ఘటన 'షెడ్యూల్డ్ నేరం'గా కేంద్రం సంతృప్తి చెందింది. ఉద్దేశపూర్వకంగా జరిగిన ఆ ఘటన జగన్‌కు తీవ్రమైన గాయం లేదా మృతికి కారణమయ్యేదిగా ఉంది. రాష్ట్ర పోలీసులు ఐపీసీ సెక్షన్ 307 కింద (హత్యాయత్నం) కేసు నమోదు చేయడం నేర తీవ్రతను తెలియజేస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సిట్ వద్ద నుంచి దర్యాప్తు రికార్డులు ఇవ్వాలని పలుమార్లు కోరినా వాటిని అప్పగించలేదు. అయినా సరే క్షేత్రస్థాయి దర్యాప్తు చేసి ఎన్‌ఐయే ప్రత్యేక న్యాయస్థానంలో అభియోగపత్రం దాఖలు చేశాము. ఎన్‌ఐయేకు దర్యాప్తు అప్పగించే అంశంలో రాజ్యాంగ, ఇతర చట్ట నిబంధనలను ఉల్లంఘించలేదు. ఈ అంశాల్ని పరిగణనలోకి తీసుకొని రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన వ్యాజ్యాన్ని కొట్టేయండి" అని అందులో కోరారు.

మరోవైపు ఈ వ్యాజ్యంలో తనను ప్రతివాదుల జాబితాలో చేర్చాలని అభ్యర్థిస్తూ మంగళగిరి వైకాపా ఎమ్మెల్యే అనుబంధ పిటిషన్ దాఖలు చేశారు. దానిపై ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాది(ఎస్‌జీపీ) రమేశ్ అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆ పిటిషన్లోనూ ప్రమాణపత్రం దాఖలు చేస్తామన్నారు. దీంతో విచారణను ఫిబ్రవరి 12కు వాయిదా వేస్తూ న్యాయమూర్తి ఉత్తర్వులు జారీచేశారు.

కేంద్రం సహకరించకున్నా వృద్ధిపథం

ఉభయ సభలనుద్దేశించి గవర్నర్ ప్రసంగం

ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేకహోదా ఇవ్వరాదని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం రాష్ట్రాభివృద్ధికి ప్రధాన అవరోధంగా నిలిచిందని గవర్నర్ ఈఎస్ఎల్.నరసింహన్ పేర్కొన్నారు. "విభజన చట్టంలోని అంశాలు, హామీలను అమలు చేస్తుందని ఎదురుచూసినా.. వాటిలో అనేకం ఇప్పటికీ నెరవేరలేదు. హైదరాబాద్, చెన్నై, బెంగళూరు వంటి స్థాయి గల రాజధాని నగరం లేనందున రాష్ట్రం తక్కువ తలసరి ఆదాయంతో ఇబ్బందిపడుతోంది. రాష్ట్ర ప్రభుత్వం వినియోగపత్రాలు సమర్పించిందంటూ నీతిఆయోగ్ ధ్రువీకరించినా... వెనుకబడిన జిల్లాలకు మంజూరు చేసిన రూ.350 కోట్లను కేంద్రం వెనక్కి తీసుకోవడం ఆశ్చర్యం కలిగించింది..." అని ఆయన వ్యాఖ్యానించారు. బడ్జెట్ సమావేశాల సందర్భంగా బుధవారం గవర్నర్ ఉభయసభలను ఉద్దేశించి ప్రసంగించారు. 'రాష్ట్ర విభజనతో అనేక సమస్యలు తలెత్తాయి. వాటిలో కొన్ని పరిష్కారం కాలేదనే విషయం గౌరవసభ్యులకు తెలుసు. కేంద్ర ప్రభుత్వ మద్దతులేనప్పటికీ గత నాలుగున్నరేళ్లలో అనేకరంగాల్లో నా ప్రభుత్వం విజయాలు సాధించింది. ప్రతికూలతలను అధిగమించి రాష్ట్రాన్ని మార్గదర్శిగా నిలిపింది. నా ప్రభుత్వ పనితీరుకు ఇది నిదర్శనం. భారీ రెవెన్యూలోటు ఉండడం, పరిశోధన, అభివృద్ధి సంస్థలు లేకపోవటం, ఏ ప్రాంతంలో ఉన్న ఆస్తులను అక్కడకే కేటాయించటం, అప్పులను జనాభా ప్రాతిపదికన పంచటం, సమైక్యరాష్ట్ర రాబడుల్లో 46శాతాన్ని ఆంధ్రప్రదేశ్‌కు పంచటం, వినియోగం ప్రాతిపదికన విద్యుత్తును కేటాయించటం తదితర అంశాలు కష్టాలను తీవ్రతరం చేశాయి. అయినా... దేశంలోనే అత్యధిక వృద్ధిరేటు సాధించాం. వ్యవసాయ, అనుబంధరంగాల్లో జాతీయ వృద్ధిరేటు 2.4 శాతం ఉంటే ఏపీలో 11శాతం వృద్ధిరేటు నమోదైంది. అన్ని రంగాల్లో దృఢ సంకల్పం, కష్టపడే తత్వం, సమగ్రాభివృద్ధి లక్ష్యం, విధాన రూపకల్పనతోనే ఇది సాధ్యమైంది. కేంద్రం చేయూతనిచ్చి ఉంటే మరిన్ని విజయాలు సాధించేందుకు అవకాశం ఉండేది..' అని ఆయన వివరించారు. ముఖ్యాంశాలిలా...

32.02 లక్షల ఎకరాలకు సాగునీరు

- 2004-14 మధ్య సాగునీటిపై రూ.79,357.45కోట్లు ఖర్చు చేసినా... దానికి సమానంగా ఫలితాలు రాలేదు. గత నాలుగున్నరేళ్లలో జలవనరులపై మా ప్రభుత్వం రూ.64,333.62 కోట్లు వెచ్చించింది. స్థిరీకరణతో కలిపి 32.02లక్షల ఎకరాలకు సాగునీటి సదుపాయాన్ని కల్పించాం.
- పోలవరంపై 2014 తర్వాత రూ.10,449.30 కోట్లు ఖర్చు చేశాం. వచ్చే ఖరీఫ్‌లో గ్రావిటీ ద్వారా నీటిని సరఫరా చేయాలని నిర్ణయించాం. 2019 చివరి నాటికి పూర్తి చేస్తాం.
- పట్టిసీమతో గోదావరి-కృష్ణా నదులను అనుసంధానం చేసి గత నాలుగు పంటకాలాల్లో 263టీఎంసీలను కృష్ణాకు మళ్లించాం. డెల్టాతో పాటు నెల్లూరు, రాయలసీమ జిల్లాలకు శ్రీశైలం రిజర్వాయర్ నుంచి నీటిని అందించాం. మొత్తం రూ.1,667కోట్లు పెట్టుబడి పెట్టగా వచ్చిన పంట ఉత్పాదిత విలువ రూ.44,000 కోట్లు.



ఉభయసభల సంయుక్త సమావేశానికి హాజరైన గవర్నర్ నరసింహన్‌కు స్వాగతం పలుకుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

ఉద్యోగుల సంక్షేమం

ఉద్యోగుల సంక్షేమానికి రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులందరికీ ఇళ్ల స్థలాలు, ఫ్లాట్లు సమకూర్చాలని నిర్ణయించాం. వేతన సవరణకు, సీపీఎస్‌పై అధ్యయనానికి కమిషన్, 70సంవత్సరాలు పైబడిన వారికి 10శాతం అదనపు పింఛను, పోలీసు కానిస్టేబుళ్లకు పదోన్నతులు, ఉద్యోగులకు ఆరోగ్యకార్డుల జారీ, కారుణ్య నియామకాల నిబంధనల సడలింపు, కాంట్రాక్టు లెక్చరర్లకు కనీస టైమ్ స్కేలు, ప్రభుత్వ వైద్యులకు కాలవ్యవధి స్కేళ్లు, పదోన్నతులకు చర్యలు చేపట్టాం. అర్చకులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులు, ఆయాలు, ఆశావర్కర్లు, హోంగార్డులు, వీఆర్ఏలు, వీఏవోలు, ఒప్పంద, పొరుగుసేవల ఉద్యోగులు, గోపాలమిత్రల వేతనాలను గణనీయంగా పెంచాం.

ముమ్మరంగా రాజధాని పనులు

రూ.39,875కోట్లతో రాజధాని అమరావతిలో ప్రస్తుతం పనులు జరుగుతున్నాయి. విజయవాడలో తాత్కాలిక హైకోర్టును ఏర్పాటు చేశాం. సచివాలయం, శాఖాధిపతుల సమీకృత భవనాల నిర్మాణం ప్రారంభమైంది. 2020 అక్టోబరుకల్లా పూర్తవుతుంది. శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు, అఖిలభారత సర్వీసు అధికారులు, ఎన్‌జీవోలు, గెజిటెడ్ అధికారులు, నాలుగోతరగతి ఉద్యోగులు, స్వల్ప ఆదాయ పట్టణ పేదలకు నిర్మిస్తున్న బహుళ అంతస్తుల భవనాలు తుదిదశలో ఉన్నాయి.

ప్రజల సాంఘిక, ఆర్థిక సాధికారత దిశగా..

- సంక్షేమ పథకాల అమలుపై 2017 ఆగస్టులో 56శాతంగా ఉన్న సంతృప్తి స్థాయి నేడు 80శాతానికి పెరిగింది. 90శాతానికి చేరుకునేందుకు కృషి కొనసాగిస్తాం. గత నాలుగున్నరేళ్లలో సాధించిన సాఫల్యతలు, రాబోయే అయిదేళ్లలో అనుసరించాల్సిన కార్యాచరణను పేర్కొంటూ పది అంశాలపై నా ప్రభుత్వం శ్వేతపత్రాలు విడుదల చేసింది.
- ప్రస్తుతం ఉన్న రిజర్వేషన్లకు ఇబ్బంది లేకుండా కాపులకు 5శాతం, ఇతర కులాలకు 5శాతం రిజర్వేషన్ కల్పిస్తాం.
- ఎన్టీఆర్ భరోసా పింఛనును జనవరి నుంచి రూ.2వేలకు పెంచాం.
- ఆటోరిక్షాలు, వ్యవసాయానికి వినియోగించే ట్రాక్టర్లు, ట్రైలర్లపై మోటారు వాహనాల పన్ను మినహాయించాం.
- స్వయంశక్తి సంఘాల్లోని ప్రతి మహిళకు ఒకేసారి రూ.10వేల ఆర్థికసాయాన్ని అందిస్తాం.
- ఈ నిర్ణయాలు ప్రజల సాంఘిక, ఆర్థిక సాధికారత దిశగా నా ప్రభుత్వ నిబద్ధతను ప్రతిబింబింపజేస్తున్నాయి.

రుణమాఫీతో రైతుకు చేయూత

- గత నాలుగున్నరేళ్లలో రుతుపవనాలు అనుకూలంగా లేనప్పటికీ ఒక్క రైతూ ఆత్మహత్యకు పాల్పడలేదు. రూ.24వేల కోట్ల రుణమాఫీ రైతులను అప్పుల ఉబి నుంచి బయటపడేసింది.



- వ్యవసాయ అనుబంధరంగాలకు గత నాలుగేళ్లలో రూ.81,554కోట్లు కేటాయించాం.
- పెట్టుబడిలేని ప్రకృతి వ్యవసాయాన్ని 5.23 లక్షల మంది రైతులకు విస్తరించాం.
- వ్యవసాయ, ఉద్యానవన రంగాల నుంచి వచ్చే ఆదాయంలో అనంతపురం, చిత్తూరు, కర్నూలు జిల్లాలు అగ్రగామిగా ఉన్నాయి.
- ప్రతి కుటుంబం నెలకు రూ.10వేలు కనీస ఆదాయాన్ని ఆర్జించేలా చేసేందుకు పాలు, మాంసం, గుడ్ల ఉత్పత్తిలో వృద్ధిపై నా ప్రభుత్వం దృష్టి సారిస్తోంది.
- 33.5శాతం సగటు వార్షిక వృద్ధిరేటుతో మత్స్యపరిశ్రమ రంగం దేశంలోనే అత్యధిక వృద్ధిని నమోదు చేసింది.

వివిధ బీసీ కులాలకు కార్పొరేషన్లు

యాదవ, తూర్పుకాపు, కొప్పుల వెలమ, కురబ, వన్నియకుల క్షత్రియ, కళింగ, గవర, గాండ్ల, చేనేత, అగ్నికుల క్షత్రియ, శెట్టిబలిజ/గౌడ వంటి 11సామాజికవర్గాలకు కొత్త కార్పొరేషన్లు ఏర్పాటు చేస్తామని ప్రకటించాం. రజక, నాయీబ్రాహ్మణ, వడ్డెర, సగర/ఉప్పర, కృష్ణబలిజ/పూసల, వాల్మీకి/బోయ, భట్రాజ, కుమ్మరి సమాఖ్యలను కార్పొరేషన్లుగా ఉన్నతీకరిస్తామని వెల్లడించాం. కల్లు గీత కార్మికుల కార్పొరేషన్‌ను శెట్టిబలిజ/గౌడ/శ్రీశయన కార్పొరేషన్‌గా తిరిగి పేరు పెట్టడం వంటి చర్యలను తీసుకున్నాం.

అతి పెద్ద కాగిత పరిశ్రమ

రామాయపట్నంలో రూ.24,500కోట్లతో ప్రపంచంలోనే అతి పెద్ద పేపర్ మిల్లును ఏర్పాటు కానుంది.

- విశాఖపట్నంలో రూ.70వేల కోట్లతో పునర్వినియోగ ఇంధన 5జీ డబ్ల్యూ డేటాసెంటర్‌ను ఏర్పాటు చేసేందుకు ఒప్పందం కుదిరింది.
- భారత్‌లో తయారైన ప్రతి 5మొబైల్ ఫోన్లలో ఒకటి ఆంధ్రాలో ఉత్పత్తి అయినదే. ఇక్కడ ప్రతి నెలా 3-3.5 మిలియన్లకు పైగా ఫోన్లు తయారవుతున్నాయి.
- ఫార్మారంగంలో రూ.21,573 కోట్ల విలువైన పెట్టుబడి ప్రతిపాదనలు అందాయి.
- సూక్ష్మ సేద్యంలో దేశంలో అగ్రగామిగా ఉన్న పది జిల్లాల్లో ఆరు ఆంధ్రప్రదేశ్‌లోనివే. అవి అనంతపురం, కడప, ప్రకాశం, కర్నూలు, చిత్తూరు, పశ్చిమ గోదావరి. ఈ విషయాన్ని తెలియజేయడం నాకు దక్కిన గౌరవంగా భావిస్తున్నా.
- రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన చర్యలతో మహిళలపై నేరాలు గణనీయంగా తగ్గాయి.
- అమరావతి-అనంతపురం గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ వే త్వరలో వాస్తవ రూపం దాల్చనుంది.
- సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు అంటూ ఎన్టీ రామారావు చేసిన ప్రకటనను అనుసరించటమే నా ప్రభుత్వ పరిపాలనకు ఒక మార్గదర్శక సూత్రం.

మహాత్మాగాంధీకి నివాళి

ఉదయం 9.30 నిమిషాలకు ప్రారంభమైన గవర్నర్ నరసింహన్ ప్రసంగం 10.26 నిమిషాలకు ముగిసింది. అనంతరం మహాత్మాగాంధీ వర్ధంతిని పురస్కరించుకుని సభలో రెండు నిమిషాల పాటు మౌనం పాటించి నివాళులర్పించారు.

– ఈనాడు, అమరావతి

జగన్‌ను ప్రజలే బహిష్కరిస్తారు

ఈనాడు డిజిటల్, అమరావతి: శాసనసభ సమావేశాలకు హాజరై ప్రజా సమస్యలపై చర్చించకుండా తన బాధ్యత మరిచిన ప్రతిపక్షనేత జగన్‌ను శాశ్వతంగా బహిష్కరించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన అఖిలపక్ష సమావేశానికి కూడా హాజరుకాకుండా బాధ్యతారాహిత్యాన్ని చాటుకున్నారు. విభజన సమస్యలపై గతంలో జల్లికట్టు స్ఫూర్తితో పోరాటం చేయాలన్న జగన్ ఇప్పుడు ఆ స్ఫూర్తి ఏమైందో చెప్పాలి.

– జవహర్, ఎక్సైజ్ శాఖ మంత్రి

సభలకు రాని వారిని ప్రజలెలా గెలిపిస్తారు

ప్రజాసమస్యలు చర్చించడానికి రాష్ట్రంలో శాసనసభ అత్యున్నత వేదిక. దీన్ని ఉపయోగించుకోకుండా వైకాపా నేతలు అపహాస్యం చేశారు. చట్టసభలకు హాజరుకాని వారిని ప్రజలు మళ్లీ ఎలా గెలిపిస్తారనుకుంటున్నారో వైకాపా నేతలే చెప్పాలి. రాజకీయ కార్యక్రమాలు కొనసాగించే అర్హత జగన్‌కు, వైకాపాకు లేదు. విభజన హామీలు అమలు చేయకుండా ఎన్డీయే ప్రభుత్వం, ప్రధాని మోదీ అడుగడుగునా రాష్ట్రాన్ని మోసం చేశారు.

– కాలవ శ్రీనివాసులు, గృహనిర్మాణ శాఖ మంత్రి

వైకాపావి నవరత్నాలు కాదు..నకిలీ రత్నాలు

గవర్నర్ ప్రసంగం రాష్ట్ర ప్రగతికి దర్పణం. ఒకవైపు అభివృద్ధిని మరోవైపు సంక్షేమాన్ని సీఎం చంద్రబాబు ముందుకు తీసుకెళుతున్నారు. పింఛన్లను రెండోసారి రెట్టింపు చేసి పేదలకు అండగా నిలిచారు. తెదేపాకు బీసీలు వెన్నెముక. 11 బీసీ ఫెడరేషన్‌లను కార్పొరేషన్లుగా మార్చిన ఘనత చంద్రబాబుదే. రూ.16 వేల కోట్ల లోటు బడ్జెట్‌తో ప్రారంభమైనా ఆర్థిక వనరులు సృష్టించుకుని రాష్ట్రాన్ని అభివృద్ధిపథంలో నడుపుతున్నారు. వైకాపావి నవరత్నాలు కాదు...నకిలీ రత్నాలు. ప్రతిపక్ష నేత జగన్ కళ్లుండి చూడలేకపోతున్నారు. డ్వాక్రా మహిళలకు పసుపు-కుంకుమ పేరుతో రూ.10 వేలు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయిస్తే అప్పు కింద ఇస్తున్నారంటూ సాక్షి పత్రికలో జగన్ తప్పుడు ప్రచారం చేస్తున్నారు. దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. వచ్చే ఎన్నికల్లో మహిళలే వైకాపాకు బుద్ధి చెబుతారు. ప్రతిపక్ష పార్టీలను అఖిలపక్షానికి ఆహ్వానిస్తే అర్థంలేని మాటలు మాట్లాడుతున్నారు. చిత్తశుద్ధి ఉంటే పోరాటానికి కలిసిరావాలి. వచ్చే ఎన్నికల్లో తెదేపా గెలుపు తథ్యం.

– ప్రభుత్వ చీఫ్ విప్ పల్లె రఘునాథరెడ్డి, విప్ యామినీబాల, మాజీ మంత్రి మృణాళిని, ఎమ్మెల్యేలు బుచ్చయ్య చౌదరి, సుగుణమ్మ, ఎమ్మెల్సీలు బచ్చుల అర్జునుడు, తిప్పేస్వామి, శమంతకమణి, పోతుల సునీత.

గవర్నర్‌తో అవాస్తవాలు చెప్పించారు

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ

అజిత్‌సింగ్‌నగర్(విజయవాడ), న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబు 40 పేజీల్లో 99 అంశాలపై రాష్ట్ర గవర్నర్ నరసింహన్‌తో చెప్పించిన విషయాలన్నీ అవాస్తవాలేనని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ ఆరోపించారు. విజయవాడలో బుధవారం విలేకరులతో ఆయన మాట్లాడారు. 'రాష్ట్రంలో 670 మండలాల్లో ప్రభుత్వం 387 మండలాలను కరవు ప్రాంతాలుగా గుర్తించింది. ఆ ప్రాంతాల్లో రైతులు వలస బాట పట్టగా గవర్నరు ప్రసంగంలో వ్యవసాయవృద్ధి రేటు 11 శాతమని చెప్పడం అవాస్తవం. అనంతపురం జిల్లాలో వ్యవసాయం ఎక్కడ బాగుందో చూపించాలి. రాష్ట్రానికి ప్రత్యేక హోదా, విభజన హామీల అమలుపై ఫిబ్రవరి 1న జరిగే రాష్ట్ర బంద్‌కు అన్ని వర్గాలు సంపూర్ణ మద్దతు ప్రకటించాలి' అని వ్యాఖ్యానించారు.

ఎన్నికల ముందు వరాలను విశ్వసించరు: మధు

ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ముఖ్యమంత్రి ప్రజలపై కురిపిస్తున్న వరాలను ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి పి.మధు విమర్శించారు. విజయవాడలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. 'తెదేపా ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత ఉంది. దీన్ని అధిగమించేందుకే చంద్రబాబు వరాలు ప్రకటిస్తున్నారు. ఇటీవల ఇచ్చిన వరాలన్నీ ఎన్నికల నేపథ్యంలో చేసిన ప్రకటనలే. పేద ప్రజలకు ఇళ్లు ఇస్తామని హామీ ఇచ్చి అమలులో విఫలమయ్యారు. ఒక్క విజయవాడలోనే 1.47 లక్షల మంది అర్హులుంటే 2వేల మందికే ఇళ్లు చూపించారు. అన్ని ప్రాంతాల్లో దళితులకు 100 ఎకరాలు చొప్పున ఇస్తామని చెప్పి ఒక్క ఎకరం కూడా ఇవ్వలేదు' అని విమర్శించారు.

ఫిరాయింపుదారులపై వేటు వేస్తేనే అసెంబ్లీకి హాజరు

వైకాపా ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి

హైదరాబాద్, న్యూస్‌టుడే: పార్టీ ఫిరాయించిన వారిపై అనర్హత వేటు వేసిన గంటలోనే అసెంబ్లీకి హాజరవుతామని వైకాపా ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లోని వైకాపా కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. ఇద్దరు ఎమ్మెల్యేల రాజీనామాలను ఆమోదించిన స్పీకర్.. పార్టీ ఫిరాయింపుదారులపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. రాజకీయ నేతగా వ్యవహరించే కోడెల పచ్చ కండువా వేసుకుని తెదేపా సమావేశాలకు హాజరవుతారన్నారు. రాజ్యాంగ పదవిలో ఉన్న గవర్నరు అసెంబ్లీలో చంద్రబాబు రాసిన అబద్ధాలు చదివి వినిపించారని విమర్శించారు.

4 నెలలకే ఓట్ ఆన్ అకౌంట్

ఈనాడు, అమరావతి: ఆంధ్రప్రదేశ్ శాసనసభలో ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టి నాలుగు నెలల కాలానికి ఆమోదం పొందాలని నిర్ణయించారు. ప్రస్తుత సభ కాలపరిమితి జూన్ నాటికి ముగియనుండటంతో పూర్తి స్థాయి బడ్జెట్ ప్రవేశపెట్టేందుకు వీలు కాదు. ఎన్నికల తర్వాత ఏర్పడ్డ ప్రభుత్వమే పూర్తి స్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టాల్సి ఉంటుంది. అప్పటి వరకు జీతాలు, ఇతర నిర్వహణ వ్యయాలకు ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు వీలుగా ఓట్ ఆన్ అకౌంట్‌కు ఆమోదం పొందుతారు. ఏడాది కాలానికి పూర్తి స్థాయి బడ్జెట్ తరహాలోనే సిద్ధం చేసి సమర్పించినా..నాలుగు నెలల ఖర్చులకే ఆమోదం పొందనున్నారు. ఫిబ్రవరి 5న ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు ఈ పద్దును సమర్పిస్తారు. బడ్జెట్ పూర్తి స్వరూపంపై ఆర్థికశాఖ అధికారులు కసరత్తు చేస్తున్నారు.

అనుబంధ పద్దులు చట్టసభ ముందుకు..

2018-19 సవరించిన బడ్జెట్‌కు కూడా శాసనసభ ఆమోదం తీసుకోవాల్సి ఉంది. అనుబంధ పద్దులు చట్టసభ ముందు ఉంచాలి. ఇప్పటికే తొలి ఆరు నెలల కాలానికి సవరించిన పద్దులకు సభామోదం తీసుకున్నారు. రెండో అర్ధసంవత్సరానికి సంబంధించి ఇప్పుడు శాసనసభ ఆమోదం తీసుకుంటారు. ప్రభుత్వం ఇప్పటికే అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రకటిస్తూ వస్తోంది. వచ్చే ఆర్థిక సంవత్సరం తొలి నాలుగు నెలల్లో ఈ ఖర్చులూ ఉంటాయి. ఆర్థికమంత్రి యనమల రామకృష్ణుడు సంక్షేమాంశాలపై ఎక్కువగా దృష్టి సారించనున్నారని సమాచారం.



బుధవారం ఉండవల్లిలోని నివాసం నుంచి అసెంబ్లీ సమావేశాలకు వెళ్తూ.. మార్గమధ్యలోని వెంకటపాలెం గ్రామంలో ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించిన అనంతరం చిన్నారిని ఎత్తుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

కాపులకు రిజర్వేషన్ మోదీ ఘనతే

- భాజపా ఎమ్మెల్సీలు సోము వీర్రాజు, మాధవ్ వ్యాఖ్య

ఈనాడు డిజిటల్, అమరావతి: ప్రధాని మోదీ కల్పించిన 10 శాతం రిజర్వేషన్ చట్టంలోని అంశాన్ని ఆధారంగా చేసుకుని రాష్ట్ర ప్రభుత్వం కాపులకు 5 శాతం రిజర్వేషన్ ఇస్తోందని.. ఇది మోదీ ఘనతే తప్ప చంద్రబాబుది కాదని భాజపా ఎమ్మెల్సీలు సోము వీర్రాజు, మాధవ్ ఆరోపించారు. కియా పరిశ్రమ ఏర్పాటుకు పెట్టుబడి రాయితీలను కేంద్రం ఇచ్చిందని బుధవారం మీడియా పాయింట్ వద్ద పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చెప్పినట్లు ఎన్టీఆర్ పేరును గవర్నర్ ప్రసంగంలో ప్రస్తావించడాన్ని ఖండిస్తున్నాం. గత శాసనసభ సమావేశాల్లో కాంగ్రెస్ పార్టీని తిట్టి.. ఇప్పుడు తెదేపా నేతలు నెత్తిన పెట్టుకుంటున్నారు. వాతావరణం అనుకూలంగా లేకపోయినా రాష్ట్రంలో ఒక్క రైతు కూడా ఆత్మహత్యకు పాల్పడలేదని చెప్పడం రాష్ట్ర ప్రభుత్వానికే చెల్లింది. గవర్నర్ పేర్కొన్న 99 అంశాల్లో 74 అంశాలు కేంద్ర సాయంతో అమలయ్యేవే. కేంద్ర సాయం లేకుండా రాష్ట్ర ప్రభుత్వం సొంతంగా అమలు చేసిన ఒక్క పథకం ఏదైనా ఉందా?' అని ప్రశ్నించారు.

వారం పాటు సమావేశాలు

- 5న ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్
- విభజన చట్టం అమల్లో అన్యాయంపై శాసనసభలో రేపు చర్చ



బుధవారం స్పీకర్ కోడెల శివప్రసాదరావు అధ్యక్షతన జరిగిన శాసనసభ వ్యవహారాల సంఘం సమావేశంలో పాల్గొన్న ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రులు

ఈనాడు, అమరావతి: రాష్ట్ర శాసనసభ బడ్జెట్ సమావేశాన్ని ఫిబ్రవరి 8 వరకు మొత్తం ఏడు రోజులు నిర్వహించాలని సభా వ్యవహారాల సలహా కమిటీ (బీఏసీ) సమావేశంలో నిర్ణయించారు. బుధవారం ఉదయం గవర్నర్ ప్రసంగం పూర్తయిన తర్వాత... శాసనసభాపతి కోడెల శివప్రసాదరావు అధ్యక్షతన బీఏసీ సమావేశం జరిగింది. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి (రెవెన్యూ) కేఈ కృష్ణమూర్తి, ఆర్థిక, శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి యనమల రామకృష్ణుడు, చీఫ్ విప్ పల్లె రఘునాథరెడ్డి పాల్గొన్నారు. భాజపా తరఫున ఆ పార్టీ శాసనసభాపక్ష నేత విష్ణుకుమార్‌రాజు హాజరయ్యారు. సమావేశాలను ఫిబ్రవరి 9వరకూ జరపాలని, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు రాజధానిలో ఇళ్ల స్థలాలు కేటాయించాలని ఆయన కోరారు. ఇళ్ల స్థలాల అంశాన్ని ఎన్నికల అనంతరం ఆలోచిద్దామని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఫిబ్రవరి 1నుంచి 4 వరకు సమావేశాలకు విరామం ఇవ్వాలని మొదట అనుకున్నా... ఫిబ్రవరి 1న శాసనసభ నిర్వహించాలని బీఏసీలో నిర్ణయించారు. ఆ రోజున కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ ప్రవేశపెడుతున్నందున... రాష్ట్ర విభజన చట్టంలోని అంశాల్ని, ఇచ్చిన హామీల్ని అమలు చేయకుండా కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి చేస్తున్న అన్యాయంపై అదే రోజు శాసనసభలో చర్చించి తీర్మానం చేయాలని నిర్ణయించారు. ఫిబ్రవరి 2, 3, 4 తేదీల్లో సమావేశాలకు విరామం ఉంటుంది.

- నక్సలైట్ల చేతిలో హత్యకుగురైన అరకు శాసనసభ్యుడు కిడారి సర్వేశ్వరరావుకి గురువారం శాసనసభలో సంతాపం ప్రకటిస్తారు. సంతాప తీర్మానాన్ని ఆమోదించాక సభ వాయిదా పడుతుంది.
- ఫిబ్రవరి 1న పునర్వ్యవస్థీకరణ చట్టంపై చర్చ, తీర్మానం ఉంటుంది.
- 5న ఉదయం వ్యవసాయం, అనుబంధ రంగాలు, మార్కెటింగ్ విభాగాలపై చర్చ ఉంటుంది. మధ్యాహ్నం ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ ప్రవేశపెడతారు.
- 6న గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ.. సీఎం సమాధానమిస్తారు.
- 7న ఉదయం పోలవరం సహా వివిధ సాగునీటి ప్రాజెక్టుల పురోగతి, నదుల అనుసంధానంపై.. మధ్యాహ్నం సామాజిక సాధికారత, సంక్షేమంపై చర్చ ఉంటుంది.
- 8న 'విజన్-2019-24'పై చర్చిస్తారు. ద్రవ్య వినిమయ బిల్లు సహా ఇతర బిల్లుల్ని సభ ఆమోదిస్తుంది.
- 6, 7, 8 తేదీల్లో ప్రశ్నోత్తరాల సమయం ఉంటుంది.
- శాసనసభలో చర్చకు భాజపా 12 అంశాల్ని ప్రతిపాదించింది. విశాఖలో భూ కుంభకోణాలపై సిట్ నివేదిక, రాష్ట్రంలో ఇసుక కుంభకోణం, అగ్రిగోల్డ్ బాధితుల్ని ఆదుకునేందుకు చేపట్టిన చర్యలు వంటి అంశాలపై చర్చించాలని విష్ణుకుమార్‌రాజు కోరారు.

నేడు శాసనసభాపక్ష సమావేశం: తెదేపా శాసనసభాపక్ష సమావేశం గురువారం ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన శాసనసభ ఆవరణలోని కమిటీ హాల్‌లో నిర్వహిస్తారు. మధ్యాహ్నం 3 గంటలకు రాష్ట్ర మంత్రివర్గ సమావేశం జరుగుతుంది.

శాసనమండలిలో.. శాసనమండలి బీఏసీ సమావేశం మండలి ఉపాధ్యక్షుడు రెడ్డి సుబ్రమణ్యం అధ్యక్షతన జరిగింది. మండలిలో అధికారపక్ష నేత, ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు, ఉపముఖ్యమంత్రి కేఈ కృష్ణమూర్తి, చీఫ్‌విప్ పయ్యావుల కేశవ్ హాజరయ్యారు. భాజపా నుంచి సోము వీర్రాజు, మాధవ్, పీడీఎఫ్ నుంచి బాలసుబ్రహ్మణ్యం హాజరయ్యారు. ఇటీవల అమెరికాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో చనిపోయిన ఎమ్మెల్సీ ఎంవీవీఎస్ మూర్తికి గురువారం శాసనమండలిలో సంతాప తీర్మానం ఆమోదిస్తారు. అనంతరం సభ వాయిదా పడుతుంది. ఫిబ్రవరి 1న శాసనమండలిలో పునర్వ్యవస్థీకరణ చట్టం అమలుపై చర్చిస్తారు. 2, 3, 4 తేదీలు సెలవు. 5న ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ ప్రవేశపెడతారు.

మత్స్యకారులందరికీ కార్పొరేషన్ సేవలు

మంత్రి కొల్లు రవీంద్ర

ఈనాడు, అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లోని మత్స్యకార కులాల వారందరికీ కార్పొరేషన్ సేవలందిస్తుందని న్యాయ, యువజన, క్రీడల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు. మత్స్యకారుల ఎస్టీ సాధన సమితి, ఏపీ మహాసభ కమిటీ సభ్యులు బుధవారం విజయవాడలో మంత్రిని కలిశారు. మత్స్యకారులను ఎస్టీ జాబితాలో చేర్చేందుకు ఇప్పటికే కమిటీని నియమించి అధ్యయనం చేయిస్తున్నామని ఈ సందర్భంగా రవీంద్ర వారికి గుర్తు చేశారు. నివేదిక వచ్చాక సానుకూల నిర్ణయం తీసుకుంటామన్నారు.

పింఛన్ల పంపిణీకి రూ.1062 కోట్లు

ఉత్తర్వుల జారీ

ఈనాడు డిజిటల్, అమరావతి: ఎన్టీఆర్ భరోసా పథకం పరిధిలో 2018-19 సంవత్సరానికి పింఛన్ల పంపిణీ నిమిత్తం రూ.1062 కోట్ల అదనపు నిధుల విడుదలకు పాలన అనుమతులు లభించాయి. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీచేసింది.

సెన్సెక్స్ ▼ 01
35591

నిఫ్టీ 00
10652

డోజోన్స్ 24891 ▲ 311 | నాస్‌డాక్ 7122 ▲ 94 | రూపాయి 71.12 ▼ 01 పైసలు (ఒక అమెరికా డాలరుకు) | ముడి చమురు 62.21 ▲ (బ్రెంట్ ధర డాలర్లలో)

అమెరికా కాలమానం ప్రకారం బుధవారం మధ్యాహ్నం 1.00కు (భారత కాలమానం ప్రకారం రాత్రి 11:30 గంటలకు).




ఘనం (+) నిఫ్టీ	30న	మార్పు%	గ్రహణం (-) నిఫ్టీ	30న	మార్పు%
ICICI BANK	365.90	5.49	INDIABULLS HSG	672.90	-3.68
TATA STEEL	467.45	5.33	ADANI PORT	338.15	-3.18
AXIS BANK	690.95	4.57	BAJAJ AUTO	2499.70	-2.65
BAJAJ FINANCE	2595.50	3.18	BHARTI INFRATEL	290.30	-2.37
HINDALCO	205.80	3.13	KOTAK MAHI BANK	1222.20	-2.33
HCL TECH	1018.40	3.03	TECH MAHINDRA	714.60	-2.31
ZEE ENTERTAINMENT	388.85	3.03	INDIAN OIL CORP	134.55	-2.04

విదేశీ మారకపు రేట్లు
(థామస్ కుక్) (రూ.లలో)



కరెన్సీ	కొనుగోలు	అమ్మకం	కరెన్సీ	కొనుగోలు	అమ్మకం
అమెరికా డాలరు	64.88	75.23	బహ్రెయిన్ దీనార్	175.61	200.92
పౌండ్ స్టెర్లింగ్	84.96	98.52	కువైట్ దీనార్	194.45	242.13
యూరో	74.20	86.07	ఒమన్ రియాల్	171.84	196.85
జపనీస్ యెన్/100	59.33	68.81	సౌదీ రియాల్	17.25	20.44
ఆస్ట్రేలియా డాలరు	46.67	53.99	యూఏఈ దిర్హమ్	17.66	20.63
సింగపూర్ డాలరు	48.01	56.87	మలేషియా రింగిట్	15.47	19.02
థాయ్ బాత్/100	205.91	246.19	చైనీస్ యువాన్	7.52	12.20

బుధవారం నిఫ్టీ కదలికలు



హెరిటేజ్ లాభంలో 20శాతం వృద్ధి

ఈనాడు, హైదరాబాద్: ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికంలో కన్సాలిడేటెడ్ ఖాతాల ప్రకారం హెరిటేజ్ ఫుడ్స్ రూ.20.01 కోట్ల నికర లాభాన్ని ఆర్జించింది. అంతకు ముందు ఇదే కాలంలో రూ.16.76 కోట్లతో పోలిస్తే 20శాతం వృద్ధి నమోదయ్యింది. సమీక్షా త్రైమాసికంలో ఆదాయం రూ.618.76 కోట్లు ఉండగా, క్రితం ఏడాది ఇదే సమయంలో రూ.578.93 కోట్లుగా ఉంది. ఆదాయంలో 6.9శాతం వృద్ధి కనిపించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొదటి తొమ్మిది నెలల కాలానికి హెరిటేజ్ ఫుడ్స్ రూ.1,879.73 కోట్ల ఆదాయాన్ని, రూ.62.43 కోట్ల నికర లాభాన్ని ఆర్జించింది. మొత్తం మీద లాభాల్లో అధిక వృద్ధి కనిపించింది. దేశ వ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో తమ ఉత్పత్తులకు మంచి ఆదరణ లభిస్తోందని కంపెనీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నారా బ్రాహ్మణి తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరం మొదటి తొమ్మిది నెలల్లో మెరుగైన లాభాలను ఆర్జించడమే దీనికి నిదర్శనమని పేర్కొన్నారు. మున్ముందు తమ డెయిరీ ఉత్పత్తులకు ఇంకా అధిక గిరాకీ ఉంటుందని అంచనా వేస్తున్నట్లు చెప్పారు. ప్రధానంగా ఈ ఉత్పత్తుల్లో హెరిటేజ్ ఫుడ్స్ మార్కెట్ వాటా పెంచుకునేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.

రాణించిన బజాజ్ ఆటో

దిల్లీ: గతేడాది అక్టోబరు- డిసెంబరు త్రైమాసికానికి బజాజ్ ఆటో ఏకీకృత ప్రాతిపదికన రూ.1,220.77 కోట్ల నికర లాభాన్ని ప్రకటించింది. 2017లో ఇదే కాలంలో ఆర్జించిన రూ.1,013.16 కోట్లతో పోలిస్తే లాభం 20.49% పెరిగింది. మొత్తం ఆదాయం కూడా 19.49% మేర అధికమై రూ.6,595.22 కోట్ల నుంచి రూ.7,879.34 కోట్లకు చేరింది. సమీక్ష త్రైమాసికంలో మొత్తంగా 12,59,828 వాహనాలను కంపెనీ విక్రయించింది. ఏడాదిక్రితం ఇదే సమయంలో అమ్మిన 10,01,469 వాహనాలతో పోలిస్తే ఈ సంఖ్య 26 శాతం ఎక్కువ. మోటార్ సైకిళ్ల దేశీయ విక్రయాలు 4,66,431 వాహనాల నుంచి 6,44,093 వాహనాలకు పెరగగా.. ఎగుమతులు 23 శాతం వృద్ధితో 5,24,717 వాహనాలుగా నమోదయ్యాయి.

బీఎస్ఈలో షేరు 2.65% నష్టపోయి రూ.2499 వద్ద ముగిసింది.

కొచ్చర్‌పై కొరడా

నిబంధనలు అతిక్రమించారన్న శ్రీకృష్ణ సంఘం

- బోనస్‌ల వసూలుకు బ్యాంకు బోర్డు నిర్ణయం
- పదవీ విరమణ ప్రయోజనాలూ రావు
- రాజీనామాను 'కారణం రీత్యా తొలగింపు'గా మార్పు



దిల్లీ: ఐసీఐసీఐ బ్యాంక్‌కు ఎదురుదెబ్బ తగిలింది. మాజీ ఎండీ, సీఈఓ చందాకొచ్చర్ పలు నిబంధనలు ఉల్లంఘించినట్లు స్వతంత్ర దర్యాప్తు కమిటీ ఒకటి నిర్ధరించడం ఇందుకు నేపథ్యం. తాజా పరిణామంతో బ్యాంకు బోర్డు అన్ని చెల్లించని ప్రయోజనాలను నిలిపివేయాలని నిర్ణయించింది. అదే సమయంలో 2009 నుంచీ చెల్లించిన బోనస్‌లను సైతం రికవరీ చేసుకోనుంది.

సీబీఐ కేసు నమోదైన కొద్ది రోజులకే..

వీడియోకాన్ రుణం విషయంలో కొచ్చర్‌కు బ్యాంకు గతంలో క్లీన్‌చిట్ ఇచ్చిన విషయం తెలిసిందే. అయితే జస్టిస్ శ్రీకృష్ణ ఆధ్వర్యంలోని కమిటీ బుధవారం వెల్లడించిన దర్యాప్తు నివేదిక నేపథ్యంలో కొచ్చర్ రాజీనామాను 'కారణం రీత్యా తొలగింపు'గా భావిస్తామని బోర్డు పేర్కొనడం గమనార్హం. వీడియోకాన్‌కు రూ.3,250 కోట్ల రుణాన్ని 'క్విడ్ ప్రో కో'(నీకిది నాకది) పద్ధతిలో అందించిందన్న ఆరోపణల నేపథ్యంలో సీబీఐ కొచ్చర్ పేరును ఎఫ్ఐఆర్‌లో పేర్కొంటూ కేసు నమోదు చేసిన కొద్ది రోజుల్లోనే తాజా పరిణామం బ్యాంక్‌కు మింగుడు పడని విషయమే.

ప్రస్తుతానికి మా పాత్ర పరిమితం: సందీప్ బక్షి

ఈ విషయంపై ప్రస్తుత సీఈఓ సందీప్ భక్షి మాట్లాడుతూ 'కొచ్చర్ అంశంపై ఒక ప్రకటనను విడుదల చేస్తాం. ఈ కేసులో ప్రస్తుతం బ్యాంకు పాత్ర పరిమితమేనని... నియంత్రణ ఏజెన్సీలకు సహకారం అందించడం తప్ప చేసేదేమీ లేద'ని పేర్కొన్నారు.

చెల్లింపులన్నీ రద్దు: వీడియోకాన్ ఇండస్ట్రీస్ లేదా ఇతర ఏ కంపెనీకిచ్చిన రుణాల విషయంలో ఎటువంటి పక్షపాతం, ప్రయోజనాలు లేవని మార్చి 2018లో కొచ్చర్‌కు ఐసీఐసీఐ బ్యాంక్ క్లీన్ చిట్ ఇచ్చిన విషయం తెలిసిందే. అయితే ప్రస్తుత, భవిష్యత్ చెల్లింపులన్నిటినీ రద్దు చేయాలని దర్యాప్తు నివేదికను అందుకున్న బోర్డు బుధవారం నిర్ణయించింది. ఇందులో భాగంగా చెల్లించని బోనస్‌లు, ఇంక్రిమెంట్లు, స్టాక్ ఆప్షన్లు, మెడికల్ ప్రయోజనాలు.. అన్నిటినీ రద్దు చేస్తుంది. అదే సమయంలో ఏప్రిల్ 2009 నుంచి మార్చి 2018 వరకు చెల్లించిన బోనస్‌లన్నిటినీ కూడా రికవరీ చేసుకోవాలని బ్యాంకును బోర్డు కోరింది.

దర్యాప్తు నివేదిక ఏమంటోందంటే..: 'ఐసీఐసీఐ బ్యాంక్ నియమ నిబంధనలను కొచ్చర్ ఉల్లంఘించారు. బ్యాంకు ప్రయోజనాలకే కాకుండా.. భారత చట్టాలు, నిబంధనలకు కూడా వ్యతిరేకంగా ప్రవర్తించారు. ఇది బ్యాంకు అంతర్గత విధానాలకే కాకుండా.. భారత చట్టాలకు కూడా వ్యతిరేకమ'ని తన నివేదికలో శ్రీకృష్ణ కమిటీ పేర్కొంది.

దిగ్భ్రాంతికి గురయ్యా

ఐసీఐసీఐ బ్యాంక్ నా రాజీనామాను 'కారణం రీత్యా తొలగింపు'గా భావించడం నన్ను పూర్తిగా నిరుత్సాహానికి, బాధకు, దిగ్భ్రాంతికి గురయ్యేలా చేసింది. ఐసీఐసీఐ బ్యాంక్‌కున్న సంస్థాగత కూర్పు, నిర్మాణం ఎటువంటి స్వార్థ ప్రయోజనాలకు అవకాశం ఇవ్వదు. ఐసీఐసీఐ గ్రూప్‌కు 34 ఏళ్లుగా సేవలు అందించాను. నా శక్తిసామర్థ్యాలన్నిటినీ వినియోగించాను. కానీ బ్యాంక్ నిర్ణయం తీవ్రంగా కలిచివేసింది. ఒక స్వతంత్ర వృత్తినిపుణురాలిగా నిజాయతీతో నా పని చేశాను. వృత్తిగతంగా నాపై నాకు విశ్వాసం ఉంది. ఎప్పటికీ సత్యమే జయిస్తుందన్న నమ్మకం ఉంది.

- తాజా పరిణామాలపై చందాకొచ్చర్

ఐసీఐసీఐ బ్యాంక్ లాభం తగ్గింది

దిల్లీ: ప్రైవేటు రంగ ఐసీఐసీఐ బ్యాంక్ ఈ ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికంలో రూ.1,604.91 కోట్ల నికర లాభాన్ని నమోదు చేసింది. గత ఆర్థిక సంవత్సరం ఇదే కాలంలో బ్యాంకు ఆర్జించిన నికర లాభం రూ.1,650 కోట్లతో పోలిస్తే ఇది 2.7% తక్కువ. మొండి బకాయిలకు కేటాయింపులు పెరగడంతోనే లాభం తగ్గిందని బ్యాంకు ఎక్స్ఛేంజీలకు సమాచారమిచ్చింది. మొత్తం ఆదాయం రూ.16,832.22 కోట్ల నుంచి రూ.20,163.25 కోట్లకు చేరింది.


ఆస్తుల నాణ్యత ఇలా..

- ✦ బ్యాంకు ఆస్తుల నాణ్యత స్వల్పంగా మెరుగుపడింది. మొత్తం రుణాల్లో స్థూల నిరర్థక ఆస్తులు (ఎన్‌పీఏ) 7.82 శాతం నుంచి 7.75 శాతానికి తగ్గాయి.
- ✦ నికర ఎన్‌పీఏలు కూడా 4.20 శాతం నుంచి 2.58 శాతానికి తగ్గాయి.
- ✦ మొండి బకాయిలకు కేటాయింపులు రూ.3,569.56 కోట్ల నుంచి రూ.4,244.15 కోట్లకు పెరిగాయి.
- ✦ స్థూల మొండి బకాయిలు రూ.46,038.70 కోట్ల నుంచి రూ.51,591.47 కోట్లకు చేరాయి.
- ✦ నికర మొండి బకాయిలు మాత్రం రూ.23,810.25 కోట్ల నుంచి రూ.16,252.44 కోట్లకు తగ్గాయి.
- ✦ ఏకీకృత నికర లాభం రూ.1,894 కోట్ల నుంచి 1 శాతం తగ్గి రూ.1,874 కోట్లకు పరిమితమైంది.
- ✦ ఏకీకృత ఆదాయం రూ.28,501 కోట్ల నుంచి రూ.33,433 కోట్లకు పెరిగింది.
- ✦ నికర వడ్డీ ఆదాయం (ఎన్ఐఐ) రూ.5,705 కోట్ల నుంచి 21 శాతం పెరిగి, రూ.6,875 కోట్లకు చేరింది.

బీఎస్ఈలో షేరు 5.29 శాతం లాభంతో రూ.365.25 వద్ద ముగిసింది.

ఎన్‌టీపీసీ లాభం రూ.2,385 కోట్లు

- మధ్యంతర డివిడెండు రూ.3.58
- ప్రతి 5 షేర్లకు ఒక బోనస్ షేరు



దిల్లీ: ప్రభుత్వ రంగ ఎన్‌టీపీసీ సంస్థ ఈ ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికంలో రూ.2,385.41 కోట్ల నికర లాభాన్ని ఆర్జించింది. గత ఆర్థిక సంవత్సరం ఇదే సమయంలో సంస్థ ఆర్జించిన నికర లాభం రూ.2,360.81 కోట్లతో పోలిస్తే ఇది స్వల్పంగా పెరిగింది. మొత్తం ఆదాయం రూ.21,087.84 కోట్ల నుంచి 15.27 శాతం పెరిగి, రూ.24,308.01 కోట్లకు చేరింది. స్థూల విద్యుదుత్పత్తి 67.78 బిలియన్ యూనిట్ల నుంచి 70.07 బి.యూనిట్లకు చేరింది. థర్మల్ పవర్ ప్లాంట్ల వినియోగం 76.92 శాతం నుంచి 77.70 శాతానికి చేరింది. బొగ్గు దిగుమతులు 0.06 మిలియన్ టన్నుల నుంచి 0.19 మి.టన్నులకు చేరాయి.

2018-19 తొలి 9 నెలల కాలానికి చూస్తే, నికర లాభం రూ.7,417.58 కోట్ల నుంచి 7,399.57 కోట్లకు స్వల్పంగా తగ్గింది. ఏప్రిల్-డిసెంబరు మధ్యలో మొత్తం ఆదాయం రూ.61,590.12 కోట్ల నుంచి రూ.69,633.95 కోట్లకు పెరిగింది. గత ఆర్థిక సంవత్సరం 12 నెలల కాలంలో కంపెనీ రూ.85,207.95 కోట్ల ఆదాయం, రూ.10,343.17 కోట్ల నికర లాభం ఆర్జించింది.

డివిడెండు: కంపెనీ డైరెక్టర్ల బోర్డు రూ.10 ముఖ విలువ కలిగిన ఒక్కో షేరుకు 35.8 శాతం (రూ.3.58) మధ్యంతర డివిడెండును సిఫారసు చేసింది. ఫిబ్రవరి 14న డివిడెండు చెల్లిస్తామని తెలిపింది.

బోనస్: రూ.10 ముఖ విలువ కలిగిన ప్రతి 5 షేర్లకు ఒక్కో షేరును బోనస్‌గా ఇచ్చేందుకు కూడా బోర్డు ఆమోదం తెలిపింది.

బీఎస్ఈలో షేరు 0.18 శాతం లాభంతో రూ.138.80 వద్ద ముగిసింది.

ఐఓసీ లాభంలో 91% క్షీణత



దిల్లీ: ప్రభుత్వ రంగ ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ (ఐఓసీ) ఈ ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికంలో రూ.716.82 కోట్ల నికర లాభాన్ని నమోదు చేసింది. గత ఆర్థిక సంవత్సరం ఇదే కాలంలో సంస్థ ఆర్జించిన రూ.7,883.22 కోట్ల నికర లాభంతో పోలిస్తే ఇది 90.9 శాతం తక్కువ. ఒక్కో షేరుపై రూ.0.76 లాభం వచ్చింది. టర్నోవరు రూ.1.32 లక్షల కోట్ల నుంచి రూ.1.6 లక్షల కోట్లకు చేరింది. 'అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు నాలుగేళ్ల గరిష్ఠ స్థాయి నుంచి గత అక్టోబరు తర్వాత తగ్గుతూ వచ్చాయి. అప్పటికే కంపెనీ వద్ద ఉన్న భారీ నిల్వలతో నష్టపోవల్సి వచ్చింది. ఈ ప్రభావం మార్జిన్లపై పడింద'ని కంపెనీ ఎక్స్ఛేంజీలకు సమాచారమిచ్చింది. సమీక్షా త్రైమాసికంలో దేశీయ ఇంధన విక్రయాలు 3 శాతం పెరిగి 21.5 మిలియన్ టన్నులకు (ఎంటీ) చేరాయి. ఇదే సమయంలో కంపెనీ 19 మిలియన్ టన్నుల ముడి చమురును ఇంధనంగా శుద్ధి చేసింది. గత ఆర్థిక సంవత్సరం ఇదే కాలంలో శుద్ధి చేసిన 18.23 మి.టన్నుల ముడి చమురుతో పోలిస్తే ఇది ఎక్కువ.

బీఎస్ఈలో షేరు 2.07 శాతం నష్టంతో రూ.134.65 వద్ద ముగిసింది.

జేఎస్‌డబ్ల్యూ ఎనర్జీ లాభం మూడింతలు

దిల్లీ: ఈ ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికంలో జేఎస్‌డబ్ల్యూ ఎనర్జీ రూ.147.08 కోట్ల నికర లాభాన్ని నమోదు చేసింది. గత ఆర్థిక సంవత్సరం ఇదే కాలంలో సంస్థ ఆర్జించిన రూ.50.55 కోట్లతో పోలిస్తే ఇది మూడింతలు కావడం విశేషం. మొత్తం ఆదాయం రూ.2,081.14 కోట్ల నుంచి రూ.2,491.79 కోట్లకు పెరిగింది. సమీక్షా త్రైమాసికంలో విద్యుదుత్పత్తి 4.94 బిలియన్ యూనిట్ల నుంచి 5.11 బి.యూనిట్లకు చేరింది. వడ్డీ వ్యయాలు రూ.341 కోట్ల నుంచి రూ.295 కోట్లకు పరిమితమయ్యాయి. ఏప్రిల్-డిసెంబరు కాలానికి చూస్తే, నికర లాభం రూ.564.96 కోట్ల నుంచి రూ.678.70 కోట్లకు చేరింది. మొత్తం ఆదాయం రూ.6,634.88 కోట్ల నుంచి రూ.7,487.40 కోట్లకు పెరిగింది. సజ్జన్ జిందాల్‌ను ఛైర్మన్‌గా తిరిగి నియమించేందుకు బోర్డు అంగీకరించినట్లు కంపెనీ తెలిపింది. విద్యుత్ వాహనాల (ఈవీ) వ్యాపారంలోకి అడుగు పెట్టేందుకు అంతర్జాతీయంగా ఉన్న అగ్రగామి ఓఈఎంలు (ఒరిజినల్ ఎక్విప్‌మెంట్ మానుఫ్యాక్చరర్స్), ఇంజినీరింగ్ సర్వీసెస్ ప్రొవైడర్లతో ఇప్పటికే చర్చలు ప్రారంభించాం. ఉత్పత్తులు, సాంకేతిక భాగస్వామ్యంపై వారితో కలిసి పని చేసేందుకు ఆలోచిస్తున్నామని సంస్థ వెల్లడించింది.

బీఎస్ఈలో షేరు 5.68 శాతం లాభంతో రూ.67.90 వద్ద ముగిసింది.

ఎల్ఐసీ హౌసింగ్ లాభంలో 25% వృద్ధి

దిల్లీ: కిందటేడాది డిసెంబరు 31తో ముగిసిన త్రైమాసికంలో ఎల్ఐసీ హౌసింగ్ ఫైనాన్స్ రూ.596.31 కోట్ల నికర లాభాన్ని ఆర్జించింది. అంతకుముందు సంవత్సరం ఇదే సమయంలో కంపెనీకి వచ్చిన రూ.475.10 కోట్ల లాభంతో పోలిస్తే ఈసారి 25.5 శాతం ఎక్కువగా లాభం నమోదైంది. మొత్తం ఆదాయం రూ.4439.21 కోట్లు కాగా.. ఇందులో వడ్డీ ఆదాయం రూ.4,414.15 కోట్లు. ఏడాదిక్రితం ఇదే త్రైమాసికంలో కంపెనీ ఆర్జించిన వడ్డీ ఆదాయం రూ.3,586.74 కోట్లు మాత్రమే. సమీక్ష త్రైమాసికంలో మొత్తం వ్యయాలు కూడా రూ.2,907.90 కోట్ల నుంచి రూ.3,579.62 కోట్లకు పెరిగాయి.

బీఎస్ఈలో షేరు 4.24% నష్టపోయి రూ.434.15 వద్ద ముగిసింది.

అక్టోబరు-డిసెంబరు త్రైమాసిక ఫలితాలు

(రూ.కోట్లలో)

కంపెనీ	నికర లాభం/(నష్టం) 2018–19	నికర లాభం/(నష్టం) 2017–18	మొత్తం ఆదాయం 2018–19	మొత్తం ఆదాయం 2017–18
జుబిలెంట్ ఫుడ్‌వర్క్స్	96.50	66.02	942.85	798.50
మహీంద్రా హాలిడేస్	21.24	31.75	246.87	265.83
ధమ్‌పూర్ షుగర్ మిల్స్	82.04	74.73	799.43	783.65
మహీంద్రా లాజిస్టిక్స్	19.00	15.00	981.00	835.00
ఈఐహెచ్	63.89	42.65	456.98	374.88
టొరెంట్ ఫార్మా	246.00	58.00	2051.00	1463.00
హెక్సావేర్ టెక్నాలజీస్	123.40	120.90	1252.40	1004.80
ఎస్ఐఎస్	59.10	46.50	1836.80	1537.70
జేఎస్‌హెచ్ఎల్	55.00	134.00	2233.00	2439.00
అజంతా ఫార్మా	66.90	147.47	485.11	587.05
టాటా కమ్యూనికేషన్స్	173.30	10.12	4269.50	----
ఐఐఎఫ్ఎల్	220.00	250.00	990.00	1014.00

నేటి బోర్డు సమావేశాలు

హీరో మోటోకార్ప్, భారతీ ఎయిర్‌టెల్, వేదాంతా, యూపీఎల్, ఇండియాబుల్స్ హౌసింగ్ ఫైనాన్స్, ఎన్ఎండీసీ, చంబల్ ఫెర్టిలైజర్స్, డాబర్, ఇమామి, దేనా బ్యాంక్, లారస్ ల్యాబ్స్, సుందరం ఫైనాన్స్, పెట్రోనెట్, వీగార్డ్

30న ఫారంగేటు అమ్మకం ధరలు (నెక్)



కోడిగుడ్లు (100కు రూపాయలలో)

హైదరాబాద్	395	వరంగల్	397
చిల్లరగా(ఒక గుడ్డు)	4.55	విశాఖపట్నం	395
బెంగళూరు	425	చెన్నై	430
31వ తేదీకి...		చిత్తూరు	423
విజయవాడ/గోదావరి	395	నమక్కల్	420

పడలేదు.. పెరగలేదు

- స్తబ్దుగా ముగిసిన సూచీలు
- డెరివేటివ్ కాంట్రాక్టుల గడువు నేపథ్యం

రోజంతా ఒడుదొడుకుల మధ్య కదలాడిన సూచీలు.. చివరకు ఎక్కడివక్కడే ముగిశాయి. జనవరి డెరివేటివ్ కాంట్రాక్టుల గడువు ముగింపు, అమెరికా ఫెడ్ పరపతి సమావేశ నిర్ణయాలు వెలువడనుండటంతో మదుపర్లు అప్రమత్తత పాటించారు. శుక్రవారం మధ్యంతర బడ్జెట్ ప్రకటించనుండటం, అమెరికా- చైనా మధ్య వాణిజ్య చర్చలు ప్రారంభం కావడం ఇందుకు తోడయ్యాయి. అంతర్జాతీయ చూస్తే. . ఆసియా మార్కెట్లు మిశ్రమంగా ముగియగా.. ఐరోపా షేర్లు అదే ధోరణిలో ట్రేడయ్యాయి.

సమీక్ష



సెన్సెక్స్ ఉదయం 35,819.67 పాయింట్ల వద్ద సానుకూలంగా ప్రారంభమైంది. అదే జోరు కొనసాగిస్తూ.. ఇంట్రాడేలో 35,850.41 పాయింట్ల వద్ద గరిష్ఠాన్ని తాకింది. అనంతరం నష్టాల్లోకి జారుకున్న సూచీ.. ఒడుదొడుకులు ఎదుర్కొంది. ఒకానొకదశలో 35,490.97 పాయింట్ల వద్ద కనిష్ఠానికి చేరిన సెన్సెక్స్.. చివరకు 1.25 పాయింట్లు తగ్గి 35,591.25 వద్ద ముగిసింది. ఇక నిఫ్టీ సైతం 0.40 పాయింట్లు తగ్గి 10,651.80 దగ్గర స్థిరపడింది. ఇంట్రాడేలో ఈ సూచీ 10,612.85- 10,710.20 పాయింట్ల మధ్య కదలాడింది.

యాక్సిస్ బ్యాంక్ దూకుడు: డిసెంబరుతో ముగిసిన మూడో త్రైమాసికంలో లాభం రెండింతలు కావడంతో యాక్సిస్ బ్యాంక్ షేర్లు రాణించాయి. ఇంట్రాడేలో 6.38 శాతం పెరిగిన షేరు.. రూ.703 వద్ద గరిష్ఠాన్ని తాకింది. చివరకు 4.56 శాతం లాభంతో రూ.690.90 వద్ద ముగిసింది. బ్యాంక్ మార్కెట్ విలువ రూ.7,744.81 కోట్లు పెరిగి రూ.1,77,563.81 కోట్లకు చేరింది.

- ✦ ఆకర్షణీయమైన త్రైమాసిక ఫలితాలతో హెచ్‌సీఎల్ టెక్ షేరు 2.82 శాతం రాణించి రూ.1016 వద్ద ముగిసింది. ఇంట్రాడేలో షేరు 4.72 శాతం పెరిగింది.
- ✦ ఇక డీహెచ్ఎఫ్ఎల్ షేర్లు వరుసగా మూడో రోజూ డీలాపడ్డాయి. నిధుల మళ్లింపు ఆరోపణలు ఎదుర్కొంటున్న నేపథ్యంలో షేరు ఇంట్రాడేలో 9.73 శాతం నష్టంతో రూ.153.50 వద్ద 52 వారాల కనిష్ఠానికి చేరింది. చివరకు 4.97 శాతం కోల్పోయి రూ.161.60 వద్ద ముగిసింది.

సెన్సెక్స్ 30 షేర్లలో 15 లాభాలతో ముగిశాయి. ఐసీఐసీఐ బ్యాంక్ 5.29%, టాటా స్టీల్ 5.14%, బజాజ్ ఫైనాన్స్ 3.36%, హెచ్‌సీఎల్ టెక్ 2.93%, ఎస్‌బీఐ 2.40%, ఎల్ అండ్ టీ 1.35%, కోల్ ఇండియా 1.21%, మహీంద్రా అండ్ మహీంద్రా 1.15%, ఇండస్ఇండ్ బ్యాంక్ 0.72%, వేదాంతా 0.62% చొప్పున రాణించిన వాటిలో ఉన్నాయి. బజాజ్ ఆటో 2.65%, కోటక్ మహీంద్రా బ్యాంక్ 2.35%, హెచ్‌డీఎఫ్‌సీ 1.74%, యెస్ బ్యాంక్ 1.58%, ఐటీసీ 1.35%, రిలయన్స్ ఇండస్ట్రీస్ 1.33%, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ 1.24%, భారతీ ఎయిర్‌టెల్ 1.22%, హిందుస్థాన్ యునిలీవర్ 1.22%, ఓఎన్‌జీసీ 1.13%, సన్‌ఫార్మా 1.11% మేర నష్టపోయాయి. రంగాల వారీ సూచీల్లో బ్యాంకింగ్, యంత్ర పరికరాలు, లోహ, మన్నికైన వినిమయ వస్తువులు, పీఎస్‌యూ షేర్లు రాణించాయి. చమురు- గ్యాస్, ఇంధన, వాహన స్క్రిప్‌లు డీలాపడ్డాయి. బీఎస్ఈలో 1367 షేర్లు లాభాల్లోనూ, 1137 షేర్లు నష్టాలతోనూ ముగిశాయి. 152 షేర్లలో ఎటువంటి మార్పు లేదు.

ఎన్ఎస్ఈ

బుధవారం ముగింపు, క్రితం ముగింపు, ట్రేడింగ్ పరిమాణం (వరుసగా)

నిఫ్టీ 50

ADANI PORT & 338.15 (349.25) 7672859
ASIAN PAINTS 1390.40 (1393.30) 1313152
AXIS BANK LT 690.95 (660.75) 46912230
BAJAJ AUTO L 2499.70 (2567.65) 2450943
BAJAJ FINANC 2595.50 (2515.55) 3879707
BAJAJ FINSER 6247.20 (6233.05) 338788
BHARTI AIRTE 303.70 (307.85) 5906356
BHARTI INFRA 290.30 (297.35) 6293196
BPCL 342.70 (344.90) 2782631
CIPLA 505.80 (505.05) 1524621
COAL INDIA L 225.20 (222.55) 7349253
DR. REDDYS 2665.40 (2666.45) 657014
EICHER MOTOR 18919.15 (18877.25) 102632
GAIL 321.60 (323.60) 6159363
GRASIM IND 725.00 (733.50) 1472628
HCL TECH 1018.40 (988.45) 7026674
HDFC 1885.80 (1922.30) 4127767
HDFC BANK 2034.70 (2057.60) 4628540
HERO MOTOCOR 2611.00 (2633.30) 696557
HINDALCO IND 205.80 (199.55) 5619506
HINDUSTAN UN 1733.35 (1756.70) 1259978
HPCL 231.15 (235.30) 4284743
ICICI BANK 365.90 (346.85) 39400056
INDIABULLS H 672.90 (698.60) 14013626
INDIAN OIL 134.55 (137.35) 16613250
INDUSINDBANK 1476.10 (1461.85) 3193022
INFOSYS LTD 725.90 (727.90) 5763026
ITC 275.50 (278.45) 10449713
JSW STEEL LT 268.90 (270.95) 6941276
KOTAK MAHIND 1222.20 (1251.40) 2754232
LARSEN & TOU 1294.45 (1278.05) 2385425
M&M 678.65 (669.65) 2738163
MARUTI SUZIK 6548.25 (6526.95) 583773
NTPC LTD 138.70 (138.50) 11481494
ONGC 139.70 (141.05) 8511453
POWER GRID C 187.10 (185.60) 7150221
RELIANCE IND 1195.70 (1210.65) 7846940
SBI 287.45 (280.60) 18908654
SUN PHARMA 417.95 (422.40) 4351530
TATA CONSULT 1981.40 (1982.75) 2429575
TATA MOTORS 174.60 (173.60) 7757847
TATA STEEL L 467.45 (443.80) 10857925
TECH MAHINDR 714.60 (731.50) 2139900
TITAN IND 968.90 (966.10) 1468812
ULTRATECH 3442.20 (3409.65) 303793
UPL LIMITED 767.35 (760.30) 1057185
VEDANTA LIMI 194.10 (192.65) 10015876
WIPRO 363.25 (359.40) 7408937
YES BANK LTD 199.50 (202.90) 65312137
ZEE ENTERTAI 388.85 (377.40) 15810931

నిఫ్టీ నెక్ట్స్ 50

ABB 1264.65 (1258.90) 74899
ACC 1386.60 (1359.65) 572247
ADITYA BIRLA 82.30 (82.70) 1435100
AMBUJA CEMEN 204.65 (200.85) 1461921
ASHOK LEYLAN 80.95 (82.30) 17250863
AUROBIND PHA 778.30 (762.90) 1404668
AVENUE SUPER 1374.20 (1384.55) 238060
BANDHAN BANK 405.95 (409.60) 687905
BANK OFBAROD 113.70 (113.75) 32710788
BEL 84.00 (81.85) 7771973
BHEL 63.90 (64.40) 7509058
BIOCON LTD 646.10 (648.20) 1865144
BOSCH LTD 18454.10 (18171.95) 18985
BRITANNIA 3208.80 (3180.05) 116521
CADILA HEALT 319.15 (321.70) 1276905
COLGATE PALM 1272.90 (1263.75) 568374
CONTAINER 661.45 (642.85) 651614
DABUR INDIA 431.15 (423.15) 1919495
DLF LIMITED 164.20 (164.90) 4379914
GENERAL INS 242.95 (243.75) 32170
GODREJ CONSU 693.50 (751.20) 4595384
HAVELLS INDI 703.35 (700.95) 861622
HDFC STAND L 370.40 (360.30) 943004
HINDUSTAN ZI 261.65 (259.60) 597557
ICICI LOMBAR 855.80 (831.70) 150045
IDEA CELLULR 30.55 (30.70) 16496180
INTERGLOBE A 1174.75 (1184.65) 605748
L&TFIN.HOLD 132.70 (131.00) 6491534
LIC HOUS.FIN 433.50 (452.50) 2785978
LUPIN 866.90 (860.65) 930968
MARICO LIMIT 365.90 (365.50) 1786445
MCDOWELL 550.10 (552.45) 813316
MOTHERSON 141.30 (142.25) 4332416
MRF 61329.40 (61868.15) 6589
NHPC LTD 24.50 (24.45) 2325256
NMDC LTD 96.10 (92.05) 7768913
OIL INDIA 166.60 (170.30) 1789394
ORACLE FIN S 3768.95 (3748.25) 27170
P&G HYG&HEAL 9919.60 (9892.60) 1369
PETRONET LNG 225.60 (223.05) 3383553
PIDILITE IND 1110.10 (1105.85) 1000557
PIRAMAL ENTE 2075.35 (2124.40) 1233683
SAIL 47.30 (46.20) 9742271
SBI LIFE INS 599.95 (606.10) 260752
SHREE CEMENT 15450.35 (15456.35) 16654
SHRIRAM TRAN 1014.70 (1026.60) 1722444
SIEMENS 1013.45 (1011.95) 191122
SUN TV LTD 533.65 (533.45) 1604734
THE NEW INDI 174.05 (176.60) 33254


బీఎస్ఈలో రాష్ట్ర కంపెనీలు

ADITYA SPIN 5.50 (5.67) 1800
AISHWARYA TE 2.65 (2.74) 2205
ALPHAGEO 472.80 (486.55) 736
AMAR RAJA BA 749.95 (749.70) 36899
ANDHRA BANK 25.95 (26) 62219
ANDHRA CEMEN 4.63 (4.50) 2950
ANDHRA PAPER 428.20 (420.05) 10280
ANDHRA PETRO 57.45 (55.35) 52662
ANDHRA SUGAR 306.95 (293.20) 818
ANJANI PORTL 113.40 (107.60) 207
ASTRA MICROW 77.75 (80.10) 12963
AUROBINDO PH 778.40 (760.85) 435298
AVANTEL SOFT 220.65 (225.55) 414
AVANTI FEEDS 316.40 (309.70) 37543
BALAJI AMIN 425 (424.85) 1908
BARTRONICS 6.51 (6.50) 400
BHAGIRA CHEM 423.60 (423) 4512
BHAGYA NAG 33.25 (35.45) 379
BN RATHI SEC 24.85 (24) 106
BRILLIANT SE 0.90 (0.90) 75336
CAMBRIDGE TE 44 (43.50) 4
CIL SECURI 14.50 (14.85) 100
CONT COFFEE 267.45 (270.50) 747
COROMAN FERT 447 (442.90) 7794
CYBERMATE 1.92 (1.84) 29661
CYIENT LIMIT 611.20 (584.50) 10579
DIVI'S LAB 1503.35 (1501.95) 18068
DIVYA GRANIT 95.55 (98.70) 55
DR REDDY 2664.85 (2661.60) 13711
FOUR SOFT 35.25 (35.25) 224
GATI CORPN 74.65 (72.65) 112580
GAYATRI PROJ 167.15 (169.40) 2550
GMR INFRASTR 15.50 (15.55) 838334
GOLDST INFRA 227.30 (226.45) 6854
GOLDSTONE EN 12.65 (12.10) 15042
GRANULES (I) 92.40 (88.40) 364183
GSS AMERICA 107.90 (102.30) 169210
GVK POWER 6.65 (6.62) 91778
HBL NIFE POW 26.85 (24.65) 90413
HERITAGE FOO 482.20 (474.35) 4469
HIL LTD 1829.35 (1790.75) 956
HIND FLUROCA 15.10 (15.20) 2312
IDL INDUSTRS 235 (241) 61
ILFS ENGINEE 11.10 (11.65) 6470
IVRCL INFRAS 0.91 (0.92) 69989
JEEVAN SCIEN 34.50 (31.30) 610
KAKATIYA CEM 183.40 (182.65) 3290
KALLAM SPG 16.75 (17) 4879
KAVERI SEED 596.55 (573.15) 20832
KCP LTD 84.50 (83.90) 144
KERNEX MICRO 25.30 (24.20) 2151
KNR CONSTRUC 205.50 (205.60) 2135
KREBS BIO 107.15 (113.95) 32869
LANCO INDUS 175.60 (174.55) 2685
LAURUS LABS 361.05 (358.20) 651
LOKESH MACH 41.45 (42.45) 610
MADHUCON PRO 6.05 (6.15) 1306
MEGA SOFT 7.35 (7.26) 7873
MIC ELECTRON 0.85 (0.85) 20645
MOLD-TEK.TEC 45.15 (45.70) 9143
MOLDTK PLA 221.40 (223.60) 4020
MSR INDIA LT 9.08 (9.50) 10116
NAGARJAGRICH 27.25 (27.25) 1817
NATCO PHARMA 677.30 (665.50) 8708
NAVA BH VENT 107.10 (108.65) 552226
NCC 80.40 (81.40) 474087
NCL IND 119.50 (121.65) 3501
NEHA INTER 4.11 (4.11) 14129
NETTLINX 43.15 (43.70) 14083
NEULAND LAB 490.90 (500.40) 418
NIHAR INFO 10.81 (10.31) 3400
NILE 305.30 (333.20) 15407
NORTHGATE TE 0.57 (0.59) 16082
OIL COUNTRY 13.70 (14.30) 7604
PANYAM CEMEN 10.69 (10.73) 7328
PENNER IND 35.25 (35.70) 11413
PHYTOCHEM I 42 (39.60) 395
PIONEER DIST 148.30 (153) 200
PITTI LAMIN 57.70 (48.50) 78511
POKARNA 177.05 (175.85) 12826
PRAJAY ENGS 8.25 (8.05) 1000
PREMIER EXPL 241.50 (251.55) 3134
PRISM CEMENT 69.90 (73.25) 27861
PRUDENTL PHA 3.13 (2.91) 100195
RAASI REFRAC 18.96 (19.95) 950
RAGSAN PETRO 62.05 (59.10) 100
RAIN INDUSTR 117.80 (112.60) 276780
RAJ PACKAGIN 27 (27) 102
RAM INFORMAT 42.70 (42.25) 2027
REG.CERAMIC 4.09 (4.30) 1500
SAMKRG PIST 178.40 (178.45) 3064
SAMPRE NUTRI 44.55 (44.55) 100
SATVAH. ISPA 9.90 (9) 1065
SMS PHARMA 65.10 (64.85) 4961
SOUTH BIO TE 1.91 (1.94) 1
SREE RAYAL A 33.80 (33.75) 54527
SRI KPR INDU 18.60 (19.45) 301
SRINIVASA SH 39 (37.55) 1610
STARCHIK SP 27.30 (26) 825
STEEL EXCHAN 11.80 (11.35) 998
SUJANA METAL 0.39 (0.39) 60
SUJANA UNIVE 0.30 (0.31) 3850
SURANA TELE 4.39 (4.33) 10768
SURYALAKSH.C 38.90 (39.85) 154
SURYALATA SP 127.50 (127.50) 52
SUVEN PHARMA 193.45 (192.75) 34633
TAJ GVK HOTE 177.70 (176.60) 296
TANLA 39.30 (37.30) 87934
TERA SOFTWAR 47.35 (40.40) 9897
TRANS BIOTEK 5.44 (5.48) 342561
TRENDY KNIT 0.19 (0.20) 297000
VAMSHI RUBB 28 (30) 212
VBC FERRO 36.40 (38) 1000
VICEROY HOTE 3.29 (3.46) 45550
VIJAY TEXTIL 35.50 (34.85) 4082
VIMTA LABS 252.85 (253.15) 5419
VISAKA IND 363.85 (368.60) 2087
VISTA PHARMA 24.55 (24.05) 129370
VIVIMED LABS 22.85 (22.90) 53443
VJIL CONSULT 33.20 (34.65) 2581
VST INDUS 3252.20 (3230.40) 1032
XL TELENE 1.01 (1) 1
YBRANT DIGIT 2.95 (2.83) 41376
ZENOTECH LAB 27.60 (28.15) 19409
ZENTECH 76 (75.75) 6529

ఈనాడు బిజినెస్

బడ్జెట్లో ఇవి ఉంటాయ్!

బ్రోకరేజీ సంస్థల అంచనాలు



కేంద్ర మధ్యంతర బడ్జెట్‌కు ఎంతో దూరం లేదు. రైతులకు ప్రోత్సాహకాలు ఉంటాయని, వ్యక్తిగత పన్ను శ్లాబుల్లో ఊరట లభిస్తుందని.. ఇలా ఎవరికి వారు అంచనాలు వేస్తున్నారు. మరి ఎన్నికలకు ముందు ప్రజలను ప్రసన్నం చేసుకోవడానికి మోదీ ప్రభుత్వానికి ఉన్న ఈ 'ఆఖరి అవకాశాన్ని' ఎలా వినియోగించుకుంటుందోనన్న ఆసక్తి అయితే సర్వత్రా నెలకొని ఉంది. అదే సమయంలో ద్రవ్యలోటు లక్ష్యంపై చేసే ప్రకటనపైనా మార్కెట్ వర్గాలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నాయి. కొన్ని ప్రముఖ బ్రోకరేజీలు బడ్జెట్‌లో ఫలానా ఉండొచ్చని అంచనాలు కడుతున్నాయి. ఏ బ్రోకరేజీ ఏమంటోందంటే..

నొమురా

మధ్య కాల ఆర్థిక ప్రాధాన్యాలను చూచాయగా తెలుసుకోవడానికి ఈ బడ్జెట్ ప్రభుత్వానికి ఉపయోగపడనుంది. ముఖ్యంగా గ్రామీణ/రైతు ఆదాయాలను పెంచే విషయంలో ఉపకరించవచ్చు. 2018-19లో 3.5 శాతం ద్రవ్య లోటు నమోదు కావొచ్చన్న అంచనాల మధ్య 2019-20లో ద్రవ్య లోటు 3.2 శాతానికి పరిమితం కావొచ్చన్న భావిస్తున్నాం. రైతులతో పాటు సూక్ష్మ, చిన్న, మధ్య స్థాయి కంపెనీలు(ఎమ్‌ఎస్‌ఎమ్‌ఈ), మధ్య తరగతిపై బడ్జెట్లో దృష్టి సారించే అవకాశం ఉంది. పన్నుల్లో భారీ మార్పులు ఉంటాయని అనుకోవడం లేదు. జూన్/జులైలో ప్రకటించే తుది బడ్జెట్‌లో అవి చోటు చేసుకోవచ్చు.

సీఎల్ఎస్ఏ

దేశవ్యాప్తంగా రైతులకు మద్దతు లభించేలా ఒక పథకాన్ని బడ్జెట్‌లో లేదా అంతకంటే ముందుగానే ప్రకటించే అవకాశం ఉంది. తెలంగాణలో ప్రకటించిన 'రైతు బంధు' తరహాలో అయితే రూ.1.2 లక్షల కోట్ల అవసరం ఉంటుంది. అది ద్రవ్యలోటుపై ప్రభావాన్ని చూపించవచ్చు. ఆర్‌బీఐ నుంచి వచ్చే భారీ డివిడెండు అందుకు పెద్దగా ఉపయోగపడకపోవచ్చు. ఒక వేళ రైతు మద్దతు పథకం ఏదైనా అమలైతే మాత్రం మూలధన వ్యయాలపై బాగా ప్రభావం పడుతుంది.

బ్యాంక్ ఆఫ్ అమెరికా మెరిల్ లించ్

2019-20లో ప్రభుత్వం ద్రవ్యలోటు లక్ష్యాన్ని 3.5 శాతంగా పెట్టుకునే అవకాశం ఉందని భావిస్తున్నాం. 2018-19లో అది 3.7 శాతంగా నమోదు కావొచ్చు. అంటే లక్ష్యంగా కంటే 0.4 శాతం ఎక్కువగానే నమోదవచ్చన్నమాట. ఎన్నికలకు ముందు బడ్జెట్లో కొత్త ప్రత్యక్ష పన్నులను ప్రతిపాదించడం సాధారణంగా జరగదు. గ్రామీణ భారతంపై ఉన్న ఒత్తిడిని నేరుగా నగదు బదిలీ, చిన్న వ్యాపారులకు మినహాయింపుల ద్వారా ఆర్థిక మంత్రి తగ్గించే ప్రయత్నం చేయవచ్చు.

యాంబిట్ క్యాపిటల్

మధ్యంతర బడ్జెట్‌లో ద్రవ్య లోటు(2019-20)ను 3.3 శాతంగా అంచనా వేయవచ్చు. రైతులు, ఎస్ఎమ్ఈలు, మహిళలు, ఆదాయ పన్ను చెల్లింపుదార్లకు ప్రోత్సాహకాలు బడ్జెట్ ప్రసంగంలో చోటు చేసుకోవచ్చు. ఆర్‌బీఐ నుంచి భారీ డివిడెండు వస్తే కనుక బ్యాంకులకు మూలధన నిధులు కూడా ఇచ్చే అవకాశం ఉంది. అధిక ధరలకు చేరిన ఎఫ్ఎమ్‌సీజీ, వాహన, ఎన్‌బీఎఫ్‌సీ షేర్లను విక్రయించొచ్చని మేం సిఫారసు చేస్తున్నాం.

మోతీలాల్ ఓస్వాల్ సెక్యూరిటీస్

రైతు ఉపశమన ప్యాకేజీ ఉండొచ్చు. అధిక గ్రామీణ వ్యయాలు కూడా కనిపించవచ్చు. కార్పొరేట్, వ్యక్తిగత ఆదాయ పన్నుల్లో కోతలు పెద్దగా ఉండకపోవచ్చు. మొత్తం మీద బడ్జెట్‌లో రైతులకే పెద్ద పీట వేసే అవకాశం కనిపిస్తోంది. బాండ్ మార్కెట్‌ను అనిశ్చితికి లోనుచేయడం ప్రభుత్వానికి ఇష్టం ఉండదు కాబట్టి ప్యాకేజీని కొన్ని కొత్త వ్యయాలు, కొన్ని పునః కేటాయింపులతో నింపే అవకాశం ఉంది.

జీవిత బీమా వ్యాపారం విడిగా

కేంద్రాన్ని కోరిన తపాలా విభాగం

దిల్లీ: జీవిత బీమా కార్యకలాపాల కోసం విడిగా ఒక వ్యూహాత్మక వ్యాపార సంస్థను ఏర్పాటు చేయాలని తపాలా విభాగం కేంద్ర మంత్రి మండలిని కోరింది. ఆ మేరకు ఆ విభాగం ఒక నోట్‌ను పంపిందని కమ్యూనికేషన్ల మంత్రి మనోజ్ సిన్హా పేర్కొన్నారు. దీనికి అనుమతులు 15 రోజుల్లోగా లభించవచ్చని బుధవారమిక్కడ జరిగిన ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ రెండో వార్షికోత్సవం సందర్భంగా సిన్హా పేర్కొన్నారు. 'తొలి దశలో తపాలా విభాగం తన పోస్టల్ జీవిత బీమా, గ్రామీణ పోస్టల్ జీవిత బీమా కార్యకలాపాలను ఒక వ్యూహాత్మక వ్యాపార యూనిట్‌కు బదిలీ చేస్తుంది. రెండో దశలో ఈ కార్యకలాపాలను నిర్వహించడానికి ఒక కంపెనీని ఏర్పాటు చేస్తుంద'ని తపాలా విభాగం కార్యదర్శి ఎ.ఎన్. నందా పేర్కొన్నారు. విడిగా కంపెనీ ఏర్పాటు చేసిన తర్వాత ప్రభుత్వం కొత్త ఉత్పత్తులను తీసుకురావాలని యోచిస్తోంది. సమాజంలోని ఇతర వర్గాలను ఈ ఉత్పత్తులు లక్ష్యంగా చేసుకుంటాయి.

ఎప్పటి నుంచో.. కానీ

ఎన్నో దశాబ్దాల నుంచీ పోస్టల్ జీవిత బీమా ఉన్నప్పటికీ.. అది ప్రాథమికంగా ఇండియా పోస్ట్ ఉద్యోగులకు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సిబ్బంది, ప్రభుత్వ రంగ సంస్థలు, యూనివర్సిటీలు, జాతీయ బ్యాంకు ఉద్యోగులకు మాత్రమే ఈ సేవలందిస్తోంది. మార్చి 31, 2017 నాటికి 46 లక్షల పాలసీలను ఇది జారీ చేసింది. గ్రామీణ పోస్టల్ జీవిత బీమాను 1995లో ఏర్పాటు చేశారు. బలహీన వర్గాలు, మహిళా సిబ్బందికి ఇది బీమా పాలసీలను జారీ చేస్తూ ఉంది.

శామ్‌సంగ్, వన్‌ప్లస్ నువ్వా.. నేనా..

దిల్లీ


భారత్‌లో ఖరీదైన (ప్రీమియం) స్మార్ట్‌ఫోన్లకు (రూ.30,000కి మించి ధర ఉన్నవి) కొనుగోలుదార్ల నుంచి విశేష ఆదరణ లభిస్తోంది. 2018లో దేశీయ విపణిలో ఈ విభాగ వృద్ధి 8 శాతంగా నమోదవ్వడమే ఇందుకు నిదర్శనం. అంతేకాదు అక్టోబరు- డిసెంబరులో ఈ వృద్ధి 16 శాతంగా ఉంది. వినియోగదారుల నుంచి మంచి ఆదరణ ఉండటంతో అటు కంపెనీలు కూడా దేశీయ ఖరీదైన ఫోన్ల విపణిపై పట్టు సాధించేందుకు వ్యూహాలు రచిస్తున్నాయి. ముఖ్యంగా గతేడాది మార్కెట్ వాటాలో అగ్రస్థానం కోసం దక్షిణ కొరియాకు చెందిన శామ్‌సంగ్, చైనా సంస్థ వన్‌ప్లస్ హోరాహోరీగా తలపడ్డాయి. అయితే ఒక్కటంటే ఒక్క శాతం ఆధిక్యతతో శామ్‌సంగ్ మొదటి స్థానంలో నిలవగా.. వన్‌ప్లస్ రెండో స్థానంతో సరిపెట్టుకుంది. 2018లో భారత్‌కు దిగుమతైన మొత్తం ఖరీదైన ఫోన్లలో శామ్‌సంగ్ వాటా 34 శాతం కాగా.. వన్‌ప్లస్‌ది 33 శాతం. అయితే అక్టోబరు- డిసెంబరులో మాత్రం వన్‌ప్లస్‌దే అగ్రస్థానం. మొత్తం దిగుమతుల్లో ఈ చైనా సంస్థ వాటా 36 శాతంగా ఉంది. ఇదే సమయంలో శామ్‌సంగ్ వాటా 26 శాతం మాత్రమే. కౌంటర్ పాయింట్ రీసెర్చ్ తన నివేదికలో పై విషయాలను వెల్లడించింది. 'డిసెంబరు త్రైమాసికంలోనే కాకుండా పూర్తి సంవత్సరంలోనూ (2018) ఖరీదైన స్మార్ట్‌ఫోన్ల (రూ. 30,000/ 400 డాలర్లు) ఎగుమతులు గతంలో ఎన్నడూ లేనంతగా రికార్డు స్థాయిలో నమోదయ్యాయి. మొత్తం మీద 2018లో ఈ విభాగం 8 శాతం వృద్ధిని నమోదుచేయగా.. ఒక్క డిసెంబరు త్రైమాసికంలో 16 శాతం వృద్ధి నమోదైంద'ని పేర్కొంది. నివేదికలో మరికొన్ని వివరాలు ఇలా..

- ✦ అక్టోబరు- డిసెంబరులో వన్‌ప్లస్‌కు ఒక త్రైమాసికంలోనే అత్యధిక ఎగుమతులను నమోదుచేసింది.
- ✦ ఖరీదైన ఫోన్లకు సంబంధించి నాలుగో త్రైమాసికంలో వన్‌ప్లస్, యాపిల్, శామ్‌సంగ్‌లు అత్యుత్తమ మూడు బ్రాండ్లుగా నిలిచాయి. మొత్తం వాటాలో ఈ మూడింటి వాటానే 92 శాతం కావడం గమనార్హం.
- ✦ డిసెంబరు త్రైమాసికంలో యాపిల్ ఖరీదైన ఫోన్ల ఎగుమతులు 25 శాతం తగ్గాయి. భారత్‌లో తయారీ కంటే దిగుమతి చేసుకునే ఫోన్లపై 20 శాతం దిగుమతి సుంకాన్ని చెల్లించేందుకు నిర్ణయం తీసుకోవడంతో ఈ ఫోన్ల ధరలు మరీ ఎక్కువగా కనిపిస్తుండటమే ఎగుమతులు తగ్గడానికి కారణం. ఈ నేపథ్యంలో ధరలను కాస్తయినా కిందకు తీసుకొని వచ్చే ఉద్దేశంతో 2019లో భారత్‌లో ఐఫోన్ల తయారీకి యాపిల్ శ్రీకారం చుడుతుందని భావిస్తున్నామని నివేదిక పేర్కొంది.
- ✦ 2018లో ఖరీదైన ఫోన్ల విభాగంలో యాపిల్ మార్కెట్ వాటా 23 శాతంగా ఉంది.
- ✦ ఖరీదైన చైనా బ్రాండ్ల అడుగుపెడుతుండటం, వన్‌ప్లస్, శామ్‌సంగ్, గూగుల్, హువావేల విక్రయ, సరఫరా వ్యూహాల కారణంగా యాపిల్‌కు ఈ ఏడాది మరింత పోటీ ఎదురయ్యే అవకాశం ఉందని నివేదిక పేర్కొంది.

- ● ఖరీదైన ఫోన్ల విపణిలో ఆధిపత్యం కోసం హోరాహోరీ
- ● 2018లో ఈ విభాగం వృద్ధి 8 శాతం
- ● 34% వాటాతో దక్షిణ కొరియా దిగ్గజానిదే అగ్రస్థానం
- ● కేవలం 1% తేడాతో వెనుకంజ వేసిన చైనా బ్రాండు
- ● అక్టోబరు- డిసెంబరులో దీనికే అగ్రతాంబూలం
- ● కౌంటర్‌పాయింట్ రీసెర్చ్ నివేదిక



లక్ష్యం.. అలా సాధిస్తే ఎలా?



- ● ప్రభుత్వ రంగ సంస్థల విలీనాల ద్వారా తగదు
- ● పెట్టుబడుల ఉపసంహరణపై విశ్లేషకులు

ప్రభుత్వం పెట్టుబడుల ఉపసంహరణ లక్ష్యాన్ని చేరడానికి ప్రతి సారీ ప్రభుత్వ రంగ సంస్థల్లో వాటా విక్రయాల వైపే మొగ్గు చూపుతోంది. అయినప్పటికీ లక్ష్యం చేరడంలో విఫలమవుతూనే వచ్చింది. ఒక్క 2017-18లో మాత్రం అనుకున్న రూ. 72500 కోట్ల కంటే ఎక్కువనే సాధించింది. అయితే అది కూడా హెచ్‌పీసీఎల్‌లో ప్రభుత్వానికి చెందిన మొత్తం 51.1 శాతం వాటాను ఓఎన్‌జీసీతో కొనుగోలు చేయించింది. దీని ద్వారా రెండు కంపెనీలకూ దక్కిన ప్రయోజనం తక్కువే అయినప్పటికీ ఈ విక్రయంతో లక్ష్యంలో 37 శాతం అంటే రూ. 37,000 కోట్లు సాధించింది. ఇలా ద్రవ్యలోటు లక్ష్యాన్ని చేరడం కోసం ప్రతి సారీ ప్రభుత్వ రంగ కంపెనీల్లో పెట్టుబడుల ఉపసంహరణ చేయాలని భావిస్తే ఒక బలమైన వ్యూహం మాత్రం అవసరమని విశ్లేషకులు భావిస్తున్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో పెట్టుబడుల ఉపసంహరణ ద్వారా రూ. 80,000 కోట్లను సాధించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇప్పటి దాకా రూ. 35,135 కోట్లను మాత్రమే వసూలు చేసింది. ఇందులోనూ మూడింట రెండొంతులు రెండు ఎక్స్ఛేంజీ ట్రేడెడ్ ఫండ్‌ల(భారత్ 22 ఈటీఎఫ్, సీపీఎస్ఈ-ఈటీఎఫ్) ద్వారానే వచ్చాయి. 2018-19లో పెట్టుబడుల ఉపసంహరణ లక్ష్యాన్ని చేరడం కోసం ప్రభుత్వ రంగ సంస్థల్లో బైబ్యాక్‌లు, విలీనాలతో పాటు, ఎక్స్ఛేంజీ ట్రేడెడ్ ఫండ్‌లను ఉపయోగించుకోవాలని భావిస్తోంది. మధ్యంతర బడ్జెట్‌లో ఇందుకు సంబంధించిన ప్రణాళికలను ప్రకటించే అవకాశం ఉంది.

ఎన్‌డీఏ ప్రభుత్వం ప్రారంభంలో పెట్టుబడుల ఉపసంహరణ లక్ష్యం చేరడం కోసం ఆఫర్ ఫర్ సేల్(ఓఎఫ్ఎస్)పై ఎక్కువగా ఆధారపడింది. 2014-15లో అయితే మొత్తం వసూళ్లు ఆ పద్ధతిలోనే వచ్చాయి. 2017-18 కల్లా వాటి వాటా 38 శాతానికి తగ్గించారు. నిధుల సమీకరణకు ఇతరత్రా మార్గాలను కనిపెట్టింది. ఎందుకంటే వాటాను తగ్గించుకోవడానికి ప్రభుత్వం ఆధీనంలో ఎక్కువ నమోదిత(లిస్టెడ్) కంపెనీలు కనిపించలేదు. ఈ ఏడాది కూడా కోల్ ఇండియా ఓఎఫ్ఎస్ ద్వారా రూ. 5200 కోట్లను మాత్రమే సమీకరించింది.

విలీనాలు, కొనుగోళ్లపై దృష్టి

గతేడాది ప్రభుత్వం ఓఎన్‌జీసీ ద్వారా హెచ్‌పీసీఎల్‌ను కొనుగోలు చేసింది. అయితే కొనుగోలు అనంతరమూ హెచ్‌పీసీఎల్ ప్రభుత్వ అధీన సంస్థగానే కొనసాగేలా చేసుకుంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోనూ పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్‌ను ఆర్ఈసీతో కొనుగోలు చేయించడానికి గట్టిగా ప్రయత్నిస్తోంది. డిసెంబరులో ఆర్ఈసీలో 52.63% వాటా కొనుగోలు చేయడానికి పీఎఫ్‌సీకి అనుమతులు కూడా వచ్చాయి. అయితే ఈ కొనుగోలు జరిగితే ఆ రెండు కంపెనీల రేటింగ్‌ను తగ్గించే అవకాశం ఉందని రేటింగ్ ఏజెన్సీలు ప్రకటించడంతో ప్రభుత్వం ఆచితూచి అడుగులు వేస్తోంది. ఇక ఎస్‌జేవీఎన్‌లో వాటా కొనుగోలు చేయాలని ఎన్‌టీపీసీని సైతం ప్రభుత్వం గట్టిగా కోరుతోంది. అయితే ఎస్‌జేవీఎన్‌లో 26.85 శాతం వాటా ఉన్న హిమాచల్ ప్రదేశ్ ప్రభుత్వం నుంచి వ్యతిరేకత నేపథ్యంలో ఆ ప్రణాళిక డోలాయమానంలో పడింది.

బైబ్యాక్‌లు..

గత కొన్నేళ్లుగా ప్రభుత్వం షేర్ల తిరిగి కొనుగోలు(బైబ్యాక్)నూ ప్రత్యామ్నాయంగా చూస్తోంది. 2017-18లో ప్రభుత్వ రంగ సంస్థల్లో బైబ్యాక్‌ల ద్వారా రూ. 5300 కోట్లు సమీకరించింది. దానికి ముందు సంవత్సరం కూడా రూ. 19,000 కోట్లను ఇదే పద్ధతిలో రాబట్టుకుంది. ఇక 2018-19లోనూ రూ. 15,000 కోట్ల మేర బైబ్యాక్ ద్వారానే పొందాలని భావిస్తోంది.

ఇదంతా బాగానే ఉన్నా కూడా.. నిధుల సమీకరణ కోసం ఈ పద్ధతుల్లో(విలీనాలు-కొనుగోళ్లు, బైబ్యాక్‌లు) ప్రభుత్వ రంగ సంస్థలపై ఒత్తిడి తీసుకురావడమే ఆందోళన కలిగించే అంశమని విశ్లేషకులు అంటున్నారు. ఎందుకంటే ఈ సంస్థలన్నీ ఆర్థిక వృద్ధికి చేయూతనిచ్చే ప్రధాన రంగాల్లో ఉన్నవే. ప్రైవేటు పెట్టుబడులు స్తబ్దుగానే ఉన్న ఈ సమయంలో ఇలా వాటా కొనుగోళ్లు జరిగితే వాటి మూలధన ప్రణాళికలపై ప్రభావం పడుతుందని వారు విశ్లేషిస్తున్నారు.

ఇన్‌సైడర్

గుబులు పుట్టిస్తున్న సెబీ నిబంధనలు

- ● గోప్యతకు భంగమంటున్న కార్పొరేట్లు ● థర్డ్‌పార్టీ ఆదాయ వివరాలూ ఇవ్వడంపై ఆందోళనలు
- ● ఆ వివరాలు తప్పయితే తమ మీదకే వస్తుందన్న భావన ● ఇన్‌సైడర్ల ప్రయోజనాల కోసమేనంటున్న సెబీ



కార్పొరేట్లలో గుబులు మొదలైంది. తమ గోప్యతకు భంగమని భయపడుతున్నారు. సునిశిత వ్యక్తిగత ఆర్థిక వివరాలన్నీ బట్టబయలైపోతాయని చింతిస్తున్నారు. .. వీటన్నిటికీ కారణం సెబీ కొత్తగా అమల్లోకి తీసుకురాబోతున్న ఇన్‌సైడర్ ట్రేడింగ్ నిబంధనలే. ఏం చెబుతున్నాయీ నిబంధనలు..

ఇన్‌సైడర్ ట్రేడింగ్ నిబంధనలు కొత్తవేమీ కాదు. కాకపోతే వాటిని సవరించి సెబీ కొత్తగా కొన్నింటిని జత చేసిందన్న మాట. అంతే కాదు.. 'మెటీరియల్ ఫైనాన్షియల్ రిలేషన్‌షిప్స్' అనే కొత్త భావననూ తీసుకొచ్చింది. దీని కింద కంపెనీలోని వ్యక్తులు(ఇన్‌సైడర్) తమతో ఆర్థిక సంబంధాలున్న అందరి వ్యక్తుల వివరాలనూ అందజేయాల్సి ఉంటుంది. అంతటితో సెబీ ఆగలేదు. ఇన్‌సైడర్ల వ్యక్తిగత సునిశిత సమాచారాన్నే కాదు.. వారి బంధువులకు సంబంధించిన వార్షిక ఆదాయ వివరాలను కూడా బయటకు వెల్లడించాలని స్పష్టం చేసింది.

ఏ లావాదేవీలకు ఇవి అమలు..: ఆర్థిక సంబంధాలున్న ప్రతి ఒక్కరి గురించీ చెప్పాలా అన్న అనుమానం రావొచ్చు. అన్నీ అక్కర్లేదు. గత ఏడాది కాలంలో ఇన్‌సైడర్ వ్యక్తి సంపాదించిన ఆదాయంలో 25 శాతం కంటే ఎక్కువ ఏ వ్యక్తికైనా చెల్లిస్తే.. సదరు వ్యక్తి వివరాలన్నీ ఇవ్వాల్సి ఉంటుంది. హమ్మయ్య అనుకుంటే పొరబాటే. ఇక్కడో మెలిక పెట్టారు. ఒకవేళ ఇన్‌సైడర్ వార్షిక ఆదాయంలో 25 శాతం కంటే అది తక్కువ ఉన్నా కూడా ఒక్కోసారి చెప్పాల్సి ఉంటుంది. అదెపుడంటే చెల్లింపు అందుకున్న వ్యక్తి ఆదాయంలో ఆ మొత్తం 25 శాతం కంటే ఎక్కువ ఉన్నపుడన్నమాట. అంటే డబ్బులు తీసుకునే వ్యక్తిపై కూడా ఇది ఆధారపడి ఉంటుందన్నమాట. చెల్లింపులు అందుకున్న, చెల్లింపులు చేసిన వ్యక్తుల సమాచారం అంతా చెప్పాల్సిందేనన్నమాట.

ఎవరికి వర్తిస్తాయంటే..

- ✦ నమోదిత కంపెనీలో పనిచేసే ఉన్నతాధికారులందరికీ ఈ నిబంధనలు వర్తిస్తాయి.
- ✦ సెబీ రూపొందించిన ఇన్‌సైడర్ ట్రేడింగ్ నిరోధ(పీఐటీ) నిబంధనల ప్రకారం.. నమోదిత కంపెనీల బోర్డులన్నీ ఈ వ్యక్తుల జాబితాను రూపొందించాల్సి ఉంటుంది.
- ✦ షేరు ధరలపై ప్రభావం చూపే సునిశిత సమాచారం తెలిసే ప్రతీ ఒక్కరిని ఆ జాబితాలో ఉంచాల్సి ఉంటుంది. అంటే కంపెనీ ప్రమోటర్లు, బోర్డు సభ్యులు, ఇతర కీలక సభ్యులందరి వివరాలను ఇవ్వాల్సి ఉంటుంది.
- ✦ సాఫ్ట్‌వేర్ మెయింటెనెన్స్ వంటి విభాగాల్లో పనిచేసే కింది స్థాయి ఉద్యోగులకూ ఇవి వర్తిస్తాయి.

ఇన్‌సైడర్ ట్రేడింగ్ నిబంధనల కిందకు వచ్చే ఈ వ్యక్తులందరూ తమ పెట్టుబడులు, తమ కుటుంబీకులు, దగ్గరి వ్యక్తుల అన్ని వివరాలను ఇవ్వాల్సి ఉంటుంది. నమోదిత కంపెనీలన్నీ బయటకు వెల్లడికాని సమాచారం తెలిసే వీలున్న ప్రతి ఒక వ్యక్తి, వారి బంధువులకు సంబంధించిన అన్ని వివరాల(పాన్ సహా)తో కూడిన డిజిటల్ డేటాబేస్‌ను నిర్వహించాల్సి ఉంటుంది.

పలు బ్లూచిప్ కంపెనీలత త్రైమాసిక ఫలితాలు వాట్సాప్ వంటి సామాజిక మాధ్యమాల్లో గతేడాది లీక్ అయిన నేపథ్యంలో సెబీ ఈ నిబంధనలను తీసుకొచ్చింది.

డిసెంబరు 31, 2018న ఈ కొత్త ఇన్‌సైడర్ ట్రేడింగ్ నిబంధనలను సెబీ నోటిఫై చేసింది. ఫెయిర్ మార్కెట్ యాక్సెస్‌పై ఏర్పాటు చేసిన ఒక కమిటీ సిఫారసుల మేరకు వీటిని తీసుకొచ్చింది.

కార్పొరేట్లు ఏమంటున్నారంటే..

ఇటువంటి సమాచారం కేవలం కంపెనీలోని వ్యక్తులకు మాత్రమే తెలిసి ఉంటుంది. అవసరమైన వారికి మాత్రమే చెబుతుంటారు. ఇపుడు బయటకు వెల్లడించాల్సి వస్తుండడమే కార్పొరేట్లకు గుబులు పెట్టిస్తోంది. ఒక చీఫ్ ఆపరేటింగ్ అధికారి ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ నిబంధనల అమలులో పలు సవాళ్లు ఎదురుకావొచ్చని అన్నారు. సాధారణంగా వ్యక్తిగత సిబ్బందికి ఆర్థిక సహాయం చేస్తుంటామని.. ఇపుడు ఆ వ్యక్తుల వివరాలు కూడా చెప్పాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. కేవలం సంబంధిత వ్యక్తి వివరాలు సెబీ అడిగితే బాగుండేది. థర్డ్‌పార్టీల వివరాలను అడిగడంతో సదరు వ్యక్తికి ఇబ్బందిగా ఉంటుందని కార్పొరేట్ వర్గాలు భావిస్తున్నాయి. 'ఒక నిర్దిష్ట మొత్తం కంటే ఎక్కువ..(ఉదాహరణకు రూ.10 కోట్లు) లావాదేవీలన్నిటికి సంబంధించిన అఫిడవిట్లను సంబంధిత వ్యక్తులను కోరితే సరిపోయేద'ని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఒక వేళ కుటుంబీకుల ఆదాయ వివరాలు ఇచ్చినా.. అవి తప్పు ఉంటే వాటికి కూడా తామే బాధ్యత వహించాల్సి వస్తుందన్న ఆందోళన కూడా కార్పొరేట్ బాసులకు ఉంది. సెబీ వాదన మరోలా ఉంది. ఈ నిబంధనలు ఇన్‌సైడర్ల ప్రయోజనాల కోసమే అని చెబుతోంది. వీరి తరపున వేరే వాళ్లు ట్రేడింగ్ జరపకుండా చేసేందుకే వీటిని రూపొందించినట్లు వివరిస్తోంది.

శ్రీయుత ప్రత్యేక కలెక్టరు (భూ.సే.) టి.జి.పి., నెల్లూరు వారి కార్యావర్తనములు
ప్రస్తుతము: శ్రీమతి సదా భార్గవి ఎం.ఎ.,
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ఆర్ సి ఎ3/218/18 తేది. 8.01.2019

ఫారం నెం. -VI (ఎ)

(2013 సంవత్సరం 30వ చట్టం వలన భూసేకరణ, పునరావాసం, పునఃస్థాపనలో న్యాయపరమైన నష్టపరిహారం పొందే హక్కు పారదర్శకత చట్టంలో సెక్షన్ 11(1) మరియు ఆంధ్రప్రదేశ్ నియమావళి 2014లో రూల్19, సబ్ రూల్–1 ననుసరించి)

ప్రాథమిక ప్రకటన

ఈ దిగువ నుదహరించిన షెడ్యూల్ దాఖలా 135.27 ఎకరములు భూములు నెల్లూరు జిల్లా మర్రిపాడు మండలం, ఇర్లపాడు గ్రామమునందు ప్రజాహిత ఉపయోగార్థం అనగా బ్యాలన్సింగ్ రిజర్వాయరు - III (సర్ప్లస్ ఛానల్) నిర్మాణములోని భాగముగా భూమి కావలయునని శ్రీయుత ప్రత్యేక కలెక్టరు, తెలుగుగంగ ప్రాజెక్టు, నెల్లూరువారు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము భావించినందున, 2013 సంవత్సరం 30వ చట్టం వలన భూసేకరణ, పునరావాసం, పునఃస్థాపనలో న్యాయపరమైన నష్టపరిహారం పొందే హక్కు పారదర్శకత చట్టంలోని సెక్షన్ 11(1) నిబంధనలననుసరించి ఇందుకు సంబంధించిన యావన్మందికి ఇందుమూలముగా నోటీసు ఇవ్వడమైనది.

ప్రత్యేక కలెక్టరు (భూసేకరణ), తెలుగుగంగ ప్రాజెక్ట్, ఎస్.పి.ఎస్.ఆర్. నెల్లూరువారు పైన పేర్కొనిన చట్టంలో సెక్షన్/12 (3జి) క్రింద ఇవ్వబడిన అధికారములను వినియోగించి ప్రత్యేక ఉపకలెక్టర్ (భూసేకరణ) సోమశిల ప్రాజెక్ట్, ఆత్మకూరు వారికి, వారి సిబ్బందికి మరియు పనివారలకు ఆ భూముల భూసేకరణకై పై సెక్షన్ క్రింద ఇవ్వబడిన అధికారములను వినియోగించుటకు అధికారము ఇవ్వబడినది.

పై చట్టంలోని సెక్షన్ 11(4) ననుసరించి, ఈ ప్రాథమిక ప్రకటన వెలువడిన తేది నుండి శ్రీ ప్రత్యేక కలెక్టరు (భూసేకరణ), తెలుగుగంగ ప్రాజెక్టు, ఎస్.పి.ఎస్.ఆర్. నెల్లూరు/ ప్రత్యేక ఉప కలెక్టరు (భూసేకరణ), సోమశిల ప్రాజెక్ట్, ఆత్మకూరు వారి ముందస్తు అనుమతి లేనిదే, ఏ వ్యక్తి ప్రకటనలో తెలిపిన భూమిని ఏ విధమైన అమ్మకం/ కనుగోలు లేదా ఏ విధమైన లావాదేవీలు జరుపరాదని తెలియజేయడమైనది.

పై చట్టంలోని సెక్షన్ 15 ననుసరించి భూసేకరణపై ఏమైనా అభ్యంతరములు/ ఆక్షేపణలు ఉన్నయెడల సంబంధించిన వ్యక్తులు ఈ ప్రకటన ప్రచురింపబడిన తేది నుండి 60 (అరువది) దినములలోగా శ్రీ ప్రత్యేక కలెక్టరు (భూసేకరణ), తెలుగుగంగ ప్రాజెక్ట్, ఎస్.పి.ఎస్.ఆర్. నెల్లూరు, ప్రత్యేక ఉపకలెక్టరు (భూసేకరణ), సోమశిల ప్రాజెక్ట్, ఆత్మకూరు వారి ఎదుట అభ్యర్థనలు దాఖలు చేసుకనవచ్చును.

షెడ్యూలు

జిల్లా: **శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు** మండలం : **మర్రిపాడు** గ్రామం : **ఇర్లపాడు (సర్ప్లస్ ఛానల్)**

క్ర. సంఖ్య	సర్వే నెం. సబ్ డివిజన్	మొత్తం విస్తీర్ణం (ఎ.సెం.)	భూ సేకరణ క్రింద విస్తీర్ణం ఎ.సెం.	తరగతి	పట్టాదారుని పేరు	అనుభవదారుని పేరు	సరిహద్దులు ఉత్తరం	దక్షిణం	తూర్పు	పడమర	చెట్లు కట్టడములు పంట వివరములు
1	103-1బి	0.06	0.06	పట్టా మెట్ట	చాగం రామయ్య తండ్రి సిద్దయ్య	చాగం రామయ్య తండ్రి సిద్దయ్య	88	104	89	144	బీడు
2	103-2బి	0.53	0.53	పట్టా మెట్ట	దండుబోయిన వెంగయ్య తండ్రి వేమనారయ్య	దండుబోయిన వెంగయ్య తండ్రి వేమనారయ్య	88	104	89	144	బీడు, తాటి-57
3	103-6ఎ	0.96	0.96	పట్టా మెట్ట	చాగం సుబ్బయ్య తండ్రి సిద్దయ్య	చాగం సుబ్బయ్య తండ్రి సిద్దయ్య	88	104	89	144	బీడు, తాటి-51
4	104-2	0.80	0.40	పట్టా మెట్ట	చాగం ఓబులేసు తండ్రి రామస్వామి	చాగం ఓబులేసు తండ్రి రామస్వామి	103	105	106	144	బీడు
			0.40	పట్టా మెట్ట	చాగం పాపయ్య తండ్రి రామస్వామి	చాగం పాపయ్య తండ్రి రామస్వామి	103	105	106	144	బీడు
5	105	3.54	0.25	పట్టా మెట్ట	దుద్దుగుంట రవీంద్రరెడ్డి తండ్రి రామిరెడ్డి	దుద్దుగుంట రవీంద్రరెడ్డి తండ్రి రామిరెడ్డి	103	100	106, 104	144	బీడు తాటి-76
			0.75	పట్టా మెట్ట	దుద్దుగుంట శ్రీనివాసులు రెడ్డి తండ్రి రామిరెడ్డి	దుద్దుగుంట శ్రీనివాసులు రెడ్డి తండ్రి రామిరెడ్డి	103	100	106, 104	144	బీడు
			1.28	పట్టా మెట్ట	చాగం పాపయ్య తండ్రి రామస్వామి	చాగం పాపయ్య తండ్రి రామస్వామి	103	100	106, 104	144	బీడు తాటి-126
			1.16	పట్టా మెట్ట	చాగం ఓబులేసు తండ్రి రామస్వామి	చాగం ఓబులేసు తండ్రి రామస్వామి	103	100	106, 104	144	బీడు
			0.10	పట్టా మెట్ట	దుద్దుగుంట నారయ్య తండ్రి ఎర్రయ్య	దుద్దుగుంట నారయ్య తండ్రి ఎర్రయ్య	103	100	106, 104	144	బీడు
6	106	1.56	0.76	పట్టా మెట్ట	దుద్దుగుంట నారయ్య తండ్రి ఎర్రయ్య	దుద్దుగుంట నారయ్య తండ్రి ఎర్రయ్య	1, 3	110	10, 91	105 104	సాగుభూమి
			0.52	పట్టా మెట్ట	దుద్దుగుంట మస్తానయ్య తండ్రి రామిరెడ్డి అలియాస్ బక్కయ్య	దుద్దుగుంట మస్తానయ్య తండ్రి రామిరెడ్డి అలియాస్ బక్కయ్య	1, 3	110	10, 91	105, 104	సాగుభూమి
			0.28	పట్టా మెట్ట	దుద్దుగుంట వెంకటేశ్వర్లు తండ్రి రామిరెడ్డి అలియాస్ బక్కయ్య	దుద్దుగుంట వెంకటేశ్వర్లు తండ్రి రామిరెడ్డి అలియాస్ బక్కయ్య	1, 3	110	10, 91	105, 104	సాగుభూమి
7	109-1బి	1.84	1.01	పట్టా మెట్ట	దుద్దుగుంట మస్తానయ్య తండ్రి రామిరెడ్డి అలియాస్ బక్కయ్య	దుద్దుగుంట మస్తానయ్య తండ్రి రామిరెడ్డి అలియాస్ బక్కయ్య	108	110	101	106	బీడు, తాటి-6
			0.30	పట్టా మెట్ట	దుద్దుగుంట వెంకటేశ్వర్లు తండ్రి రామిరెడ్డి అలియాస్ బక్కయ్య	దుద్దుగుంట వెంకటేశ్వర్లు తండ్రి రామిరెడ్డి అలియాస్ బక్కయ్య	108	110	101	106	బీడు
			0.53	పట్టా మెట్ట	దుద్దుగుంట వెంకటేశ్వర్లు తండ్రి రామిరెడ్డి	దుద్దుగుంట వెంకటేశ్వర్లు తండ్రి రామిరెడ్డి	108	110	101	106	బీడు
8.	109-2బి	0.56	0.56	పట్టా మెట్ట	దుద్దుగుంట రామయ్య తండ్రి పోలిరెడ్డి	దుద్దుగుంట రామయ్య తండ్రి పోలిరెడ్డి	108	110	101	106	బీడు, తాటి-24 పైప్‌లైన్
9	110	5.83	0.40	పట్టా మెట్ట	దుద్దుగుంట రామయ్య తండ్రి పోలిరెడ్డి	దుద్దుగుంట రామయ్య తండ్రి పోలిరెడ్డి	109, 106	144	111	105	బీడు, తాటి-12
			1.20	పట్టా మెట్ట	దుద్దుగుంట వెంకటేశ్వర్లు తండ్రి రామిరెడ్డి	దుద్దుగుంట వెంకటేశ్వర్లు తండ్రి రామిరెడ్డి	109, 106	144	111	105	బీడు, తాటి-169 వేప-5, చింత-2
			2.02	పట్టా మెట్ట	లింగాలదిన్నె సుబ్బారెడ్డి తండ్రి లక్ష్మిరెడ్డి	లింగాలదిన్నె సుబ్బారెడ్డి తండ్రి లక్ష్మిరెడ్డి	109, 106	144	111	105	బీడు, తాటి-121 కబ్బరి-1, వేప-4
			2.01	పట్టా మెట్ట	ఆకుల వెంకటసుబ్బయ్య తండ్రి బక్కయ్య	ఆకుల వెంకటసుబ్బయ్య తండ్రి బక్కయ్య	109, 106	144	111	105	బీడు, తాటి-122
			0.20	పట్టా మెట్ట	దుద్దుగుంట రామయ్య తండ్రి పోలిరెడ్డి మరియు ఇతరులు	దుద్దుగుంట రామయ్య తండ్రి పోలిరెడ్డి మరియు ఇతరులు	109, 106	144	111	105	బావి-1 (సమాన భాగం)
10	111 -1	1.03	1.03	పట్టా మెట్ట	కుంభగిరి లక్ష్మమ్మ భర్త పెద్దఅంకయ్య	కుంభగిరి లక్ష్మమ్మ భర్త పెద్దఅంకయ్య	109	144	112	110	సాగుభూమి తాటి-44, వేప-3
11	111 -2	0.13	0.13	పట్టా మెట్ట	కుంభగిరి లక్ష్మమ్మ భర్త పెద్దఅంకయ్య మరియు గుర్రం పెద్ద వెంకటయ్య సుబ్బయ్య తండ్రి రామయ్య	కుంభగిరి లక్ష్మమ్మ భర్త పెద్దఅంకయ్య మరియు గుర్రం పెద్ద వెంకటయ్య సుబ్బయ్య తండ్రి రామయ్య మరియు ఇతరులు	109	144	112	110	బావి-1 (సమాన భాగాలు) (స.నెం. 111 & 112)
12	112-1బి	1.19	0.29	పట్టా మెట్ట	గుర్రం పెద్ద వెంకట సుబ్బయ్య తండ్రి రామయ్య	గుర్రం పెద్ద వెంకట సుబ్బయ్య తండ్రి రామయ్య	111	144	113	111	సాగుభూమి బోరు-1 (5 మందికి సమాన భాగాలు)
			0.16	పట్టా మెట్ట	గుర్రం శ్రీనివాసులు తండ్రి రామయ్య	గుర్రం శ్రీనివాసులు తండ్రి రామయ్య	111	144	113	111	సాగుభూమి
			0.16	పట్టా మెట్ట	గుర్రం రమణమ్మ భర్త సుబ్బరామయ్య	గుర్రం రమణమ్మ భర్త సుబ్బరామయ్య	111	144	113	111	సాగుభూమి తాటి-3, వేప-1
			0.29	పట్టా మెట్ట	గోతం సిద్దయ్య తండ్రి వెంకటయ్య	గోతం సిద్దయ్య తండ్రి వెంకటయ్య	111	144	113	111	సాగుభూమి తాటి-11
			0.29	పట్టా మెట్ట	గోతం వెంకటసుబ్బయ్య తండ్రి వెంకటయ్య	గోతం వెంకటసుబ్బయ్య తండ్రి వెంకటయ్య	111	144	113	111	సాగుభూమి తాటి-5
13	112-2బి	1.25	0.19	పట్టా మెట్ట	గుర్రం చినవెంకట సుబ్బయ్య తండ్రి రామయ్య	గుర్రం చినవెంకట సుబ్బయ్య తండ్రి రామయ్య	111	144	113	111	సాగుభూమి
			0.17	పట్టా మెట్ట	సన్ను సిద్దయ్య తండ్రి రామయ్య	సన్ను సిద్దయ్య తండ్రి రామయ్య	111	144	113	111	సాగుభూమి
			0.26	పట్టా మెట్ట	గుర్రం రమణమ్మ భర్త సుబ్బరామయ్య	గుర్రం రమణమ్మ భర్త సుబ్బరామయ్య	111	144	113	111	సాగుభూమి తాటి-1, వేప-1
			0.38	పట్టా మెట్ట	గోతం సిద్దయ్య తండ్రి వెంకటయ్య	గోతం సిద్దయ్య తండ్రి వెంకటయ్య	111	144	113	111	సాగుభూమి
			0.25	పట్టా మెట్ట	సన్ను రమణయ్య తండ్రి సిద్దయ్య	సన్ను రమణయ్య తండ్రి సిద్దయ్య	111	144	113	111	సాగుభూమి, తాటి-8, వేప-2
14	151-1ఎ	1.70	0.52	పట్టా మెట్ట	సన్ను రామయ్య తండ్రి లక్ష్మయ్య	సన్ను రామయ్య తండ్రి లక్ష్మయ్య	144	150	144	152	సాగు భూమి తాటి-5
			0.15	పట్టా మెట్ట	సన్ను లక్ష్మయ్య తండ్రి చంద్రయ్య	సన్ను లక్ష్మయ్య తండ్రి చంద్రయ్య	144	150	144	152	సాగు భూమి
			0.26	పట్టా మెట్ట	గోగుల చిన్నగంగయ్య తండ్రి లక్ష్మయ్య	గోగుల చిన్నగంగయ్య తండ్రి లక్ష్మయ్య	144	150	144	152	సాగు భూమి తాటి-4
			0.26	పట్టా మెట్ట	గోగుల పెద్దగంగయ్య తండ్రి లక్ష్మయ్య	గోగుల పెద్దగంగయ్య తండ్రి లక్ష్మయ్య	144	150	144	152	సాగు భూమి తాటి-4
			0.41	పట్టా మెట్ట	సన్ను రమణయ్య తండ్రి సిద్దయ్య	సన్ను రమణయ్య తండ్రి సిద్దయ్య	144	150	144	152	సాగు భూమి తాటి-3, వేప-1
			0.10	పట్టా మెట్ట	సన్ను రామయ్య తండ్రి లక్ష్మయ్య	సన్ను రామయ్య తండ్రి లక్ష్మయ్య మరియు ఇతరులు	144	150	144	152	బావి-1 (సమాన భాగాలు)
15	151-2ఎ	1.46	1.21	పట్టా మెట్ట	గుర్రం విజయమ్మ భర్త చిన్న సుబ్బారాయుడు	గుర్రం విజయమ్మ భర్త చిన్న సుబ్బారాయుడు	144	150	144	152	బీడు, తాటి-7 మునగ-1 వేప-2, పైప్‌లైన్
			0.25	పట్టా మెట్ట	కంభగిరి జయమ్మ భర్త పోలయ్య	కంభగిరి జయమ్మ భర్త పోలయ్య	144	150	144	152	సాగుభూమి తాటి-2
16	152-1	1.23	0.53	పట్టా మెట్ట	గుర్రం సుబ్బారాయుడు తండ్రి వెంకటయ్య	గుర్రం సుబ్బారాయుడు తండ్రి వెంకటయ్య	144	149	151, 150	153	బీడు తాటి-4
			0.16	పట్టా మెట్ట	గాలం నాగయ్య తండ్రి	గాలం నాగయ్య తండ్రి	144	149	151, 150	153	బావి-1 (సమాన భాగాలు)
			0.54	పట్టా మెట్ట	గాలం పెద్దఓబయ్య తండ్రి అడివయ్య	గాలం పెద్దఓబయ్య తండ్రి అడివయ్య	144	149	151, 150	153	
17	153-1ఎ	1.28	0.64	పట్టా మెట్ట	గాలం చిన్నఓబయ్య తండ్రి అడివయ్య	గాలం చిన్నఓబయ్య తండ్రి అడివయ్య	144	149	152	156	సాగుభూమి
			0.26	పట్టా మెట్ట	గాలం పెద్దఓబయ్య తండ్రి అడివయ్య	గాలం పెద్దఓబయ్య తండ్రి అడివయ్య	144	149	152	156	సాగుభూమి తాటి-1, జమ్మి-1 పైప్‌లైన్
			0.38	పట్టా మెట్ట	మాచనూరు మాలకొండయ్య తండ్రి మాలకొండయ్య	మాచనూరు మాలకొండయ్య తండ్రి మాలకొండయ్య	144	149	152	156	సాగుభూమి, తాటి-1
18	155-1ఎ	3.00	0.13	పట్టా మెట్ట	సన్ను రామయ్య తండ్రి అడివయ్య	సన్ను రామయ్య తండ్రి అడివయ్య	144	156	154	159	సాగుభూమి పైప్‌లైన్
			0.13	పట్టా మెట్ట	సన్ను వెంకటేశ్వర్లు తండ్రి అడివయ్య	సన్ను వెంకటేశ్వర్లు తండ్రి అడివయ్య	144	156	154	159	సాగుభూమి పైప్‌లైన్
			0.13	పట్టా మెట్ట	సన్ను రమణయ్య తండ్రి అడివయ్య	సన్ను రమణయ్య తండ్రి అడివయ్య	144	156	154	159	సాగుభూమి పైప్‌లైన్
			0.13	పట్టా మెట్ట	సన్ను కృష్ణయ్య తండ్రి అడివయ్య	సన్ను కృష్ణయ్య తండ్రి అడివయ్య	144	156	154	159	సాగుభూమి పైప్‌లైన్
			0.21	పట్టా మెట్ట	గుర్రం పెద్ద సుబ్బారాయుడు తండ్రి వెంకటయ్య	గుర్రం పెద్ద సుబ్బారాయుడు తండ్రి వెంకటయ్య	144	156	154	159	సాగుభూమి పైప్‌లైన్
			0.54	పట్టా మెట్ట	కుంభగిరి చిన్న అంకయ్య తండ్రి నాగయ్య	కుంభగిరి చిన్న అంకయ్య తండ్రి నాగయ్య	144	156	154	159	సాగుభూమి తాటి-15, చింత-1 వేప-1, ఈత-1 పైప్‌లైన్
			0.51	పట్టా మెట్ట	సన్ను వెంకటేశ్వర్లు తండ్రి పెద్దవెంకటయ్య	సన్ను వెంకటేశ్వర్లు తండ్రి పెద్దవెంకటయ్య	144	156	154	159	సాగుభూమి పైప్‌లైన్
			0.26	పట్టా మెట్ట	గుర్రం వెంకటేశ్వర్లు తండ్రి పుల్లయ్య	గుర్రం వెంకటేశ్వర్లు తండ్రి పుల్లయ్య	144	156	154	159	సాగుభూమి తాటి-23 చింత-1, కుంకుడు-1 వేప-2 పైప్‌లైన్
			0.25	పట్టా మెట్ట	గుర్రం శ్రీనివాసులు తండ్రి పుల్లయ్య	గుర్రం శ్రీనివాసులు తండ్రి పుల్లయ్య	144	156	154	159	సాగుభూమి పైప్‌లైన్
			0.25	పట్టా మెట్ట	గుర్రం కృష్ణయ్య తండ్రి పుల్లయ్య	గుర్రం కృష్ణయ్య తండ్రి పుల్లయ్య	144	156	154	159	సాగుభూమి పైప్‌లైన్
			0.15	పట్టా మెట్ట	కుంభగిరి పెద్దఅంకయ్య తండ్రి నాగయ్య	కుంభగిరి పెద్దఅంకయ్య తండ్రి నాగయ్య	144	156	154	159	సాగుభూమి పైప్‌లైన్
			0.31	పట్టా మెట్ట	గుర్రం రమణమ్మ భర్త నరసింహులు	గుర్రం రమణమ్మ భర్త నరసింహులు	144	156	154	159	సాగుభూమి పైప్‌లైన్
19.	155-2ఎ	1.09	1.09	పట్టా మెట్ట	సన్ను తిరుపతయ్య తండ్రి ఐతయ్య	సన్ను తిరుపతయ్య తండ్రి ఐతయ్య	144	156	154	159	సాగుభూమి తాటి-18, వేప-3
20.	156-1ఎ	0.50	0.50	పట్టా మెట్ట	గుర్రం పెద్దసుబ్బారాయుడు తండ్రి వెంకటయ్య	గుర్రం పెద్దసుబ్బారాయుడు తండ్రి వెంకటయ్య	155	157	153	155, 157	సాగుభూమి పైప్‌లైన్
21.	156-2ఎ	0.16	0.16	పట్టా మెట్ట	సన్ను కృష్ణయ్య తండ్రి అడివయ్య	సన్ను కృష్ణయ్య తండ్రి అడివయ్య	155	157	153	155, 157	సాగుభూమి పైప్‌లైన్
22.	159-1	1.32	1.32	పట్టా మెట్ట	సన్ను తిరుపతయ్య తండ్రి ఐతయ్య	సన్ను తిరుపతయ్య తండ్రి ఐతయ్య	144	157, 158	155	160	సాగుభూమి, తాటి-4, వేప-1 ఈత-2
23.	161-1బి	1.35	1.35	పట్టా మెట్ట	గుర్రం పోలమ్మ భర్త వెంకటయ్య	గుర్రం పోలమ్మ భర్త వెంకటయ్య	167, 163	158	160	168	సాగుభూమి,
24.	162	3.27	0.80	పట్టా మెట్ట	గుర్రం పోలమ్మ భర్త వెంకటయ్య	గుర్రం పోలమ్మ భర్త వెంకటయ్య	144	161	160	1, 63, 164	సాగుభూమి తాటి-18, వేప-1, బోర్-1
			2.47	పట్టా మెట్ట	సన్ను తిరుపతయ్య తండ్రి ఐతయ్య	సన్ను తిరుపతయ్య తండ్రి ఐతయ్య	144	161	160	1, 63, 164	సాగుభూమి, టేకు-1, మునగ-1, వేప-13, ఈత-1, బోర్-1
25.	163	1.35	1.27	పట్టా మెట్ట	గుర్రం పోలమ్మ భర్త వెంకటయ్య	గుర్రం పోలమ్మ భర్త వెంకటయ్య	164	161	162	167, 166	సాగుభూమి
			0.08	పట్టా మెట్ట	గాలం పుల్లమ్మ భర్త పెద్దఓబయ్య	గాలం పుల్లమ్మ భర్త పెద్దఓబయ్య	164	161	162	167, 166	సాగుభూమి
26.	164	1.90	0.48	పట్టా మెట్ట	గాలం పుల్లమ్మ భర్త పెద్దఓబయ్య	గాలం పుల్లమ్మ భర్త పెద్దఓబయ్య	165, 144	163	162	166	సాగుభూమి తాటి-7, రావి-1
			0.47	పట్టా మెట్ట	గాలం చిన్నఓబయ్య తండ్రి ఓబయ్య	గాలం చిన్నఓబయ్య తండ్రి ఓబయ్య	165, 144	163	162	166	సాగుభూమి, తాటి-1
			0.24	పట్టా మెట్ట	మూటపోతులు లక్ష్మమ్మ భర్త తిరుపాలు	మూటపోతులు లక్ష్మమ్మ భర్త తిరుపాలు	165, 144	163	162	166	సాగుభూమి
			0.24	పట్టా మెట్ట	మూటపోతులు కేశవులు తండ్రి చెన్నయ్య	మూటపోతులు కేశవులు తండ్రి చెన్నయ్య	165, 144	163	162	166	సాగుభూమి
			0.24	పట్టా మెట్ట	మూటపోతులు మాచర్ల తండ్రి చెన్నయ్య	మూటపోతులు మాచర్ల తండ్రి చెన్నయ్య	165, 144	163	162	166	సాగుభూమి
			0.23	పట్టా మెట్ట	మూటపోతులు బ్రహ్మనాయుడు తండ్రి చెన్నయ్య	మూటపోతులు బ్రహ్మనాయుడు తండ్రి చెన్నయ్య	165, 144	163	162	166	సాగుభూమి
27.	165	4.44	1.42	పట్టా మెట్ట	గోపిదేసి వెంకటసుబ్బయ్య తండ్రి రామయ్య	గోపిదేసి వెంకటసుబ్బయ్య తండ్రి రామయ్య	178/2	166	144	174	సాగుభూమి ఆమ్ల-1, వేప-2 టేకు-5, తాటి-5, బావి-1, బోర్-1 పైప్‌లైన్
			1.41	పట్టా మెట్ట	గోపిదేసి చిన్నయ్య తండ్రి రామయ్య	గోపిదేసి చిన్నయ్య తండ్రి రామయ్య	178/2	166	144	174	సాగుభూమి ఆమ్ల-1, వేప-3 తాటి-5, దిరిశెన-1, టేకు-5 బోర్-1, పైప్‌లైన్
			1.61	పట్టా మెట్ట	గోపిదేసి ప్రసాద్ తండ్రి రామయ్య	గోపిదేసి ప్రసాద్ తండ్రి రామయ్య	178/2	166	144	174	సాగుభూమి, ఆమ్ల-1, టేకు-5, వేప-3, తాటి-4, చింత-1, బోర్-1 పైప్‌లైన్
28.	166-1	5.85	1.55	పట్టా మెట్ట	గోగుల సావిత్రమ్మ భర్త శ్రీరాములు	గోగుల సావిత్రమ్మ భర్త శ్రీరాములు	165	1, 67	163	173	బీడు, తాటి-2
			1.73	పట్టా మెట్ట	గుర్రం కృష్ణయ్య తండ్రి పుల్లయ్య	గుర్రం కృష్ణయ్య తండ్రి పుల్లయ్య	165	1, 67	163	173	బీడు
			0.70	పట్టా మెట్ట	గోగుల లక్ష్మయ్య తండ్రి పెద్దరామయ్య	గోగుల లక్ష్మయ్య తండ్రి పెద్దరామయ్య	165	1, 67	163	173	బీడు, తాటి-3
			0.70	పట్టా మెట్ట	గోగుల రామచంద్రయ్య తండ్రి పెద్దరామయ్య	గోగుల రామచంద్రయ్య తండ్రి పెద్దరామయ్య	165	1, 67	163	173	బీడు, తాటి-3

(మిగతా 11వ పేజీలో)



ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడితో ఏఈఎస్ ఉపాధ్యాయుల భేటీ

ఈనాడు, దిల్లీ: దేశ రాజధాని దిల్లీలోని ఆంధ్ర ఎడ్యుకేషనల్ సొసైటీ (ఏఈఎస్)లో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయ పోస్టుల క్రమబద్ధీకరణకు చొరవ తీసుకున్నందుకుగాను ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడికి సొసైటీ పాలకమండలి కృతజ్ఞతలు తెలిపింది. బుధవారమిక్కడ ఉపరాష్ట్రపతిని ఆయన నివాసంలో ఏఈఎస్ పాలకమండలి, ఉపాధ్యాయులు కలిశారు. ఏఈఎస్‌లో 46 ఉపాధ్యాయ పోస్టుల క్రమబద్ధీకరణ పది నెలలుగా పెండింగ్‌లో ఉండటంతో దిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్‌తో మాట్లాడి సమస్య పరిష్కారమయ్యేలా ఉపరాష్ట్రపతి చొరవచూపారు. ఈ నేపథ్యంలో ఏఈఎస్ ఉపాధ్యక్షుడు ఎం.ఆర్.మూర్తి, ప్రధాన కార్యదర్శి కె. ఈశ్వర ప్రసాద్‌లు ఆయన్ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. సంబంధిత 46 మంది ఉపాధ్యాయుల్లో పది మంది ఆంధ్రప్రదేశ్‌కు చెందినవారు. దిల్లీలో ఏఈఎస్ ఐదు పాఠశాలలు నడుపుతోంది. సుమారు 7800 విద్యార్థులున్న ఈ బడుల్లో 300పైగా ఉపాధ్యాయులు విధులు నిర్వహిస్తున్నారు.

ఏడేళ్ల బాలికపై అత్యాచారం

- గుంటూరు జిల్లాలో దారుణం

రెంటచింతల, న్యూస్‌టుడే: ఏడేళ్ల బాలికపై ఓ కామాంధుడు అత్యాచారానికి ఒడిగట్టాడు. గుంటూరు జిల్లా రెంటచింతల మండలంలోని ఓ గ్రామంలో ఈ దారుణం జరిగింది. మంగళవారం రాత్రి 7.30 గంటలకు గ్రామానికి చెందిన ఓ వ్యక్తి (25) దుకాణంలో మద్యం తాగేందుకు వెళ్లాడు. అదే సమయంలో గ్రామానికి చెందిన ఓ బాలిక అటు నుంచి బహిర్భూమికి వెళ్తుండగా గమనించాడు. బాలిక వద్దకు వెళ్లి మాయమాటలు చెప్పి రహస్య ప్రదేశానికి తీసుకెళ్లాడు. అత్యాచారానికి పాల్పడటంతో బాలిక ఏడుస్తూ తల్లిదండ్రులకు విషయం చెప్పింది. వారు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేశారు. నిందితుడిని శిక్షించాలని కోరుతూ గ్రామస్థులు బుధవారం రెండున్నర గంటలపాటు మాచర్ల- గుంటూరు ప్రధాన రహదారిపై ఆందోళన చేపట్టారు. బుధవారం సాయంత్రం పిడుగురాళ్ల బస్టాండ్‌లో నిందితుడిని, అతనికి సహకరించిన మహిళను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు గురజాల డీఎస్పీ శ్రీహరిబాబు వెల్లడించారు. గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాలికను మంత్రి పరిటాల సునీత బుధవారం పరామర్శించారు. బాలిక కుటుంబానికి సీఎం రూ.5 లక్షల సాయం ప్రకటించారని.. ఉపాధి కల్పించేలా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని మంత్రి తెలిపారు.

గ్రూప్-Iలో బీసీ, ఈబీసీ యువతకు ఉచిత శిక్షణ

- దరఖాస్తులకు బీసీ సంక్షేమ సంఘం ఆహ్వానం

ఈనాడు డిజిటల్– అమరావతి: ఎన్టీఆర్ విద్యోన్నతి పథకం కింద గ్రూప్-1 పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ ఇచ్చేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు బీసీ సంక్షేమ శాఖ సంచాలకులు బి.రామారావు తెలిపారు. అర్హులైన వెయ్యి మంది బీసీ, 750 మంది ఈబీసీ యువతకు ఈ శిక్షణ ఇవ్వనున్నట్లు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. రూ.6 లక్షల లోపు కుటుంబ వార్షికాదాయం ఉన్న వారు అర్హులని, ఫిబ్రవరి 5 లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఎంపికైన వారికి ప్రిలిమ్స్, మెయిన్స్‌లో ఉచిత శిక్షణ ఇస్తామని వివరించారు. ఆసక్తి ఉన్న వారు www.jnanabhumi.ap.gov.in వెబ్‌సైట్లో దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఎంపిక కోసం నిర్వహించే అర్హత పరీక్ష ఏపీపీఎస్సీ ప్రిలిమ్స్ నోటిఫికేషన్ మార్గదర్శకాల ప్రకారం ఉంటుందన్నారు.

పరిశీలనలో ఎక్సైజ్ కానిస్టేబుళ్ల పదోన్నతులు

ఈనాడు, అమరావతి: ఎక్సైజ్ శాఖలో పెండింగ్‌లో ఉన్న సీఐ, ఏఈఎస్‌ల పదోన్నతుల ప్రక్రియను పది రోజుల్లో పూర్తి చేస్తామని మంత్రి కె.ఎస్.జవహర్ అన్నారు. 20 ఏళ్లకు పైగా సర్వీసు ఉన్న కానిస్టేబుళ్లకు పదోన్నతులు ఇచ్చే ప్రతిపాదనలు ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయని ఆయన వ్యాఖ్యానించారు. బుధవారం విజయవాడలోని ఎక్సైజ్ కమిషనరేట్‌లో ఆంధ్రప్రదేశ్ ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఎగ్జిక్యూటివ్ అధికారుల సంఘం డైరీని కమిషనర్ లక్ష్మీనరసింహంతో కలిసి మంత్రి జవహర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు బి.నరసింహులు, కార్యదర్శి వెంకటరమణ, 13 జిల్లాల అధ్యక్షులు, సభ్యులు పాల్గొన్నారు.

ఉపకులపతుల ఎంపిక కోసం సెర్చ్ కమిటీలు

ఈనాడు, అమరావతి: ఆచార్య నాగార్జున, కృష్ణా విశ్వవిద్యాలయాల నూతన ఉపకులపతుల ఎంపిక కోసం వేర్వేరుగా సెర్చ్ కమిటీలు ఏర్పాటు చేస్తూ బుధవారం ఉన్నత విద్యా శాఖ ఉత్తర్వులు జారీచేసింది. ఈ కమిటీలు ప్రత్యేకంగా సమావేశమై వచ్చిన దరఖాస్తులు అనుసరించి ముగ్గురు పేర్లను ప్రాధాన్య క్రమంలో ప్రభుత్వానికి పంపుతాయి.

పట్టణ పేదల ఇళ్ల మరమ్మతులకు రూ.10 వేలు

ఈనాడు డిజిటల్, అమరావతి: రాష్ట్రంలో వివిధ పథకాల కింద పట్టణ పేదలు నిర్మించుకున్న ఇళ్లకు మరమ్మతుల కోసం ఒక్కో ఇంటికి రూ.10 వేలు ఇవ్వనుంది. 1996 నుంచి 2006 మధ్య నిర్మించుకున్న ఇళ్లకు ఈ సాయాన్ని అందించనుంది. మొదటి విడతగా 20 వేల ఇళ్లకు చేయూతను ఇవ్వనుంది. ఈ మేరకు ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది.

పింఛనుదార్లు పన్ను రిటర్నులు సిద్ధం చేసుకోండి

ఈనాడు డిజిటల్– అమరావతి: ఆదాయపు పన్ను పరిధిలోకి వచ్చే ప్రభుత్వ పింఛనుదార్లు పన్ను చెల్లింపునకు సంబంధించిన రిటర్నులు సిద్ధం చేసుకోవాలని రాష్ట్ర పెన్షన్‌దారుల చర్చావేదిక అధ్యక్షుడు ఈదర వీరయ్య సూచించారు. పీడీఎస్ వర్తించే పింఛనుదార్లు రాయితీ పొందేందుకు అవసరమైన పత్రాలు సిద్ధం చేసుకోవాలని బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. కొత్తగా ఇళ్లు కొనుగోలు చేసిన వారికి సెక్షన్ 80సి కింద ప్రత్యేక పన్ను మినహాయింపులు ఉన్నాయని వివరించారు.



విదేశీ తపాలా కార్యాలయం ఇదే

నేటి నుంచి విజయవాడలో విదేశీ తపాలా సేవలు ప్రారంభం

కరెన్సీనగర్(విజయవాడ), న్యూస్‌టుడే: నవ్యాంధ్రలో తొలిసారిగా విదేశీ తపాలా సేవలు గురువారం నుంచి ప్రారంభం కానున్నాయి. విజయవాడ ప్రభుత్వ పాలిటెక్నిక్ ఉపతపాలా కార్యాలయం పక్కనే ఏర్పాటు చేసిన ఈ కార్యాలయాన్ని ఉదయం 11గంటలకు కస్టమ్స్, తపాలా శాఖల ఉన్నతాధికారులు లాంఛనంగా ప్రారంభిస్తారు. ఇక ఇక్కడ నుంచే విదేశాలకు వస్తువులను పంపించవచ్చు. కస్టమ్స్ క్లియరెన్స్ అయిన తర్వాత త్వరితగతిన బట్వాడా అవుతాయి. విదేశాల నుంచి ఇక్కడకు వచ్చిన వాటిని పరిశీలించి రాష్ట్రంలోని అన్ని తపాలా కార్యాలయాలకు పంపుతారు.



లోయలోపడి నుజ్జునుజ్జయిన లారీ నుంచి కేకలు వేస్తున్న ఇర్షాద్

ఘాట్ రోడ్డులో హృదయవిదారకం

- లోయలో లారీ పడి క్యాబిన్‌లో నలిగిపోయిన డ్రైవర్
- వాహనదారులు బయటకు తీసినా తీవ్రగాయాలతో మృతి

చింతూరు, న్యూస్‌టుడే: తూర్పుగోదావరి జిల్లాలోని మారేడుమిల్లి-చింతూరు ఘాట్ రోడ్డులో బుధవారం హృదయవిదారక ఘటన చోటుచేసుకుంది. కొబ్బరికాయల లోడుతో వెళ్తున్న ఓ లారీ మలుపు వద్ద అదుపుతప్పి వందడుగుల లోయలో పడిపోయి నుజ్జునుజ్జయింది. ఆ సమయంలో లారీలో డ్రైవర్ ఎండీ ఇజ్రాయేల్(60), అతడి కుమారుడు ఇర్షాద్ ఉన్నారు. ఇర్షాద్ స్వల్పగాయాలతో బయటపడగా.. తండ్రి క్యాబిన్‌లో చిక్కుకుపోయి నరకయాతన అనుభవించి ఆపై మృతి చెందాడు. తన తండ్రిని రక్షించాలంటూ కుమారుడు చేసిన రోదన ఆ రహదారి వెంట వెళ్తున్న వాహనదారులకు కంటతడి పెట్టించింది. లోతైన ప్రాంతం, వెళ్లేందుకు దారిలేకపోవడంతో చాలాసేపు ఏమీ చేయలేని పరిస్థితి ఏర్పడింది. చివరకు కొందరు స్పందించి తాళ్ల సహాయంతో కిందకు దిగి తండ్రికుమారులను పైకి తీసుకువచ్చి చింతూరు ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు. ఇజ్రాయేల్ తలకు తీవ్ర గాయాలై రక్తస్రావం జరగడంతో పాటు లోయలో నుంచి పైకి తీసుకురావడంలో జాప్యం జరగడంతో ఆసుపత్రికి వెళ్లే సమయానికే ప్రాణాలు కోల్పోయాడు.

రాష్ట్ర బంద్‌కు సంపూర్ణ మద్దతు

ఏపీ ఎన్జీవోల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చంద్రశేఖరరెడ్డి



సత్తెనపల్లి, న్యూస్‌టుడే: విభజన హామీలను విస్మరించడంతో పాటు రాష్ట్రానికి నిధులను కూడా సక్రమంగా విడుదల చేయకుండా కేంద్ర ప్రభుత్వం ఇబ్బందిపెడుతోందని ఏపీ ఎన్జీవోల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. చంద్రశేఖరరెడ్డి అన్నారు. గుంటూరు జిల్లా సత్తెనపల్లిలో బుధవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. విభజన హామీల అమలు సహా ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదాను సత్వరమే ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. ఏపీ ప్రయోజనాల కోసం హోదా సాధన సమితి ఫిబ్రవరి ఒకటో తేదీన తలపెట్టిన రాష్ట్ర బంద్‌కు ఏపీ ఎన్జీవోల సంఘం సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. చందా పింఛన్ పథకం(సీపీఎస్)ను రద్దు చేసి పాత పింఛను విధానం అమలు కోసం దిల్లీ సీఎం కేజ్రీవాల్ రాష్ట్ర శాసనసభలో తీర్మానం చేసి కేంద్రానికి పంపించినట్లుగానే.. ఏపీలోనూ ప్రస్తుత శాసనసభ సమావేశాల్లో తీర్మానం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రంలోని 1.86 లక్షల ఉద్యోగులకు పింఛను భరోసా ఇచ్చేందుకు సీపీఎస్‌ను రద్దు చేయాలని కోరారు. 11వ పీఆర్సీ త్వరగా అమలు చేయడంతోపాటు 35 శాతానికి తగ్గకుండా మధ్యంతర భృతి ఇవ్వాలని, నాలుగో తరగతి ఉద్యోగుల పదవీ విరమణ వయసును 60 నుంచి 62 ఏళ్లకు పెంచాలని, తాత్కాలిక ఉద్యోగులందరినీ దశల వారీగా క్రమబద్ధీకరించే అంశాలపై ముఖ్యమంత్రి చంద్రబాబుతో సంప్రదింపులు జరుపుతున్నట్లు ఆయన చెప్పారు. సంఘ రాష్ట్ర కార్యదర్శి బండి శ్రీనివాసరావు, గుంటూరు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు షేక్ బాజీద్, రాంబాబు పాల్గొన్నారు.

సత్యంబాబుకు మళ్లీ ఫోరెన్సిక్ పరీక్షలు!

ఆయేషా హత్య కేసులో నివేదికలు సేకరించిన సీబీఐ

ఈనాడు, హైదరాబాద్: బీఫార్మసీ విద్యార్థిని ఆయేషా మీరా హత్య కేసులో సీబీఐ అధికారులు మరోమారు ఫోరెన్సిక్ పరీక్షలు నిర్వహించనున్నారు. గతంలో నిర్వహించిన పరీక్షల నివేదికలను రెండు రోజుల క్రితమే తెలంగాణ ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబొరెటరీ నుంచి సేకరించారు. ప్రస్తుతం వీటిని అధ్యయనం చేస్తున్న దర్యాప్తు అధికారులు... అప్పట్లో నిందితుడిగా అరెస్టై, జైలుశిక్ష అనుభవించిన సత్యంబాబుకు మరోమారు పరీక్షలు నిర్వహించే ఆలోచనతో ఉన్నారు. సంఘటనాస్థలం నుంచి పోలీసులు ఆధారాలు ఎలా సేకరించారన్న దానిపై సీబీఐ అధికారులు దృష్టి సారించారు. నిందితులు ఎవరన్నది తేల్చే క్రమంలో అప్పట్లో కేసు దర్యాప్తు చేసిన పోలీసులు, ఫోరెన్సిక్ పరీక్షలు నిర్వహించిన నిపుణులను విచారించనున్నారు.

సిట్ రద్దు

ఈనాడు, అమరావతి: ఆయేషా మీరా హత్య కేసుపై ఏర్పాటు చేసిన ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని (సిట్)ను రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేసింది. ఈ కేసు దర్యాప్తు బాధ్యతలను సీబీఐ చేపట్టిన నేపథ్యంలో సిట్‌ను రాష్ట్ర ప్రభుత్వం మూసేసింది. ఈ మేరకు హోంశాఖ ముఖ్య కార్యదర్శి ఏ.ఆర్. అనూరాధ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు.

రూ. 22 కోట్ల జీఎస్టీ కుంభకోణం

తప్పుడు బిల్లులతో మోసానికి పాల్పడిన సంస్థ

ఈనాడు, విశాఖపట్నం: శ్రీకాకుళం జిల్లా రాజాం పట్టణానికి చెందిన ఓ సంస్థ రూ.22 కోట్ల కుంభకోణానికి పాల్పడినట్లు 'డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ జీఎస్టీ ఇంటిలిజెన్స్' (డి.జి.జి.ఐ.) విశాఖ జోన్ అధికారులు బుధవారం ప్రకటించారు. వస్తువులు కొనుగోలు చేసినట్లు తప్పుడు బిల్లులు పెట్టి రూ.8.94 కోట్ల ఇన్‌పుట్‌ట్యాక్స్ క్రెడిట్‌ను పొందినట్లు పేర్కొన్నారు. ఇతర సంస్థలకు వస్తువులు సరఫరా చేసినట్లు రూ.13.85 కోట్ల విలువైన తప్పుడు బిల్లులను జారీ చేసినట్లు వివరించారు. ఆ సంస్థ వ్యాపార కార్యకలాపాలపై అనుమానం రావడంతో విశాఖ, విజయనగరం, రాజాం, హైదరాబాద్‌లలో ఉన్న సదరు సంస్థ కార్యాలయాలపై దాడులు చేయగా అక్రమం వెలుగు చూసిందన్నారు. సంస్థ ఎండీని అదుపులోకి తీసుకుని ప్రశ్నించగా నేరాన్ని అంగీకరించినట్లు తెలిపారు. టర్నోవర్‌ను అధికంగా చూపిస్తే బ్యాంకుల నుంచి పెద్దమొత్తంలో రుణాలను తీసుకోవచ్చన్న ఉద్దేశంతో అక్రమాలకు పాల్పడ్డట్లు నిందితుడు వెల్లడించారని వివరించారు. జీఎస్టీ చట్టం ప్రకారం ఆయన్ను అరెస్టు చేశామని, వచ్చే నెల 13 వరకు ఆయన రిమాండులో ఉంటారని వెల్లడించారు.

3న డిగ్రీ కళాశాలను ప్రారంభించనున్న మోదీ

ఈనాడు డిజిటల్, అమరావతి: పశ్చిమగోదావరి జిల్లా కామవరపుకోటలో రూ.12 కోట్ల వ్యయంతో నిర్మించిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవన సముదాయాన్ని ప్రధాని మోదీ ఫిబ్రవరి 3న ప్రారంభించనున్నారు. కేంద్ర మానవ వనరుల మంత్రిత్వ శాఖ అమలు చేస్తున్న రూస పథకం కింద వివిధ రాష్ట్రాల్లో ఉన్నత విద్య అభివృద్ధి కోసం చేపట్టిన పనుల ప్రారంభోత్సవంలో భాగంగా జమ్ము కశ్మీర్ నుంచి రిమోట్ ద్వారా దీన్ని ప్రారంభిస్తారు.

సంచార చికిత్స ఉద్యోగుల సమ్మె విరమణ

ఈనాడు, అమరావతి: చంద్రన్న సంచార చికిత్స ఉద్యోగుల నిరవధిక సమ్మెను బుధవారం సాయంత్రం విరమించారు. వైద్య ఆరోగ్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి పూనం మాలకొండయ్య ఆదేశాలను అనుసరించి అధికారులు, చంద్రన్న సంచార చికిత్స ఉద్యోగుల మధ్య బుధవారం చర్చలు జరిగాయి. జీఓ 151 ప్రకారం వేతనాల చెల్లింపుల్లో యాజమాన్యం అక్రమంగా కోత విధిస్తున్న వాటాను, 01.05.18 నుంచి బకాయిలను నెలలోపు ప్రతి ఉద్యోగి బ్యాంకు ఖాతాలో జమ చేస్తామని అధికారులు లిఖితపూర్వకంగా ఉద్యోగులకు హామీ ఇచ్చారు.

'రైతుసేవ యాప్‌పై అవగాహన కల్పించాలి'

ఈనాడు, అమరావతి: రైతుసేవా యాప్‌లో విత్తనాలు, ఎరువులు, అవసరమైన ఉపకరణాల సమాచారం అందుబాటులో ఉందని వ్యవసాయశాఖ కమిషనర్ డి.మురళీధర్‌రెడ్డి తెలిపారు. విజయవాడ గుణదలలోని స్వచ్ఛాంధ్ర కమిషన్ కార్యాలయంలో వ్యవసాయ ఉద్యోగుల సంఘం రూపొందించిన 2019 డైరీని కమిషనర్ ఆవిష్కరించారు. వచ్చే ఖరీఫ్‌లో రైతులకు అవసరమైన విత్తనాలు, పురుగు మందులు, యంత్ర పరికరాలను ముందే సిద్ధం చేసుకుని రైతులకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. వ్యవసాయ సమాచారం సత్వరమే పొందేలా రైతుల్లో చైతన్యం తేవాలని అన్నారు. కార్యక్రమంలో జేడీఏ టి.మోహన్‌రావు, సంఘ అధికారులు ఎండీ ఇక్బాల్, వీఎన్ ప్రసాద్, శ్యామ్‌కుమార్, ప్రవీణ్, నాగార్జున, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

(10వ పేజీ తరువాయి)

			0.39	పట్టా మెట్ట	సన్ను రాములమ్మ భర్త ఎరుకలయ్య	సన్ను రాములమ్మ భర్త ఎరుకలయ్య	165	1, 67	163	173	బీడు
			0.78	పట్టా మెట్ట	ఆవులపోలు తిరుపాలమ్మ భర్త లక్ష్మయ్య	ఆవులపోలు తిరుపాలమ్మ భర్త లక్ష్మయ్య	165	1, 67	163	173	బీడు
29.	167-2	1.00	0.50	పట్టా మెట్ట	గుర్రం సుబ్బరాయుడు తండ్రి తిరుపతయ్య	గుర్రం సుబ్బరాయుడు తండ్రి తిరుపతయ్య	166	168	161	172	బీడు
			0.50	పట్టా మెట్ట	గుర్రం నాగేశ్వరరావు తండ్రి తిరుపాలయ్య	గుర్రం నాగేశ్వరరావు తండ్రి తిరుపాలయ్య	166	168	161	172	బీడు, తాటి-16
30	173-1	1.92	0.64	పట్టా మెట్ట	సన్ను శ్రీనివాసులు తండ్రి రామయ్య	సన్ను శ్రీనివాసులు తండ్రి రామయ్య	174	172	166	174	సాగుభూమి టేకు-5, తాటి-7 బావి-1 (సమాన భాగాలు)
			0.64	పట్టా మెట్ట	సన్ను వెంకటేశ్వర్లు తండ్రి రామయ్య	సన్ను వెంకటేశ్వర్లు తండ్రి రామయ్య	174	172	166	174	
			0.64	పట్టా మెట్ట	సన్ను కృష్ణయ్య తండ్రి రామయ్య	సన్ను కృష్ణయ్య తండ్రి రామయ్య	174	172	166	174	
31	178/1	1.57	0.53	పట్టా మెట్ట	గోపిదేసి వెంకట సుబ్బయ్య తండ్రి రామయ్య	గోపిదేసి వెంకట సుబ్బయ్య తండ్రి రామయ్య	178/2	165	144	178/2	బీడు, తాటి-5
			0.52	పట్టా మెట్ట	గోపిదేసి చిన్నయ్య తండ్రి రామయ్య	గోపిదేసిచిన్నయ్య తండ్రి రామయ్య	178/2	165	144	178/2	బీడు, తాటి-5
			0.52	పట్టా మెట్ట	గోపిదేసి ప్రసాద్ తండ్రి రామయ్య	గోపిదేసి ప్రసాద్ తండ్రి రామయ్య	178/2	165	144	178/2	బీడు తాటి-5
32	179	5.21	0.88	పట్టా మెట్ట	గోపిదేసి చిన్నయ్య తండ్రి అచ్చయ్య	గోపిదేసి చిన్నయ్య తండ్రి అచ్చయ్య	144	177	178/2	180	సాగుభూమి, వేప-27
			1.51	పట్టా మెట్ట	గోపిదేసి రోశయ్య తండ్రి అచ్చయ్య	గోపిదేసి రోశయ్య తండ్రి అచ్చయ్య	144	177	178/2	180	సాగుభూమి
			0.65	పట్టా మెట్ట	గోపిదేసి వెంకట సుబ్బయ్య తండ్రి రామయ్య	గోపిదేసి వెంకట సుబ్బయ్య తండ్రి రామయ్య	144	177	178/2	180	సాగుభూమి
			0.22	పట్టా మెట్ట	గోపిదేసి చిన్నయ్య తండ్రి రామయ్య	గోపిదేసి చిన్నయ్య తండ్రి రామయ్య	144	177	178/2	180	సాగుభూమి
			1.16	పట్టా మెట్ట	గాలిబోయిన వెంకటేశ్వర్లు తండ్రి పెద్ద రోశయ్య	గాలిబోయిన వెంకటేశ్వర్లు తండ్రి పెద్దరోశయ్య	144	177	178/2	180	సాగుభూమి
			0.79	పట్టా మెట్ట	గాలిబోయిన పోలయ్య తండ్రి పెద్దరోశయ్య	గాలిబోయిన పోలయ్య తండ్రి పెద్దరోశయ్య	144	177	178/2	180	సాగుభూమి
33	180	4.51	0.95	పట్టా మెట్ట	గోపిదేసి చిన్నయ్య తండ్రి అచ్చయ్య	గోపిదేసి చిన్నయ్య తండ్రి అచ్చయ్య	144	176, 177	179	180	సాగుభూమి
			0.93	పట్టా మెట్ట	గోపిదేసి రోశయ్య తండ్రి అచ్చయ్య	గోపిదేసి రోశయ్య తండ్రి అచ్చయ్య	144	176, 177	179	180	సాగుభూమి
			0.95	పట్టా మెట్ట	గోపిదేసి చిన్నయ్య తండ్రి రామయ్య	గోపిదేసిచిన్నయ్య తండ్రి రామయ్య	144	176, 177	179	180	సాగుభూమి
			0.42	పట్టా మెట్ట	గాలిబోయిన వెంకటేశ్వర్లు తండ్రి పెద్దరోశయ్య	గాలిబోయిన వెంకటేశ్వర్లు తండ్రి పెద్దరోశయ్య	144	176, 177	179	180	సాగుభూమి
			0.84	పట్టా మెట్ట	గాలిబోయిన పోలయ్య తండ్రి పెద్దరోశయ్య	గాలిబోయిన పోలయ్య తండ్రి పెద్దరోశయ్య	144	176, 177	179	180	సాగుభూమి
			0.42	పట్టా మెట్ట	గాలిబోయిన పెద్దరోశయ్య తండ్రి అచ్చయ్య	గాలిబోయిన పెద్దరోశయ్య తండ్రి అచ్చయ్య	144	176, 177	179	180	సాగుభూమి
34	181-1ఎ	11.47	3.00	పట్టా మెట్ట	బీర్నిడి చిన్ననరసయ్య తండ్రి వెంకటరామయ్య	బీర్నిడి చిన్ననరసయ్య తండ్రి వెంకటరామయ్య	144	182	174	183	సాగుభూమి, తాటి-60 వేప-8, జమ్మి-1 బావి-1 బోరు-1 (బి. పెద్దనరసయ్యకు భాగం)
			4.95	పట్టా మెట్ట	బీర్నిడి పెద్దనరసయ్య తండ్రి వెంకటరామయ్య	బీర్నిడి పెద్దనరసయ్య తండ్రి వెంకటరామయ్య	144	182	174	183	సాగుభూమి, తాటి-3 వేప-21 తుమ్మ-2 బావి-1
			1.76	పట్టా మెట్ట	బొప్పరాజు కృష్ణయ్య తండ్రి వెంగయ్య	బొప్పరాజు కృష్ణయ్య తండ్రి వెంగయ్య	144	182	174	183	సాగుభూమి
			1.76	పట్టా మెట్ట	బొప్పరాజు చిన్నక్క భర్త రమణయ్య	బొప్పరాజు చిన్నక్క భర్త రమణయ్య	144	182	174	183	సాగుభూమి
35	181-2	5.53	1.39	పట్టా మెట్ట	గాలిబోయిన చిన్నక్క అలియాస్ సుబ్బమ్మ భర్త చిన్నరోశయ్య	గాలిబోయిన చిన్నక్క అలియాస్ సుబ్బమ్మ భర్త చిన్నరోశయ్య	144	182	174	183, 184/2	సాగుభూమి
			0.28	పట్టా మెట్ట	గాలిబోయిన రమణయ్య తండ్రి పెద్దరోశయ్య	గాలిబోయిన రమణయ్య తండ్రి పెద్దరోశయ్య	144	182	174	183, 184/2	సాగుభూమి
			1.38	పట్టా మెట్ట	గాలిబోయిన పీరమ్మ భర్త వెంకటసుబ్బయ్య	గాలిబోయిన పీరమ్మ భర్త వెంకటసుబ్బయ్య	144	182	174	183, 184/2	సాగుభూమి
			1.39	పట్టా మెట్ట	గాలిబోయిన అచ్చయ్య తండ్రి పోలయ్య	గాలిబోయిన అచ్చయ్య తండ్రి పోలయ్య	144	182	174	183, 184/2	సాగుభూమి
			0.27	పట్టా మెట్ట	గాలిబోయిన వెంకటేశ్వర్లు తండ్రి పెద్దరోశయ్య	గాలిబోయిన వెంకటేశ్వర్లు తండ్రి పెద్దరోశయ్య	144	182	174	183, 184/2	సాగుభూమి
			0.28	పట్టా మెట్ట	గాలిబోయిన కృష్ణయ్య తండ్రి పెద్దరోశయ్య	గాలిబోయిన కృష్ణయ్య తండ్రి పెద్దరోశయ్య	144	182	174	183, 184/2	సాగుభూమి
			0.27	పట్టా మెట్ట	గాలిబోయిన పోలయ్య తండ్రి పెద్దరోశయ్య	గాలిబోయిన పోలయ్య తండ్రి పెద్దరోశయ్య	144	182	174	183, 184/2	సాగుభూమి
			0.27	పట్టా మెట్ట	గాలిబోయిన పెద్దక్క భర్త అచ్చయ్య	గాలిబోయిన పెద్దక్క భర్త అచ్చయ్య	144	182	174	183, 184/2	సాగుభూమి
35	181-3	8.44	1.30	పట్టా మెట్ట	గాలిబోయిన తెల్లయ్య తండ్రి రోశయ్య	గాలిబోయిన తెల్లయ్య తండ్రి రోశయ్య	144	182	174	183, 184/2	సాగుభూమి
			2.00	పట్టా మెట్ట	గాలిబోయిన పోలమ్మ భర్త పెద్దరోశయ్య	గాలిబోయిన పోలమ్మ భర్త పెద్దరోశయ్య	144	182	174	183, 184/2	సాగుభూమి
			1.00	పట్టా మెట్ట	బొప్పరాజు రమణయ్య తండ్రి వెంగయ్య	బొప్పరాజు రమణయ్య తండ్రి వెంగయ్య	144	182	174	183, 184/2	సాగుభూమి
			1.00	పట్టా మెట్ట	గాలిబోయిన వెంకటేశ్వర్లు తండ్రి పెద్దరోశయ్య	గాలిబోయిన వెంకటేశ్వర్లు తండ్రి పెద్దరోశయ్య	144	182	174	183, 184/2	సాగుభూమి
			3.14	పట్టా మెట్ట	గాలం ప్రసాద్ యాదవ్ తండ్రి గంగయ్య	గాలం ప్రసాద్ యాదవ్ తండ్రి గంగయ్య	144	182	174	183, 184/2	సాగుభూమి
36	182-1	0.26	0.26	పట్టా మెట్ట	పట్టెడి చెన్నమ్మ భర్త పుల్లయ్య	పట్టెడి చెన్నమ్మ భర్త పుల్లయ్య	183	526	171	195	బీడు
37	182-2	0.75	0.37	పట్టా మెట్ట	పట్టెడి అచ్చమ్మ భర్త చిన్న వెంకటయ్య	పట్టెడి అచ్చమ్మ భర్త చిన్న వెంకటయ్య	183	526	171	195	బీడు
			0.13	పట్టా మెట్ట	పట్టెడి వెంకటయ్య తండ్రి పెద్ద వెంకటయ్య	పట్టెడి వెంకటయ్య తండ్రి పెద్ద వెంకటయ్య	183	526	171	195	బీడు
			0.13	పట్టా మెట్ట	పట్టెడి చిన్న వెంకటయ్య తండ్రి పెద్ద వెంకటయ్య	పట్టెడి చిన్న వెంకటయ్య తండ్రి పెద్దవెంకటయ్య	183	526	171	195	బీడు
			0.12	పట్టా మెట్ట	పట్టెడి చిన్నతిరుపతయ్య తండ్రి పెద్ద వెంకటయ్య	పట్టెడి చిన్నతిరుపతయ్య తండ్రి పెద్దవెంకటయ్య	183	526	171	195	బీడు
38	182-3	0.93	0.47	పట్టా మెట్ట	గుర్రం సుబ్బారాయుడు తండ్రి తిరుతపయ్య	గుర్రం సుబ్బారాయుడు తండ్రి తిరుపతయ్య	183	526	171	195	బీడు
			0.46	పట్టా మెట్ట	గుర్రం నాగేశ్వరరావు తండ్రి తిరుపతయ్య	గుర్రం నాగేశ్వరరావు తండ్రి తిరుపతయ్య	183	526	171	195	బీడు
39	182-4	0.17	0.09	పట్టా మెట్ట	గుర్రం సుబ్బారాయుడు తండ్రి తిరుపతయ్య	గుర్రం సుబ్బారాయుడు తండ్రి తిరుపతయ్య	183	526	171	195	బీడు
			0.08	పట్టా మెట్ట	గుర్రం నాగేశ్వరరావు తండ్రి తిరుపతయ్య	గుర్రం నాగేశ్వరరావు తండ్రి తిరుపతయ్య	183	526	171	195	బీడు
40	184/1	10.00	3.38	పట్టా మెట్ట	బొప్పరాజు రమణయ్య తండ్రి చిన్నవెంకటయ్య	బొప్పరాజు రమణయ్య తండ్రి చిన్నవెంకటయ్య	184/2	183	181	515	సాగుభూమి
			3.30	పట్టా మెట్ట	బత్తల పెద్దసుబ్బయ్య తండ్రి సుబ్బయ్య	బత్తల పెద్దసుబ్బయ్య తండ్రి సుబ్బయ్య	184/2	183	181	515	సాగుభూమి
			3.32	పట్టా మెట్ట	బొప్పరాజు నాగమ్మ భర్త చిన్నయ్య	బొప్పరాజు నాగమ్మ భర్త చిన్నయ్య	184/2	183	181	515	సాగుభూమి
41	185	2.41	2.41	పట్టా మెట్ట	గోపిదేసి చిన్నయ్య తండ్రి అచ్చయ్య	గోపిదేసి చిన్నయ్య తండ్రి అచ్చయ్య	144	184/2	181	515	సాగుభూమి తెల్లతుమ్మ-71 నల్లతుమ్మ-10 వేప-87, తాటి-1 ఈత-2, చింత-4 వెదురు-1 టేకు-3 కుంకుడు-2 దిరిశన-2
42	187-2	0.85	0.85	పట్టా మెట్ట	సిగంరెడ్డి మస్తాన్‌రెడ్డి తండ్రి రోసిరెడ్డి	సిగంరెడ్డి మస్తాన్‌రెడ్డి తండ్రి రోసిరెడ్డి	417	186	144	188	బీడు, తాటి-74
43	188-2	0.37	0.37	పట్టా మెట్ట	వెన్నపూస సుబ్బమ్మ భర్త జంగంరెడ్డి	వెన్నపూస సుబ్బమ్మ భర్త జంగంరెడ్డి	628	189	187	190	సాగుభూమి
44	189-2బి	2.95	0.20	పట్టా మెట్ట	కానాల మునెయ్య తండ్రి వెంకట సుబ్బయ్య	కానాల మునెయ్య తండ్రి వెంకట సుబ్బయ్య	190	192	188	191	బీడు, తాటి-1
			0.19	పట్టా మెట్ట	కానాల లక్ష్మమ్మ భర్త పెద్ద సుబ్బారెడ్డి	కానాల లక్ష్మమ్మ భర్త పెద్దసుబ్బారెడ్డి	190	192	188	191	బీడు, తాటి-2
			0.19	పట్టా మెట్ట	కానాల సుబ్బ మ్మ భర్త చిన్న సుబ్బారెడ్డి	కానాల సుబ్బమ్మ భర్త చిన్న సుబ్బారెడ్డి	190	192	188	191	బీడు, తురక, వేప-1
			0.6375	పట్టా మెట్ట	అన్నవరపు సుబ్బమ్మ భర్త వెంకటయ్య	అన్నవరపు సుబ్బమ్మ భర్త వెంకటయ్య	190	192	188	191	బీడు, వేప-7
			0.30	పట్టా మెట్ట	కానాల వెంకటయ్య తండ్రి వెంకట సుబ్బయ్య	కానాల వెంకటయ్య తండ్రి వెంకట సుబ్బయ్య	190	192	188	191	బీడు, వేప-5, తాటి-7, జమ్మి-1
			0.085	పట్టా మెట్ట	అన్నవరపు లక్షమమ్మ భర్త చిన్నపరెడ్డి	అన్నవరపు లక్షమమ్మ భర్త చిన్నపరెడ్డి	190	192	188	191	బీడు
			0.4275	పట్టా మెట్ట	యనమాల సీతమ్మ భర్త ఒక్కేయ్య	యనమాల సీతమ్మ భర్త ఒక్కేయ్య	190	192	188	191	బీడు
			0.10	పట్టా మెట్ట	అన్నవరపు చిన్నపరెడ్డి తండ్రి వెంకటయ్య	అన్నవరపు చిన్నపరెడ్డి తండ్రి వెంకటయ్య	190	192	188	191	బీడు
			0.10	పట్టా మెట్ట	అన్నవరపు వెంకటయ్య తండ్రి వెంకటయ్య	అన్నవరపు వెంకటయ్య తండ్రి వెంకటయ్య	190	192	188	191	బీడు
			0.10	పట్టా మెట్ట	అన్నవరపు దయాకర్‌రెడ్డి తండ్రి వెంకటయ్య	అన్నవరపు దయాకర్‌రెడ్డి తండ్రి వెంకటయ్య	190	192	188	191	బీడు
			0.095	పట్టా మెట్ట	అన్నవరపు మహానందరెడ్డి తండ్రి వెంకటయ్య	అన్నవరపు మహానందరెడ్డి తండ్రి వెంకటయ్య	190	192	188	191	బీడు
			0.09	పట్టా మెట్ట	సింగంరెడ్డి మస్తానమ్మ భర్త రోసిరెడ్డి	సింగంరెడ్డి మస్తానమ్మ భర్త రోసిరెడ్డి	190	192	188	191	బీడు
			0.07	పట్టా మెట్ట	అన్నవరపు రమణయ్య తండ్రి పెద్దిరెడ్డి	అన్నవరపు రమణయ్య తండ్రి పెద్దిరెడ్డి	190	192	188	191	బీడు
			0.075	పట్టా మెట్ట	అన్నవరపు శ్రీనివాసులు తండ్రి పెద్దిరెడ్డి	అన్నవరపు శ్రీనివాసులు తండ్రి పెద్దిరెడ్డి	190	192	188	191	బీడు
			0.19	పట్టా మెట్ట	అన్నవరపు వెంగయ్య తండ్రి తిరుపాలయ్య	అన్నవరపు వెంగయ్య తండ్రి తిరుపాలయ్య	190	192	188	191	బీడు, వేప-3, తాటి-2
			0.10	పట్టా మెట్ట	సింగంరెడ్డి మస్తాన్‌రెడ్డి తండ్రి రోసిరెడ్డి	సింగంరెడ్డి మస్తాన్‌రెడ్డి తండ్రి రోసిరెడ్డి	190	192	188	191	బీడు, బోర్-1, తాటి-2, జామాయిల్-1, వేప-3
45.	189-4	2.12	0.10	పట్టా మెట్ట	కానాల వెంకటయ్య తండ్రి వెంకటసుబ్బయ్య	కానాల వెంకటయ్య తండ్రి వెంకటసుబ్బయ్య	190	192	188	191	సాగుభూమి
			0.11	పట్టా మెట్ట	అన్నవరపు లక్ష్మమ్మ భర్త చిన్నపరెడ్డి	అన్నవరపు లక్ష్మమ్మ భర్త చిన్నపరెడ్డి	190	192	188	191	సాగుభూమి
			0.31	పట్టా మెట్ట	యనమల సీతమ్మ భర్త ఒక్కేయ్య	యనమల సీతమ్మ భర్త ఒక్కేయ్య	190	192	188	191	సాగుభూమి
			0.07	పట్టా మెట్ట	అన్నవరపు చిన్నపరెడ్డి తండ్రి వెంకటయ్య	అన్నవరపు చిన్నపరెడ్డి తండ్రి వెంకటయ్య	190	192	188	191	సాగుభూమి
			0.08	పట్టా మెట్ట	అన్నవరపు వెంగయ్య తండ్రి తిరుపాలు	అన్నవరపు వెంగయ్య తండ్రి తిరుపాలు	190	192	188	191	సాగుభూమి
			0.08	పట్టా మెట్ట	అన్నవరపు దయాకర్‌రెడ్డి తండ్రి వెంకటయ్య	అన్నవరపు దయాకర్‌రెడ్డి తండ్రి వెంకటయ్య	190	192	188	191	సాగుభూమి
			0.08	పట్టా మెట్ట	అన్నవరపు మస్తాన్‌రెడ్డి తండ్రి వెంకటయ్య	అన్నవరపు మస్తాన్‌రెడ్డి తండ్రి వెంకటయ్య	190	192	188	191	సాగుభూమి
			0.11	పట్టా మెట్ట	సింగంరెడ్డి మస్తానమ్మ తండ్రి రోసిరెడ్డి	సింగంరెడ్డి మస్తానమ్మ తండ్రి రోసిరెడ్డి	190	192	188	191	సాగుభూమి
			0.15	పట్టా మెట్ట	అన్నవరపు వెంకటయ్య తండ్రి తిరుపాలు	అన్నవరపు వెంకటయ్య తండ్రి తిరుపాలు	190	192	188	191	సాగుభూమి
			0.31	పట్టా మెట్ట	బోడె గోపాల్‌రెడ్డి తండ్రి చిర్రయ్య	బోడె గోపాల్‌రెడ్డి తండ్రి చిర్రయ్య	190	192	188	191	సాగుభూమి
			0.62	పట్టా మెట్ట	అన్నవరపు సుబ్బమ్మ భర్త వెంకటయ్య	అన్నవరపు సుబ్బమ్మ భర్త వెంకటయ్య	190	192	188	191	సాగుభూమి
			0.10	పట్టా మెట్ట	సింగంరెడ్డి మస్తాన్‌రెడ్డి తండ్రి రోసిరెడ్డి	సింగంరెడ్డి మస్తాన్‌రెడ్డి తండ్రి రోసిరెడ్డి	190	192	188	191	సాగుభూమి
46.	191-2	1.30	0.98	పట్టా మెట్ట	బోడె గోపాల్‌రెడ్డి తండ్రి చిర్రయ్య	బోడె గోపాల్‌రెడ్డి తండ్రి చిర్రయ్య	190	192	189	628	సాగుభూమి
			0.32	పట్టా మెట్ట	కానాల లక్ష్మమ్మ భర్త పెద్దసుబ్బారెడ్డి	కానాల లక్ష్మమ్మ భర్త పెద్దసుబ్బారెడ్డి	190	192	189	628	సాగుభూమి
47.	192	4.98	0.55	పట్టా మెట్ట	బోడె గోపాల్‌రెడ్డి తండ్రి చిర్రయ్య	బోడె గోపాల్‌రెడ్డి తండ్రి చిర్రయ్య	191	194	189	193	బీడు, వేప-1
			0.50	పట్టా మెట్ట	యనమల సీతమ్మ భర్త ఒక్కేయ్య	యనమల సీతమ్మ భర్త ఒక్కేయ్య	191	194	189	193	బీడు, వేప-1
			0.50	పట్టా మెట్ట	అన్నవరపు చినపరెడ్డి తండ్రి వెంకటయ్య	అన్నవరపు చినపరెడ్డి తండ్రి వెంకటయ్య	191	194	189	193	బీడు, వేప-1
			0.51	పట్టా మెట్ట	సింగంరెడ్డి మస్తానమ్మ భర్త రోసిరెడ్డి	సింగంరెడ్డి మస్తానమ్మ భర్త రోసిరెడ్డి	191	194	189	193	బీడు, వేప-1
			0.75	పట్టా మెట్ట	అన్నవరపు సుబ్బమ్మ భర్త వెంకటయ్య	అన్నవరపు సుబ్బమ్మ భర్త వెంకటయ్య	191	194	189	193	బీడు, వేప-1
			0.17	పట్టా మెట్ట	అన్నవరపు లక్ష్మమ్మ భర్త చిన్నపరెడ్డి	అన్నవరపు లక్ష్మమ్మ భర్త చిన్నపరెడ్డి	191	194	189	193	బీడు, వేప-1
			0.18	పట్టా మెట్ట	అన్నవరపు వెంగయ్య తండ్రి తిరుపాలయ్య	అన్నవరపు వెంగయ్య తండ్రి తిరుపాలయ్య	191	194	189	193	బీడు, వేప-1
			0.28	పట్టా మెట్ట	వెన్నపూస సుబ్బమ్మ భర్త జంగంరెడ్డి	వెన్నపూస సుబ్బమ్మ భర్త జంగంరెడ్డి	191	194	189	193	బీడు, వేప-1
			0.42	పట్టా మెట్ట	కానాల లక్ష్మమ్మ భర్త పెద్దసుబ్బారెడ్డి	కానాల లక్ష్మమ్మ భర్త పెద్దసుబ్బారెడ్డి	191	194	189	193	బీడు, వేప-1
			0.42	పట్టా మెట్ట	కానాల సుబ్బమ్మ భర్త చిన్నసుబ్బారెడ్డి	కానాల సుబ్బమ్మ భర్త చిన్నసుబ్బారెడ్డి	191	194	189	193	బీడు, వేప-1
			0.50	పట్టా మెట్ట	సింగంరెడ్డి మస్తాన్‌రెడ్డి తండ్రి రోసిరెడ్డి	సింగంరెడ్డి మస్తాన్‌రెడ్డి తండ్రి రోసిరెడ్డి	191	194	189	193	బీడు, వేప-1 మర్రి-1
			0.20	పట్టా మెట్ట	బోడె గోపాల్‌రెడ్డి తండ్రి చిర్రయ్య	బోడె గోపాల్‌రెడ్డి తండ్రి చిర్రయ్య మరియు ఇతరులు	191	194	189	193	బావి (సమాన భాగాలు)
48.	193	2.56	0.03	పట్టా మెట్ట	కానాల వెంకటయ్య తండ్రి వెంకటసుబ్బయ్య	కానాల వెంకటయ్య తండ్రి వెంకటసుబ్బయ్య	326	513	192	321/1	బీడు, వేప-1
			0.04	పట్టా మెట్ట	కానాల నాగిరెడ్డి తండ్రి వెంకటసుబ్బారెడ్డి	కానాల నాగిరెడ్డి తండ్రి వెంకటసుబ్బారెడ్డి	326	513	192	321/1	బీడు, వేప-1
			0.03	పట్టా మెట్ట	కానాల మునెయ్య తండ్రి వెంకటసుబ్బయ్య	కానాల మునెయ్య తండ్రి వెంకటసుబ్బయ్య	326	513	192	321/1	బీడు, వేప-1
			0.10	పట్టా మెట్ట	కానాల సుబ్బమ్మ భర్త చిన్నసుబ్బయ్య	కానాల సుబ్బమ్మ భర్త చిన్నసుబ్బయ్య	326	513	192	321/1	బీడు, వేప-1
			0.10	పట్టా మెట్ట	కానాల లక్ష్మమ్మ భర్త పెద్దసుబ్బారెడ్డి	కానాల లక్ష్మమ్మ భర్త పెద్దసుబ్బారెడ్డి	326	513	192	321/1	బీడు, వేప-1
			0.15	పట్టా మెట్ట	బోడె గోపాల్‌రెడ్డి తండ్రి చిర్రయ్య	బోడె గోపాల్‌రెడ్డి తండ్రి చిర్రయ్య	326	513	192	321/1	బీడు, వేప-1
			0.16	పట్టా మెట్ట	వెన్నపూస సుబ్బమ్మ భర్త జంగంరెడ్డి	వెన్నపూస సుబ్బమ్మ భర్త జంగంరెడ్డి	326	513	192	321/1	బీడు, వేప-1
			0.69	పట్టా మెట్ట	అన్నవరపు వెంగయ్య తండ్రి తిరుపాలయ్య	అన్నవరపు వెంగయ్య తండ్రి తిరుపాలయ్య	326	513	192	321/1	బీడు, వేప-1
			0.13	పట్టా మెట్ట	అన్నవరపు సుబ్బమ్మ భర్త వెంకటయ్య	అన్నవరపు సుబ్బమ్మ భర్త వెంకటయ్య	326	513	192	321/1	బీడు, వేప-1
			0.05	పట్టా మెట్ట	అన్నవరపు లక్ష్మమ్మ భర్త చిన్నపరెడ్డి	అన్నవరపు లక్ష్మమ్మ భర్త చిన్నపరెడ్డి	326	513	192	321/1	బీడు, వేప-1

(మిగతా 12వ పేజీలో)

కృష్ణమ్మ చెంతకు శ్రీవారు

- రూ.150 కోట్లతో వేంకటేశ్వర స్వామి అద్భుత ఆలయం
- చోళులు, చాళుక్యుల నిర్మాణ శైలి

ఈనాడు - తిరుపతి

రాజధాని అమరావతిలో శ్రీవారి ఆలయ నిర్మాణానికి గురువారం తొలి అడుగు పడనుంది. గుంటూరు జిల్లా తుళ్లూరు మండలం వెంకటపాలెంలో ప్రభుత్వం సేకరించిన 25 ఎకరాల స్థలాన్ని తిరుమల తిరుపతి దేవస్థానం తన ఆధీనంలోకి తీసుకుంది. గురువారం సీఎం చంద్రబాబు చేతుల మీదుగా ఆగమోక్తంగా వైదిక క్రతువులను నిర్వహించేందుకు సిద్ధమవుతోంది. భూకర్షణ, బీజావాపనాన్ని నిర్వహించి ఫిబ్రవరి 10న భూమిపూజ చేయనుంది. కృష్ణానది తీరంలో ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్న ఈ ఆలయం... చోళులు, చాళుక్యుల కాలం నాటి వాస్తు, నిర్మాణ శైలికి అద్దం పడుతుంది.

ఎలా ఉంటుందంటే..

- తిరుమల ఆలయ శోభ ప్రస్ఫుటించేలా మొత్తం రాతితోనే నిర్మించాలని తితిదే భావిస్తోంది. ఆలయ గోడలు, లోపలి భాగమంతా తిరుమల శ్రీవారి ఆలయం తరహాలోనే ఉంటుంది. రెండు ప్రాకారాలుంటాయి. కశ్యప శిలాశాస్త్రంలోని విమానార్చన కల్పంలో పొందుపరిచినట్లు ఆగమబద్ధంగా నిర్మిస్తారు.
- రూ.150 కోట్లు వెచ్చించేందుకు ఇప్పటికే తితిదే పాలకమండలి ఆమోదించింది. నాలుగు దశల్లో వచ్చే ఏడాది మార్చినాటికి పూర్తి చేయాలనేది ప్రణాళిక. దీనికి ఇప్పటికే టెండర్లు ఆమోదం పొందాయి. శంకుస్థాపన పూర్తయిన వెంటనే పనులు చేపట్టనున్నారు.
- హిందూ ఆలయ నిర్మాణశైలికి ప్రతీకగా నిలిచే కాంచీపురం, వైకుంఠ పెరుమాళ్ ఆలయం, తంజావూరు బృహదీశ్వర ఆలయం, బాదామీ విష్ణు చాళుక్యుల ఆలయం, హంపీలోని విరూపాక్ష, విజయ విఠల ఆలయాల నిర్మాణ శైలిని పరిగణనలోకి తీసుకుంటున్నారు. దేశంలోని ప్రముఖ శిల్ప కళాకారులు, వాస్తుశిల్ప శాస్త్ర నిపుణులు, ఆచార్యుల సూచనలను స్వీకరిస్తున్నారు.
- ఆలయాన్ని నిర్మించాక తితిదే తన నిర్వహణలోకి తీసుకుంటుంది. పరిపాలన వ్యవహారాలకు ఓ పాలకమండలిని నియమిస్తుంది. గుంటూరు, విజయవాడల నుంచి ప్రత్యేకంగా వెంకటపాలెం శ్రీవారి ఆలయానికి బస్సులను నడపనున్నారు.



ఆలయం ఉత్తరం వైపు భాగం నమూనా

లోపలి ప్రాకారం ఇలా

గర్భాలయాన్ని 18'-6 × 18'-6 చుట్టుకొలతల ప్రకారం నిర్మిస్తారు. అంతరాలయం, అర్ధమండపం, మహామండపాన్ని 27'-9 × 27'-9 కొలతల ప్రకారం, ముఖమండపాన్ని 37'-0 × 37'0తోనూ నిర్మిస్తారు. మొత్తం ప్రాకారం పరిమాణం 250-0' × 130' × 0'తో ఉంటుంది. లోపలి ప్రాకారంలో గరుడాలయం, శ్రీవారిపోటు, యాగశాలతో పాటు 70 అడుగుల ఎత్తులో ఐదడుగుల తూర్పు ప్రవేశ ద్వారం(గోపురం) కడతారు.

వెలుపలి ప్రాకారం ఇలా

ఆలయం వెలుపలి ప్రాకారంలో ధ్వజస్తంభం, మండపం, బలిపీఠం, ఆర్జిత సేవ మండపం, ఉత్సవ మండపం, పరకామణి మండపం, అద్దాల మండపం, వెలుపలి ప్రాకారం మూడువైపులా ఐదంతస్తుల రాజగోపురాలు వస్తాయి. దీంతోపాటు తూర్పు ప్రవేశద్వారం వద్ద పడికావలి మండపంతోపాటు ఏడంతస్తుల అతిపెద్ద రాజగోపురం నిర్మిస్తారు. వెలుపలి ప్రాకారం చుట్టూ నాలుగు మాడవీధులు, శ్రీవారి పుష్కరిణి, వాహన మండపం, రథ మండపం, శ్రీఆంజనేయస్వామివారి ఆలయం ఉంటాయి. మొత్తం స్థలం చుట్టూ ప్రహరీ రానుంది.

శాస్త్రోక్తంగా నిర్మాణం

ఆలయ నిర్మాణాన్ని ఆగమబద్ధంగా నిర్మిస్తాం. కొత్త రాజధానిలో కలియుగ వైకుంఠనాథుడి ఆలయాన్ని ప్రభుత్వం నిర్మించడం శుభ పరిణామం. ఇప్పటికే తితిదేకు 25 ఎకరాల భూమిని ప్రభుత్వం అందించింది. నిర్మాణానికి కావాల్సిన అన్ని అనుమతులు లభించాయి. వచ్చేనెల 10న భూమిపూజ నిర్వహిస్తాం.

- పోలా భాస్కర్, తితిదే జేఈవో



శ్రీవారి ఆలయ నిర్మాణ ప్రదేశంలో తితిదే వేదపండితులు నిర్వహిస్తున్న వాస్తుహోమం

శ్రీవారి ఆలయ నిర్మాణానికి నేడు భూకర్షణం

తుళ్లూరు, న్యూస్‌టుడే: నవ్యాంధ్ర రాజధాని అమరావతి ఆధ్యాత్మికతకు అద్దం పట్టే అపురూప వేదికగా రూపుదిద్దుకోనుంది. సూర్యోదయ ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతికి ఈశాన్య దిశలో శ్రీవేంకటేశ్వర స్వామి రక్షణ కవచంగా నిలవనున్నారు. తుళ్లూరు మండల పరిధి వెంకటపాలెంలో పవిత్ర కృష్ణానదికి దక్షిణ దిక్కుగా శ్రీవారి ఆలయాన్ని అద్భుత రీతిలో నిర్మించనున్నారు. గురువారం ఉదయం 9.15 నిమిషాలకు నూతన ఆలయ నిర్మాణ 'భూకర్షణ' కార్యక్రమాన్ని తితిదే వైభవంగా నిర్వహించనుంది. కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు ముఖ్య అతిథిగా హాజరవుతున్నారు. బుధవారం తితిదే ఈవో అనిల్‌కుమార్ సింఘాల్ సంబంధిత ఏర్పాట్లను పరిశీలించారు. భూకర్షణలో పాల్గొనే స్థానికుల కోసం ఉండవల్లి కూడలి, మంగళగిరి నుంచి ఐదేసి, తుళ్లూరు ఆర్టీసీ బస్టాండు నుంచి 3 బస్సులు ఏర్పాటుచేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు హాజరుకాబోతున్న నేపథ్యంలో ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. కార్యక్రమం అనంతరం సీఎం నేరుగా అసెంబ్లీకి వెళ్లనున్నారు.

'ఆన్‌లైన్‌లో కల్యాణ మండపాలు'

సత్తెనపల్లి, న్యూస్‌టుడే: తితిదేకు సంబంధించి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కల్యాణ మండపాల్ని ఆన్‌లైన్‌లో బుక్ చేసుకునే సౌకర్యాన్ని కల్పిస్తున్నామని తితిదే ఈవో అనిల్‌కుమార్ సింఘాల్ చెప్పారు. బుధవారం గుంటూరు జిల్లా సత్తెనపల్లికి వచ్చిన ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా పట్టణంలోని తితిదే కల్యాణ మండప నిర్వహణ బాధ్యతల్ని బ్రాహ్మణ సంఘానికి అప్పగించాలని ఆ సంఘ నాయకులు వినతిపత్రం అందజేశారు. పట్టణంలో కల్యాణ మండప నిర్మాణానికి ఈవో సింఘాల్ శంకుస్థాపన చేశారు. ఆయనను సభాపతి డా॥ కోడెల శివప్రసాదరావు ఘనంగా సత్కరించారు.

రేపు 'డయల్ తితిదే ఈవో'

తిరుమల, న్యూస్‌టుడే: తితిదే ఈవో అనిల్‌కుమార్ సింఘాల్ ఫోన్‌ఇన్ కార్యక్రమం శుక్రవారం జరగనుంది. తిరుమల అన్నమయ్య భవనంలో ఉదయం 8.30 నుంచి 9.30 గంటల మధ్య జరిగే 'డయల్ తితిదే ఈవో'లో సింఘాల్ భక్తుల ఫోన్‌కాల్స్‌కు సమాధానాలు ఇవ్వనున్నారు. భక్తులు ఫోన్ చేయాల్సిన నంబరు: 0877- 2263261.

3న హైకోర్టు భవన ప్రారంభోత్సవానికి సుప్రీంకోర్టు ప్రధానన్యాయమూర్తి

ఈనాడు, దిల్లీ: ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో ఫిబ్రవరి 3వ తేదీన జరిగే హైకోర్టు భవన ప్రారంభోత్సవానికి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి(సీజేఐ) జస్టిస్ రంజన్ గొగోయ్ హాజరవుతున్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ ఎన్‌వీ రమణ, జస్టిస్ లావు నాగేశ్వరరావు, జస్టిస్ ఆర్.సుభాష్‌రెడ్డిలు కూడా పాలుపంచుకుంటున్నట్లు తెలిసింది. వీరంతా రెండో తేదీ మధ్యాహ్నం విజయవాడ చేరుకుంటారు. 3వ తేదీన హైకోర్టు భవన ప్రారంభోత్సవం ముగిసిన తర్వాత తిరిగి దిల్లీకి బయలుదేరి వెళతారు.

ప్రాథమిక సహకార సంఘ పాలకవర్గాలకు మరో ఆరు నెలలు పదవీకాలం

ఈనాడు, అమరావతి: రాష్ట్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల పాలకవర్గాలకు మరో ఆరు నెలలు పొడిగింపు లభించింది. గత జనవరితో ఆయా పాలకవర్గాల పదవీకాలం ముగిసింది. తర్వాత ఆరు నెలల చొప్పున రెండుసార్లు పొడిగింపు ఇచ్చారు. కొన్ని సంఘాలకు జనవరి 30న ఈ గడువు ముగియగా, మరికొన్నిటికి ఫిబ్రవరి 3 నాటితో పూర్తికానుంది. ఈ నేపథ్యంలో మరోసారి వాటికి పొడిగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులిచ్చింది.

అమరావతి చల్లచల్లగా

(మొదటి పేజీ తరువాయి)

పైప్‌లైన్లను భూగర్భంలో వేస్తారు. సాధారణ ఏసీల కంటే భిన్నమైన 'కూలింగ్' సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తారు. ఈ విధానంలో 40 శాతం వరకు ఇంధనం ఆదాతో పాటు వినియోగదారులకు ఖర్చు కూడా తగ్గుతుంది. ప్రతి ఇంటిలో మీటర్లు ఉంటాయి. మనం ఎంత సమయం ఏసీ వినియోగించుకున్నామో లెక్కించి.. దాని ప్రకారమే బిల్లు వసూలు చేస్తారు.

రాజధానిలో ఇలా..!

రాజధాని అమరావతిలో ఈ వ్యవస్థను మొదట పరిపాలన నగరంలోని సచివాలయం, శాసనసభ, హైకోర్టు వంటి ప్రభుత్వ భవనాలకే ఈ సదుపాయాన్ని కల్పించాలనుకున్నారు. ఇప్పుడు వాణిజ్య సముదాయాలు, నివాసగృహాలకు కూడా ఇచ్చేలా ప్రణాళికలు రూపొందిస్తున్నారు. మొత్తం 1350ఎకరాల్లో అభివృద్ధి చేస్తున్న పరిపాలన, న్యాయ నగరాలకు 40 వేల టన్నుల సామర్థ్యంగల రెండు యూనిట్లు అవసరమవుతాయని అంచనా. తబ్రీద్ సంస్థ తొలుత 20 వేల టన్నుల స్థాయిగల యూనిట్‌ను నెలకొల్పి దానిని 40 వేల టన్నుల సామర్థ్యానికి పెంచనుంది. భవిష్యత్తులో మరో 40 వేల టన్నుల సామర్థ్యంగల యూనిట్‌ను ఏర్పాటు చేయనుంది. ఆ సంస్థ ప్రభుత్వ ప్రైవేట్ భాగస్వామ్యంలో ప్రతి 500 ఎకరాలకు ఒక డీసీఎస్‌ను నెలకొల్పనుంది. సచివాలయం, విభాగాధిపతుల కార్యాలయాలు, శాసనసభ, హైకోర్టు భవనాలు, ఏపీ ఎన్‌ఆర్‌టీ సంస్థ నిర్మించే టవర్లతో పాటు, పరిపాలన, న్యాయ నగరాల్లో నిర్మించే ఇతర వాణిజ్య టవర్లు, నివాస భవనాలకు ఈ రెండు డిస్ట్రిక్ట్ కూలింగ్ వ్యవస్థల నుంచి 'చల్లని గాలి'ని సరఫరా చేస్తారు. సీఆర్‌డీఏ నిర్మిస్తున్న హ్యాపీనెస్ట్-1, హ్యాపీనెస్ట్-2 ప్రాజెక్టులకూ ఇదే విధానంలో ఏసీ సదుపాయాన్ని కల్పిస్తారు. రాజధానిలో అభివృద్ధి చేయనున్న మూడు ప్రధాన వాణిజ్య ప్రాంతాలను సిటీ సెంటర్లుగా పిలుస్తున్నారు. వీటిని ఆధారంగా చేసుకుని మరో మూడు, నాలుగు డీసీఎస్‌లను ఏర్పాటు చేయనున్నట్టు సీఆర్‌డీఏ కమిషనర్ చెరుకూరి శ్రీధర్ తెలిపారు. తబ్రీద్ సంస్థ యూఏఈ, దుబాయిల్లో 77 డీసీఎస్‌లు నిర్వహిస్తోందన్నారు. అవసరమైన భూమిని సీఆర్‌డీఏ కేటాయించిందని, పెట్టుబడి వ్యయాన్ని నెలవారీ ఛార్జీలతో పాటు ఆ సంస్థ వసూలు చేసుకుంటుందని వివరించారు. సాధారణంగా మనకు ఏసీల వినియోగానికి 10యూనిట్ల విద్యుత్ అవసరమైన చోట... డీసీఎస్ విధానంలో 6 యూనిట్లే సరిపోతాయని, ఆ మేరకు వినియోగదారులకు డబ్బు ఆదా అవుతుందని ఆయన పేర్కొన్నారు.

'వేయికాళ్ల మండపం పునర్నిర్మాణానికి ఆదేశించండి'

ఈనాడు, అమరావతి: శ్రీవారి ఆలయం ఎదుట వేయికాళ్ల మండపాన్ని పునర్నిర్మాణం చేసేలా రాష్ట్ర దేవాదాయశాఖ కార్యదర్శి, తితిదే ఈవోను ఆదేశించాలని అభ్యర్థిస్తూ వైకాపా ఎమ్మెల్యే రోజా హైకోర్టులో ప్రజాహిత వ్యాజ్యం దాఖలు చేశారు. ఈ వ్యాజ్యంపై విచారణ వారం రోజులకు వాయిదా పడింది. హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సి.ప్రవీణ్‌కుమార్, జస్టిస్ ఎం.సత్యనారాయణమూర్తితో కూడిన ధర్మాసనం బుధవారం ఈ ఆదేశాలు జారీ చేసింది.

సీమలో హైకోర్టు బెంచ్ ఏర్పాటుపై మీ వైఖరేంటి?

- రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరిన ఉన్నత న్యాయస్థానం ఆదేశం

ఈనాడు, అమరావతి: రాయలసీమ ప్రాంతంలో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేయాలంటూ దాఖలైన వ్యాజ్యంపై ప్రభుత్వ వైఖరి ఏమిటో తెలియజేయాలని... రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, న్యాయశాఖ ముఖ్య కార్యదర్శులకు హైకోర్టు ఆదేశించింది. ప్రభుత్వ అభిప్రాయంతో ప్రమాణపత్రం సమర్పించాలని పేర్కొంది. తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిజస్టిస్ సి.ప్రవీణ్‌కుమార్, జస్టిస్ ఎం.సత్యనారాయణమూర్తితో కూడిన ధర్మాసనం బుధవారం ఈ మేరకు ఆదేశాలు జారీచేసింది. విచారణను ఫిబ్రవరి 13కు వాయిదా వేసింది.

సాంకేతిక లోపంతో నిలిచిపోయిన విమానం

రేణిగుంట, న్యూస్‌టుడే: రేణిగుంట విమానాశ్రయంలో ఇండిగో విమానం సాంకేతిక లోపంతో నిలిచిపోయింది. ప్రయాణికుల కథనం మేరకు బెంగళూరు నుంచి రేణిగుంట మీదుగా హైదరాబాద్‌కు వెళ్లే ఈ విమానం రోజు రాత్రి 8.30 గంటలకు ఇక్కడికి చేరుకోవాల్సి ఉంది. అయితే బుధవారం గంట ఆలస్యంగా రాత్రి 9.30 గంటలకు చేరుకుంది. రాత్రి 10.30 గంటలకు ఈ విమానం ప్రయాణికులను ఎక్కించుకున్నాక హైదరాబాద్‌కు బయలుదేరేందుకు సిద్ధమైంది. రన్‌వే మీదకు వెళ్లాక ఇంజిన్‌లో సాంకేతిక లోపం ఏర్పడడంతో పైలెట్ విమానాన్ని నిలిపి ప్రయాణికులను దించారు. మరో విమానాన్ని చెన్నై నుంచి తీసుకుని వస్తామని సిబ్బంది చెప్పారని.. తమకు తాగడానికి నీరు కూడా ఇవ్వలేదని, పలువురు జ్వరంతో బాధపడుతున్నారని ప్రయాణికులు వాపోయారు. అర్ధరాత్రి గడిచినా ఎటువంటి సౌకర్యాలు కల్పించలేదన్నారు.

'అర్చకుల విధివిధానాలపై జీవో 76పై త్వరలో నిర్ణయం'

ఈనాడు, అమరావతి: అర్చకుల విధివిధానాలపై గతంలో వెలువరించిన జీవో 76కు సంబంధించి త్వరలోనే నివేదిక సమర్పిస్తామని రాష్ట్ర ప్రభుత్వం నియమించిన కమిటీ వెల్లడించింది. అనంతరం దానిపై సర్కారు నిర్ణయం తీసుకుంటుందని తెలిపింది. అర్చకుల విధివిధానాలు ఖరారు చేస్తూ జీవో 76కు సంబంధించిన ప్రాథమిక నోటిఫికేషన్‌ను గతంలోనే ప్రభుత్వం జారీ చేసింది. కొందరు అభ్యంతరాలు వ్యక్తం చేయడంతో తుది నోటిఫికేషన్ విడుదల కాలేదు. జీవో 76 అంశాన్ని పరిష్కరించేందుకు విశ్రాంత ఐఏఎస్ అధికారి బాలసుబ్రహ్మణ్యం అధ్యక్షతన ముగ్గురు సభ్యులతో ఏర్పాటైన కమిటీ బుధవారం గొల్లపూడిలోని దేవదాయశాఖ కార్యాలయంలో నిర్వహించిన సమావేశానికి అర్చక సంఘాల ప్రతినిధులను ఆహ్వానించి, సమస్యలపై పరిష్కారానికి కృషిచేస్తామంది.

(11వ పేజీ తరువాయి)

			0.05	పట్టా మెట్ట	సింగంరెడ్డి మస్తానమ్మ భర్త రోసిరెడ్డి	సింగంరెడ్డి మస్తానమ్మ భర్త రోసిరెడ్డి	326	513	192	321/1	బీడు వేప-1
			0.13	పట్టా మెట్ట	యనమల సీతమ్మ భర్త ఒక్కేయ్య	యనమల సీతమ్మ భర్త ఒక్కేయ్య	326	513	192	321/1	బీడు, వేప-1
			0.34	పట్టా మెట్ట	అన్నవరపు రమణయ్య తండ్రి పెద్దిరెడ్డి అలియాస్ బక్కయ్య	అన్నవరపు రమణయ్య తండ్రి పెద్దిరెడ్డి అలియాస్ బక్కయ్య	326	513	192	321/1	బీడు, వేప-1
			0.33	పట్టా మెట్ట	అన్నవరపు శ్రీనివాసులు తండ్రి పెద్దిరెడ్డి అలియాస్ బక్కయ్య	అన్నవరపు శ్రీనివాసులు తండ్రి పెద్దిరెడ్డి అలియాస్ బక్కయ్య	326	513	192	321/1	బీడు వేప-1
			0.23	పట్టా మెట్ట	కానాల వెంకటయ్య తండ్రి వెంకట సుబ్బయ్య	కానాల వెంకటయ్య తండ్రి వెంకట సుబ్బయ్య మరియు ఇతరులు	326	513	192	321/1	బావి (సమాన భాగాలు)
49	322-1బి2	3.62	3.62	పట్టా మెట్ట	కండ్రెడ్డి నాగమ్మ భర్త ఓబయ్య	కండ్రెడ్డి నాగమ్మ భర్త ఓబయ్య	323/1	634, 319	321/2	334	సాగు భూమి నిమ్మ
50	326-2బి,	1.46	0.49	పట్టా మెట్ట	కానాల వెంకటయ్య తండ్రి వెంకట సుబ్బయ్య	కానాల వెంకటయ్య తండ్రి వెంకట సుబ్బయ్య	630	321/1	324	628	బీడు
			0.49	పట్టా మెట్ట	కానాల మునెయ్య తండ్రి వెంకట సుబ్బయ్య	కానాల మునెయ్య తండ్రి వెంకట సుబ్బయ్య	630	321/1	324	628	బీడు
			0.48	పట్టా మెట్ట	కానాల నాగిరెడ్డి తండ్రి వెంకట సుబ్బయ్య	కానాల నాగిరెడ్డి తండ్రి వెంకట సుబ్బయ్య	630	321/1	324	628	బీడు
51	515-1	2.38	2.38	పట్టా మెట్ట	బీర్నేడి శ్రీనివాసులు తండ్రి నరసయ్య	బీర్నేడి శ్రీనివాసులు తండ్రి నరసయ్య	514, 513	195	184-1	316	బీడు వేప-1
52.	515-2	1.86	0.99	పట్టా మెట్ట	సగిలి కృష్ణారెడ్డి తండ్రి సుబ్బారెడ్డి	సగిలి కృష్ణారెడ్డి తండ్రి సుబ్బారెడ్డి	514, 513	195	184-1	316	బీడు
			0.87	పట్టా మెట్ట	బత్తల నాగయ్య తండ్రి సుబ్బయ్య	బత్తల నాగయ్య తండ్రి సుబ్బయ్య	514, 513	195	184-1	316	బీడు
53	515-3	2.50	0.63	పట్టా మెట్ట	బొప్పరాజు కృష్ణయ్య తండ్రి వెంగయ్య	బొప్పరాజు కృష్ణయ్య తండ్రి వెంగయ్య	514, 513	195	184-1	316	బీడు
			0.62	పట్టా మెట్ట	బొప్పరాజు రమణయ్య తండ్రి చిన్నవెంకటయ్య	బొప్పరాజు రమణయ్య తండ్రి చిన్నవెంకటయ్య	514, 513	195	184-1	316	బీడు
			0.63	పట్టా మెట్ట	బొప్పరాజు చిన్నక్క భర్త రమణయ్య	బొప్పరాజు చిన్నక్క భర్త రమణయ్య	514, 513	195	184-1	316	బీడు
			0.62	పట్టా మెట్ట	బొప్పరాజు వెంగమ్మ భర్త వెంకటయ్య	బొప్పరాజు వెంగమ్మ భర్త వెంకటయ్య	514, 513	195	184-1	316	బీడు
54	515-4	2.59	2.59	పట్టా మెట్ట	బత్తల నాగయ్య తండ్రి సుబ్బయ్య	బత్తల నాగయ్య తండ్రి సుబ్బయ్య	514, 513	195	184-1	316	సాగుభూమి వేప-1, బోరు-1
55	515-5	2.38	0.59	పట్టా మెట్ట	బొప్పరాజు కృష్ణయ్య తండ్రి వెంగయ్య	బొప్పరాజు కృష్ణయ్య తండ్రి వెంగయ్య	514, 513	195	184-1	316	బీడు
			0.60	పట్టా మెట్ట	బొప్పరాజు రమణయ్య తండ్రి చిన్నవెంకటయ్య	బొప్పరాజు రమణయ్య తండ్రి చిన్నవెంకటయ్య	514, 513	195	184-1	316	బీడు
			0.60	పట్టా మెట్ట	బొప్పరాజు చిన్నక్క భర్త రమణయ్య	బొప్పరాజు చిన్నక్క భర్త రమణయ్య	514, 513	195	184-1	316	బీడు
			0.59	పట్టా మెట్ట	బొప్పరాజు వెంగమ్మ భర్త వెంకటయ్య	బొప్పరాజు వెంగమ్మ భర్త వెంకటయ్య	514, 513	195	184-1	316	బీడు
	మొత్తం	135.27	135.27								

సం/- శ్రీమతి సదా భార్గవి ఎం.ఏ.,
ప్రత్యేక కలెక్టరు, తెలుగుగంగ ప్రాజెక్టు, నెల్లూరు

ఎకరాకు 2,500

(మొదటి పేజీ తరువాయి)

ఈ మొత్తాన్ని అసలు రైతులు(భూయజమానులు), కౌలు రైతులకు ఎలా పంచాలన్న అంశంపై సర్కారు తుది కసరత్తు చేస్తోంది. అసలు రైతులకు, కౌలు రైతులకు మధ్య స్పర్థలూ తలెత్తకుండా, సామరస్యంగా కౌలు రైతుల గుర్తింపు ప్రక్రియ చేపట్టాలని భావిస్తోంది. అసలు రైతులే సాగుచేస్తున్న చోట ఎకరానికి రూ.2,500 చొప్పున వారికే చెల్లిస్తారు. కౌలు రైతులున్న చోట.. 50:50 లేదా 60:40 నిష్పత్తిలో ఇద్దరికీ పంచాలని భావిస్తోంది. 'అన్నదాతా సుఖీభవ' పథకాన్ని వచ్చే ఖరీఫ్ నుంచి అమలుచేయాలని మొదట భావించినా.. కష్టాల్లో ఉన్న రైతుల్ని వెంటనే ఆదుకోవాలన్న ఉద్దేశంతో ఎకరానికి రూ.2,500 చొప్పున ఇప్పుడే ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించినట్టు అధికార వర్గాల సమాచారం. ఈ పథకాన్ని వచ్చే ఖరీఫ్ నుంచి ప్రభుత్వం పూర్తిస్థాయిలో అమలు చేయనుంది. అప్పుడు ప్రతి సీజన్‌లో ఎకరానికి రూ.5,000 చొప్పున ఏడాదికి ఎకరానికి రూ.10వేలు ఆర్థికసాయం అందజేయాలన్నది ప్రతిపాదన. ఆ లెక్కన 2కోట్ల ఎకరాలకు ఏటా రూ.20వేల కోట్లు అందజేయాల్సి ఉంటుంది. పథకం వల్ల రాష్ట్రంలోని 96 లక్షలకుపైగా ఉన్న రైతులు, కౌలు రైతులకు మేలు జరగనుంది.

ఎగ్జిబిషన్‌లో భారీ అగ్ని ప్రమాదం

- 300కు పైగా స్టాళ్లు అగ్నికి ఆహుతి
- రూ.40 కోట్ల వరకు ఆస్తి నష్టం...

ఈనాడు, హైదరాబాద్: నెల రోజులుగా సందడిగా జరుగుతున్న హైదరాబాద్‌లోని నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలోని నుమాయిష్‌లో బుధవారం రాత్రి భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. తొలుత ఒక స్టాల్లో చిన్నగా మొదలైన మంటలు ఇతర దుకాణాలకూ క్షణాల్లో పాకాయి. సుమారు 300కు పైగా స్టాళ్లు దగ్ధమయ్యాయి. రూ. 40 కోట్ల ఆస్థి నష్టం జరిగినట్లు అంచనా. ఈ ప్రమాదంలో ఎటువంటి ప్రాణ నష్టం జరగలేదు. దుకాణాలు పక్కపక్కనే ఆనుకుని ఉండటం కూడా మంటలు త్వరత్వరగా విస్తరించటానికి కారణమయ్యింది. అగ్నిమాపక శకటాలు వచ్చేలోపే సుమారు వంద దుకాణాలకు నిప్పంటుకుంది. కొన్ని అప్పటికే పూర్తిగా ఆహుతయ్యాయి. ప్రాథమిక సమాచారం మేరకు రాత్రి 8.30గంటల సమయంలో పారిశ్రామిక ప్రదర్శనలోని మహేశ్ బ్యాంక్ స్టాల్‌లో విద్యుదాఘాతం సంభవించి మంటలు రేగాయి.



హైదరాబాద్‌లోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో దగ్ధమవుతున్న దుకాణాల్లో మంటలను ఆర్పుతున్న భద్రతా సిబ్బంది

వాటిని ఆర్పేసే లోపే ఆంధ్రాబ్యాంక్ స్టాల్‌కు వ్యాపించాయి. ఆంధ్రాబ్యాంక్ సహాయ మేనేజర్ మూర్తి మంటలు ఆర్పేందుకు యత్నించారు. పోలీసులకు, అగ్నిమాపక శాఖ అధికారులకు ఫోన్ చేశారు. మధ్య మండలం డీసీపీ విశ్వ ప్రసాద్ సంఘటనా స్థలానికి చేరుకొని ట్రాఫిక్, పోలీస్ సిబ్బంది సహాయంతో ఎగ్జిబిషన్‌లో ఉన్న వారిని బయటకు రప్పించారు. ప్రమాదం జరిగినప్పుడు నుమాయిష్‌లో సుమారు 40వేల మంది సందర్శకులున్నారని పోలీసుల అంచనా.

ఒకవైపు మంటలు వ్యాపించకుండా అడ్డుకుంటూనే సందర్శకులను సురక్షితంగా బయటకు పంపించటానికి పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది, జీహెచ్ఎంసీ విపత్తు నివారణ బృందం తీవ్రంగా శ్రమించారు. రాత్రి 11.30 గంటల సమయంలో మంటలు పూర్తిగా అదుపులోకి వచ్చాయి. మరోవైపు నుమాయిష్ నుంచి బయటకు వచ్చిన వారు గమ్యస్థానాలకు చేరుకునేందుకు ఆర్టీసీ 84 ప్రత్యేక బస్సులు నడిపింది. మెట్రోరైల్‌లో ఉచితంగా ప్రయాణించవచ్చని మెట్రోరైల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి ప్రకటించారు. అగ్నిప్రమాదానికి మహేశ్‌బ్యాంకు స్టాల్‌లో చోటు చేసుకున్న విద్యుదాఘాతం కారణమని తొలుత భావించినా.. ప్రాథమిక విచారణ తర్వాత ప్రమాదానికి అక్కడి సిబ్బంది మానవ తప్పిదం వల్లేనని తెలిసిందని మేయర్ బొంతు రామ్మోహన్ తెలిపారు.

కియాపై భాజపావి కట్టుకథలు

- రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు కుటుంబరావు

ఈనాడు డిజిటల్, అమరావతి: ఆంధ్రప్రదేశ్‌కు కియా పరిశ్రమ రావడం, అత్యంత వేగంగా తొలి కారు ఉత్పత్తి కావడాన్ని భాజపా నేతలు తట్టుకోలేకపోతున్నారని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు కుటుంబరావు విమర్శించారు. ప్రధాని మోదీ వల్లే రాష్ట్రానికి కియా పరిశ్రమ వచ్చినట్లు అసత్య ప్రచారాలు చేస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వ విజయాన్ని తమ ఖాతాలో వేసుకునేందుకు సామాజిక మాధ్యమాల్లో కట్టుకథలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. బుధవారం కుటుంబరావు సచివాలయంలో విలేకరులతో మాట్లాడారు. "ఫారెన్ కరప్ట్ ప్రాక్టీసెస్ చట్టానికి అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం కియా సంస్థతో ఒప్పందం కుదుర్చుకుంది. దీని ప్రకారం అమెరికా కేంద్రంగా ఇతర దేశాల్లో వ్యాపార కార్యకలాపాలు నిర్వహించే సంస్థల నుంచి ఆయా దేశాల్లోని అధికారులు, ప్రజాప్రతినిధులు లంచం అడిగితే ఎఫ్‌సీపీ చట్టం ప్రకారం అక్కడి కోర్టుల్లో విచారించొచ్చు. దీనికి కట్టుబడే రాష్ట్ర ప్రభుత్వం కియాతో ఒప్పందం కుదుర్చుకుంది. ఇలా జరగడం దేశంలోనే తొలిసారి. అలాంటప్పుడు అవినీతి ఎలా జరుగుతుంది? తెదేపా సాధించిన విజయాన్ని భాజపా నేతలు దొడ్డిదారిన తమ ఖాతాలో వేసుకునేందుకే ఇలాంటి కుట్రలు చేస్తున్నారు" అని దుయ్యబట్టారు. "ప్రధాని మోదీ దక్షిణ కొరియా పర్యటనకు వెళ్లినపుడు కియాతో ఒప్పందం కుదుర్చుకున్నట్లు అసత్య ప్రచారం చేస్తున్నారు. రాష్ట్ర అధికారులు, ఒక మంత్రి కియా ప్రతినిధుల నుంచి లంచం అడిగినట్లు.. ప్రధాని, ముఖ్యమంత్రి కార్యాలయానికి దీనిపై ఫిర్యాదులు అందినట్లు.. విషయాన్ని తెలుసుకున్న సీఎం చంద్రబాబు మరోసారి కొరియా వెళ్లి కియా సంస్థ ప్రతినిధులతో మాట్లాడి ఒప్పించినట్లు ప్రచారం చేయడం విడ్డూరంగా ఉంది. భాజపా నేతలు కనీస అవగాహన లేకుండా మాట్లాడుతున్నారు" అని విమర్శించారు.

ఆస్తుల దుర్వినియోగంపై ఆధారాలు చూపండి: కుటుంబరావు

మంత్రిమండలి సమావేశంలో అగ్రిగోల్డ్ వ్యవహారానికి సంబంధించి కొత్త నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉందని కుటుంబరావు తెలిపారు. తెదేపా నాయకులు, ప్రభుత్వ అధికారులు ఎవరైనా అగ్రిగోల్డ్ ఆస్తులను దుర్వినియోగం చేస్తున్నట్లు ఆధారాలుంటే న్యాయస్థానంలో సమర్పించాలని వైకాపా నేతలకు సవాల్ విసిరారు.

మోదీ వల్లే రాష్ట్రానికి కియా

ముఖ్యమంత్రిది అసత్యప్రచారం: కన్నా


ఈనాడు, అమరావతి: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రోత్సాహంతోనే రాష్ట్రానికి కియా కార్ల పరిశ్రమ వచ్చిందని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు కన్నా లక్ష్మీనారాయణ వెల్లడించారు. నగరంలో బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. అనంతపురంలో కియా పరిశ్రమ తనవల్లనే వచ్చిందని సీఎం చంద్రబాబు అసత్య ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. మోదీ దక్షిణ కొరియా పర్యటన సమయంలో కియా యాజమాన్యంతో చర్చించి మేకిన్ ఇండియాలో భాగంగా ఆ సంస్థను రాష్ట్రానికి తీసుకువచ్చారని తెలిపారు. ప్యాకేజీకి ఒప్పుకోవడం వల్ల కియా పరిశ్రమ రాష్ట్రానికి వచ్చిందని మంత్రి లోకేశ్ కూడా చెప్పారని కన్నా గుర్తుచేశారు. రాష్ట్రానికి తన శాఖ ద్వారా రూ.3 లక్షల కోట్లు ఇచ్చామని దీనిపై చర్చకు సిద్ధమని కేంద్ర మంత్రి గడ్కరీ చెప్పినప్పటికీ ఇంతవరకు సీఎం స్పందించలేదని కన్నా ఆక్షేపించారు. పార్టీ జాతీయ అధికార ప్రతినిధి, రాజ్యసభ సభ్యులు జీవీఎల్ నరసింహారావు మాట్లాడుతూ కేంద్ర సహకారం, చొరవ, ప్రమేయంతో రాష్ట్రానికి వచ్చిన ప్రాజెక్టులను రాష్ట్ర ప్రభుత్వం తన ఖాతాల్లో చూపిస్తోందని ఆరోపించారు. కేంద్రం మంగళవారం ప్రకటించిన రూ.900 కోట్ల కరవు సహాయ నిధిని దారిమళ్లిస్తే ఊరుకునేది లేదన్నారు.

చాంపియన్స్



పేస్ లేకపోయినా ఫర్వాలేదు

కోల్‌కతా: ఇటలీతో జరిగే డేవిస్‌కప్ క్వాలిఫయింగ్ పోరులో అపార అనుభవజ్ఞుడు లియాండర్ పేస్ లేకపోయినా జట్టుకు నష్టమేమి వాటిల్లదని కెప్టెన్ మహేశ్ భూపతి అన్నాడు. శుక్రవారం నుంచి కోల్‌కతా వేదికగా ఈ పోరు జరగనున్న నేపథ్యంలో భారత డేవిస్‌కప్ చరిత్రలో విజయవంతమైన ఆటగాడైన పేస్ అతని సొంతగడ్డపై ఆడకపోవడం జట్టుకు నష్టం కాదా అన్న ప్రశ్నకు భూపతి 'లేదు' అని సమాధానం చెప్పాడు. రామ్‌కుమార్ రామ్‌నాథన్, ప్రజ్నేశ్ గుణేశ్వరన్ రూపంలో కుడి, ఎడమ చేతి వాటం ఆటగాళ్లుండడం భారత్‌కు మేలు చేసే అంశమని అతను పేర్కొన్నాడు. ''క్రికెట్లో ఎడమ, కుడి చేతి వాటం మేళవింపును బరిలో దించుతారు. అలాగే నేను కూడా ఇదే సూత్రాన్ని అనుసరిస్తాను. ప్రజ్నేశ్‌కు బలమైన సర్వీస్, ఫోర్ హ్యాండ్ ఉంది. అందులోనూ అతనిది ఎడమచేతి వాటం. ఇది మాకు అనుకూలించే అంశం'' అని భూపతి చెప్పాడు.



15 ఏళ్ల తర్వాత.. పాకిస్థాన్‌కు విండీస్

కరాచి: వెస్టిండీస్ మహిళల క్రికెట్ జట్టు పాకిస్థాన్‌లో అడుగుపెట్టింది. మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్ కోసం బుధవారం ఆ దేశానికి చేరుకుంది. పదిహేనేళ్ల తర్వాత పాకిస్థాన్‌లో అడుగుపెట్టిన తొలి ఆసియాయేతర మహిళల జట్టు ఇదే. విండీస్ రాకతో తిరిగి పాకిస్థాన్‌లో అంతర్జాతీయ క్రికెట్ మ్యాచ్‌ల నిర్వహణకు మార్గం సుగమమయ్యే అవకాశం ఉంది. కరీబియన్ జట్టుకు పాకిస్థాన్ క్రికెట్ బోర్డు భారీ భద్రత ఏర్పాటు చేసింది. ఎయిర్‌పోర్టు నుంచి ఆ జట్టు బుల్లెట్ ప్రూఫ్ బస్సులో హోటల్‌కు చేరే దారిలో దాదాపు 500 మంది పోలీసులు పహారా కాశారు. ఆ బస్సు వెళ్లే దారిలో ట్రాఫిక్‌ను తాత్కాలికంగా నిలిపేశారు. ''భద్రత విధానం ఉత్తమంగా ఉంది. రోడ్డుకు రెండు వైపులా భద్రతా సిబ్బంది కాపు కాయడం చూస్తుంటే మా గురించి వాళ్లు ఎంత జాగ్రత్త తీసుకుంటున్నారో తెలుస్తోంది. ఇక్కడికి రావడం నిజంగా ఆనందంగా ఉంది. ప్రస్తుత సిరీస్‌లో కేవలం టీ20 మ్యాచ్‌లు మాత్రమే ఆడనున్నాం. త్వరలో వన్డే సిరీస్ కూడా ఆడతాం. మిగతా జట్లు కూడా పాక్‌కు వచ్చి క్రికెట్ ఆడాలని కోరుకుంటున్నా'' అని విండీస్ కెప్టెన్ అగూలెరా తెలిపింది.



డికాక్ 83

దక్షిణాఫ్రికాదే వన్డే సిరీస్

కేప్‌టౌన్: పాకిస్థాన్‌తో ఐదు వన్డేల సిరీస్‌ను ఆతిథ్య దక్షిణాఫ్రికా 3-2తో గెలుచుకుంది. బుధవారం జరిగిన ఐదో వన్డేలో సఫారీ జట్టు 7 వికెట్ల తేడాతో పాక్‌ను ఓడించింది. మొదట ఫకార్ జమాన్ (70; 73 బంతుల్లో 10×4), ఇమాద్ వసీం (47 నాటౌట్; 31 బంతుల్లో 4×4, 2×6) సత్తా చాటడంతో పాకిస్థాన్ 8 వికెట్లకు 240 పరుగులు చేసింది. పిస్టోరియస్ (2/46), పెలుక్వాయో (2/42) ప్రత్యర్థిని కట్టడి చేశారు. డికాక్ (83; 58 బంతుల్లో 11×4, 3×6), డుప్లెసిస్ (50 నాటౌట్; 72 బంతుల్లో 3×4), వాండర్ డుసెన్ (50 నాటౌట్; 61 బంతుల్లో 3×6) రాణించడంతో లక్ష్యాన్ని దక్షిణాఫ్రికా 40 ఓవర్లలో 3 వికెట్లే కోల్పోయి ఛేదించింది. 39 పరుగులకే ఆమ్లా (14) వికెట్ పడినా.. డికాక్, హెండ్రిక్స్ (34)తో కలిసి ధాటిగా ఆడి జట్టును విజయం దిశగా నడిపించాడు. వీళ్లిద్దరూ ఔటైనా.. డుప్లెసిస్, డుసెన్ ఆఖరిదాకా నిలిచి దక్షిణాఫ్రికాను గెలిపించారు. టెస్టు సిరీస్‌ను కూడా సఫారీ జట్టే గెలిచిన సంగతి తెలిసిందే. మూడు టీ20ల సిరీస్‌లో తొలి మ్యాచ్ శుక్రవారం జరగనుంది.

199

రోహిత్ శర్మ ఇప్పటిదాకా ఆడిన వన్డేలు. గురువారం 200వ వన్డే ఆడబోతున్నాడు. భారత ఆటగాళ్లలో ఇప్పటిదాకా 14 మంది ఈ మైలురాయిని అందుకున్నారు.

వన్డేల్లో ఒక్కసారి డబుల్ సెంచరీ సాధించడమే అరుదైన విషయం. అలాంటిది ఆ ఘనత తను రెండుసార్లు అందుకున్న వీరుడు రోహిత్ శర్మ. ఇప్పుడు అతను వన్డేల్లో మరో డబుల్ సెంచరీ ముంగిట నిలిచాడు. గురువారం 'హిట్ మ్యాన్' తన 200వ వన్డే ఆడబోతున్నాడు. మూడో వన్డే తర్వాత కెప్టెన్ విరాట్ కోహ్లి విశ్రాంతి కోసం స్వదేశానికి వెళ్లిపోయిన నేపథ్యంలో జట్టు సారథ్య బాధ్యతలు కూడా అందుకుంటుండటంతో ఈ మ్యాచ్ రోహిత్‌కు మరింత ప్రత్యేకం. ఈ సిరీస్‌తోనే టీమ్‌ఇండియాలోకి వచ్చిన యువ ఆటగాడు శుభ్‌మన్ గిల్ నాలుగో వన్డేలో అయినా అరంగేట్రం చేస్తాడా లేదా అన్నది ఆసక్తికరం. ఇప్పటికే సిరీస్ సొంతమైన నేపథ్యంలో రెట్టించిన ఉత్సాహంతో ఈ మ్యాచ్‌లో బరిలోకి దిగుతోంది టీమ్‌ఇండియా.

డబుల్ వీరుడి ధమాకా




ఉ. 7.30 నుంచి స్టార్ స్పోర్ట్స్‌లో

- 200వ వన్డేకు రోహిత్ సిద్ధం
- కోహ్లి గైర్హాజరీలో కెప్టెన్‌గా బరిలోకి
- శుభ్‌మన్ అరంగేట్రంపై ఉత్కంఠ
- కివీస్‌తో నాలుగో వన్డే నేడే

హామిల్టన్

న్యూజిలాండ్‌పై హ్యాట్రిక్ విజయాలతో మరో రెండు మ్యాచ్‌లు మిగిలుండగానే వన్డే సిరీస్‌ను సొంతం చేసుకున్న టీమ్‌ఇండియా.. నాలుగో వన్డేకు సిద్ధమైంది. హామిల్టన్‌లో గురువారమే ఈ మ్యాచ్. సిరీస్ ఫలితంపై ఉత్కంఠ ఏమీ లేకపోవడంతో ఈ మ్యాచ్‌లో భారత్ మరింత స్వేచ్ఛగా ఆడే అవకాశముంది. 200వ వన్డే ఆడనున్న తాత్కాలిక కెప్టెన్ రోహిత్ శర్మ మీదే అందరి దృష్టి నిలిచి ఉంది. డబుల్ సెంచరీల స్పెషలిస్టు అయిన రోహిత్ నుంచి అభిమానులు మరో ద్విశతకం కోరుకుంటున్నారు. అతను చక్కటి ఫామ్‌లో కూడా ఉన్నాడు. ఎలాంటి ఒత్తిడి లేకుండా బరిలోకి దిగుతున్న రోహిత్.. చెలరేగుతాడన్నది అభిమానుల ఆశ.



శుభ్‌మన్

గిల్ ఆడతాడా లేదా?

రోహిత్ తర్వాత ఈ మ్యాచ్ ముంగిట నానుతున్న పేరు శుభ్‌మన్ గిల్‌దే. ఈ సిరీస్‌తోనే తొలిసారి అతను భారత జట్టులోకి వచ్చాడు. ఐతే ప్రపంచకప్ సన్నాహాల్లో భాగంగా ఆ టోర్నీలో ఆడే అవకాశమున్న ఆటగాళ్లకు ఎక్కువ అవకాశాలు ఇవ్వాలన్న ఉద్దేశంతో తొలి మూడు వన్డేల్లో గిల్‌కు అవకాశం ఇవ్వలేదు. ఐతే ఇప్పుడు కోహ్లి దూరం కావడంతో ఆ స్థానంలో గిల్‌ను ఆడించేందుకు ఆస్కారముంది. కానీ గిల్ ప్రపంచకప్ ప్రణాళికల్లో ఉన్నాడా అన్నది సందేహమే. ఈ నేపథ్యంలో అతడికి టీ20ల్లో అవకాశమిచ్చి.. చివరి రెండు వన్డేల్లో కూడా రెగ్యులర్ ఆటగాళ్లనే ఆడించాలన్న చర్చా జట్టు యాజమాన్యంలో నడుస్తున్నట్లు తెలుస్తోంది. గిల్ వద్దనుకుంటే.. కోహ్లి ఖాళీ చేసిన మూడో స్థానంలో రాయుడు ఆడతాడు. నాలుగో స్థానంలో ధోని వస్తాడు. దినేశ్ కార్తీక్, కేదార్ జాదవ్ తర్వాతి స్థానాల్లో కొనసాగుతారు. తొడ కండరాలు పట్టేయడంతో గత మ్యాచ్‌కు దూరమైన ధోని ఈ మ్యాచ్‌లో ఆడతాడో లేదో తెలియట్లేదు. అతను ఆడకుంటే గిల్ జట్టులో ఉంటాడు. ధోని ఉన్నా గిల్‌ను ఆడించాలనుకుంటే.. కార్తీక్‌ను పక్కన పెట్టాలి. మరి రోహిత్, రవిశాస్త్రి ఏం చేస్తారో చూడాలి. ప్రదర్శన పరంగా భారత్‌కు సమస్యలేమీ లేవు. బ్యాట్స్‌మెన్, బౌలర్లు సమష్టిగా సత్తా చాటుతున్నారు. ఆటగాళ్లు ఇదే ప్రదర్శనను కొనసాగించాలని భారత్ ఆశిస్తోంది.

కివీస్.. పరువు కోసం

మరోవైపు చక్కటి ఫామ్‌తో వన్డే సిరీస్‌లోకి అడుగుపెట్టి తొలి మూడు మ్యాచ్‌ల్లోనూ చిత్తుగా ఓడిన కివీస్.. అంతర్మథనంలో పడింది. ఉన్నట్లుండి ఇలా ప్రదర్శన పడిపోవడం ఆ జట్టుకు మింగుడు పడటం లేదు. మొన్నటిదాకా వన్డే ప్రపంచకప్ ఫేవరెట్లలో ఒకటిలా కనిపించిన కివీస్.. భారత్ ధాటికి సాధారణ జట్టులా మారిపోయింది. చివరి రెండు మ్యాచ్‌ల్లో అయినా గెలిచి పరువు నిలుపుకోవాలని ఆ జట్టు భావిస్తోంది. సీనియర్లు విలియమ్సన్, రాస్ టేలర్ ఒక్కో మ్యాచ్‌లో రాణించారు కానీ.. నిలకడగా ఆడలేదు. ఓపెనర్లు గప్తిల్, మన్రోల వైఫల్యం ఆ జట్టుకు పెద్ద సమస్యగా మారింది. నాలుగో వన్డేలో సర్వ శక్తులూ కూడగట్టుకుని సమష్టి ప్రదర్శన చేయాలని కివీస్ కోరుకుంటోంది. బ్యాటింగ్, బౌలింగ్ రెండింట్లోనూ ఆ జట్టు ఎంతో మెరుగు పడాల్సి ఉంది. మరి గురువారం అయినా ఆతిథ్య జట్టు ప్రదర్శన మారుతుందేమో చూడాలి.





క్యాచ్.. తెరవెనక కథ!

హామిల్టన్: ఆటగాళ్ల ముందు తెర ఉంటుంది. దాని వెనకనుంచి వేగంగా బంతులు దూసుకొస్తాయి... ఏ వైపు నుంచో తెలీదు. కానీ అందుకోవాల్సిందే! వివిధ రకాల బరువైన బంతులతో ప్రయోగాలు.. యంత్రాల ద్వారా శిక్షణ.. ఇదీ టీమ్‌ఇండియా ఆటగాళ్లు క్యాచ్‌లు పట్టేందుకు చేస్తున్న సాధన. గత కొంతకాలంగా టీమ్‌ఇండియా ఆటగాళ్లు క్యాచ్‌లు పట్టే విషయంలో ఎంతో మెరుగయ్యారు. వివిధ రకాల పద్ధతుల ద్వారా సాధన చేయడమే దానికి కారణమని అంటున్నాడు టీమ్‌ఇండియా ఫీల్డింగ్ కోచ్ ఆర్.శ్రీధర్. తెరవెనక నుంచి బంతులు వేసే పద్ధతిని ఎక్కువగా ఇంగ్లాండ్‌లో టెస్టు సిరీస్ కోసం వాడామని, ఆస్ట్రేలియాలో సిమ్యులేషన్ యంత్రం ద్వారా స్లిప్‌లో క్యాచ్‌లు పట్టే విషయంలో మెరుగయ్యామని అతను చెప్పాడు. ''తెరవెనక ఓ యంత్రం ఉంటుంది. అది బంతులను వేగంగా పంపిస్తుంది. ఆటగాళ్లకు బంతి ఏ దిశ నుంచి, ఎప్పుడు వస్తుందో తెలీదు. ఈ పద్ధతి ద్వారా త్వరగా స్పందించే గుణం ఆటగాళ్లలో మెరుగవుతోంది. ముఖ్యంగా ఇంగ్లాండ్‌లో టెస్టు సిరీస్ కోసం ఈ విధానాన్ని అనుసరించాం. టీమ్‌మేట్ అనే పిలిచే యంత్రం ద్వారా స్లిప్‌లో క్యాచ్‌లు పట్టడం సాధన చేశాం. ఆస్ట్రేలియాతో సిరీస్‌లో ఈ విధానం ఎంతో మేలు చేసింది. కోహ్లి కొన్ని అద్భుత క్యాచ్‌లు అందుకున్నాడు. న్యూజిలాండ్‌లో గాలి తీవ్రత ఎక్కువగా ఉంటుంది. కాబట్టి వివిధ బరువులున్న బంతులతో క్యాచ్‌లు పట్టడం సాధన చేస్తున్నాం'' అని శ్రీధర్ తెలిపాడు. ఐపీఎల్ సమయంలో కూడా టీమ్‌ఇండియా ఆటగాళ్ల ఫీల్డింగ్ ప్రమాణాలను ఎప్పటికప్పుడూ పర్యవేక్షిస్తూనే ఉన్నామని వెల్లడించాడు. ''ఐపీఎల్ సమయంలో జాతీయ జట్టు ఆటగాళ్ల ఫీల్డింగ్ ప్రమాణాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూనే ఉన్నాం. ఆటగాళ్లు, సంబంధిత జట్ల ఫీల్డింగ్ కోచ్‌లతో మాట్లాడుతూనే ఉంటాం'' అని శ్రీధర్ పేర్కొన్నాడు. న్యూజిలాండ్‌తో మూడో వన్డేలో ఎడమవైపుకు దూకుతు పాండ్య కళ్లుచెదిరే క్యాచ్ అందుకున్న సంగతి తెలిసిందే. ''పాండ్య అద్భుత ఫీల్డర్. అతను క్యాచ్ అందుకున్న విధానం అద్భుతం. చాలా కష్టమైన క్యాచ్‌ను అతను సులభంగా అందుకున్నాడు. ఆల్‌రౌండర్‌గా సమతూకం తేవడమే కాకుండా అన్ని విధాలుగా అతను జట్టుకు ఉపయోగపడుతున్నాడు'' అని శ్రీధర్ తెలిపాడు.



పోలీసులు బెదిరిస్తేనే ఒప్పుకున్నా

దిల్లీ: 2013 స్పాట్ ఫిక్సింగ్ కేసుకు సంబంధించి పోలీసుల బెదిరింపుల వల్లే తాను తప్పు చేసినట్లు అంగీకరించాల్సి వచ్చిందని ఫాస్ట్‌బౌలర్ శ్రీశాంత్ సుప్రీం కోర్టుకు చెప్పాడు. నేరం అంగీకరించకుంటే తన కుటుంబ సభ్యుల్ని చిత్రవధకు గురి చేస్తామని పోలీసులు తనను బెదిరించినట్లు అతను ఆరోపించాడు. ఈ మేరకు శ్రీశాంత్ తరఫున న్యాయవాది సల్మాన్ ఖుర్షీద్ అతడి వాదనను కోర్టులో వినిపించాడు. తనను స్పాట్ ఫిక్సింగ్ కోసం బుకీలు సంప్రదించినప్పటికీ తాను ఫిక్సింగ్‌కు పాల్పడలేదని శ్రీశాంత్ చెప్పగా.. బుకీలు సంప్రదించిన విషయాన్ని బీసీసీఐకి ఎందుకు చెప్పలేదంటూ కోర్టు ప్రశ్నించింది. బుకీలతో జరిగిన సంభాషణ ప్రకారం ఫిక్సింగ్ జరిగినట్లు భావిస్తున్న మ్యాచ్‌లో శ్రీశాంత్ ఓవర్‌కు 14 పరుగులు ఇవ్వాల్సి ఉందని.. కానీ అతనిచ్చింది 13 పరుగులే (క్రీజులో గిల్‌క్రిస్ట్, షాన్ మార్ష్ లాంటి మెరుగైన బ్యాట్స్‌మెన్ క్రీజులో ఉన్నప్పటికీ) అని.. అలాంటపుడు అతను ఫిక్సింగ్‌కు పాల్పడినట్లు ఎలా భావిస్తారని ఖుర్షీద్ ప్రశ్నించాడు. బుకీలతో ఫిక్సింగ్ కోసం సంప్రదింపులు జరిపినట్లు భావించినా.. గరిష్ఠంగా ఐదేళ్లు మాత్రమే నిషేధం విధించాలని, కానీ శ్రీశాంత్‌పై జీవిత కాల నిషేధం విధించడం అన్యాయమని అతను వాదించాడు. ఐతే తనను బుకీలు సంప్రదించడంపై బీసీసీఐకి శ్రీశాంత్ సమాచారం ఇవ్వకపోవడాన్ని తప్పుబట్టి సుప్రీం కోర్టు.. ఈ మొత్తం వ్యవహారంలో అతడి ప్రవర్తన సరిగా లేదని వ్యాఖ్యానించింది. తనపై జీవిత కాల నిషేధం విధించడాన్ని సవాలు చేస్తూ శ్రీశాంత్ కోర్టులో పోరాడుతున్న సంగతి తెలిసిందే.

రెజ్లింగ్ లీగ్ ఫైనల్లో మళ్లీ ఆ రెండు జట్లే


గ్రేటర్ నోయిడా: ప్రో రెజ్లింగ్ లీగ్‌లో వరుసగా రెండో ఏడాది కూడా ఒకే ప్రత్యర్థులు తలపడబోతున్నాయి. నిరుడు ఫైనల్ ఆడిన హరియాణా హ్యామర్స్, పంజాబ్ రాయల్స్ జట్లే ఈసారి కూడా టైటిల్ కోసం అమీతుమీ తేల్చుకోబోతున్నాయి. లీగ్ నాలుగో సీజన్లో పంజాబ్ ఇప్పటికే తుది పోరుకు అర్హత సాధించగా.. తాజాగా హరియాణా సైతం ఫైనల్లో అడుగు పెటింది. బుధవారం రెండో సెమీఫైనల్లో హరియాణా 6-3తో దిల్లీ సుల్తాన్స్‌పై ఘనవిజయం సాధించి ముందంజ వేసింది. హరియాణా తరఫున రజనీష్, రవికుమార్, కిరణ్, అనస్తేషియా, అలెగ్జాండర్ విజయాలు సాధించారు. అంతకుముందు తొలి సెమీఫైనల్లో పంజాబ్ 5-4తో యూపీ దంగల్‌ను ఓడించింది.

అదే టీమ్‌ఇండియా ప్రత్యేకత

మొహిందర్ అమర్‌నాథ్

ఆస్ట్రేలియాలో టీమ్‌ఇండియా విజయం అద్భుతం! ఐతే న్యూజిలాండ్‌ను వారి దేశంలో ఓడించడం అంతకంటే గొప్ప ఘనత. ఎందుకంటే 2009 నుంచి కివీస్‌లో భారత్ జట్టు ఒక్క వన్డేలో కూడా గెలవలేదు. కెప్టెన్ కోహ్లి మరోసారి ముందుండి జట్టును నడిపించి సిరీస్ విజయాన్ని అందించాడు. మైదానంలో అతడి ఉత్సాహం, ఆడే తీరు మిగతా ఆటగాళ్ల విశ్వాసాన్ని పెంచుతోంది. ఏదైనా సాధించగలం, ఏ జట్టునైనా ఓడించగలమన్న నమ్మకం జట్టులోని కుర్రాళ్లలో కనిపిస్తోంది. సరైన మేళవింపే ఈ జట్టుకు అతిపెద్ద బలం. పరిస్థితులకు తగ్గట్టు.. ప్రత్యర్థి జట్టు బలాలకు అనుగుణంగా తుది జట్టును ఎంపిక చేసుకునే వనరులు ప్రస్తుత జట్టు సొంతం. ప్రస్తుతం ప్రపంచంలో మరే జట్టు ఇలా లేదు. కుల్‌దీప్, చాహల్ లాంటి బౌలర్లు మరెక్కడా కనిపించరు. వాళ్లు టీమ్‌ఇండియాకు అదనపు బలం. ఇప్పుడు టీమ్‌ఇండియా ఆడుతున్న తీరు చూస్తుంటే.. 1980, 90ల్లో వెస్టిండీస్ గుర్తొస్తోంది. అప్పుడు కరీబియన్ జట్టులా కోహ్లిసేన శాసిస్తోంది. మిగతా జట్లు టీమ్‌ఇండియాతో మ్యాచ్‌లంటేనే ఒత్తిడికి గురవుతున్నాయంటేనే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ప్రపంచకప్‌కు ముందు ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ సిరీస్‌లను సరైన సన్నాహకంగా భావించొచ్చు. కొంతమంది కుర్రాళ్లను పరీక్షించే అవకాశం సెలక్టర్లకు లభించింది. ప్రపంచకప్ జట్టు ఎంపిక వారికి తలనొప్పే. స్వదేశంలో ఆస్ట్రేలియాతో సిరీస్ ముగిశాక.. ప్రపంచకప్ ముందు రెండు నెలల విరామం ఉంటుంది. ఈ మధ్యలో ఆటగాళ్లు ఐపీఎల్ ఆడనున్నారు. ఐతే టీ20 లీగ్‌లో ప్రదర్శనను ప్రపంచకప్ ఎంపికకు పరిగణించకూడదు. మిగతా రెండు వన్డేల్లో కోహ్లి లేనప్పటికీ సిరీస్‌ను క్లీన్‌స్వీప్ చేసే సామర్థ్యం భారత జట్టుకు ఉంది. ఆతిథ్య జట్టు మిగతా మ్యాచ్‌ల్లో గెలుపొంది ఊరట పొందేందుకు చూడొచ్చు.

భారత- ఎ టెస్టు జట్టులో కేఎల్ రాహుల్



రికీ భుయ్, భరత్‌కు చోటు

దిల్లీ: ఇంగ్లాండ్ లయన్స్‌తో జరిగే తొలి అనధికార టెస్టు మ్యాచ్ కోసం టీమ్‌ఇండియా ఆటగాడు కేఎల్ రాహుల్ భారత- ఎ జట్టు తరఫున బరిలో దిగనున్నాడు. ఆంధ్ర రంజీ ఆటగాళ్లు రికీ భుయ్, కేఎస్ భరత్ జట్టులో చోటు దక్కించుకున్నారు. వచ్చే నెల 7 నుంచి ఆరంభం కానున్న ఈ టెస్టు మ్యాచ్ కోసం పద్నాలుగు మంది క్రికెటర్లతో కూడిన జట్టును బీసీసీఐ ప్రకటించింది. మహారాష్ట్ర ఆటగాడు అంకిత్ బావ్నె జట్టుకు నాయకత్వం వహించనున్నాడు. రంజీ టోర్నీ ఫైనల్లో తలపడనున్న సౌరాష్ట్ర, విదర్భ ఆటగాళ్లను ఈ ఎంపిక ప్రక్రియలో పరిగణలోకి తీసుకోలేదు.

మహిళల ఫుట్‌బాల్ జట్టు మరో విజయం

ఇండోనేసియాపై 2-0తో గెలుపు

జకార్తా: భారత మహిళల ఫుట్‌బాల్ జట్టు జోరు కొనసాగుతోంది. ఇండోనేసియాతో స్నేహపూర్వక సిరీస్‌లో వరుసగా రెండో విజయాన్ని ఖాతాలో వేసుకుంది. బుధవారం జరిగిన మ్యాచ్‌లో భారత్ 2-0 తేడాతో ఇండోనేసియాపై విజయం సాధించింది. సంజు (20వ నిమిషంలో), గ్రేస్ (90+2 నిమిషంలో) చెరో గోల్‌తో జట్టును గెలిపించారు. మ్యాచ్ ఆరంభం నుంచి భారత జట్టు దూకుడుగా ఆడింది. ఎక్కువసేపు బంతిని తన నియంత్రణలోనే ఉంచుకుంటూ ప్రత్యర్థి గోల్‌పోస్టుపై దాడులు చేసింది. ఇండోనేసియా క్రీడాకారిణులను తప్పించుకుంటూ సంజు గోల్ చేయడంతో భారత్ ఖాతా తెరిచింది. అదనపు సమయంలో గ్రేస్ గోల్ చేసింది.

గణాంకాలపై గందరగోళం

- **ఎన్ఎస్సీ తాత్కాలిక ఛైర్మన్, స్వతంత్ర సభ్యురాలి రాజీనామా**

దిల్లీ: జాతీయ ప్రాముఖ్యంగల మరో సంస్థ వ్యవహారం రాజకీయంగా వివాదాస్పదమయింది. జాతీయ గణాంక సంఘం (నేషనల్ స్టాటిస్టికల్ కమిషన్- ఎన్ఎస్సీ) తాత్కాలిక ఛైర్మన్ పి.సి.మోహనన్, స్వతంత్ర సభ్యురాలు జె.వి. మీనాక్షి తమ పదవులకు రాజీనామా చేయడం కలకలం సృష్టించింది. ఇంతకు ముందు రిజర్వ్‌బ్యాంకు, సీబీఐలను నిర్వీర్యపరిచిన కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు కొన్ని గణాంకాల వివరాలు వెల్లడించవద్దంటూ ఎన్ఎస్సీపై ఒత్తిడి తెస్తోందని విపక్షాలు విమర్శలు చేస్తున్నాయి. కొన్ని అంశాలపై ప్రభుత్వంతో విభేదాలు ఏర్పడడంతో వారిద్దరు రాజీనామా చేసినట్లు అధికార వర్గాలు తెలిపాయి. గత ఏడాదికి సంబంధించిన ఉద్యోగాల కల్పన సర్వేను ప్రచురించకపోవడం, యూపీఏ హయాం కన్నా ఎన్డీయే పాలనలోనే ఆర్థిక వ్యవస్థ బాగుందని చెప్పేందుకు వీలుగా స్థూల జాతీయ ఉత్పత్తి (జీడీపీ)ని లెక్కించే ప్రామాణికాలను మార్చడంపై వీరు అభ్యంతరం వ్యక్తం చేసినట్టు తెలిసింది. "ఎన్ఎస్సీ నుంచి రాజీనామా చేశాను. ప్రస్తుతం ఈ సంఘం అంత ప్రభావశీలంగా ఏమీ లేదు. ఈ సంఘం బాధ్యతలను మేం నెరవేర్చలేకపోతున్నాం" అని మోహనన్ చెప్పారు. వారిద్దరు 2017 జూన్‌లో నియమితులు కాగా, 2020 జూన్ వరకు పదవీ కాలం ఉంది. మరో జాతీయ సంస్థను కేంద్ర ప్రభుత్వం చంపేసిందని కాంగ్రెస్ నాయకుడు చిదంబరం విమర్శించారు. ఆర్బీఐ, సీబీఐల్లా దీనినీ నిర్వీర్యపరిచిందని మరో నాయకుడు అభిషేక్ సింఘ్వి అన్నారు.

వారెప్పుడూ అభ్యంతరాలు చెప్పలేదే: గణాంకాల మంత్రిత్వ శాఖ

జాతీయ గణాంక సంఘం సమావేశాల్లో మోహనన్, మీనాక్షిలు ప్రభుత్వ విధానాలపై ఎప్పుడూ అభ్యంతరాలు చెప్పలేదని బుధవారం కేంద్ర గణాంకాల మంత్రిత్వ శాఖ వివరణ ఇచ్చింది. ఉద్యోగాల కల్పనకు సంబంధించి నేషనల్ శాంపుల్ సర్వే ఆఫీస్ (ఎన్ఎస్ఎస్ఓ) 2017 జులై- 2018 డిసెంబరు మధ్య కాలానికి చెందిన గణాంకాలను సేకరించిందని, దీని నివేదిక త్వరలో వెల్లడవుతుందని పేర్కొంది. జీడీపీ లెక్కింపునకు 2011-12ను ఆధార సంవత్సరంగా పరిగణించి నూతన విధానాన్ని అమలు చేస్తున్నట్టు పేర్కొంది.

తీర్పులకు రాజకీయ రంగు ధిక్కరణే: సుప్రీం

దిల్లీ: న్యాయమూర్తులను ప్రసార మాధ్యమాల ద్వారా న్యాయవాదులు విమర్శించడం అత్యంత సాధారణమైపోయిందని, తీర్పులకు రాజకీయ రంగులు ఆపాదించడం ముమ్మాటికీ న్యాయస్థాన ధిక్కరణేనని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. కోర్టు ధిక్కరణ చర్యలు చేపట్టడమనేది బ్రహ్మాస్త్రం వంటిదనీ, దానిని అరుదుగానే ఉపయోగించాలని పేర్కొంది. 'కేసును ఎలా పరిష్కరించాలనేదానిపై న్యాయవాదులకు, ధర్మాసనానికి ఒక యంత్రాంగం ఉంటుంది. ప్రసార మాధ్యమాలు చేసే సమాంతర విచారణ ఆధారంగా నిర్ణయాలు తీసుకోలేం. వెలుపలి జోక్యాన్ని అనుమతించేది లేదు' అని జస్టిస్ అరుణ్ మిశ్ర, జస్టిస్ వినీత్ శరణ్‌ల ధర్మాసనం స్పష్టీకరించింది. విమర్శలను ఎదుర్కొంటున్న న్యాయమూర్తులు తమ అభిప్రాయాలు వ్యక్తం చేయడానికి మీడియాను ఆశ్రయించరాదని కూడా పేర్కొంది. నిష్పాక్షిక నిర్ణయ ప్రక్రియలో న్యాయవాదులు జోక్యం చేసుకోరాదంది. సైనికుల మాదిరిగా న్యాయవ్యవస్థ కూడా ఎన్నో త్యాగాలు చేస్తోందని న్యాయమూర్తులు తెలిపారు. రాజకీయ అంశాలపై న్యాయస్థానం ఎలాంటి నిర్ణయం వెలువరించినా దానిని కొన్ని శక్తులు తప్పు పడుతూనే ఉన్నాయన్నారు. మద్రాస్ హైకోర్టు వెలువరించిన ఒక తీర్పుపై ఈ నెల 28న ధర్మాసనం ఈ మేరకు 78 పేజీల తీర్పునిచ్చింది.

లోక్‌పాల్ నియామకం కోసం హజారే నిరాహార దీక్ష ప్రారంభం

రాలేగణ్ సిద్ధి: లోక్‌పాల్ నియామకం కోసం అవినీతి వ్యతిరేక ఉద్యమకారుడు, ప్రముఖ గాంధేయవాది అన్నా హజారే నిరాహార దీక్షను ప్రారంభించారు. మహారాష్ట్రలోని అహ్మద్‌నగర్‌లోని హజారే స్వగ్రామం రాలేగణ్ సిద్ధిలో బుధవారం ఈ దీక్ష మొదలైంది. లోక్‌పాల్ చట్టం అమల్లోకి వచ్చి ఐదేళ్లు గడిచినా మోదీ ప్రభుత్వం లోక్‌పాల్‌ను నియమించకపోవడంపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ హజారే ఈ దీక్షను చేపట్టారు. రైతుల సంక్షేమం కోసం స్వామినాథన్ కమిషన్ చేసిన సిఫార్సులను, కొన్ని ఎన్నికల సంస్కరణలను అమలు చేయాలని.. లోకాయుక్త చట్టాన్ని మహారాష్ట్ర ఆమోదించాలని కూడా హజారే డిమాండ్ చేస్తున్నారు.

లోక్‌పాల్ పదవికి త్వరలో దరఖాస్తులు

దిల్లీ: లోక్‌పాల్, ఇతర సభ్యుల పదవుల కోసం ప్రభుత్వం అర్హుల నుంచి దరఖాస్తులు ఆహ్వానించనుందని బుధవారం అధికారవర్గాలు తెలిపాయి. ఇందుకు సంబంధించిన ప్రక్రియ ప్రారంభమయిందని, త్వరలో ప్రకటన వెలువడుతుందని పేర్కొన్నాయి. అర్హులను గుర్తించడం కోసం సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ రంజనా ప్రకాశ్ దేశాయి అధ్యక్షతన ఏర్పాటయిన ఎనిమిది మంది సభ్యుల అన్వేషణ సంఘం చేసిన సూచన మేరకు దరఖాస్తులు ఆహ్వానించనుంది. ఫిబ్రవరి నెలాఖరులోగా అర్హుల జాబితాను సమర్పించాలని అన్వేషణ సంఘాన్ని ఈ నెల 17న సుప్రీంకోర్టు ఆదేశించడంతో ఆ మేరకు కసరత్తు జరుగుతోంది. ఈ సంఘం ఇచ్చే జాబితా ఆధారంగా ప్రధాని అధ్యక్షతనగల ఎంపిక సంఘం తుది నిర్ణయం తీసుకోనుంది.

రూ.10 కోట్లు డిపాజిట్ చేసి విదేశాలకు వెళ్లండి

కార్తీ చిదంబరానికి సుప్రీంకోర్టు స్పష్టీకరణ

దిల్లీ: సుప్రీంకోర్టు రిజిస్ట్రీలో రూ.10 కోట్లు డిపాజిట్ చేసి విదేశాలకు వెళ్లవచ్చని కేంద్ర మాజీ మంత్రి పి.చిదంబరం కుమారుడు కార్తీకి బుధవారం సర్వోన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. దర్యాప్తునకు సహకరించాలని, చట్టంతో ఆడుకోవద్దని హెచ్చరించింది. ఐఎన్ఎక్స్ మీడియా, ఎయిర్‌సెల్ మ్యాక్సిస్ కేసుల్లో ఆయన ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. "ఫిబ్రవరి 10 నుంచి 26 మధ్యన మీరు ఎక్కడికైనా వెళ్లండి. అయితే దర్యాప్తునకు సహకరించండి. మీరు సహకరించడం లేదు." అని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రంజన్ గొగొయి ఆధ్వర్యంలోని ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఆయనను మార్చి 5,6,7,12 తేదీల్లో విచారించనున్నట్టు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ తెలిపింది. ఫ్రాన్స్, జర్మనీ, స్పెయిన్, బ్రిటన్‌లో టోటస్ టెన్నిస్ లిమిటెడ్ అనే సంస్థ నిర్వహించే పోటీలకు హాజరయ్యేందుకు ఫిబ్రవరి 10 నుంచి 26 వరకు, మార్చి 23 నుంచి 31 వరకు అనుమతి ఇవ్వాలని కార్తీ కోరారు.

పాక్ గాయకుడు అలీఖాన్‌కు ఈడీ నోటీసు

దిల్లీ: భారత విదేశీ మారకద్రవ్య చట్టాలను ఉల్లంఘించిన అభియోగాలపై ప్రముఖ పాకిస్థానీ గాయకుడు రాహత్ ఫతే అలీఖాన్, అతని మేనేజర్, భారత్‌లోని అతని సహచరులకు ఈడీ సంజాయిషీ నోటీసు జారీ చేసింది. దాదాపు రూ. 2.61 కోట్ల విలువైన విదేశీ కరెన్సీని నిబంధనలను ఉల్లంఘించి చేతులు మారుస్తూ వారంతా అక్రమాలకు పాల్పడినట్లు ఈడీ పేర్కొంది. 2011 నాటి ఈ కేసు దర్యాప్తు ఇటీవల పూర్తయిన నేపథ్యంలో విదేశీ మారకద్రవ్య నిర్వహణ చట్టం కింద నోటీసు ఇచ్చింది. అలీఖాన్, పాక్‌కు చెందిన అతని మేనేజర్‌తో పాటు కొందరు భారతీయులపై కూడా అభియోగాలు మోపింది. అలీఖాన్ భారత్‌లో ఇచ్చే ప్రదర్శనలకు సంబంధించి పొందే మొత్తాలను కొందరు డాలర్ల రూపంలో మార్చి అందజేసేవారని పేర్కొంది.

ఫిబ్రవరి 21న రామాలయ నిర్మాణం ప్రారంభం

స్వామి స్వరూపానంద సరస్వతి

అలహాబాద్: 'అయోధ్య'లో రామాలయ నిర్మాణం ప్రక్రియను ఫిబ్రవరి 21న ప్రారంభిస్తామని స్వామి స్వరూపానంద సరస్వతి బుధవారం ప్రకటించారు. ఒక్కొక్కరూ నాలుగేసి ఇటుకల చొప్పున తీసుకుని అయోధ్యకు తరలి రావాలని పిలుపునిచ్చారు. నిర్మాణ ప్రారంభ కార్యక్రమాన్ని 'ఇష్టికా న్యాస్'గా పేర్కొన్నారు. ఇక్కడి కుంభమేళాలో భాగంగా మూడురోజుల పాటు జరిగిన మతాచార్యుల సమావేశం పరిసమాప్తమైన తర్వాత స్వరూపానంద సరస్వతి ఈ ప్రకటన చేశారు. ఆలయ నిర్మాణ కార్యక్రమానికి హాజరయ్యేవారు తుపాకీ తూటాలను ఎదుర్కోవడానికైనా సిద్ధంగా ఉండాలన్నారు. అయోధ్యలో వివాదాస్పద స్థలం పక్కనే ఉన్న మిగులు భూమిని దాని అసలు యజమానులకు అప్పగించాలంటూ సుప్రీంకోర్టులో కేంద్రప్రభుత్వం పిటిషను దాఖలు చేసిన మర్నాడే స్వరూపానంద సరస్వతి ప్రకటన వెలువడటం గమనార్హం.

అమెరికా గజ గజ

- **ఆర్కిటిక్ కంటే తక్కువకు పడిపోయిన ఉష్ణోగ్రత** • **స్తంభించిన జన జీవనం** • **అనేక ప్రాంతాల్లో మైనస్ 53 డిగ్రీల సెల్సియస్** • **మునుపటి రికార్డుల్ని తిరగరాసేలా శీతల గాలులు** • **మూడు రాష్ట్రాల్లో అత్యవసర పరిస్థితి**

వాషింగ్టన్

ఎముకలు కొరికేలా ఉన్న చలికి అమెరికాలోని పలు ప్రాంతాల్లో ప్రజలు విలవిల్లాడుతున్నారు. అమెరికా పశ్చిమ మధ్య భూభాగం (మిడ్ వెస్ట్) ఎక్కువగా ప్రభావితమయింది. ఆరుబయట వాతావరణంలో కొద్దిసేపు ఉన్నా పలు రకాల వైకల్యాలు తలెత్తి ప్రాణాల మీదికి వచ్చే (హైపోథెర్మియా) పరిస్థితి ఉంది. విద్యాసంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలకు సెలవులు ప్రకటించారు. అత్యవసర ఆశ్రయ కేంద్రాలను ప్రభుత్వం తెరిచింది. పెద్ద సంఖ్యలో విమానాలు రద్దయ్యాయి. రైళ్లు నడవాలన్నా వీల్లేని రీతిలో పట్టాలపై హిమపాతం పేరుకుపోతోంది. కొన్నిచోట్ల బస్సులనే తాత్కాలిక ఆశ్రయ కేంద్రాలుగా మార్చారు. ఇంతవరకు నలుగురు ప్రాణాలు కోల్పోయారు. రికార్డుల్ని తిరగరాసేలా హిమపాతం నమోదు కావచ్చని భావిస్తున్నారు. ఇళ్లు విడిచి బయటకు రావద్దని ప్రభుత్వం సూచించింది.



షికాగో నదిపై తేలుతున్న మంచు ఫలకాలు

9 కోట్ల మందిపై ప్రభావం

సున్నా, అంతకంటే తక్కువ ఉష్ణోగ్రతలు నమోదవుతున్న ప్రాంతాల్లో దాదాపు 9 కోట్ల మంది ప్రజలు ఉండవచ్చని అంచనా. వీరిలో 2.50 కోట్ల మంది మైనస్ 20 డిగ్రీల సెల్సియస్ గాలుల్ని ఎదుర్కోవాల్సి వస్తోంది. డకోటా, ఉత్తర మిన్నెసోటాలలో మైనస్ 45 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత ఉంది. మినియాపోలిస్, మిల్వాకీ, షికాగో, డెట్రాయిట్‌లోనూ ఉష్ణోగ్రతలు దారుణంగా పడిపోతాయని భావిస్తున్నారు. తీవ్రమైన గాలుల కారణంగా చలి మరిన్ని రెట్లు పెరిగిపోతోంది. భరింపశక్యం కాని వాతావరణ పరిస్థితులు నెలకొనడంతో మిన్నెసోటాలో అత్యవసర పరిస్థితి ప్రకటించి అన్ని రకాల విద్యా సంస్థల్ని మూసివేశారు. ఎలాంటి పరిస్థితుల్లోనూ పనిచేసే తపాలా కార్యాలయాల సేవలూ తీవ్రంగా ప్రభావితమయ్యాయి. 2300కి పైగా విమానాలు రద్దయ్యాయి. మరో 12 వేల విమానాలు ఆలస్యమయ్యాయి. తాజా పరిస్థితులు చూసినవారికి 'ది డే ఆఫ్టర్ టుమారో' అనే హాలీవుడ్ చిత్రం కళ్ల ముందు కదలాడుతోంది. అతి శీతల వాతావరణంలో హెలికాప్టర్ల రెక్కలూ గడ్డ కట్టి కూలిపోవడం వంటివి ఆ చిత్రంలో చూపించారు.



ఉష్ణోగ్రతలు పడిపోవడంతో మంచు ముద్దగా మారిన షికాగో సరస్సు పరిసరాలు

పోలార్ వొర్టెక్స్ అంటే?

ఇదొక అతి శీతల వాతావరణ పరిస్థితి. ఉత్తర, దక్షిణ ధ్రువాల నుంచి వీస్తున్న గాలుల వల్ల ఉష్ణోగ్రతలు బాగా పడిపోతాయి. కేవలం అయిదు నిమిషాల్లోనే శరీరం తన సహజ ఉష్ణోగ్రతను కోల్పోయి మొద్దుబారిపోతుంది. దశలవారీగా మతి భ్రమించే ప్రమాదం సైతం ఉంటుంది. అరుదుగా ప్రాణాలూ పోవచ్చు. సెల్సియస్ డిగ్రీ కొలమానంలో మైనస్ 32 వద్దనే శరీరం గడ్డ కట్టేస్తుంది. అలాంటిది పలుచోట్ల మైనస్ 50 వరకు ఉందంటే పరిస్థితి ఎంత దారుణమో అర్థం చేసుకోవచ్చు. అయిదేళ్ల తర్వాత ఉత్తర అమెరికాపై 'పోలార్ వొర్టెక్స్' ప్రభావం కనిపిస్తోంది. దీని ప్రభావం సెప్టెంబరు నుంచి మొదలవుతూ ఉంటుంది. డిసెంబరు, జనవరి నెలల్లో పూర్తిస్థాయిలో ప్రభావం చూపిస్తుంటుంది.

బ్రిటన్‌లో హిమపాతం... విమానాశ్రయాల మూసివేత



బ్రిటన్‌లోని అల్‌ట్రిమ్‌లో మంచు మయమైన రహదారి

లండన్: విపరీతమైన హిమపాతం, మైనస్ 10 డిగ్రీల సెల్సియస్ వరకు ఉష్ణోగ్రతలు పడిపోవడంతో బ్రిటన్‌లోనూ పలు నగరాల్లో విమానాశ్రయాలు మూసివేయాల్సిన పరిస్థితులు తలెత్తాయి. మాంచెస్టర్, లివర్‌పూల్ వంటి విమానాశ్రయాల్లో రన్‌వేలపైకి విమానాలను అనుమతించడానికి సిబ్బంది తీవ్రంగా శ్రమించాల్సి వచ్చింది. అనేక పాఠశాలలకు సెలవులు ప్రకటించారు. స్కాట్లాండ్ అతి శీతలంగా మారింది.

ఉత్తర భారత్‌పైనా ప్రభావం: ఐఎండీ

దిల్లీ: అమెరికాలో నెలకొన్న అతి శీతల వాతావరణం ఉత్తర భారతదేశంపైనా ప్రభావం చూపిస్తోంది. రాజస్థాన్‌లోని చురులో మైనస్ 1.1 డిగ్రీల సెల్సియస్‌కు ఉష్ణోగ్రత పడిపోయింది. ఆర్కిటిక్ ప్రాంతం నుంచి వీస్తున్న చలిగాలులే దీనికి కారణమని భారత వాతావరణ విభాగం (ఐఎండీ) అధికారులు చెబుతున్నారు. ఆర్కిటిక్ గాలులు పశ్చిమ అవాంతరాలను సాధారణం కంటే ఎక్కువగా దక్షిణ దిశగా నెడుతుండడంతో దక్షిణ ఐరోపా నుంచి ఉత్తర భారతం వైపు చలిగాలులు వీస్తున్నాయని ఐఎండీ దిల్లీ ప్రాంతీయ కేంద్రం అధిపతి బి.పి.యాదవ్ విశ్లేషించారు.



గుజరాత్‌లోని సూరత్‌లో బుధవారం 'యువ' సదస్సులో ప్రసంగిస్తున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ

'హంగ్'తో అవరోధాలే

- **సంపూర్ణ ఆధిక్య ప్రభుత్వం అవసరం**
- **ప్రధాని నరేంద్ర మోదీ స్పష్టీకరణ**

సూరత్: కేంద్రంలో సంపూర్ణ ఆధిక్యంతోనే ప్రభుత్వం ఏర్పాటు కావాల్సిన అవసరాన్ని ప్రధాని నరేంద్ర మోదీ బుధవారం నొక్కిచెప్పారు. గుజరాత్‌లోని సూరత్‌లో విమానాశ్రయ టెర్మినల్ భవన విస్తరణకు శంకుస్థాపన చేసిన అనంతరం ప్రధాని మాట్లాడారు. ఏ పార్టీకీ తగిన ఆధిక్యం రాని హంగ్ పార్లమెంట్ల ద్వారా గతంలో 30 ఏళ్ల పాటు భారత్‌లో అస్థిరత నెలకొందన్నారు. 2014 ఎన్నికల్లో ప్రజలు విజ్ఞతతో ఓటు వేయడంతో కేంద్రంలో సంపూర్ణ ఆధిక్యంతో ప్రభుత్వం ఏర్పాటైందని, ఆ 3 దశాబ్దాల నాటి పరిస్థితులు లేకుండా పురోగమించడానికి దోహదపడిందని అన్నారు. ఇప్పుడు తానేం చేశానని అడిగితే సమాధానం చెబుతానన్నారు. తమకు పూర్తి ఆధిక్యం కట్టబెట్టడం వల్లే ముద్ర రుణ పథకం వంటివి విజయవంతమైనట్లు వివరించారు.

నల్లధనాన్ని నియంత్రించాం..

పెద్దనోట్ల రద్దు నిర్ణయంతో స్థిరాస్తి రంగంలో నల్లధనాన్ని నియంత్రించడం ద్వారా ఇళ్ల ధరలు దిగివచ్చాయన్నారు. స్థిరాస్తి నియంత్రణ ప్రాధికార సంస్థ ఏర్పాటు వంటి నిర్ణయాలతోనే ఇది సాధ్యమైందన్నారు. పెద్దనోట్ల రద్దుతో ఒరిగిన ప్రయోజనమేమిటని తనను అడుగుతున్నారని.. అందుబాటు ధరలకు ఇళ్లు పొందిన యువతను ఆ ప్రశ్న అడిగితే జవాబు చెబుతారన్నారు. అనంతరం ప్రధాని మోదీ నగరంలోని ఓ ఆసుపత్రిని ప్రారంభించారు. అలాగే సూరత్‌లో యువ సదస్సును ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా గాంధీ-నెహ్రూ కుటుంబాన్ని ఉద్దేశించి ప్రధాని పలు విమర్శలు చేశారు. దేశాన్ని దోచుకున్నవారు కోర్టుల చుట్టూ తిరుగుతున్నారని అన్నారు.

రాహుల్-పారికర్‌ల 'రఫేల్' రగడ

- **పరస్పరం లేఖల యుద్ధం**
- **తనతో భేటీని రాజకీయ లబ్ధికి వాడుకుంటున్నారన్న పారికర్**
- **దీటుగా బదులిచ్చిన కాంగ్రెస్ అధ్యక్షుడు**



యువక్రాంతియాత్ర ముగింపు కార్యక్రమంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీ

దిల్లీ: రఫేల్ వ్యవహారం రాహుల్-పారికర్‌ల మధ్య లేఖల యుద్ధానికి దారితీసింది. పరామర్శకు వచ్చిన సందర్భాన్ని రాజకీయ ప్రయోజనాలకు ఉపయోగించుకుంటారా అని పారికర్ కాంగ్రెస్ అధ్యక్షుడిని దుయ్యబట్టారు. దీనికి రాహుల్ కూడా దీటుగా స్పందించారు. ఇటీవల రాహుల్ మూడు రోజులపాటు గోవాలో పర్యటించారు. పనిలోపనిగా... కొద్దికాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ముఖ్యమంత్రి మనోహర్ పారికర్‌ను పరామర్శించారు. అయితే, బుధవారం దిల్లీలో యూత్ కాంగ్రెస్ సదస్సులో ఆయన మాట్లాడుతూ- "గోవాలో సీఎం పారికర్‌జీని కలిశాను" అంటూ మొదలుపెట్టి..."రఫేల్ యుద్ధ విమానాల కొనుగోలు ఒప్పందం మార్పుపై ప్రధాని కనీసం చెప్పలేదని స్వయంగా పారికరే అన్నారు' ' అని పేర్కొన్నారు. అయితే... పారికర్ ఈ మాట తాను కలిసినప్పుడు అన్నదా? లేక గతంలో చేసిందా? అన్నది రాహుల్ వివరంగా చెప్పలేదు. పారికర్ మాత్రం- తనను పరామర్శించడానికి వచ్చి రాజకీయ ప్రయోజనాల కోసం ఆ భేటీని వాడుకుంటారా అంటూ రాహుల్‌కు లేఖ సంధించారు. దీన్ని మీడియాకూ విడుదల చేశారు. అయితే... కాంగ్రెస్ అధ్యక్షుడు కూడా దీనికి దీటుగా బదులిచ్చారు. "మనోహర్ జీ! మీరు అనారోగ్యంతో ఉన్నారని తెలిసి గాయపడిన హృదయంతో మిమ్మలను కలిశాను. కానీ, మన మధ్య జరిగిన సంభాషణను నేను ఎక్కడా వెల్లడించలేదు. ఏప్రిల్, 2015లో ఫ్రాన్స్‌కు వెళ్లిన మోదీ... డసో సంస్థతో రఫేల్ ఒప్పందం చేసుకున్నట్టు ప్రకటించారు. అదే సమయంలో గోవా చేపల మార్కెట్ ప్రారంభోత్సవంలో ఉన్న మీరు... ఈ ఒప్పందం గురించి తెలియదని విలేకరులకు వెల్లడించారు. ఇటీవల మంత్రివర్గ భేటీ సందర్భంగా ఈ ఒప్పందానికి సంబంధించిన దస్త్రం మీ పడకగదిలో ఉందనీ, పదవికి ఢోకా లేదని మీరు చెప్పినట్టు స్వయానా మీ మంత్రి ఒకరు విలేకరులకు చెప్పారు. ఆ విషయాన్నే నేను మా యువతతో పంచుకున్నాను" అంటూ పారికర్‌కు లేఖ రాశారు.

మోదీకి నిద్ర పట్టదు

"అంబానీకి రూ.30వేల కోట్ల లబ్ధి చేకూర్చేందుకు వైమానిక దళాన్ని ప్రధాని అమ్మేశారు. ఈ రహస్యాన్ని అణచివేసేందుకు ఎంతగా ప్రయత్నించినా... ఇప్పుడు ప్రభుత్వం లోంచే నిజాలు ఒక్కొక్కటిగా బయటకొస్తున్నాయి. ఈ రాత్రి మోదీకి నిద్ర పట్టదు. పడుకునేముందు అంబానీ ఫొటోను, రఫేల్ విమాన ఫొటోను, వైమానికదళ అమర వీరుల ఫొటోలను ఆయన చూసుకుంటారు"

– దిల్లీలో యువజన కాంగ్రెస్ నేతలతో రాహుల్

పౌరసత్వ బిల్లుకు వ్యతిరేకంగా కాంగ్రెస్ విప్

దిల్లీ: పౌరసత్వ బిల్లుకు వ్యతిరేకంగా ఓటు వేయాలంటూ తమ రాజ్యసభ సభ్యులకు విప్ జారీ చేయనున్నట్టు కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, పార్టీ అసోం వ్యవహారాల బాధ్యుడు హరీశ్ రావత్ వెల్లడించారు. బుధవారమిక్కడ అసోం రాష్ట్ర నేతలతో కలిసి పార్టీ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ, రాజ్యసభలో విపక్ష నేత గులాం నబీ ఆజాద్‌లతో భేటీ అయిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. పాకిస్థాన్, బంగ్లాదేశ్, అఫ్గానిస్థాన్‌ల నుంచి మన దేశానికి వచ్చి ఆరేళ్లుగా జీవనం సాగిస్తున్న ముస్లిమేతరులకు భారత పౌరసత్వం కల్పించాలన్నది ఈ బిల్లు సారాంశం. అయితే దీన్ని అసోంతో పాటు ఇతర ఈశాన్య రాష్ట్రాలు గట్టిగా వ్యతిరేకిస్తున్నాయి.

మోదీది నకిలీ డిగ్రీ: ఆనంద్‌శర్మ

దిల్లీ: ప్రధానమంత్రి నరేంద్రమోదీ విద్యార్హతలపై కాంగ్రెస్ సీనియర్ నేత ఆనంద్‌శర్మ విమర్శలు గుప్పించారు. ప్రధాని డిగ్రీ సాధికారతపై తీవ్ర సందేహాలు ఉన్నాయని, మోదీ మాత్రం విద్యార్థులకు బోధించేందుకు యత్నిస్తున్నారని విమర్శించారు. మోదీ విద్యార్హతపై సమాచార హక్కు ప్రశ్నల్ని విశ్వవిద్యాలయాలు పట్టించుకోవడం లేదని ఆరోపించారు.

మహాత్ముడికి జాతి ఘననివాళి



రాజ్‌ఘాట్ వద్ద మహాత్మా గాంధీకి నివాళులు అర్పిస్తున్న ప్రధాని మోదీ
★ ఉప రాష్ట్రపతి ఎం.వెంకయ్యానాయుడు ★ కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీ

దిల్లీ: జాతిపిత మహాత్మాగాంధీ 71వ వర్ధంతిని పురస్కరించుకుని యావత్ భారతావని ఆయనకు బుధవారం ఘనంగా నివాళులర్పించింది. రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్, ప్రధాని నరేంద్రమోదీ, ఉపరాష్ట్రపతి వెంకయ్యానాయుడు ఇక్కడి రాజ్‌ఘాట్ వద్ద మహాత్ముడికి ఘనంగా పుష్పాంజలి ఘటించారు. రక్షణ మంత్రి నిర్మలా సీతారామన్, కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి హర్‌దీప్‌సింగ్ పూరి, కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ, మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ తదితరులు రాజ్‌ఘాట్ వద్ద గాంధీకి నివాళులర్పించారు. రాజ్‌ఘాట్ వద్ద సర్వమత ప్రార్థనలు జరిగాయి. బాపూజీని ఆయన పుణ్యతిథి రోజున సగౌరవంగా స్మరించుకుంటున్నాం. ఆయన అడుగుజాడల్లో నడిచేందుకు కట్టుబడి ఉన్నాం అంటూ ప్రధాని మోదీ ట్వీట్ చేశారు. దేశం కోసం ప్రాణత్యాగాలు చేసిన అమరజీవులకు జోహార్లు అంటూ పేర్కొన్నారు.

ఉప్పు సత్యాగ్రహ స్మారకచిహ్నం జాతికి అంకితం

భారత స్వాతంత్రోద్యమ చరిత్రలో అత్యంత కీలక ఘట్టమైన దండి ఉప్పు సత్యాగ్రహానికి గుర్తుగా నిర్మించిన స్మారకచిహ్నం, ప్రదర్శనశాలను ప్రధాని నరేంద్ర మోదీ బుధవారం జాతికి అంకితం చేశారు. గుజరాత్‌లోని నవ్‌సరి జిల్లాలో ఉన్న దండిలో వీటిని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా దండిలో ప్రధాని మాట్లాడుతూ....ప్రతికూల మనస్తత్వం ఉన్న కొందరు ఆరోజుల్లో ఆయనను దండి యాత్ర చేయకుండా నిరోధించే యత్నం చేశారని ఆరోపించారు. 1930లో దండి ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొన్న మహాత్మాగాంధీ, మరో 80 మంది సత్యాగ్రహుల విగ్రహాలను ఇక్కడ ఏర్పాటు చేశారు. నాటి చరిత్రాత్మక ఘట్టానికి సంబంధించిన అనేక అంశాలను ప్రతిబింబించే కుడ్యచిత్రాలను ఈ ప్రదర్శనశాలలో చూడవచ్చు.

గాంధీజీ హత్యోదంతంపై తాజా చిత్రం....

లండన్: నాథూరాం గాడ్సే చేతిలో మహాత్మాగాంధీ హత్యకు గురైన ఘటన చుట్టూ అల్లుకున్న అభిప్రాయాలను ప్రశ్నిస్తున్న తాజా చలన చిత్రం 'ది గాంధీ మర్డర్' బుధవారం బ్రిటన్‌లో విడుదలైంది. భారత్‌లో మాత్రం ఈ చిత్రం ప్రస్తుతానికి విడుదల కావడం లేదు. ఈ చలనచిత్ర సహనిర్మాతలను చంపేస్తామంటూ వచ్చిన హెచ్చరికలే ఇందుకు కారణం.

మట్టితో గాంధీజీ భారీ కుడ్యచిత్రం

దిల్లీ: మహాత్మాగాంధీ పుట్టిన ఊరైన గుజరాత్‌లోని మోర్బీలో గురువారం అద్భుత కళాఖండం ఆవిష్కృతం కానుంది. ఏకంగా 150 చదరపు మీటర్ల వైశాల్యం ఉన్న మహాత్మాగాంధీ కుడ్యచిత్రాన్ని ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు గురువారం ఆవిష్కరించనున్నారు.

అనారోగ్యంతోనే బడ్జెట్ సమర్పించిన పారికర్

పనాజీ: క్లోమగ్రంధి సంబంధిత అనారోగ్య సమస్యలతో బాధ పడుతున్న గోవా ముఖ్యమంత్రి మనోహర్ పారికర్ కుర్చీలో కూర్చుని బుధవారం రాష్ట్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. ముక్కుకు ట్యూబ్ పెట్టుకుని ఆయన అసెంబ్లీకి హాజరయ్యారు. తాను ఎంతో జోష్‌తో బడ్జెట్ ప్రవేశ పెడుతున్నానని, తుదిశ్వాస వరకు రాష్ట్రానికి సేవలందిస్తానని అన్నారు. తనకు నిరంతరం ఆశీస్సులందిస్తున్న ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.

అసోం బాంబు పేలుళ్ల కేసులో పది మందికి జీవిత ఖైదు

గువాహటి: 'అసోం వరుస బాంబు పేలుళ్ల' కేసులో నేషనల్ డెమొక్రటిక్ ఫ్రంట్ ఆఫ్ బోడోలాండ్ (ఎన్‌డీఎఫ్‌బీ) వేర్పాటువాద సంస్థ అధినేత రంజన్ దైమారీకి జీవితఖైదు పడింది. ఆ సంస్థకు చెందిన మరో తొమ్మిది మంది సభ్యులకూ ఇదే శిక్షను ఖరారు చేస్తూ సీబీఐ ప్రత్యేక న్యాయస్థానం బుధవారం తీర్పును వెల్లడించింది. 2008 అక్టోబర్ 30న ఎన్‌డీఎఫ్‌బీ అసోంలోని తొమ్మిది చోట్ల బాంబు పేలుళ్లకు పాల్పడింది. ఈ ఘటనల్లో 88 మంది అమాయకులు ప్రాణాలు కోల్పోయారు.

Editor: Ramoji Rao, Printed and Published by him on behalf of Ushodaya Publications; a division of Ushodaya Enterprises Private Limited and Printed at EENADU Press, Gudavalli Village & Panchayat, Vijayawada Rural Mandal, Krishna District, A.P and EENADU Press, Patamatalanka, Vijayawada AND Published at EENADU Press, Patamatalanka, Vijayawada-520 010. Phones: 2494900 (4 Lines), Fax-2470000. Regd. No. VJ/013/2018-20 RNI No. 32238/78. Air surcharge extra. Mumbai, Kolkata, Goa. Re.1-00, Portblair Rs.10-00

మకరందం

15 విజయవాడ, గురువారం జనవరి 31, 2019 ఈనాడు

మా చిరునామా: **మకరందం,** ఈనాడు ప్రధాన కార్యాలయం, రామోజీ ఫిలింసిటీ, హైదరాబాద్ - 501 512

- ఫిబ్రవరి 18 రామకృష్ణ పరమహంస జయంతి

సంపూర్ణ భక్తికి, సంపూర్ణ వైరాగ్యానికి సంపూర్ణ తత్త్వ వివేచనకు నిలువెత్తు నిదర్శనం ఆయన...
'నేనే రాముడు... నేనే కృష్ణుడు...'
అని తన అంతిమ ఘడియల్లో అనిర్వచనీయమైన రీతిలో ప్రకటించిన ధీశాలి ఆయన...
అయిదు వేల సంవత్సరాల భారతీయ ఆధ్యాత్మిక సంపద, సాధనలు మూర్తీభవిస్తే అది ఆయన వ్యక్తిత్వమవుతుంది.
పారమార్థిక జీవితానికి సరికొత్త నిర్వచనాన్నిస్తూ, సర్వసంగపరిత్యాగులకే కాదు, సంసార జీవులకూ అందులో పురోగతిని సాధించే అవకాశం ఉందని అభయమిచ్చిన మహాపురుషుడు. తన ఒకే ఒక్క జీవన కాలంలో భక్తి,జ్ఞాన,కర్మ, రాజయోగాలను ఆచరించడమే కాదు, సర్వమతాల సాధనలను కూడా అనుష్ఠించిన అద్వితీయ ఆధ్యాత్మకమూర్తి. ఆయనే రామకృష్ణ పరమహంస.

అందుకే స్వయాన స్వామి వివేకానంద ఓ సందర్భంలో 'ఈ భూమిపై ఆధ్యాత్మిక జీవితానికి, పారమార్థిక ఆర్తికి రామకృష్ణ పరమహంస ఓ వసంతం వంటివారు' అన్నారు. మన మనసు ఒక్కసారి ఆయన భావాలను ఆస్వాదించడానికి అలవాటైతే ఇక లౌకికంగా, పారలౌకికంగా ఏ విషయంలోనూ ఎలాంటి సందేహమూ తలెత్తదు. ఆధ్యాత్మిక అన్వేషణలో ఏ మాత్రం అస్పష్టతకు తావుండదు. అది మన నిత్యజీవన నందనవనంలోకి అలా వచ్చి ఇలా వెళ్లిపోయే వసంతం కాదు. 'వస్తే వెళ్లని వసంతమాసం'.

సమున్నత సాధకుడిగా, సర్వోన్నత గురువుగానే కాదు సాధారణ గృహస్థుగా, సామాజిక సంస్కర్తగా ఆధునిక భారతదేశంపై రామకృష్ణుల ముద్ర ప్రగాఢమైంది. ఎన్ని బంధాలున్నా దేనికీ కట్టుబడనివాడు, తామరాకుపై నీటి బొట్టులా తరించినవాడు ఈ మహా గురువు. ఆయన జీవితంలోని ప్రతి ఘట్టం విలువలకు, వివేచనకు, తర్కానికి, మానవీయతకు అద్దం పడుతుంది...

వస్తే వెళ్లని వసంతం!



● నిగ్గు తేలందే ఏ వాక్కునూ విశ్వసించవద్దని రామకృష్ణ పరమహంస తరచూ చెప్పేవారు. శిష్యుడిని గురువైనా, గురువును శిష్యుడైనా పరిపరివిధాలుగా పరీక్షించుకోవాలని ప్రస్ఫుటం చేసేవారు. అన్ని పరిశీలనల, పరీక్షల అనంతరం ఎంపిక చేసుకున్నాక ఇక అనుమానాలకు, ఆక్షేపణలకు తావుండకూడదనేవారు. స్వయంగా తన శిష్యులతో కూడా వారు నన్ను పూర్తిగా పరీక్షించుకున్నాకే గురువుగా అంగీకరించడం అని నిరభ్యంతరంగా సూచించేవారు. తాను కూడా ఎన్నో మానసిక, శారీరక పరీక్షలు పెట్టి తరవాతే శిష్యులుగా స్వీకరించేవారు. తన శిష్యులు లోకానికి ఆదర్శప్రాయమైన వ్యక్తులుగా అలరారాలని ఆయన ఆకాంక్షించేవారు. దేవేంద్రనాథ్ టాగోర్, కేశవచంద్రసేన్ వంటి బ్రహ్మ సమాజ ప్రముఖులతో 'మీరు ఏమాత్రం పరీక్షించుకోకుండా వచ్చిన వారందరినీ చేర్చుకుంటున్నారు. ఇది భవిష్యత్తులో మీ సమాజానికే ప్రమాదం' అని హెచ్చరించారు. ఈశ్వరచంద్ర విద్యాసాగర్, బంకించంద్ర ఛటర్జీ వంటి సామాజిక సేవకులకు, సాహితీవేత్తలకు తమ రంగాల్లో జరుగుతున్న కృషికి ఆధ్యాత్మిక కోణాన్ని జత చేయమని సూచించారు.

తాను సైతం... పరీక్షకు

నేటికీ రామకృష్ణ సంఘ సంప్రదాయంలో సన్యాస దీక్షకు ప్రత్యక్షంగా, పరోక్షంగా ఇలాంటి పరీక్షలు, శిక్షణలే పరంపరగా కొనసాగుతుంటాయి. అందుకే స్వామి వివేకానంద తన గురుదేవుల పేరిట స్థాపించిన రామకృష్ణ సంఘం ప్రపంచవ్యాప్తంగా పేరొంది, నిరాటంకంగా సేవలందిస్తోంది.

● మనిషికి భయం, భక్తి ఉండాలి...కానీ భక్తిలో భయం ఉండదు. అంకితభావం, ఆధ్యాత్మిక భావజాలమే అన్ని భయాలకూ విరుగుడని చాటారు రామకృష్ణులు. స్వయంగా వారు కూడా ఏనాడూ తన ఆత్మగౌరవాన్ని పణంగా పెట్టలేదు. ఎవరికీ కించిత్తు భయపడలేదు. సత్యాన్ని విస్మరించిన వ్యక్తి ఏ స్థాయిలో ఉన్నా ఆయన క్షమించేవారు కాదు. కోల్‌కతాలో గంగాతీరాన కాళికాలయాన్ని రాణిరాస్మణీదేవి అనే జమీందారిణి నిర్మించారు. ఆ ఆలయంలోనే రామకృష్ణపరమహంస పూజారి. ఒకరోజు భక్త బృందంతో ఆయన ఆధ్యాత్మిక విషయాలను మాట్లాడుతున్నారు. ఆ గోష్ఠిలో రాస్మణీదేవి కూడా ఉన్నారు. కానీ ఆమె సమయంలో తన ఆస్తివ్యవహారాల గురించి ఆలోచిస్తూ ఉన్నారు. ఆమె అంతరంగాన్ని గ్రహించిన రామకృష్ణులు ఒక్కసారిగా ఆమె చెంపపై కొట్టారు. ఆ ఘటనతో కంగుతిన్న పరివారం ఆయనపై దాడి చేసేందుకు సిద్ధమయ్యారు. వారిని నిలువరించిన రాస్మణీదేవి తనదే తప్పిదమని, తన మనస్సు అక్కడ లేదని అంగీకరించారు. రామకృష్ణుల పాదాలకు ప్రణమిల్లారు.

జమీందారిణికి చెంపదెబ్బ

● శుష్క వేదాంత వచనాలకు రామకృష్ణులు వ్యతిరేకం. ఆచరణలో లేని ఆధ్యాత్మిక ప్రబోధం ఆయన దృష్టిలో గాలికి తేలిపోయే తాలులాంటిది. ఒకసారి తన శిష్య, భక్త బృందంతో కలిసి కోల్‌కతా నుంచి కాశీ, బృందావనం బయల్దేరారు. మార్గం మధ్యలో ఓ గ్రామంలో అక్కడి ప్రజలు పేదరికంతో అల్లాడుతున్నారు. ఆకలితో అలమటిస్తున్నారు. వాళ్లను చూడగానే రామకృష్ణుల మనస్సు విలవిల్లాడింది. ఆ అభాగ్యులను వదిలి ఒక్క అడుగు కూడా ముందుకు వేయలేకపోయారు. వెంటనే తన తీర్థయాత్రను రద్దు చేసుకున్నారు. అందుకు వినియోగించాలనుకున్న పైకాన్నంతా ఆ పేద ప్రజల ఆకలి తీర్చేందుకు ఖర్చు చేశారు.

తీర్థయాత్ర రద్దయింది

అల్లుడుగారికి అలా జరిగితే...

● మూఢ విశ్వాసాలను రామకృష్ణులు తీవ్రంగా వ్యతిరేకించేవారు. ఒకసారి తాము పూజారిగా ఉన్న ఆలయంలో కృష్ణుడి విగ్రహం చేయి విరిగిపోయింది. అలాంటి ప్రతిమను పూజించడం అశుభమని, కొత్తది ప్రతిష్ఠించాల్సిందేనని కొందరు పట్టుబట్టారు. అప్పుడు రామకృష్ణులు..'మీ జమీందారిణి గారి అల్లుడికి ప్రమాదవశాత్తు చేయి విరిగిపోతే కట్టుకడతారా? లేకపోతే కొత్త అల్లుణ్ణి తెస్తారా?' అని అడిగారు. అంతే అక్కడున్న వారి నోళ్లు మూతబడ్డాయి. కృష్ణుడి విగ్రహానికి చేయి అతికించి పూజలు చేశారు.

సంసారంలో ఉన్నా...

● రామకృష్ణ పరమహంస శిష్యగణంలో సన్యాసులకు ఎంత ప్రాధాన్యం ఉందో సంసారులకూ అంతే ప్రాధాన్యం ఉంది. ఆధ్యాత్మికోన్నతి ఏ ఒక్కరి అర్హతో కాదని, బంధాల్లో ఉన్నవారు కూడా ప్రయత్నిస్తే తప్పకుండా భగవంతుణ్ణి చేరుకోవచ్చని ఆయన చెప్పేవారు. 'ఒక చేత్తో మీ పనులు చేసుకోండి. మరో చేత్తో భగవంతుడి పాదాలు పట్టుకోండి' అని బోధించేవారాయన. రామకృష్ణుల ఆశ్రమంలో నాగమహాశయ్ అనే గృహస్థ భక్తుడుండేవారు. ఆయన పొందిన పారమార్థిక ప్రగతిని చూసి సన్యాస శిష్యులే ఆశ్చర్యపోయేవారు.

–సైదులు



రామకృష్ణుల జీవితంలో అన్ని విషయాలు ఒక ఎత్తయితే భార్య శారదాదేవి విషయంలో ఆయన పాత్ర మరో ఎత్తు. భార్యభర్తలుగా వారిద్దరూ లౌకికమైన బంధాన్ని కొనసాగించకపోయినా వాళ్లది ఆత్మబంధంగా తీగసాగి, పూలుపూసింది. ఆయన అర్ధాంగిని తన ఆధ్యాత్మిక సంపదకు వారసురాలిగా తీర్చిదిద్దిన తీరు అద్భుతం అని చెబుతారు. ఆమెకు ఆయన అత్యున్నత గౌరవం ఇచ్చేవారు. ఒకానొక దశలో ఆమెను జగజ్జననిగా భావించి షోడశోపచారాలు కూడా చేశారు. భర్తగా ఆమెను ప్రేమించడంలో కూడా ఆయనకు ఆయనే సాటి. తను భౌతికంగా ఆమె నుంచి విడిపోయినా, ఆమెకు ఆర్థికంగా ఇబ్బందులు

సీతమ్మ తల్లి గాజులు శారదమ్మకు...

ఉండకూడదని పింఛను కూడా వచ్చే ఏర్పాటుచేశారు. రామకృష్ణులకు ఓసారి కలలో సీతాదేవి దర్శనమవుతుంది. అప్పుడు ఆమె చేతికి బంగారు గాజులుండడం గమనించారు. ఆ తర్వాత అలాంటి గాజులనే శారదామాతకు కూడా చేయించారు. నేటికీ ఆ గాజులు బేలూరు మఠంలో ఉన్నాయి. ఆమె చక్కగా పూలమాలలు అల్లినా, శ్రావ్యంగా పాటపాడినా గుర్తు పెట్టుకుని మరీ అభినందించేవారు. రామకృష్ణులు మరణించినప్పుడు శారదామాత 'నాభర్త ప్రేమించినట్లుగా ఏభర్తా ప్రేమించలేర'ని వెల్లడించారు.


ఒకసారి స్విట్జర్లాండ్‌కు చెందిన కార్లజంగ్ అనే మనోవైజ్ఞానికులు, తాత్త్వికులు ఒక వ్యాసంలో రామకృష్ణులను, రమణమహర్షిని పోల్చారు. ఒకరు పరమ భక్తికి, మరొకరు పరమ జ్ఞానానికి ప్రతీకలని వ్యాఖ్యానించారు. ఈ విషయాన్ని ఒక భక్తుడు

రమణులు ఏమన్నారో తెలుసా?

రమణమహర్షి ముందు ప్రస్తావించారు. అప్పుడు మహర్షి ఈ పోలికకు అభ్యంతరం చెబుతూ 'ఏ దారిన శిఖరాన్ని చేరినా పైకి చేరిన తర్వాత దారులన్నీ కనిపిస్తూనే ఉంటాయి. అయినా రామకృష్ణుల గురించి మీకేమర్థమవుతుంది? అసలు ఆయనలో లేనిదేంటి? ఆయనలో భక్తి, జ్ఞానం, కర్మ అన్నీ ఉన్నాయి. ఆయన పరిపూర్ణ ఆధ్యాత్మికమూర్తి' అని ఉద్ఘాటించారు.

ధర్మస్థల బాహుబలి

మహా వేడుకకు ముస్తాబు



కలియుగంలో ఒక్క ధర్మస్థలలో మాత్రమే ధర్మం నాలుగు పాదాలపై నడుస్తుందని చెబుతారు. కర్ణాటకలోని ఈ ప్రఖ్యాత క్షేత్రం విద్యాభ్యాసం, అన్నదానం, వాగ్దానం, న్యాయదానం అనే చతుర్విధ దానాలకు నెలవు. నిత్యకల్యాణం పచ్చతోరణంలా ఉండే ధర్మస్థల ఇప్పుడు మరో మహా వేడుకకు ముస్తాబవుతోంది. ఇక్కడి రత్నగిరిపై ఉన్న బాహుబలి మహామస్తకాభిషేకానికి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి.

సాధారణంగా బాహుబలి అనే పేరు వినగానే శ్రావణబెళగొళలోని మహామూర్తి స్వరూపం గుర్తుకువస్తుంది. నిజానికి కర్ణాటక రాష్ట్రంలోని అయిదు ప్రాంతాల్లో బాహుబలి విగ్రహాలున్నాయి. ఇందులో శ్రావణబెళగొళ విగ్రహం అత్యంత సనాతనమైంది. దాని ఎత్తు 57 అడుగులు. రెండోది కార్కలలో(42 అడుగులు) ఉంది. మూడోది ధర్మస్థలలో ఉంది. ఇది 39 అడుగుల ఎత్తుంది. నాలుగోది మైసూరు సమీపంలోని గొమ్మటగిరి(20 అడుగులు)లో ఉంది. ఇందులో ధర్మస్థల విగ్రహ ప్రతిష్ఠ 1975లో జరిగింది. ఇక్కడి 20వ ధర్మాధికారి రత్నవర్మ హెగ్గడే దీన్ని ఇక్కడ ప్రతిష్ఠించారు. ఈ ఏడాది జరగనునున్నది నాలుగో మహామస్తకాభిషేకం. ఈ వేడుకలకు అనేక దేశాలకు చెందిన జైనమునులు వస్తున్నారు.

ఫిబ్రవరి 9 నుంచి 18 వరకు జరిగే అభిషేకంలో రోజూ 600 లీటర్ల పాలు, 75 కిలోల శ్రీగంధం, కాశ్మీరీ కుంకుమపువ్వు, 300 లీటర్ల నిమ్మరసం, 40 అడుగుల ఎత్తైన పూలహారాలు అభిషేకంలో వాడనున్నారు.

సత్యసంధతకు, అహింసకు నిలువెత్తు నిదర్శనం బాహుబలి. ప్రథమ తీర్థంకరుడైన వృషభనాథుడి కుమారుడు. విపరీతమైన యుద్ధ కాంక్షతో అనేక రాజ్యాలతో పాటు అన్న రాజ్యంపై కూడా దండెత్తాడు. అక్కడ ప్రాపంచిక విషయాలపై విరక్తి కలిగి శాశ్వతం కాని సాంసారిక బంధనాలను, మమతానురాగాలనే సంకెళ్లను తెంచుకున్నాడు. అన్న రాజ్యమే కాకుండా, ఇతర రాజ్యాలను కూడా వదిలిపెట్టి సత్య,ధర్మ,శాంతి మార్గం కోసం తపస్సుకు వెళ్లిపోయాడు. బాహుబలి రాకుమారుడిగానే కాకుండా సమస్త ప్రపంచానికీ దేవుడనిపించుకున్నాడు.

– జి.జగదీశ్వరి, బెంగళూరు



ఇస్లాం సందేశం

తూకం తప్పకూడదు!

ఒకానొక పట్టణంలో ఒక వ్యాపారి ఉండేవాడు. ఒకరోజు వ్యాపారి దగ్గరికి అతడి గురువు వచ్చాడు. "గురూజీ! నా వ్యాపారం వృద్ధి చెందాలని దీవించండి" అని అభ్యర్థించాడు వ్యాపారి. "అల్లాహ్ నీ వ్యాపారంలో వృద్ధివికాసాలు ప్రసాదించుగాక. కానీ, నువ్వు ధాన్యాన్ని తూచేటప్పుడు నిజాయతీగా వ్యవహరించు" అని సూచించాడు గురువు.

ఎప్పుడూ తూకంలో మోసం చేసే ఆ వ్యాపారి గురువుగారి ఉపదేశంతో తన వైఖరిని మార్చుకున్నాడు. న్యాయంగా తూచడం మొదలుపెట్టాడు. అనతి కాలంలోనే అతని వ్యాపారం వృద్ధి చెందింది. ధాన్యాన్ని తూచడానికి బంగారంతో తూనిక రాళ్లను చేయించాడు. దీంతో ఎక్కడెక్కడివారో వచ్చి ఆ తూనిక రాళ్లను చూసి ఆశ్చర్యపోతూ ఉండేవారు.

ఒకరోజు అతడు ఆ తూనిక రాళ్లను తీసుకొని తన గురువు దగ్గరికి వెళ్లాడు. "గురువు గారూ! మీ ఆశీర్వాదంతో నా వ్యాపారం చాలా బాగుంది. బంగారు తూనికరాళ్లతో ధాన్యాన్ని తూచేంత వృద్ధి సాధించాను" అన్నాడు వ్యాపారి. "ఆ బంగారపు తూనికరాళ్లను తీసుకెళ్లి ఏటిలో పడవేయ్" అని గురువు ఆజ్ఞాపించాడు. గురువాజ్ఞ మేరకు బంగారం విలువ గురించి కూడా ఆలోచించకుండా వాటిని ఏరులో పడవేసి ఇంటికి చేరుకున్నాడు. ఈ సంఘటన జరిగిన మూడు రోజుల తర్వాత కొందరు రైతులు తమ ధాన్యాన్ని అమ్మడం కోసం పట్టణానికి వస్తున్నారు. రైతులు ఏరు దాటుతుండగా బంగారు తూకం రాళ్లు వారికి దొరికాయి. వాటిని చూడగానే.. ఇవి ఫలానా వ్యాపారివి అని గుర్తించారు. అతడి మంచితనం తెలిసిన రైతులు.. అలాంటి ఉత్తముడి సొమ్ము తీసుకోవడం భావ్యం కాదనుకున్నారు. తూకంరాళ్లను తీసుకెళ్లి ఆ వ్యాపారికి ఇచ్చేశారు. మళ్లీ తన దగ్గరికి చేరిన తూకంరాళ్లను గురువు దగ్గరికి తీసుకెళ్లాడు వ్యాపారి. "నేను వీటిని ఏరులో పారేశాను. మళ్లీ నా దగ్గరికి వచ్చాయి గురువు గారూ" అని విన్నవించుకున్నాడు. "నీవు ఎప్పుడైతే తూకంలో మోసం చేయడం మానేశావో.. దైవం నీ సంపదలో వృద్ధిని ప్రసాదించాడు. నిజాయతీగా సంపాదించావు కనుకనే.. నీ సొమ్ము మళ్లీ నీ దగ్గరికి చేరింద"న్నాడు గురువు.

– ఖైరున్నీసాబేగం

ధర్మసందేహం

మాంగల్యానికి అధిదేవత ఆమె...

వివాహ క్రతువులో వధువుతో గౌరీ పూజ చేయిస్తారు ఎందుకు?

భారతీయ సంప్రదాయంలో వివాహం అనేది ఒక పవిత్రమైన యజ్ఞం. ఈ క్రతువు ప్రారంభంలో వధువుతో గౌరీపూజ చేయిస్తారు. దంపతులిద్దరూ అరుంధతి నక్షత్రాన్ని దర్శించటంతో ఈ క్రతువు పూర్తవుతుంది. సతీత్వసిద్ధికి అరుంధతీ సందర్శనం. మాంగల్య సౌభాగ్య సిద్ధికోసం గౌరీపూజ చేయాలని చెబుతారు. గౌరీదేవి మాంగల్యానికి అధిదేవత. ఆమెకు 'సర్వమంగళా', 'మంగళగౌరి' అనే పేర్లున్నాయి. గౌరీదేవి భర్త అయిన పరమశివుడు కాలకూట విషం తాగినా ఆమె సౌభాగ్యానికి అంతరాయం కలుగలేదు. తన భర్త విషం స్వీకరించడానికి సిద్ధపడిన వేళలో ఆమె కలవరపడలేదు. వివాహం చేసుకోబోయే వధువు ముందుగా ఆ తల్లిని ఆరాధించడం ద్వారా పరిపూర్ణమైన



సౌభాగ్యాలను పొందుతారు.

–మల్లాప్రగడ శ్రీమన్నారాయణ

స్మరణీయం

ముక్కుపుడక మార్చింది... కీర్తనల పట్టం కట్టింది!

ముక్తి పొందాలంటే 'భక్తి' కావాలి... భక్తి రావాలంటే పరిణితి కావాలి... ఆ పరిణితి ఎవరిలో ఎప్పుడు ఎలా వస్తుందో తెలియదు...
రమణమహర్షి ఈ విషయాన్ని వివరిస్తూ 'నీలో ఆధ్యాత్మిక ప్రగతి ఏ స్థాయిలో ఉందో ఎవరూ చెప్పలేరు. అది అంతర్గతంగా జరిగే ఓ ప్రక్రియ'ని వివరించారు.
వాగ్గేయకారుడు, కర్ణాటక సంగీత పితామహుడు పురందరదాసు జీవితం దీనికి నిదర్శనం...

పురందరదాసు అసలు పేరు శ్రీనివాస నాయకుడు. ఊరు కర్ణాటకలోని శివమొగ్గ సమీపంలో ఉన్న క్షేమపుర. చిన్న వయస్సులోనే ధార్మిక విద్యను అధ్యయనం చేశాడు. సంగీత, సాహిత్యాల్లోనూ శిక్షణ పొందారు. వజ్రాల వ్యాపారంలో కోట్లు సంపాదించి 'నవకోటి నారాయణుడు' అనే పేరు గడించాడు. కానీ పరమలోభి, నాస్తికుడు. భర్తను చూసి దైవభక్తి, భూతదయగల అతని భార్య సరస్వతి బాధపడుతూ ఉండేది. ఒకరోజు ఒక ముసలి వ్యక్తి యాచిస్తూ శ్రీనివాసనాయకుడి వద్దకు వస్తే కసిరి పంపాడు. ఆ వ్యక్తి శ్రీనివాస నాయకుడి ఇంటికి వెళ్లి దానం చేయమని కోరగా, సరస్వతి తన 'ముక్కుపుడక'ను దానం చేసింది. దానిని తీసుకుని అమ్మేందుకు ఆ వ్యక్తి శ్రీనివాసనాయకుడి వద్దకు వెళ్లాడు. ముక్కుపుడకను చూసి తన భార్యదని గ్రహించి కొద్దిసేపు వేచి ఉండమని ఆ వ్యక్తికి చెప్పి ఇంటికి వెళ్లి భార్యను ముక్కుపుడకను చూపించమని అడిగాడు. దీనితో భర్తకు భయపడిన ఆమె ప్రాణాలు విడవాలని విషం తాగేందుకు సిద్ధపడింది. అయితే విషంలో ఆశ్చర్యంగా ముక్కుపుడక కనిపించడంతో భర్తకు ఇచ్చింది. దాన్ని తీసుకొని దుకాణానికి వెళ్లి చూడగా ఆ వ్యక్తి కనిపించలేదు. దీంతో శ్రీనివాస నాయకుడిలో ఆలోచన ప్రారంభమైంది. తన భార్యకు ముసలివ్యక్తి.. 'సంపదను పరిత్యజించి జీవితం దైవసేవకు కేటాయిస్తే నేను దర్శనమిస్తాను' అనే మాటలను చెప్పినట్లు తెలుసుకున్న శ్రీనివాస నాయకుడు భౌతిక సుఖాలపై విముఖుడు అయ్యాడు. తన ఆస్తిపాస్తుల్ని, డబ్బు, బంగారాలను బీదలకు పంచిపెట్టాడు. కట్టుబట్టలతో తులసిమాలలను మెడలో ధరించి, చేతిలో తంబురాను పట్టుకొని తన గ్రామం వదిలి 'హంపి' చేరుకున్నాడు. అక్కడ వ్యాసరాయలు శ్రీనివాస నాయకుడికి దీక్షను ఇచ్చి, మధ్వమత సిద్ధాంతాన్ని బోధించారు. 'పురందర విఠలా' అనే ముద్రతో కీర్తనలను రచించి భక్తి మార్గాన్ని ప్రచారం చేయమని ఆదేశించాడు. అప్పటి నుంచి శ్రీనివాస నాయకుడికి 'పురందరదాసు' అనే పేరు స్థిరపడింది. ఆనాటి నుంచి విష్ణువును పాండురంగ విఠలుడిగా కీర్తిస్తూ.. అనేక కీర్తనలు రచిస్తూ, గానం చేస్తూ ప్రజల్లో 'దాసభక్తి'ని పెంపొందించేందుకు కృషి చేశారు.

– ఐఎల్ఎన్ చంద్రశేఖరరావు



ఫిబ్రవరి 4న పురందరదాసు ఆరాధనోత్సవం

జన్మస్థలం: క్షేమపుర
తల్లిదండ్రులు: వరదప్పనాయకుడు, కమలాంబ
జననకాలం: క్రీ.శ. 1484
మరణం: క్రీ.శ. 1564 పుష్య బహుళ అమావాస్య
రచనలు: 4,75,000 కీర్తనలు (1,000 లభ్యం)

ఈనాడు సినిమా

క్రికెట్‌లో ఓపెనింగ్ జోడీపై
జట్టు జయాపజయాలు ఆధారపడి ఉంటాయి.

వాళ్లిద్దరూ కుదురుగా ఆడితే... భారీ స్కోరుకి గేట్లు తెరుచుకున్నట్లే. ఏ రంగంలో అయినా శుభారంభం చాలా అవసరం. 'మంచి ప్రారంభం.. సగం విజయం' అనేది అందుకే. టాలీవుడ్ కూడా అలాంటి అదిరే ఆరంభాన్ని కోరుకుంది. సంక్రాంతి సీజన్‌లో వచ్చే సినిమాలతో ఘనమైన బోణీ కొట్టాలని ఆశ పడింది. కానీ అవేం నెరవేరలేదు. సంక్రాంతి సీజన్‌లో అంచనాలు మోసుకొచ్చిన చిత్రాలు బాక్సాఫీసు దగ్గర బోల్తా పడడంతో ఈ ఏడాదికి ఆశించిన 'ఓపెనింగ్' లభించలేదు. దాంతో తొలి నెల వెలవెలబోయింది.


'ఎఫ్ 2'

తొలి నెల... వెలవెల

టాలీవుడ్‌కి దక్కని శుభారంభం


'ఎన్టీఆర్ – కథానాయకుడు'

సంక్రాంతితో టాలీవుడ్ క్యాలెండర్ మొదలవుతుంది. ఈ సీజన్‌లో ఎలాగూ భారీ చిత్రాలు విడుదలకు సిద్ధమవుతాయి కాబట్టి.. వాటిపై మంచి అంచనాలే ఏర్పడతాయి. ఈ సంక్రాంతికి టాలీవుడ్‌లో ముక్కోణపు పోటీ కనిపించింది. తెలుగు చిత్రాలు 'ఎన్టీఆర్ - కథానాయకుడు', 'వినయ విధేయ రామ', 'ఎఫ్ 2' బరిలో నిలిచాయి. అనువాద చిత్రం 'పేట' కూడా ఈ మూడు చిత్రాలకు సవాల్ విసిరింది. జనవరి 9, 10, 11, 12... ఇలా రోజుకో సినిమా రావడంతో బాక్సాఫీసు కళకళలాడింది. అయితే వీటిలో 'ఎఫ్ 2' మాత్రమే విజయాన్ని అందుకుంది.

'ఎన్టీఆర్'కి మంచి ఓపెనింగ్స్ లభించినా బాక్సాఫీసు దగ్గర నిలదొక్కుకోలేకపోయింది. ఎన్టీఆర్‌గా బాలయ్య అభినయాన్ని, క్రిష్ దర్శకత్వ ప్రతిభని మెచ్చుకున్నా ప్రేక్షకుల నుంచి సరైన స్పందన లభించలేదు. మొత్తంగా చూస్తే పంపిణీదారులకు ఈ చిత్రం నష్టాన్నే మిగిల్చింది. రామ్‌చరణ్ - బోయపాటి శ్రీను కలయికలో వచ్చిన 'వినయ విధేయ రామ' అంచనాల్ని తలకిందులు చేసింది. కథ కథనాలలో కొత్తదనం కనిపించకపోవడం, యాక్షన్ సన్నివేశాల్లో లాజిక్కులు మిస్సవ్వడం ఈ చిత్రానికి శాపంగా మారాయి. విడుదలకు ముందు దాదాపు రూ.వంద కోట్ల బిజినెస్ చేసిన ఈ చిత్రం, అందులో సగం కూడా రాబట్టుకోలేదు. అనువాద చిత్రం 'పేట' ఓ మాదిరి ఫలితాన్ని రాబట్టింది కానీ ఆశించిన వసూళ్లు మాత్రం దక్కలేదు.

వెంకటేష్, వరుణ్‌తేజ్ మాత్రం 'ఎఫ్ 2'తో ఆకట్టుకున్నారు. పండగ సీజన్ చివర్లో వచ్చిన ఈ చిత్రం... సంక్రాంతి విజేతగా నిలిచింది. ఈనెల చివరి వారంలో వచ్చిన ఒకే ఒక్క చిత్రం 'మిస్టర్ మజ్ను'. వెంకీ అట్లూరి దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో అఖిల్ కథానాయకుడు. యువతరాన్ని టార్గెట్ చేసిన ఈ చిత్రం లక్షిత ప్రేక్షకుల మెప్పుని పొందలేకపోయింది. మొత్తంగా ఈనెలలో 5 చిత్రాలు విడుదలైతే 'ఎఫ్2' ఒక్కటే నిర్మాతకు, పంపిణీదారులకు లాభాలను మిగిల్చింది.


'పేట'


'వినయ విధేయ రామ'


'మిస్టర్ మజ్ను'

ఓవర్సీస్‌లోనూ ఇంతే!

ఈమధ్య కాలంలో ఓవర్సీస్ వసూళ్లు టాలీవుడ్‌కి కొత్త ఊపిరి పోస్తున్నాయి. సినిమా హిట్టయితే డాలర్ల వర్షం కురిపిస్తున్నాయి. ఈ సంక్రాంతికీ ఓవర్సీస్ బిజినెస్ భారీ ఎత్తున సాగింది. బాలకృష్ణ, చరణ్, వెంకటేష్ సినిమాల హక్కుల్ని రూ.కోట్లు పోసి కొన్నారు. 'మిస్టర్ మజ్ను'కీ మంచి ధరే పలికింది. అయితే ఓవర్సీస్‌లోనూ సంక్రాంతి సినిమాలకు చుక్కెదురైంది. 'ఎఫ్ 2' మినహాయిస్తే మిగిలినవన్నీ కనీస వసూళ్లు అందుకోలేక డీలా పడ్డాయి. గత రెండు నెలలుగా ఓవర్సీస్‌లో ఏ చిత్రానికీ సరైన వసూళ్లు లభించడం లేదు. దాంతో అక్కడి పంపిణీదారులు తీవ్ర నష్టాల్ని చవిచూడాల్సి వచ్చింది. సంక్రాంతి సీజన్ అయినా గట్టెక్కిస్తుంది అనుకుంటే ఈసారీ వాళ్లకు నిరాశే మిగిలింది.


దీపిక పదుకొణె

'మామి' అధ్యక్షురాలు దీపిక

బాలీవుడ్ అగ్ర కథానాయికగా దూసుకుపోతోంది దీపికా పదుకొణె. 'పద్మావత్' చిత్రంతో ఆమె కీర్తి మరింత పెరిగింది. తాజాగా ఆమెకు మరో గౌరవం దక్కింది. మామి (ముంబయి అకాడెమీ ఆఫ్ మూవింగ్ ఇమేజ్) చిత్రోత్సవాలకు కొత్త అధ్యక్షురాలిగా దీపిక నియమితురాలైంది. ఈ విషయాన్ని 'మామి' డైరెక్టర్ అనుపమ చోప్రా ట్విటర్ ద్వారా వెల్లడించారు. గత నాలుగేళ్లుగా ఆమీర్ ఖాన్ భార్య, దర్శకురాలు కిరణ్‌రావ్ ఈ పదవిలో ఉన్నారు. "ఇది నాకు దక్కిన గొప్ప గౌరవమే కాదు, అంతకంటే పెద్ద బాధ్యత కూడా. సినిమా ప్రేమికుల్ని, సినీ ప్రముఖుల్ని ఒక్కచోటకు చేర్చే 'మామి' ఆశయాలకు అనుగుణంగా ముందుకు వెళతాను" అని చెప్పారు దీపిక. కిరణ్‌రావ్ స్పందిస్తూ "నాలుగేళ్లు 'మామి'కి సేవలు అందించడం ఆనందంగా ఉంది. దేశవ్యాప్తంగా ఎంతోమంది అభిమానులున్న దీపిక కొత్త అధ్యక్షురాలు కావడాన్ని స్వాగతిస్తున్నాను" అన్నారు. ఓ కొత్త సినిమాతో బిజీగా ఉండటంతోనే కిరణ్‌రావ్ ఈ బాధ్యతల నుంచి తప్పుకున్నట్లు సమాచారం.

పంచ్ డైలాగ్

సామాన్యుడికి అందుబాటులో లేని కళ సంకుచితమై సమసిపోతుంది.

చిత్రం: జయభేరి


– పంపినవారు: జాస్తి వరప్రసాదరావు, నెల్లూరు


రకుల్‌ప్రీత్ సింగ్

అలా సంతృప్తి పడతానంతే

"నేను నటించే ప్రతి పాత్రలోనూ ఎక్కడో ఒక చోట నేనుంటాను. అలాగని ఏ దశలోనూ నాకు నచ్చినట్టుగా నటించాలనుకోను" అంటోంది రకుల్‌ప్రీత్ సింగ్. తెలుగుతో పాటు తమిళం, హిందీ భాషల్లో నటిస్తూ జోరు ప్రదర్శిస్తోంది రకుల్. వ్యక్తిత్వానికి దగ్గరగా ఉండే పాత్రల్లో నటించడం కంటే, పరిచయం లేని పాత్రల్లో నటించడమే అసలైన కిక్ అంటోంది రకుల్. సెట్‌లో ఆ రెండు పాత్రల్ని మీరు చూసే విధానం ఎలా ఉంటుందని అడిగితే... "రెండింటినీ దర్శకులు చెప్పినట్లు చేయడం తప్ప మరో ఆలోచన ఉండదు. నాకు తెలిసిన పాత్రే కదా అని ఎక్కువ చేయడం, తెలియకపోతే ఆ వంకతో దాన్ని తక్కువ చేయడం ఇష్టం ఉండదు. పాత్ర ఎలా ఉన్నా దాని కోసం ఎంత చేయాలో అంతా చేస్తా. అయితే ఏ పాత్ర చేసినా అది నా వ్యక్తిత్వానికి ఎంత దగ్గరగా ఉందనేది మాత్రం చూస్తుంటా. 'దేవ్' సినిమాలో ఎప్పుడూ కష్టపడే ఓ అమ్మాయిగా కనిపిస్తా. ఆ ఛాయలు నా వ్యక్తిత్వంలోనూ కనిపిస్తాయి. అలా తెలుసుకొని సంతృప్తి పడుతుంటాను తప్పిస్తే, వాటిలో జోక్యం చేసుకోన"ంది రకుల్.

చినుకే నాకై చూసే


వి.వి.వినాయక్, అనురాగ్ కొణిదెన

అనురాగ్ కొణిదెన కథానాయకుడిగా నటిస్తున్న చిత్రం 'మళ్లీ మళ్లీ చూశా'. శ్వేత అవస్తి, కైరవి తక్కర్ కథానాయికలు. కొణిదెన కోటేశ్వరరావు నిర్మాత. పాయిదేవ రామన్ దర్శకుడు. శ్రవణ్ భరద్వాజ్ సంగీతం అందించిన ఈ చిత్రంలోని 'చినుకే నాకై చూసే' అనే గీతాన్ని బుధవారం హైదరాబాద్‌లో ప్రముఖ దర్శకుడు వి.వి.వినాయక్ ఆవిష్కరించారు. "పాట చాలా బాగుంది. వినసొంపుగా ఉంద"న్నారు వినాయక్. "ప్రేమకు ప్రకృతి తోడైతే ఎలా ఉంటుందో ఈ చిత్రంలో చూపిస్తున్నాం. సంగీతం, ఛాయాగ్రహణం ప్రధాన ఆకర్షణగా నిలుస్తాయ"న్నారు దర్శకుడు.

కథనమే ప్రధానం


అనసూయ

అనసూయ కథానాయికగా నటిస్తున్న చిత్రం 'కథనం'. అవసరాల శ్రీనివాస్ ప్రధాన పాత్రధారి. రాజేష్ నాదెండ్ల దర్శకుడు. బి.నరేంద్రరెడ్డి, శర్మ చుక్కా నిర్మాతలు. బుధవారం హైదరాబాద్‌లో అనసూయ, రణధీర్, ధన్‌రాజ్‌లపై కీలక సన్నివేశాలను చిత్రించారు. ఈ సందర్భంగా అనసూయ మాట్లాడుతూ "పేరుకి తగ్గట్టే కథనానికి ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చిన చిత్రమిది. ప్రేక్షకుల్ని థ్రిల్‌కి గురిచేస్తుంది. సహాయ దర్శకురాలి పాత్రలో కనిపిస్తా. టీజర్‌కి మంచి స్పందన లభించింద"న్నారు. నరేంద్ర రెడ్డి మాట్లాడుతూ "అనసూయ అభినయం ఆకట్టుకుంటుంది. పృథ్వీ, ధన్‌రాజ్, వెన్నెలకిషోర్, రణధీర్ పాత్రలు నవ్విస్తాయి. టాకీ పూర్తయింది. మిగిలిన రెండు పాటల్నీ త్వరలోనే చిత్రిస్తాం. వేసవిలో విడుదల చేస్తామ"న్నారు. "అనసూయకి స్నేహితుడిగా నటిస్తున్నాను. వినోదం సమ్మిళితమై సాగే సరికొత్త థ్రిల్లర్" అని ధన్‌రాజ్ చెప్పారు. ఈ చిత్రానికి ఛాయాగ్రహణం: సతీష్ ముత్యాల, సంగీతం: సునీల్ కశ్యప్.

యువతరానికి ఓ పాఠం


సుమన్

సుమన్ ప్రధాన పాత్రధారిగా నటించిన చిత్రం 'బిచ్చగాడా మజాకా'. కె.ఎస్.నాగేశ్వరరావు దర్శకత్వం వహించిన ఈ చిత్రం శుక్రవారం విడుదల అవుతోంది. ఈ సందర్భంగా సుమన్ హైదరాబాద్‌లో పాత్రికేయులతో మాట్లాడారు. "దర్శకుడికి ఇదే తొలి చిత్రం. కానీ చిత్రరంగంలో ఆయనకు సుదీర్ఘ అనుభవం ఉంది. నా పాత్ర ఆకట్టుకుంటుంది. కథానాయికకు తండ్రిగా నటిస్తున్నాను. చాలా ప్రాక్టికల్‌గా ఆలోచించే పాత్ర నాది. కష్టపడి సంపాదించడం ఎందుకు? అడ్డదారులు ఉండగా అని యువత భావిస్తోంది. అలాంటి వాళ్లకు ఈ చిత్రం ఓ పాఠంగా మిగిలిపోతుంది. ముఖ్యంగా నిరుద్యోగులు చూడాల్సిన సినిమా ఇది" అన్నారు. పరిశ్రమలో వస్తున్న ప్రతినాయక పాత్రల గురించి చెబుతూ "బలమైన ప్రతినాయకుడు ఉన్నప్పుడే హీరోయిజం పండుతుంది. ఈ విషయం రాజమౌళి బాగా పసిగట్టారు. 'బాహుబలి'లో రానా పాత్రని తీర్చిదిద్దిన విధానం బాగా నచ్చింది. చివరి వరకూ ఓటమి ఒప్పుకోని పాత్రగా రానా పాత్రని మలిచారు. అలాంటి పాత్రలొస్తే చేయడానికి సిద్ధమే" అన్నారు.

నవరస వల్లభుడు


ఎలీసియాన్, తనిష్క్‌రెడ్డి, మేఘ్లా ముక్తా

తనిష్క్‌రెడ్డి, మేఘ్లా ముక్తా, ఎలీసియాన్ నటించిన చిత్రం 'సకల కళా వల్లభుడు'. శివ గణేష్ దర్శకత్వం వహించారు. అనిల్, త్రినాథ్, కిషోర్, శ్రీకాంత్ నిర్మాతలు. వచ్చే నెల 1న విడుదల కానుంది. ఈ సందర్భంగా బుధవారం హైదరాబాద్‌లో కథానాయకుడు మాట్లాడుతూ "నవరసాలూ ఉన్న కథ ఇది. అందుకే ఆ పేరు పెట్టాం. వినోదానికి అధిక ప్రాధాన్యం ఇచ్చాం. పాటలు, పోరాటాలు ఆకట్టుకుంటాయ"న్నారు. "ప్రేమ, సెంటిమెంట్, యాక్షన్, వినోదం.. ఇలా సకల కళలూ ఉన్న చిత్రమిద"న్నారు దర్శకుడు శివ గణేష్. "పృథ్వీ, జీవా కామెడీ, అజయ్ పట్నాయక్ సంగీతం, సాయి చరణ్ ఛాయాగ్రహణం ప్రధానాకర్షణ" అన్నారు నిర్మాతలు.

'4 లెటర్స్' గీతాలు


ఉదయ్‌కుమార్, ఈశ్వర్, కె.అచ్చిరెడ్డి, సురేష్, ఎస్వీ కృష్ణారెడ్డి, అంకిత, టువ చక్రవర్తి, భీమ్స్, ఆర్.రఘురాజ్, భాస్కర్ రాజు

ఈశ్వర్, అంకిత, టువ చక్రవర్తి నాయకానాయికలుగా నటించిన చిత్రం '4 లెటర్స్'. ఆర్.రఘురాజ్ దర్శకుడు. దొమ్మరాజు హేమలత, దొమ్మరాజు ఉదయ్‌కుమార్ నిర్మాతలు. భీమ్స్ స్వరకర్త. బుధవారం హైదరాబాద్‌లో పాటల విడుదల కార్యక్రమం జరిగింది. పాటల సీడీలను దర్శకనిర్మాతలు ఎస్వీ కృష్ణారెడ్డి, కె.అచ్చిరెడ్డి విడుదల చేశారు. చిత్ర దర్శకుడు మాట్లాడుతూ "నవతరానికి నచ్చే ప్రేమకథ ఇది. అంతర్లీనంగా ఇంజినీరింగ్ విద్యార్థుల సమస్యని జోడించి వినోదభరితంగా మలిచాను. ఇప్పటిదాకా ఏ సినిమాలోనూ లేని ఓ కొత్త విషయాన్ని చూపామ"న్నారు. నిర్మాత ఉదయ్‌కుమార్ మాట్లాడుతూ "సత్యానంద్ దగ్గర శిక్షణ తీసుకొన్నాడు ఈశ్వర్. వచ్చే నెల 8న చిత్రాన్ని విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నాం" అన్నారు. సంగీతదర్శకుడు భీమ్స్ మాట్లాడుతూ "వినసొంపైన నాలుగు పాటల్ని సురేష్ ఉపాధ్యాయ రాశార"న్నారు. కార్యక్రమంలో సురేష్, చంద్రబోస్, సురేష్ ఉపాధ్యాయ, భాస్కర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

వసుంధర

మిల్లెట్స్ మణి

స్వశక్తి



అన్నిసార్లూ జీవితం మనం అనుకున్నట్టు ఉండదు. ఎన్నో ఒడిదొడుకులు... ఊహించని సమస్యలు ఇబ్బంది పెట్టేస్తుంటాయి. అలాంటి కష్టాలన్నింటినీ సమర్థంగా దాటుకుని... తనకంటూ ఓ ఉనికి ఏర్పరచుకుంది ఖమ్మం జిల్లా వైరాకు చెందిన మణి. ఒంటరి తల్లిగా కూతురిని పెంచి పెద్ద చేయడమే కాదు... చిరుధాన్యాల మొలకల పిండితో రకరకాల పదార్థాలు, రెడీ టు మిక్స్‌లు తయారు చేస్తోంది.

నేను పెద్దగా చదువుకోలేదు. అలాగని గొప్ప జీవితం కూడా ఊహించుకోలేదు. అందుకేనేమో నా జీవితాన్ని ప్రతికూల పరిస్థితుల్లోనూ సానుకూలంగా మలుచుకున్నా. అసలేం జరిగిందంటే... మాది ఖమ్మం జిల్లా వైరా. నాకు చిన్నతనంలోనే పెళ్లైంది. వెంటనే పాప పుట్టింది. ఆయన వృత్తిరీత్యా మేం హైదరాబాద్‌లో ఉండేవాళ్లం. అయితే ఆయనకీ నాకూ వయసులో చాలా తేడా ఉంది. దానికితోడు మరికొన్ని కారణాలు, పరిస్థితుల వల్ల ఒంటరిదాన్నయ్యా. అప్పుడు నా వయసు కేవలం పద్దెనిమిదేళ్లే. నాకు తోడు పాప. సమస్యలు ఎదురైనా నా బిడ్డకు మంచి భవిష్యత్తు ఇవ్వడమే లక్ష్యం అనుకున్నా.


ఎవరికీ భారం కాకుండా...

నాకు ఆత్మాభిమానం ఎక్కువ. పుట్టింటి వాళ్లపై ఆధార పడదల్చుకోలేదు. అందుకే హైదరాబాద్‌లోనే ఉండిపోయా. చిన్నతనంలోనే కుట్లు, అల్లికలు నేర్చుకున్నా కాబట్టి ఆ కళల్ని జీవనోపాధిగా ఎంచుకున్నా. అప్పట్లో వాటికి బాగా ఆదరణ ఉండేది. ఇంట్లోనే చుట్టుపక్కల మహిళలకు నేర్పించేదాన్ని. పాప స్కూల్‌కి వెళ్లడం మొదలుపెట్టాక పోచంపల్లికి దగ్గర్లో ఉన్న రామానంద తీర్థ ఇనిస్టిట్యూట్‌లో పెయింటింగ్ నేర్చుకున్నా. శిక్షణ పూర్తయ్యాక దాన్ని ఉపాధిగా మార్చుకున్నా. కొన్నాళ్ల తరువాత జేఎన్‌టీయూలో టైలరింగ్, ఫ్యాషన్ డిజైనింగ్ కోర్సుల్లో శిక్షణ తీసుకున్నా. సర్టిఫికెట్ వచ్చింది. ఎప్పటికప్పుడు మనం అప్‌డేట్ కాకపోతే మార్పులను తట్టుకుని నిలబడటం సాధ్యం కాదనేది నా అభిప్రాయం. అందుకే నన్ను నేను ఎప్పుడూ అప్‌డేట్ చేసుకోవాలని అనుకుంటా. సవాళ్లు, సమస్యలు ఎదురైనా... కూతుర్ని పెంచే క్రమంలో ఎన్ని ఇబ్బందులు పడినా... అన్నింటినీ మౌనంగానే భరించా. ఎన్నో అంశాల్లో శిక్షణ తీసుకున్న నేను చిరుధాన్యాల వైపు రావడానికి కారణం మా ఇంటి వాతావరణమే. మా ఇంట్లో వాటిని ఎక్కువగా వాడేవాళ్లం. మా అమ్మమ్మ వాటి గురించి పదే పదే చెబుతుండేది. మా తమ్ముడు జర్మనీలో ఉండేవాడు. వాడికోసం నేను జావపిండి, రెడీ మిక్స్‌లు తయారు చేసి పంపేదాన్ని. మా తమ్ముడి దగ్గర వాటిని చూసిన వాళ్లు తమకూ కావాలని అడిగేవారట. దాంతో నేను మళ్లీ తయారుచేసి కొరియర్‌లో పంపించేదాన్ని. అయితే వాటికి డబ్బులు తీసుకునేదాన్ని కాదు. క్రమంగా మా చుట్టుపక్కల వాళ్లు కూడా అడగడం మొదలుపెట్టారు. నేనొక్కదాన్నే అలా ఇవ్వడం సాధ్యం కాదు. పైగా ఖర్చు. అందుకే బాగా ఆలోచించి దీన్నో ఉపాధిగా మార్చుకోవాలని అనుకున్నా. అలా గతేడాది జొన్నలు, అరికెలు, సామలు, ఊదలు, సజ్జలు, అండుకొర్రల్ని కొని రోట్లో దంచి.. పిండి పట్టించి.. ప్రాసెస్ చేయించి రకరకాల పదార్థాలు తయారు చేయించేయడం మొదలుపెట్టా. నేరుగా చిరుధాన్యాల్లో కంటే మొలకల్లోనే ఎక్కువ పోషకాలు ఉంటాయని తెలిసింది. అప్పట్నుంచీ కాస్త కష్టమే అయినా గింజల్ని మొక్క కట్టిస్తూ పొడి తయారు చేస్తున్నా. ఆ పిండితో చెక్కలు, చక్రాలు, జంతికలు, లడ్డూలు, బూందీ, కజ్జికాయలు, బూరెలు... ఇలా రకరకాల పదార్థాలు తయారు చేశా. అలానే ఇడ్లీ, దోశ, రెడీమిక్స్‌లు, ఇడ్లీరవ్వ, దోశపిండి, చపాతీపిండి, చెక్కల పిండి, జావలు పిండి కూడా చేసి అమ్ముతున్నా.

విదేశాలకు ఎగుమతి...

నేను చేసిన పదార్థాలు చుట్టుపక్కల వాళ్లందరికీ బాగా నచ్చాయి. ఇంకా కావాలని అడిగేవారు. మా మేనమామల సాయంతో వైరాలోనే ఓ ప్రాసెసింగ్ యూనిట్‌ను ఏర్పాటు చేశా. అక్కడ మొలకలు వచ్చిన చిరుధాన్యాలను పిండిగా చేయించి హైదరాబాద్ తెప్పించుకుంటా. మళ్లీ వాటిని ప్రాసెస్ చేసి రకరకాల పిండి పదార్థాలుగా మారుస్తా. అక్కడ యూనిట్ పెట్టడం వల్ల కార్మికులు, కొన్ని ఖర్చులు కలిసొచ్చాయి. నేను వీలున్నప్పుడల్లా వెళ్లొస్తుంటా. ముడిసరకు ఖమ్మం చుట్టుపక్కల ప్రాంతాలు, నంద్యాల, రాయలసీమ నుంచి తెప్పించుకుంటా. నేను తయారు చేసినవి మా చుట్టుపక్కల వారికి, అమెరికా, లండన్, జర్మనీ, కెనడాలో ఉన్నవారికీ పంపుతున్నా. ఈ మధ్య అందరికీ ఆరోగ్యం మీద శ్రద్ధ పెరిగింది. దాంతో చిరుధాన్యాలను తినడానికి ఆసక్తి చూపుతున్నారు. నాకు ఆర్డర్లు బాగానే వస్తున్నాయి. మరికొంత మార్కెటింగ్ చేయాల్సి ఉంది. ఒంటరిగా అన్నీ నేనే చేసుకోవాలి కాబట్టి కాస్త కష్టమే. ఈ వ్యాపారం కోసం పదిలక్షల రూపాయల పెట్టుబడి పెట్టా. పలువురికి మేలు చేసే పదార్థాలు అందిస్తున్నందుకు ఆనందంగా ఉంది. ఇప్పుడిప్పుడే లాభాలు వస్తున్నాయి. మరోవైపు కూతుర్ని చదివించుకుంటూ బాగా చూసుకుంటున్నాననే ఆత్మసంతృప్తి ఉంది. ఇప్పుడు మా పాప డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతోంది. తనూ కొన్ని పనుల్లో సాయం చేస్తుంటుంది.


– పద్మ వడ్డె



వాళ్లిద్దరికి సంబంధం ఉందేమో!

నేనిప్పుడు బీటెక్ మూడో సంవత్సరం చదువుతున్నా. మా క్లాస్‌లో నలుగురైదుగురు స్నేహితులు ఉన్నారు. బీటెక్ సెకండ్ ఇయర్‌లో ఉన్నప్పుడు క్లాస్‌మేట్‌తో ప్రేమలో పడ్డా. ఆ విషయం మా ఇంట్లో తెలియదు కానీ నా మిత్ర బృందానికి తెలుసు. ఈ మధ్య నా స్నేహితురాలు నేను ప్రేమిస్తోన్న అబ్బాయితో ఎక్కువగా మాట్లాడటానికి ప్రయత్నిస్తోంది. చాలా చనువుగా మెలుగుతోంది. నా ముందు మాత్రం మాట్లాడటానికి ఇష్టపడట్లేదు. తరచూ ఫోన్లు, ఛాటింగ్ చేస్తోంది. ఆ అబ్బాయిని అడిగితే 'నాకేం తెలియదు. అందరిలానే క్యాజువల్‌గా మాట్లాడుతోంది' అని అంటాడు. నా స్నేహితురాలిని కూడా అడగాలని ఉంది కానీ... గొడవలు అవుతాయని ఆలోచిస్తున్నా. వాళ్లిద్దరి మధ్య సంబంధం ఉందని అనుమానంగా ఉంది. కానీ తొందరపడలేను. అలాగని ఏం చేయాలో అర్థంకావడంలేదు. ఏదయినా పరిష్కారం ఉందా? – ఓసోదరి

డియర్ వసుంధర




డాక్టర్ పద్మజ
సైకాలజిస్ట్

మీరు విద్యార్థిని. వ్యక్తిగతంగా, కెరీర్‌పరంగా ఎంతో ఎదగాల్సి ఉంది. ప్రస్తుతం మీరు అలాంటి విషయాల మీద దృష్టి పెట్టాల్సిన సమయం ఇది. అలా కాకుండా స్నేహితులు, ప్రేమ గురించి మీరు మరీ ఎక్కువగా ఆలోచించి... ఆందోళన పడుతున్నారని అర్థమవుతోంది. ప్రేమ, పెళ్లి అనేవి మన జీవితంలో భాగం మాత్రమే అని మీరు అర్థం చేసుకోవాలి. మీరు, మీ సహాధ్యాయిని ప్రేమిస్తున్నానని అనుకుంటున్నారు. అలానే ఇద్దరిమధ్యా అనుబంధం గాఢంగా ఉందని నమ్ముతున్నారు. ఏ అనుబంధానికైనా పునాదులు ముఖ్యం. అవి ఉంటేనే బంధం రెట్టింపవుతుందని గుర్తించండి. మీ బంధంలో నమ్మకం, గౌరవం, విలువలు అనేవి... ముఖ్యం. మీ ఇద్దరి మధ్యా సరైన అవగాహన ఉంటే పరస్పరం పారదర్శకంగా ఉంటారు. ఏం జరుగుతోంది... ఏం చేయాలనేది ఇద్దరూ కలిసి చర్చించుకుంటారు. కానీ ఇక్కడ మీ స్నేహితురాలి తీరు అనుమానాలకు తావిస్తోంది. పైగా మీ ఒక్కరిలోనే ఆందోళన కనిపిస్తోంది. ఆ అబ్బాయిలో స్పష్టత ఉంది. మీరు అడిగితే ఏమీ లేదని చెబుతున్నాడు. మీరు అతను నిజం చెప్పట్లేదు అని అనుకోవడం వల్లనే మీకా ఆందోళన. ఒకవేళ అతను మీకు అనుమానం వచ్చేలా ఏమైనా ప్రవర్తిస్తున్నాడా.. అది మీరు గమనించారా...! ఏది ఏమైనా అతడిని మాత్రం పూర్తిగా నమ్మడంలేదు. ఇక్కడ మీ ఇద్దరూ బాగుండాలంటే కావల్సింది పరస్పర అవగాహన. ఆ స్పష్టత, అవగాహన ఉండి, ఒకరినొకరు అర్థం చేసుకుంటే గనుక.... మీ స్నేహితురాలే కాదు, అతనిపట్ల ఎవరు ఆకర్షణకు లోనైనా మీ బంధం బీటలు వారదు. చాలా సందర్భాల్లో గొడవలకు కారణం సరైన కమ్యూనికేషన్ లేకపోవడమే. ఇప్పటికీ మించిపోయింది లేదు. ఒకరికొకరు మనస్ఫూర్తిగా మాట్లాడుకోండి. అప్పుడే స్పష్టత వస్తుంది. అలానే మీ వంతుగా ఇద్దరి మధ్యా అనుబంధం పెంచుకొనే ప్రయత్నాలు మొదలుపెట్టండి.

మీ ఆత్మన్యూనత, అభద్రత, విశ్వాసలేమి, అవగాహన రాహిత్యానికి ఏ కారణాలు దోహదం చేస్తున్నాయో ఇద్దరూ కలిసి చర్చించుకోండి. ఇద్దరూ కలిసి ఎలా పరిష్కరించుకోవాలో ఆలోచించుకోండి. ఇద్దరూ ఒకటే మాట మీద ఉంటే గనుక ఇటువంటి గొడవలకు తావుండదు. మూడో వ్యక్తి చనువు వల్ల మీ బంధం బీటలు వారకుండా ఉండాలంటే... ఏం చేయాలో కలిసి కూర్చుని ప్రణాళిక వేసుకోండి. మీరు చెప్పిన వాటన్నింటికీ అతను సుముఖంగా ఉండి... చేయడానికి సిద్ధపడితే మాత్రం మీరు కూడా కొంత మారాల్సి ఉంటుంది. మీ మధ్యలోకి ఎవరు వచ్చినా... ఇరువురి అనుబంధంలో తేడా రాదు అనే స్పష్టత తెచ్చుకోవాలి. నమ్మకాన్ని పెంచుకోవాలి. బంధానికి కట్టుబడి ఉండాలి. అతనికీ అదే ధైర్యమివ్వాలి. అప్పుడే మీ ఆందోళన తగ్గుతుంది. సంతోషం సగం బలం అవుతుంది.

మీ ప్రశ్నలు ఇకపై vasupsych@eenadu.net కు పంపించగలరు.

కారు... ఏనుగు అన్నీ కుషన్లే!





మెత్తని దిండు ఉంటే చాలు.. కంటి నిండా నిద్ర పడుతుంది. ఇక సోఫా, దివాన్‌లపై ఉంచే కుషన్లు మరింత సౌకర్యాన్ని కలిగిస్తాయి. అలాంటి కుషన్లే ఇవి. అయితే ఈ కుషన్లన్నీ దీర్ఘచతురస్రాకారం లేదా గుండ్రంగా ఉండవు. పెంపుడు జంతువు, మొక్క, కారు, పిల్లలు మెచ్చే కార్టూను, ఎమోజీ... ఇలా రకరకాల ఆకృతుల్లో ఆకట్టుకుంటున్నాయి. ఇంకెందుకాలస్యం. అంతర్జాలంలో దొరుకుతోన్న వీటిని నచ్చినట్లుగా ఎంచుకోండి. ఇంటిని అలంకరించేయండి.

email: vasundhara@eenadu.net

నజరానా

పచ్చిమిర్చి, కొత్తిమీర ఎక్కువ మొత్తంలో కొన్నారా... ఆ రెండింటినీ దోరగా వేయించి, ఉప్పు కలిపి ముద్దలా చేయండి. ఈ మిశ్రమాన్ని సీసాలోకి తీసుకుని ఫ్రిజ్‌లో ఉంచేయాలి. ఎక్కువ రోజులు నిల్వ ఉంటుంది. నచ్చిన కూరల్లో వేసుకోవచ్చు. పచ్చడిలానూ తినొచ్చు.

బంగారం వెండి



30న ముగింపు-క్రితం

	హైదరాబాద్		విజయవాడ	
బంగారం(24క్యా)	34,170	33,980	33,500	33,520
ఆర్నమెంట్	31,920	31,740	31,100	31,100
వెండి (కిలో)	41,360	41,130	41,200	41,200
	ప్రొద్దుటూరు		రాజమహేంద్రవరం	
బంగారం(24క్యా)	33,750	33,480	33,140	33,960
ఆర్నమెంట్	31,210	30,930	31,610	31,450
వెండి (కిలో)	41,400	40,900	41,200	41,200
	విశాఖపట్నం		తమిళనాడు	
బంగారం(24క్యా)	34,060	33,820	-------	-------
ఆర్నమెంట్	31,680	31,450	3,161	3,145 గ్రా
వెండి (కిలో)	41,500	40,000	43.80	43.60 గ్రా

మాస్క్‌తో మాయచేద్దాం

చర్మం తాజాగా ఉన్నప్పుడే ముఖం ఆకట్టుకునేలా అందంగా కనిపిస్తుంది. అది సాధ్యం కావాలంటే... మనంతట మనం చేసుకోవాల్సిన చికిత్సలు కొన్ని ఉన్నాయి. అవేంటంటే...

జెల్ మాస్క్: కలబంద గుజ్జు సహజ మాస్కులా పనిచేస్తుంది. తేమశాతం ఎక్కువగా ఉండే ఈ గుజ్జులో ఖనిజాలతోపాటు, మరెన్నో పోషకాలు ఉంటాయి. ఈ పోషకాలు చర్మానికి తేమను అందించి, మచ్చలను తొలగిస్తాయి. చర్మం కూడా బిగుతుగా మారుతుంది.



చెంచా కలబంద గుజ్జుకి రెండు చుక్కల విటమిన్ ఈ నూనె కలపాలి. ముందుగా ముఖాన్ని గోరువెచ్చని నీటితో శుభ్రం చేసుకుని తరువాత ఈ మిశ్రమాన్ని రాసుకోవాలి. ఆరాక కడిగేస్తే చాలు. ఇలా వారంలో రెండుసార్లు చేయాలి.

మృతకణాల మాస్క్: చెంచా కాఫీపొడికి రెండు చెంచాల నారింజ రసాన్ని కలిపి ముఖానికి రాసుకోవాలి. 20 నిమిషాల తరువాత కడిగేసుకుంటే... మృతకణాలన్నీ తొలగిపోతాయి. అలాగే చెంచా చొప్పున పెరుగు, చక్కెర కలిపి ముఖానికి రాసి మృదువుగా మసాజ్ చేసుకుంటే ముఖచర్మం తాజాగా మారుతుంది. ముఖం కూడా ఆరోగ్యంగా కనిపిస్తుంది.

పీల్ ఆఫ్ మాస్క్: బ్లాక్ హెడ్స్, మొటిమల్ని నివారించి.... చర్మాన్ని శుభ్రపరిచేదే పీల్ ఆఫ్ మాస్క్. ఇందుకోసం పాలు, తేనె సమపాళ్లలో తీసుకుని బాగా కలపాలి. ఈ మిశ్రమంలో దూదిని ముంచి... ముఖానికి రాసుకోవాలి. 20 నిమిషాల తరువాత చల్లని నీటితో కడిగేసి మాయిశ్చరైజర్ రాసుకుంటే చాలు. ఇలా వారానికోసారి చేస్తుంటే చర్మం ఆరోగ్యంగా కనిపిస్తుంది.

సిస్టర్ సింధూజ... జీతం తీసుకోదు!

ఎవరైనా ఉద్యోగం చేసేది జీతం కోసమే. ఆమె మాత్రం ఆర్థిక సమస్యలున్నా... జీతం గురించి ఆలోచించకుండా పేదలకు సేవ చేయాలనుకుంది. అలా ప్రభుత్వ ఆసుపత్రిలో నర్సుగా చేరింది. ఆమే సిస్టర్ సింధూజ. మహబూబ్‌నగర్‌లోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో స్టాఫ్ నర్సుగా ఉచితంగా సేవలందిస్తోందామె.



సింధూజది నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రం. తండ్రి షౌరెడ్డి, తల్లి అన్నామేరీ. నర్సు కావాలని చిన్నతనంలోనే అనుకున్న ఆమె... హైదరాబాద్‌లోని నర్సింగ్ కళాశాలలో బీఎస్సీ నర్సింగ్ పూర్తిచేసింది. శిక్షణ పూర్తయ్యాక తన పంథాను మార్చుకుంది. ప్రయివేటు ఆసుపత్రుల్లో పనిచేస్తే మంచి జీతం వస్తుందని తెలిసినా వద్దనుకుంది. వచ్చిన అవకాశాల్ని వదిలేసుకుంది. పేద ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వ ఆసుపత్రిలో పని చేయడానికి సిద్ధమైంది. అలా మహబూబ్‌నగర్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి వెళ్లింది. అప్పటికి అక్కడ నియామక ప్రకటన



లేకపోయినా... ఉచితంగా సేవ చేసేందుకు అవకాశం కల్పించాలని ఆ అధికారులను కోరింది. దాంతో వాళ్లు అవకాశం ఇచ్చారు. అప్పటి నుంచి ఉచితంగా పేద రోగులకు సేవ చేస్తూ వేళకు పనికి హాజరవుతోంది. ప్రస్తుతం అక్కడ ఒప్పంద పద్ధతిలో పని చేస్తున్న స్టాఫ్ నర్సులకు నెలకు రూ.17 వేల చొప్పున జీతం ఇస్తున్నారు. సిస్టర్ సింధూజ మాత్రం ఒక్క రూపాయి తీసుకోదు. అలా ఆరు నెలలుగా ఏ మాత్రం లాభం ఆశించకుండా పనిచేస్తోందామె. ఆమె పనితీరు, నిబద్ధత చూసిన ఆసుపత్రి అధికారులు గణతంత్ర దినోత్సవం నాడు అందించే అవార్డులకు సింధూజ పేరును సిఫారసు చేశారు. ఆ రోజున కలెక్టర్ రొనాల్డ్‌రోస్ చేతులమీదుగా ప్రశంసాపత్రం అందుకుందామె. 'నేను తీసుకున్న శిక్షణకు మంచి ఉద్యోగమే వస్తుంది కానీ... పేదలకు సేవ చేయాలనే ఆలోచనతోనే జీతం తీసుకోవడంలేదు. కొన్నాళ్లు ఇలానే పని చేయాలనుకుంటున్నా. సేవ చేస్తే దేవుడి ఆశీస్సులు ఉంటాయని నమ్ముతా. నా సేవను గుర్తించి అధికారులు అభినందించడం ఆనందంగా ఉంది...' అని చెబుతుంది సింధూజ.

–షర్ఫొద్దీన్, న్యూస్‌టుడే వీరన్న పేట

గవద బిళ్లలకు శొంఠి గంధం

వాతావరణం ఎలాంటిదైనా చిన్నారులను అధికంగా బాధించే సమస్య గవద బిళ్లలు. అప్పుడప్పుడూ ఇవి పెద్దవారికి కూడా వస్తాయి. వాతావరణం చల్లగా ఉంటే ఈ సమస్య మరింత ఇబ్బందిపెడుతుంది. అలాంటప్పుడు ఈ లేపనాలు ప్రయత్నిస్తే... కొంతవరకూ ఉపశమనం ఉంటుంది.



లాలాజలాన్ని ఊరించే రెండు లాలాజల గ్రంథులు...మనకు దవడల్లో, అలాగే చెవికి కింది భాగంలో ఉంటాయి. వీటికి వచ్చే ఇన్‌ఫెక్షన్ వల్ల ఈ గ్రంథులు వాస్తాయి. అవే గవద బిళ్లలు. ఇదొక అంటువ్యాధి. ఒకరి నుంచి మరొకరికి నోటి తుంపరల ద్వారా వ్యాపిస్తుంది. ఈ వ్యాధి రాకుండా చిన్నతనంలో టీకాలు వేయిస్తాం. అయినప్పటికీ కొందరిలో ఈ సమస్య వస్తూంటుంది. దీని ప్రభావం వల్ల దవడల్లో వాపు, నొప్పి, ఒళ్లు నొప్పులు, జ్వరం వంటి సమస్యలు ఎదురవుతాయి.

ఇంటి వైద్యం



ఏం చెయ్యాలంటే...

గవదబిళ్లలు వస్తే గనుక విశ్రాంతి తీసుకోవడం చాలా అవసరం. చల్లని నీటికి దూరంగా ఉండాలి. అస్తమానూ గోరువెచ్చని నీరు తాగుతూ ఉండాలి. ఘనపదార్థాలను తగ్గించి, ద్రవ పదార్థాలను మాత్రమే ఎక్కువగా తీసుకోవాలి. అప్పుడప్పుడూ దానిమ్మ రసాన్ని కూడా తాగుతుంటే చాలా మంచిది. అలాగే వేడివేడిగా జావ తాగాలి. లేదంటే మెత్తగా వండిన అన్నం తీసుకోవచ్చు. కారం, పులుపు, మసాలాలను తగ్గించుకోవాలి. చలిగాలి తగలకుండా చూసుకోవాలి. వాపు మీద వేడినీళ్లతో కాపడం పెట్టుకుంటుంటే... కాస్తంత ఉపశమనంగా ఉంటుంది. అలాగే రాళ్ల ఉప్పుని వేడిచేసి మూట కట్టి దానితో కాపడం పెట్టుకున్నా... వాపు తగ్గుముఖం పడుతుంది.



డాక్టర్ గాయత్రీదేవి,
ఆరోగ్యపీఠం

వేప చిగుళ్లతో...

గవద బిళ్లల వల్ల వచ్చే వాపు, నొప్పి తగ్గడానికి పైపూతలు చాలా ఉపయోగపడతాయి. సున్నం, బెల్లాన్ని సమాన పాళ్లలో కలిపి పలుచని లేపనంలా తయారు చేసుకోవాలి. దీనిని వాపు మీద పూతలా వేసుకోవాలి. ఆరిన తరువాత ఆ పూత గట్టిగా అవుతుంది. అలా నొప్పి, వాపు తగ్గడానికి ఇది తోడ్పడుతుంది.

- శొంఠి కొమ్మును నీళ్లల్లో అరగదీసి గంధంలా తీసుకుని వాపుపై పూతలా రాయాలి. దీనితో వాపు, నొప్పి తగ్గుముఖం పడతాయి.
- వేప చిగుళ్లు, పసుపు కలిపి ముద్దలా నూరి పైపూతగా వాడొచ్చు.
- పసుపు, అవిసె ఆకుల రసం కలిపి పూతగా వేసుకుంటే ఉపశమనం లభిస్తుంది.
- కరక్కాయని నీళ్లల్లో అరగదీసి, ఆ గంధాన్ని పైపూతగా రాసుకోవాలి.

ఒకవేళ జ్వర తీవ్రత ఎక్కువగా ఉంటే గనుక ఇన్‌ఫెక్షన్ అధికంగా ఉన్నట్లు అర్థం. వెంటనే వైద్యుల్ని సంప్రదించాలి. అలా కాకుండా అశ్రద్ధ చేస్తే మాత్రం, మగపిల్లల్లో వృషణాలు, ఆడపిల్లల్లో అయితే అండాశయంపై ఈ ఇన్‌ఫెక్షన్ ప్రభావం పడే ప్రమాదం ఉంటుంది.

మీ ప్రశ్నలు ఇకపై vasuayur @eenadu.net కు పంపించగలరు.

చదువు

మనకు తెలిసిన వాటినే మళ్లీ వివరంగా తెలుసుకుంటూ సరదాగా చదువుకునేదే జీవశాస్త్రం. దీని అధ్యయనంతో మొక్కలు, జంతువులు మన జీవితాలతో ఎలా ముడిపడి ఉన్నాయో అర్థమవుతుంది. జీర్ణక్రియ జరిగే తీరు.. మూత్రపిండాల మాయాజాలం.. విటమిన్ల విశిష్టత వంటివన్నీ మనకు సంబంధించినవే అని అవగతమవుతుంది. వాటిపై అవగాహన పెంచుకొని పరీక్షలో బొమ్మల సాయంతో సమాధానాలు రాస్తే మంచి మార్కులు వస్తాయి. అందుకే బొమ్మలు వేయడం ప్రాక్టీస్ చేయాలి.

మంచి మార్కులు గీసుకోండి!

జీవ శాస్త్రం

పదో తరగతి జీవశాస్త్రం (బయాలజీ)లో మనకు తెలిసిన విషయాలనే కాస్త లోతుగా తెలుసుకుంటాం. ఈ సబ్జెక్టులో పట్టు కోసం స్నేహితులతో చర్చించటం, ఉపాధ్యాయులనుంచి సందేహాలు నివృత్తి చేసుకోవడం, ప్రయోగాలను అర్థం చేసుకోవటం, పటాలు గీయడంలో నైపుణ్యం సాధించటం అవసరం. అర్థం చేసుకున్నది సొంత వాక్యాల్లో రాస్తే మంచి మార్కులు సంపా

మైండ్ మ్యాపుల తయారీ

మైండ్ మ్యాపులు మనం నేర్చుకున్న అంశాన్ని దృశ్యీకరించి, ఆ అంశాన్ని ఎక్కువ కాలం గుర్తుండేలా చేస్తాయి. పూర్వ కాలం నుంచి ఈ మైండ్ మ్యాపులను వాడేవారు. ముఖ్యమైన అంశాలకు మైండ్ మ్యాపులు వేసుకోవడం నేర్చుకుంటే పాఠంలోని అంశాలను తేలిగ్గా అర్థం చేసుకోవచ్చు. పరీక్షల సమయంలో ఈ మ్యాపుల ప్రాముఖ్యం ఎక్కువ.

పదోతరగతి 10/10



దించవచ్చు. స్వీయరచనకు ప్రాధాన్యమిస్తూ ప్రతి అంశాన్నీ వివరించి రాయడం నేర్చుకోవటం మేలు. తార్కిక ఆలోచనతో ప్రశ్నలను అర్థం చేసుకుని, తగిన సమాధానాన్ని రాస్తే అత్యధిక మార్కులు/గ్రేడు సంపాదించవచ్చు.

పరీక్షలో ఇచ్చే ప్రశ్నలు విద్యార్థి జ్ఞానం, అవగాహన, నైపుణ్యం, నిత్య జీవిత వినియోగాన్ని పరీక్షించేలా ఉంటాయి. వీలున్నంతవరకూ ఫ్లో చార్టులు వేయడానికీ, బొమ్మల ద్వారా వివరించడానికీ ప్రయత్నించండి. ప్రశ్నపత్రం చదవడానికి ఇచ్చిన సమయం వినియోగించండి. ప్రశ్నలను అర్థం చేసుకోవడం చాలా ముఖ్యం. లేకుంటే అడిగిన ప్రశ్న ఒకటి, రాసిన జవాబు ఒకటి అయ్యే ప్రమాదం ఉంది. పాఠ్యాంశాలలోని భావనలను అర్థం చేసుకొని సొంతంగా వివరించడం, ఉదాహరణలివ్వడం, పోలికలు, భేదాలు చెప్పడం, కారణాలు వివరించడం, విధానాలను విశదీకరించడం చేయగలగాలి. అవసరమైన సమాచారాన్ని విశ్లేషించి, రాయడం సాధన చేయండి.

ప్రయోగాల గురించి రాసినపుడు, ప్రయోగ విధానాన్ని వివరిస్తూ, అర్థం అయ్యేలా పటాలు గీసి, భాగాలు గుర్తించాలి. ఒక మార్కు ప్రశ్నలు సరిగ్గా రాయాలంటే పాఠాలు ఆమూలాగ్రం అర్థం చేసుకోవాలి. సందేహాలను నివృత్తి చేసుకోవాలి. సన్నద్ధత సమయంలో అవసరమైనచోట పటాలు, మైండ్ మ్యాపులు, పట్టికలు తయారు చేసుకోండి.

ప్రతి పాఠం నుంచి ముఖ్యమైన పదాలు ఉంటాయి. విద్యార్థులు వీటికి అర్థాలు తెలుసుకుని, నోట్సులో రాసుకుంటే చాలా ఉపయోగం. పుస్తకంలో ఉన్నది ఉన్నట్లుగా కాక సొంతంగా జవాబులు రాయండి. అవసరమైనచోట పటాలు గీయండి. సందేహం వచ్చిన అంశాలపై ప్రత్యేకంగా నోట్సు తయారు చేసుకోండి. పాఠ్య పుస్తకంలోని అభ్యాసాలలో ఇచ్చిన ప్రశ్నలు ఉన్నవి ఉన్నట్లుగా పబ్లిక్ పరీక్షల్లో ఇవ్వరు. అలాంటి స్వభావం ఉన్న ప్రశ్నలను రూపొందించి ఇస్తారు.

ఏ ప్రశ్నకు ఎంత సమయంలో జవాబు రాయాలో నిర్ణయించుకోవాలి. ముందు రాసే ప్రశ్నలకు ఎక్కువ సమయం కేటాయిస్తే, తరువాతి వాటికి సమయం సరిపోదు. అందుకే మాదిరి పరీక్షలు రాస్తూ ఉంటే అవగాహన వస్తుంది.

-కె. విజయ భాను

పదోతరగతి జీవశాస్త్రం పరీక్షలో ముఖ్యమైన ప్రశ్నలు www.eenadupratibha.net లో

దరఖాస్తు చేశారా?



» ఏపీపీఎస్సీ-169 గ్రూప్ I సర్వీసు పోస్టులు
అర్హత: బ్యాచిలర్ డిగ్రీ; చివరితేది: ఫిబ్రవరి 7

» ఏపీ అగ్నిమాపకశాఖలో 85 డ్రైవర్ ఆపరేటర్ పోస్టులు
అర్హత: పదోతరగతి, డ్రైవింగ్ లైసెన్స్; చివరితేది: ఫిబ్రవరి 7

» రైల్వేలో 13,487 జూనియర్ ఇంజినీర్, ఇతర పోస్టులు
అర్హత: డిప్లొమా, ఇంజినీరింగ్ డిగ్రీ, బీఎస్సీ, బీసీఏ, పీజీడీసీఏ; చివరితేది: జనవరి 31

» యూపీఎస్సీ-ఎన్‌డీఏ అండ్ ఎన్ఏ (I) ఎగ్జామ్
అర్హత: ఇంటర్మీడియట్; చివరి తేది: ఫిబ్రవరి 4

» ఇండియన్ కోస్టుగార్డులో నావిక్ పోస్టులు
అర్హత: ఇంటర్మీడియట్; చివరితేది: జనవరి 31

పూర్తి సమాచారం www.eenadupratibha.net లో

సీఏపీఎఫ్



రక్షించాలి అనుకుంటే చాలు.. గుప్పెడు గుండెలో కొండంత ధైర్యం వచ్చి చేరుతుంది. అదే ఒక మెషిన్ గన్ మన చేతికి ఇచ్చి కాపలా కొలువును అప్పగిస్తే కంటికి రెప్ప కూడా పడదు. సరిగ్గా అలాంటి ఉద్యోగాలనే అందిస్తున్నాయి సెంట్రల్ ఆర్మ్‌డ్ పోలీస్ ఫోర్సెస్. పదోతరగతి, డిగ్రీ అర్హతలతో వీటిని సాధించుకోవచ్చు. ఇటీవల కేంద్రప్రభుత్వం 2.5 లక్షల కొత్త ఉద్యోగాలను సృష్టించబోతున్నట్లు ప్రకటించింది. అందులో కేంద్ర బలగాల కొలువులు లక్షకు పైగా ఉన్నాయి. వాటిని అందుకోవాలంటే ఇప్పటి నుంచే సన్నద్ధత మొదలుపెట్టాలి.

కేంద్ర బలగాలు కొలువు మార్గాలు

టెన్త్, డిగ్రీలతో అవకాశాలు

శారీరక సామర్థ్య, రాత పరీక్షల ద్వారా ఎంపిక

ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్స్‌ల మాదిరిగానే సెంట్రల్ ఆర్మ్‌డ్ పోలీస్ ఫోర్సెస్ (సీఏపీఎఫ్) ల్లో ఏటా నియామకాలు జరుగుతున్నాయి. ఇందులో పలు విభాగాలున్నాయి. పదో తరగతి విద్యార్హతతో ఇవన్నీ కలిసి ఉమ్మడి పరీక్ష ద్వారా కానిస్టేబుల్ ఖాళీలను భర్తీ చేస్తున్నాయి. డిగ్రీ అర్హతతో ఎస్సై, ఏఎస్సై పోస్టులకు సైతం ఉమ్మడి పరీక్ష ద్వారానే నియామకాలు జరుగుతున్నాయి. ఈ రెండు పరీక్షలూ స్టాఫ్ సెలక్షన్ కమిషన్ (ఎస్ఎస్‌సీ) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. సీఏపీఎఫ్‌ల్లో అసిస్టెంట్ కమాండెంట్ పోస్టులకు యూపీఎస్‌సీ ఏటా ప్రకటన విడుదలచేస్తుంది. మరికొన్ని పోస్టులకు ఆయా సంస్థలు నేరుగా ప్రకటనలు వెలువరిస్తున్నాయి. రాతపరీక్ష, ఫిజికల్, మెడికల్ టెస్టుల ద్వారా అభ్యర్థులను ఎంపిక చేస్తారు.

బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్ (బీఎస్ఎఫ్), సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ (సీఐఎస్ఎఫ్), సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (సీఆర్పీఎఫ్), సశస్త్ర సీమాబల్ (ఎస్ఎస్‌బీ), ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్ (ఐటీబీపీ), అస్సాం రైఫిల్స్ (ఏఆర్), నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ (ఎన్ఐఏ), సెక్రటేరియట్ సెక్యూరిటీ ఫోర్స్ (ఎస్ఎస్ఎఫ్)ల్లో కానిస్టేబుల్, ఎస్సై, ఏఎస్సై ఖాళీలను ఎస్సెస్సీ నిర్వహించే సెంట్రల్ ఆర్మ్‌డ్ పోలీస్ ఫోర్సెస్ (సీఏపీఎఫ్) ద్వారా భర్తీ చేస్తారు. ఒక్కో విడతలో యాభై వేలకు పైగా కానిస్టేబుల్, 3000కు పైగా ఎస్సై, ఏఎస్సై ఉద్యోగాలు లభిస్తున్నాయి. అసిస్టెంట్ కమాండెంట్ (ఏసీ) పోస్టు నియామకాలు యూపీఎస్‌సీ ద్వారా జరుగుతాయి. ఏటా 400 వరకు ఖాళీలు భర్తీ చేస్తున్నారు. ఈ ప్రకటనలు ప్రతి సంవత్సరం వెలువడుతున్నాయి. వీటితోపాటు అసిస్టెంట్ కమాండెంట్‌లో స్పెషలిస్టు ఉద్యోగాలతోపాటు కొన్ని ప్రత్యేక పోస్టులకు ఆయా సంస్థల వారీ ప్రకటనలు వెలువడుతున్నాయి.

స్టాఫ్ సెలక్షన్ కమిషన్ ద్వారా...

కానిస్టేబుల్ (జీడీ): పదో తరగతి ఉత్తీర్ణులు పరీక్ష రాసుకోవచ్చు. మహిళలూ అర్హులే. వయసు 18-23 మధ్య ఉండాలి. పురుషులు 170, మహిళలు 157 సెం.మీ. ఎత్తు ఉండాలి. కంప్యూటర్ ఆధారిత పరీక్ష, ఫిజికల్ ఎఫిషియన్సీ టెస్ట్, ఫిజికల్ స్టాండర్డ్ టెస్ట్, మెడికల్ పరీక్ష ద్వారా నియామకాలు చేపడతారు. ఈ ఉద్యోగాలకు ఎంపికైనవారికి రూ.21,700 మూలవేతనం చెల్లిస్తారు. దీనికి డీఏ, హెచ్ఆర్ఏ...అదనం.

పరీక్ష ఇలా: జనరల్ ఇంటెలిజెన్స్ అండ్ రీజనింగ్, జనరల్ నాలెడ్జ్ అండ్ జనరల్ అవేర్‌నెస్, ఎలిమెంటరీ మ్యాథ్స్, ఇంగ్లిష్ / హిందీ ఒక్కో విభాగం నుంచి 25 చొప్పున ప్రశ్నలు వస్తాయి. ప్రతి ప్రశ్నకు ఒక మార్కు చొప్పున వంద మార్కులకు ప్రశ్నపత్రం ఉంటుంది. 90 నిమిషాల్లో వీటిని పూర్తిచేయాలి. పరీక్షను ఆన్‌లైన్ విధానంలో నిర్వహిస్తారు. ప్రశ్నపత్రం ఇంగ్లిష్, హిందీ మాధ్యమాల్లో ఉంటుంది. ప్రశ్నలన్నీ బహుళైచ్ఛిక విధానంలో వస్తాయి. పురుషులు 5 కి.మీ. దూరాన్ని 24 నిమిషాల్లో, మహిళలు 1.6 కి.మీ. దూరాన్ని 8 1/2 నిమిషాల్లో పూర్తిచేయాలి.

ఎస్ఐ, ఏఎస్ఐ: బీఎస్ఎఫ్, సీఐఎస్ఎఫ్, సీఆర్పీఎఫ్, ఐటీబీపీఎఫ్, ఎస్ఎస్‌బీల్లో ఎస్ఐ పోస్టులతోపాటు సీఐఎస్ఎఫ్‌లో అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్ పోస్టులను ఉమ్మడి పరీక్ష ద్వారా భర్తీ చేస్తారు. దిల్లీ పోలీస్ విభాగంలో ఎస్సై పోస్టుల నియామకాలూ ఈ పరీక్షతోనే చేపడుతున్నారు. డిగ్రీ ఉత్తీర్ణతతోపాటు 25 ఏళ్లలోపు వయసువారు దరఖాస్తు చేసుకోవచ్చు. పరీక్ష, ఫిజికల్ ఎఫిషియన్సీ టెస్టు, పర్సనాలిటీ టెస్టు, మెడికల్ ఎగ్జామినేషన్ ద్వారా అభ్యర్థులను ఎంపిక చేస్తారు. ఎస్ఐ పోస్టులకు ఎంపికైనవారికి రూ.35,400 మూలవేతనం అందుతుంది. ఏఎస్సై లకు రూ.29,200 చెల్లిస్తారు.

పరీక్ష ఇలా: జనరల్ ఇంటెలిజెన్స్ అండ్ రీజనింగ్, జనరల్ నాలెడ్జ్ అండ్ జనరల్ అవేర్‌నెస్, క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్, ఇంగ్లిష్ కాంప్రహెన్షన్ ఒక్కో విభాగం నుంచి 50 చొప్పున ప్రశ్నలు వస్తాయి. ప్రతి ప్రశ్నకూ ఒక మార్కు చొప్పున 200 మార్కులకు ప్రశ్నపత్రం ఉంటుంది. ఇంగ్లిష్ లాంగ్వేజ్ అండ్ కాంప్రహెన్షన్ నుంచి 200 మార్కులకు పేపర్-2 ఉంటుంది. అర్హులకు ఫిజికల్ ఎఫిషియన్సీ పరీక్షలు నిర్వహిస్తారు.

యూపీఎస్సీ...

అసిస్టెంట్ కమాండెంట్స్: అసిస్టెంట్ కమాండెంట్ పోస్టుల భర్తీకి యూపీఎస్సీ ఏటా ప్రకటన విడుదల చేస్తుంది. ఏసీపీ /డీఎస్పీలతో సమాన హోదా అసిస్టెంట్ కమాండెంట్లకు ఉంటుంది. డిగ్రీ అర్హతతో పాతికేళ్లలోపు వయసు వాళ్లు ఈ ఉద్యోగానికి ప్రయత్నించవచ్చు. వీటికి మహిళలూ అర్హులే. రాతపరీక్ష, ఫిజికల్ టెస్టు, ఇంటర్వ్యూల్లో చూపిన ప్రతిభ ద్వారా నియామకాలు చేపడతారు. అంతర్గత భద్రత ప్రధాన లక్ష్యంగా అసిస్టెంట్ కమాండెంట్ (ఏసీ) పోస్టులను రూపొందించారు. ఇది గ్రూప్ ఎ గెజిటెడ్ ఆఫీసర్ ఉద్యోగం. ఈ పరీక్ష ద్వారా ఎంపికైనవారు బీఎస్ఎఫ్, సీఆర్‌పీఎఫ్, సీఐఎస్ఎఫ్, ఐటీబీపీ, ఎస్ఎస్‌బీలో ఎందులోనైనా అసిస్టెంట్ కమాండెంట్‌గా విధులు నిర్వర్తిస్తారు. భవిష్యత్తులో వీరు సంబంధిత విభాగానికి అడిషనల్ డైరెక్టర్ జనరల్ (ఏడీజీ) స్థాయికి చేరుకోవచ్చు. ఈ ఉద్యోగానికి ఎంపికైనవారికి ఏడాదిపాటు శిక్షణనిస్తారు. అభ్యర్థి ఎంపికైన విభాగం వీరికి శిక్షణ అందిస్తుంది. శిక్షణ అనంతరం ఆయా విభాగాలకు అవసరమైన సేవలు అందిస్తారు. ఉద్యోగంలో చేరిన తర్వాత రూ.56,100 మూలవేతనం చెల్లిస్తారు.

పరీక్ష ఇలా: పేపర్ -1 జనరల్ ఎబిలిటీ అండ్ ఇంటెలిజెన్స్ అంశాల్లో 250 మార్కులకు ప్రశ్నపత్రం ఉంటుంది. పేపర్-2 జనరల్ స్టడీస్, ఎస్సే, కాంప్రహెన్షన్ నుంచి 200 మార్కులకు ప్రశ్నలు వస్తాయి. రాతపరీక్షలో అర్హులకు ఫిజికల్ స్టాండర్డ్ / ఫిజికల్ ఎఫిషియన్సీ పరీక్షలు నిర్వహిస్తారు. అర్హత సాధించినవారికి ఇంటర్వ్యూ ఉంటుంది..


వెబ్‌సైట్లు: https://ssc.nic.in , http://www.upsc.gov.in

నేరుగా నియామకాలు...

కొన్ని పోస్టులకు సంబంధించి సీఐఎస్ఎఫ్, బీఎస్ఎఫ్, ఎస్ఎస్‌బీ, సీఆర్‌పీఎఫ్, ఐటీబీపీ... విడిగా ప్రకటనలు జారీ చేస్తున్నాయి.

స్టాఫ్ నర్సు (ఎస్సై హోదా), ఆపరేషన్ థియేటర్ టెక్నీషియన్, ఫార్మసిస్ట్, డెంటల్ టెక్నీషియన్, లేబొరేటరీ టెక్నీషియన్, రేడియోగ్రాఫర్, స్టెనోగ్రాఫర్ (ఇవన్నీ ఏఎస్సై హోదా), హెడ్ కానిస్టేబుల్ (మినిస్టీరియల్) కానిస్టేబుల్ మోటార్ మెకానిక్, కానిస్టేబుల్ పయనీర్ (ప్లంబర్/ ఎలక్ట్రీషియన్/ కార్పెంటర్/ మాసన్/ బ్లాక్ స్మిత్/ వెల్డర్/పెయింటర్), కానిస్టేబుల్ డ్రైవర్, కానిస్టేబుల్ టెలికాం/ టెలికమ్యూనికేషన్, కానిస్టేబుల్ యానిమల్ ట్రాన్స్‌పోర్టు, కానిస్టేబుల్ డ్రెస్సర్ వెటర్నరీ, కానిస్టేబుల్ (ఫాలోవర్స్) కుక్/ వాటర్ క్యారియర్/ బార్బర్/ వాషర్‌మెన్/ సఫాయీ కర్మాచారీ, కానిస్టేబుల్ (ట్రేడ్స్‌మెన్) టైలర్/ కోబ్లర్/ గార్డెనర్, కానిస్టేబుల్ క్రూ, హెడ్ కానిస్టేబుల్ (ఎడ్యుకేషన్ అండ్ స్ట్రెస్ కౌన్సెలర్), హెడ్ కానిస్టేబుల్ (మిడ్ వైఫ్), హెడ్ కానిస్టేబుల్ (ఇంజిన్ డ్రైవర్, వర్క్‌షాప్, మాస్టర్, మోటార్ మెకానిక్, డ్రెస్సర్ వెటర్నరీ, టెలికమ్యూనికేషన్), సబ్ ఇన్‌స్పెక్టర్ (ఓవర్‌సీర్, టెలికమ్యూనికేషన్, హిందీ ట్రాన్స్‌లేటర్) ఇన్‌స్పెక్టర్ (ఎడిటర్, లైబ్రేరియన్), అసిస్టెంట్ కమాండెంట్ (ఇంజినీర్, వెటర్నరీ, జడ్జ్ అటార్నీ)...తదితర పోస్టులను సీఏపీఎఫ్‌లు విడిగా భర్తీ చేస్తున్నాయి.

దాదాపు ఏటా ఈ ప్రకటనలు వెలువడుతున్నాయి. పోస్టు ఏదైనప్పటికీ ఫిజికల్ ఎఫిషియన్సీ, ఫిజికల్ స్టాండర్డ్, రాతపరీక్షల ద్వారా అభ్యర్థులను ఎంపిక చేస్తారు. సంబంధిత విభాగాల్లో కోర్సులు పూర్తిచేసిన వాళ్లు వీటికి దరఖాస్తు చేసుకోవచ్చు.



మిలటరీ, పారా మిలటరీ తేడా

ఒకే విద్యార్హతతో ఉన్న ఉద్యోగాలకు మూలవేతనం మిలటరీ, పారా మిలటరీ రెండు చోట్లా సమానమే. ఉదాహరణకు పదో తరగతి విద్యార్హతతో భర్తీ చేసే పోస్టులకు రూ. 21,700 మూల వేతనం చెల్లిస్తారు. అయితే మిలటరీ (ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్స్)లో మిలటరీ సర్వీస్ పే (ఎంఎస్‌పీ) ఉంటుంది. సాధారణ పోస్టులకు రూ.5200, ఆఫీసర్ పోస్టులకు రూ.15,500 చొప్పున ప్రతి నెలా చెల్లిస్తారు. ఈ సౌలభ్యం పారా మిలటరీలో లేదు. సీఏపీఎఫ్ ఉద్యోగులకు ఎంఎస్‌పీ మాదిరి ప్రత్యేకంగా సర్వీస్ పే చెల్లించాలనే విన్నపం ప్రభుత్వ పరిశీలనలో ఉంది. అలాగే మిలటరీలో ఆయా పోస్టులను బట్టి 15 లేదా 20 ఏళ్లు సర్వీస్‌లో కొనసాగి పదవీ విరమణ చేసినవారు జీవితకాలపు పెన్షన్‌కు అర్హత సాధిస్తారు. పారా మిలటరీలో మధ్యలో వైదొలిగినవారికి పెన్షన్ సౌలభ్యం లేదు. సెలవుల్లోనూ స్వల్ప వ్యత్యాసాలు ఉంటాయి. పారా నియామకాల్లో రిజర్వేషన్లు వర్తిస్తాయి.

ప్రభుత్వ ఉద్యోగాలు

నోటీస్ బోర్డు

బొకారో స్టీలు ప్లాంటులో టెక్నీషియన్లు

స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలోని బొకారో స్టీలు ప్లాంటు (ఝార్ఖండ్) కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

పోస్టు: టెక్నీషియన్ **ఖాళీలు:** 275 **అర్హత:** పదోతరగతితోపాటు సంబంధిత ట్రేడులు/ బ్రాంచుల్లో ఐటీఐ, ఆల్ ఇండియా ట్రేడ్ టెస్ట్, డిప్లొమా ఉత్తీర్ణత.
వయసు: 28 ఏళ్లు మించకూడదు. **ఎంపిక:** రాతపరీక్ష, స్కిల్/ ట్రేడ్ టెస్ట్ ఆధారంగా. **దరఖాస్తు:** ఆన్‌లైన్ **చివరి తేది:** ఫిబ్రవరి 18
వెబ్‌సైట్: https://www.sail.co.in/

కొచ్చిన్ షిప్‌యార్డు

కేరళలోని కొచ్చిన్ షిప్‌యార్డ్ లిమిటెడ్ వివిధ విభాగాల్లో కింది కాంట్రాక్టు పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
పోస్టులు: ఫ్యాబ్రికేషన్ అసిస్టెంట్, ఏసీ టెక్నీషియన్, ఫైర్‌మ్యాన్, షిప్ డిజైన్ అసిస్టెంట్ తదితరాలు. **ఖాళీలు:** 195 **అర్హత:** ఏడోతరగతి, పదోతరగతి, సంబంధిత విభాగాల్లో ఐటీఐ, డిప్లొమా, సర్టిఫికెట్, అనుభవం. **వయసు:** 30 ఏళ్లు మించకూడదు.
ఎంపిక: అకడమిక్ మెరిట్, ఆన్‌లైన్ ఆబ్జెక్టివ్ టెస్ట్, ప్రాక్టికల్/ స్కిల్ టెస్ట్ ఆధారంగా **దరఖాస్తు:** ఆన్‌లైన్ **చివరి తేది:** ఫిబ్రవరి 13
వెబ్‌సైట్: https://www.cochinshipyard.com/

ఐఐసీటీలో టెక్నికల్ అసిస్టెంట్లు

హైదరాబాద్‌లోని సీఎస్ఐఆర్-ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ (ఐఐసీటీ) కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
పోస్టు: టెక్నికల్ అసిస్టెంట్
ఖాళీలు: 17 **అర్హత:** సంబంధిత సబ్జెక్టులో ప్రథమశ్రేణిలో బీఎస్సీ, ఏడాది అనుభవం.
వయఃపరిమితి: 28 ఏళ్లు మించకూడదు.
ఎంపిక: రాతపరీక్ష, ట్రేడ్/ స్కిల్ టెస్ట్ ఆధారంగా.
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరితేది: మార్చి 1
హార్డు కాపీలను పంపడానికి చివరితేది: మార్చి 16
వెబ్‌సైట్: https://www.iictindia.org/

వాక్‌ఇన్ ఇంటర్వ్యూ

ఐఆర్‌సీటీసీలో సూపర్‌వైజర్లు

దక్షిణ మధ్య రైల్వేలో కింది పోస్టుల భర్తీకి ఇండియన్ రైల్వే క్యాటరింగ్ అండ్ టూరిజం కార్పొరేషన్ (ఐఆర్‌సీటీసీ) లిమిటెడ్ వాక్‌ఇన్ ఇంటర్వ్యూ నిర్వహిస్తోంది. **పోస్టు:** సూపర్‌వైజర్ (హాస్పిటాలిటీ)
ఖాళీలు: 50 **అర్హత:** హాస్పిటాలిటీ అండ్ హోటల్ అడ్మినిస్ట్రేషన్‌లో బీఎస్సీ ఉత్తీర్ణత, రెండేళ్ల అనుభవం.
వయఃపరిమితి: 30 ఏళ్లు మించకూడదు.
వాక్‌ఇన్ తేదీలు-వేదికలు: ఫిబ్రవరి 16న ఐహెచ్ఎం, విద్యానగర్, హైదరాబాద్. ఫిబ్రవరి 19న ఐహెచ్ఎం, వి.ఎస్.ఎస్.నగర్, భువనేశ్వర్ (ఒడిశా).
వెబ్‌సైట్: http://irctc.com/

ఏఐఏటీఎస్ఎల్

ఎయిర్ ఇండియా ఎయిర్ ట్రాన్స్‌పోర్ట్ సర్వీసెస్ లిమిటెడ్ (ఏఐఏటీఎస్ఎల్).. కొచ్చిన్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టులో కింది పోస్టుల భర్తీకి వాక్‌ఇన్ నిర్వహిస్తోంది. పోస్టులు-ఖాళీలు: జూనియర్ ఎగ్జిక్యూటివ్ (టెక్నికల్)-04, కస్టమర్ ఏజెంట్-150. **కాంట్రాక్టు కాలవ్యవధి:** 3 సంవత్సరాలు. **అర్హత:** సంబంధిత సబ్జెక్టుల్లో గ్రాడ్యుయేషన్, బీఈ, లైట్ మోటార్ వెహికల్ డ్రైవింగ్ లైసెన్స్, కంప్యూటర్ పరిజ్ఞానం.
వయసు: 28 ఏళ్లు మించకూడదు. **ఎంపిక:** గ్రూప్ డిస్కషన్, స్క్రీనింగ్, పర్సనల్ ఇంటర్వ్యూ, మెడికల్ ఎగ్జామినేషన్ ఆధారంగా.
వాక్‌ఇన్ తేది: ఫిబ్రవరి 17, 18
వేదిక: కొచ్చిన్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ బిల్డింగ్, ఎర్నాకుళం-683 111.
వెబ్‌సైట్: http://www.airindia.com/

మరిన్ని నోటిఫికేషన్ల కోసం www.eenadupratibha.net చూడవచ్చు